పద్మావతి

Dr. ఉమర్ అలీషా కవి

D. Litt (A.I.A) M.L.A. Central.

పద్మావతి.

విజ్ఞానవిద్యాపీఠాధిపతి

ఉపోద్ఘాతపరిశిష్టాదివిస్తృతసంహిత

మొదటి కూర్పు 1000 ప్రతులు.

శ్రీ విద్యాజ్ఞానమనోరంజనీ ముద్రాక్షరశాల
పిఠాపురము.

1945.

 [వెల రు 2-8-0

నాల్గవ ముద్రణము.

శ్రీ కవిగారి జీవితసంగ్రహము.

బ్రహ్మశ్రీ ఉమర్ అలీషాకవిగారు [illegible] నాల్గవము [illegible] మగుచుండగా [illegible] [illegible] (తూర్పు గోదావరిజిల్లా) [illegible] [illegible] జనవరి 1945 నాటి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వర్ధిల్లెను.

[illegible] [illegible] సంస్కృతాంధ్ర [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], శ్రీ [illegible] చిన్ననాడే సంస్కృతాంధ్ర [illegible] [illegible] [illegible]. తనువది అరబ్బి, పారశీక [illegible] [illegible]. వీరు [illegible] [illegible] మార్గామును [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. వీరు 16 వ [illegible] తెనుగు [illegible] [illegible] వీరి 18వ యేట "మణిమాల" యను నాటకమును [illegible] [illegible] [illegible] మహాకవి నాలుకమువలె [illegible] [illegible] [illegible] [illegible]. వీరి [illegible] ఉద్యోగము [illegible] [illegible] [illegible] [illegible] భాషాసేవ దేశసేవ [illegible] [illegible]. ఎవు 1934 వ సంవత్సరము [illegible] అఖిలభారతశాసనసభకు సభ్యులైరి. అపదవి [illegible] [illegible] నుండెను.

వీరికి International Acodemy of America వారు 1936 సంవత్సరమున Doctor of Literature బిరుదు మొసంగిరి. శ్రీకవిగారు వంశపారంపర్యముగా వచ్చుచున్న అధ్యాత్మికవిద్యాపీఠమునకు ఆచార్యులై పదహారువేల జనమును శిష్యులుగా నొనర్చిరి.

వీరి యోగికజ్ఞానమునకు కొనియాడుచు వీరిశిష్యులు వీరికి బ్రహ్మర్షి బిరుద మొసంగిరి.

వీరి పతిమణి అక్బర్ బీబీగారు వీరితో [illegible] 25-4-35 తేదీని దివినలంకరించిరి. ఆదినం [illegible]. వీరు గతించినప్పుడు వీరికి అయిదుగురు కుమారులు యిద్దరు కుమార్తెలు పెక్కుపౌత్రపౌత్రిక లుండిరి.

శ్రీకవిగారి జీవితచరిత్ర వీరిశిష్యులగు ఆచార్య శ్రీ [illegible] సత్యనారాయణశాస్త్రిగారు వ్రాయుచున్నారు. [illegible] సూఫీ వేదాంతగ్రంథమందు వీరిజీవితము సంగ్రహముగా [illegible].

—• స్వీయము •—

క. ఆమొహియద్దీన్ బాద్షా
నామమహాయోగి కగ్రనందనుఁడను నా
నామహితాగమ హిత వి
ద్యామతి "ఉమ్రాలిషా" మహాకవి నేనుఁ.

సీ. రచియించినాఁడ విభ్రాజితదివ్యప్ర
బంధముల్ పదికావ్యబంధములుగ
వ్రాసినాఁడను కల్పనాసక్తమతిపది
నాటకంబులను [illegible]
[illegible] కథాకోవిదుల్ కొనియాడ
నవలలుపది నవ నవల లరఁగ
వెలిగించినాఁడ సుద్దీపితాఖండవా
[illegible]

తే.గీ. రసముఁ బెంపార నవధానక్రమములందు
ఆశువులయందు పాటలయందు కవిత
చెప్పినాఁడ నుపన్యాస సీమలెక్కి
యవని "ఉమ్రాలిషాకవి" యనఁగ నేను.

ఉ. రాజులఁ జూచితిన్ సుకవిరాజుల నోర్చితిఁ బేరుమ్రోయ రా
జాజుల సోలగంబుల విరాజిత పండిత సత్కవీంద్ర వి
వ్రాత [illegible] పట్టములందితి యూనివర్సిటీన్
దేశములెల్ల [illegible] మతబోధకుఁడైతిఁ [illegible].

ఉ. వ్యాసములున్ విమర్శనలు భావకవిత్వరసైకవాయువి
న్యాసములున్ మతాంతరమహాపరివర్తన తత్త్వరూపకో
పాసనముల్ పురాణములు వ్రాసితి భారతభూమి నే నుప
న్యాసములిచ్చుచున్ దిరిగినాఁడను "ఉమ్రలిషా" కవీంద్రుఁడన్.

చ. వేలు రచించి విద్యలనుబెట్టి గడించితి పారితోషికా
ద్యాళిని వేయుమాటపడి యార్జిను సింహతలాటముల్ మహో
ద్ధీలసత్కవీంద్ర ప్రకటితముల్ జయభేరిమ్రోయ హిం
దాలపుసానటమ్ముకొని [illegible] లెక్క మాకడన్,
సాధించితిని యోగ సాధనంబులు హిమా
గమునెక్కి ముని చర్యాదియాది;
బోధించితిని జ్ఞాన సాధనక్రమములు
చెవిసిల్లఁగాఁ జేసి చెప్పిచెప్పి;
పవరించితిని పెద్దసారస్వతంబును
శబ్దశాస్త్రంబులు జదివిచదివి;
చూపించితిని రాజ్యలోపంబు లాంగ్లప
భుత్వంబు ముంగర మోపిమోపి

తే.గీ. ఇప్పుడిప్పుడె నలువదియేండ్లపైన
దాఁటిపోయెను వయసు వినాఁటికైన

కాంతి గలుగదు నీ కళాధ్వాంతమందు
జీవితములెన్ను సుడిబోవు నావబోలు.

మ. నను నీ జ్ఞానమహాసభాపదులు నానందాననర్థించి ఆ
దిని మీపూర్వపితామహుల్ గురుపుత్రై దివ్యాత్మ మేపారఁగా
ఘనవిజ్ఞానకళాపరివృష్టి బ్రహ్మాత్మాంతరముల్ నింపిరా
మని మీరాకృతి బోధసేయఁదగు 'బ్రహ్మాలిపి' భాషాగతిన్.

మ. అని నెయ్యంబునఁ గోరఁగా వినిని మహాహర్షంబు సంధిల్ల నే
నని యీజ్ఞానమహాసభాకథన ముత్కంఠంబు కష్టంబుమే
దిన సంసారనిమగ్నమానసుఁడ నిర్భయంబు సౌఖ్యంబుగా
దని యున్నంతవెలుంగునేను నని నేనాంధ్రమున్ జేసితిన్.

ఉ. భారతదేశ శాసనసభా సభికస్వపదంబుఁ జేర నేఁ
గోరఁగ జ్ఞానసభ్యులు సమంతతొంటికి జయంబు మొసఁగా
భారతపుణ్యమాధి తమ బుద్ధిని నిర్భయముంబుఁ దెల్పగా
వారయ జ్ఞానశక్తికి నజాండము కంపిలుచుండు జూచితే.

చ. కవితవెలుంగనట్టి పృథుకాలము వ్రాసితిపుస్తకంబులా
కవితనెఱింగి వ్రాయుటకు గంటములోను సుపన్యసించుటా
దిపముల విద్యతోఁ గలసి దృష్టిమటించెను వాని విస్మయో
దవము సుపన్యసించుటకు నిర్ణయమించెను నేను వెస్సుముగా.

శా. ఢిల్లీభారతశాసనైకసభ రూఢిన్ వ్రాతనిష్ఠంబు సం
ఢిల్లన్ జేరి మహాత్మ్యరోజ్జ్వలకళాధిష్ఠంబు రాజిల్ల స
ద్వల్లోకంబున రాజకీయకలనా వ్యాపారరాజింగతం
బెల్లన్ వేల్కను నిర్వహించుచును నేసి గ్రంథముల్ వ్రాసితిన్

ఉ. ఏను హిమాలయంబుపయి కేగి తపస్వులచూచి వారి వి
జ్ఞానములన్ గ్రహించి విజనంబగుచోట రచించినాఁడనా
నానవకావ్యమార్గములనంతముగా హృదయాంతరంగ వి
జ్ఞానము విశ్వరూపముగఁ గన్పడునట్లు దృశంబుమార్చుచున్.

శా. నాలోనున్నవి నేనుజూచినవి విన్నాణంబులై లోకమా
లోకింపఁగరాని యీ యమరవిద్యాతత్త్వమర్మంబులం
దేలోటున్ జనియింపదీశ్వర రహస్యైకైకమీమార్గమే
మేలా దాచెదమంచు జెప్పితిమి మీసిద్ధాత్ములై తేరఁగన్.

క. మా తాతయు మా తండ్రియు
ఖ్యాతిని ఆర్జించి మహాగుణపర వి
ద్యాతత్త్వము నేర్చిరి త
ద్రీతుల విపరీత యోగరీతులు తెలియన్.

—◆ అగ్బరాంబ ◆—

శా. ఆ ఢిల్లీనగరాంగ్లశాసనసభాధ్యక్షత్వ ముక్తింపఁ దం
డావస్ నేను [illegible] జనన [illegible] వచ్చి ప్రాణంబులున్
వీడెన్ నానతి అగ్బరాంతిక ఘటత్ విద్యాలయాన్బోలె యీ
నాఁడే సత్ఫల [illegible] విమలము స్ఫూర్తింతు నిర్జీవినై

ఉ. నేను రచించినట్టి కృతు లెన్నిటినో విని తల్లి; తండ్రి నా
నానవనాటకప్రకరణంబులు నాడఁగ జూచివారు ఢి
ల్లీనగరాంగ్లభారతమహీధవశాసనసభ్య సత్పదం
బానఁగఁగాంచి 'అగ్బరిమురాలయుమేగ వెలుంగుచుక్కయై.

శా. ఎన్నోబాధలు దొంగుచుండు మని న న్నీభూమివర్జించి యా
పున్నెంపుంగని అగ్బరేగె దివికిన్ పూర్ణేందుబింబంబు వా
ర్ధిన్నిద్రింపఁగఁబోయిన ట్లిఁక మహాంధీభూతమాలిన్యసం
ఛన్నాస్మన్నివిషిద్ధజీవిత మధావం బెన్నినాళ్లుండినన్.

సీ. ఏమాట చెప్పిన నెదురాడఁగా లేదు
పరమసాధ్వీత్వంబు వరలుకతన
ప్రాణాల నర్పించి పరిచర్యలను జేసె
పరమహర్షంబు ముందరను నిలువ

కలిమిలేములను నొక్కటిగాఁ గణియించె
నిత్యకల్యాణంబు నెలకొనంగ
ఏవురు కొడుకుల నిద్దరు కూఁతుల
ననిశంబు దీవించు నాత్మశాంతి

తే. గీ. ప్రతిదినంబును చదువు ఖురాన్నమాజు
శౌచశీలాన నలువది వత్సరములు
ధరణి జీవించి స్వర్గాన కరిగె అగ్బ
రాంబ దివిజులు నీరాజనంబులిడఁగ.

చం. పరమపవిత్ర యీ వెలఁది పండితురాలు నితాంతసత్యసం
భరితరసాత్మకిం బ్రకృతిసిద్ధికి దారెసఁ బ్రేమమూర్తి సుం
దరసముపాసితం బయిన ధర్మపదంబును సంతరించి నీ
శ్వరునెద నగ్బరాంబికడు ప్రార్థనసేయుచు నెల్లవేళలన్.

శా. పల్లెన్ బుట్టిన ఢిల్లిలో బ్రిటిషుసామ్రాజ్యంబు పాలించువా
రెల్లన్ వచ్చి సమాధిజేసిరి భవన్మృత్యున్ విచారించి యో
పుల్లాబ్జానన 'అగ్బరాంబిక' భవత్పుణ్యంబు దేశాలరా
జిల్లన్ విచ్చినకుందఁబోలె వెస నే జీరాడుచున్నానిటన్.

చ. హృదయముముక్కలౌనటుల నేడ్చుచుఁ గన్నులనీరు కాల్వలై
చెదరఁగ నిమ్నలోకములఁ జేరుటకంటె సమాధితోంటి నీ
సదనము జేరుమార్గము విచారణఁజేయుటలెస్స యైహికా
స్పదవిభవానుషంగభవబంధమువాసిన నిన్నుచూడఁగన్.

శ్రీకవిగారు యిస్లాం మతస్థులు. వీరిమాతృభాష ఉర్దూ. ఆంధ్ర భాషమాతృభాషగా కాని వారు తెనుఁగున సరసకవిత్వము చెప్పినవారు ఈకవిగా రొక్కరే. వీరురచించిన మహాభారత కౌరవరంగమును నాట కమున

నాటకముల్ ప్రబంధము లనంతముగా రచియించి వాణికా
వ్యాటవిభావసీమల విహారమొనర్చ జయధ్వజంబు
వాగ్వాటిని నిల్పినట్టి జనవిశ్రుతు డుమర్ అలీషాకవీంద్రుడన్..

అని వ్రాసిరి.

వీరు రచించిన పుస్తకములు 50 వరకు ఉన్నవి. అందుకొన్ని అచ్చుపడ్డవి, కొన్ని అచ్చుకానివి. ఈ మావద్ద గ్రంథములు కాగితములు ప్రత్యేకానుమతి లేకుండ కొనుటకు లభ్యమైనప్పుడు అచ్చువేసి ఆంధ్ర ప్రపంచమున కొసగబడును. ఈ 'పద్మావతి' నవలను మదరాసు యూనివర్సిటీవారు పాఠకగ్రంథముగా పెట్టినందున వారికి మా వందనములు.

ఇట్లు,
శ్రీ కవిగారి గ్రంథముద్రాపకుడు,
హుస్సేన్ షా,
ఆధ్యాత్మికవిద్యాపీఠాచార్య.

పీఠికాపురము,
_8_45





UMAR ALY SHAH, POET, M. L. A. (CENTRAL.)

ప ద్మా వ తి

మొ ద టి ప్ర క ర ణ ము.

దం డ యా త్ర

క్రీస్తుశకము 1143 వ సంవత్సరము వేసవికాలపుఁ బ్రారంభ దివసములు, ఒక పెద్ద విశాలమగు సవారి వలెఁదోఁచు పచ్చికబయలు. అందొక మహావాహినీపూరము గుల్మములనొక్క వేవేగముగా నుత్తరాభిముఖమై పోవుచున్నది. ఆమహాటవియందలి మార్గములే నిర్దిష్టమైన ప్రదేశమునుండి యెంతవఱకుఁ బోవుచున్నవియో తెలియదు. అందు భిల్లులంగనా సహితులై బాణతూణీరములతోఁ గదలుచు దిరుగుటమాత్రము గోచరించుచుండెను. ఈ సేన యా కాంతారమ్మును బ్రవేశించునప్పటికి సూర్యుఁ డుదయాచల మలంకరించెను. తృణగ్రాసములందలి మంచు బిందువుల దుష్పరిపాలనా మహావ్యథకు దుఃఖించి వనభూమి బాష్పములు రాల్చుచున్నదో యన్నట్లు పొడఁగట్టుచుండెను. కొంతసేపటి కాదండు యున్నతములైన పర్వతపంక్తులయందుఁ బ్రవేశించెను. అచ్చట దట్టముగాఁ బెరిఁగిన మహావృక్షములకుఁ బెనవేసికొనియున్న లతావిసరములు వారికి నేత్రపర్వము సేయుచుండెను. కుసుమములు వికసించుచున్నవి. తేటి మొత్తంబులు మధురసాస్వాదనంబులు సేయుచు బంభ్రమగీతంబులు పాడుచున్నవి. అది విహగకూజితముల కనువైన సమయము. అక్కడక్కడఁ గొన్ని శకుంతములు తమతము స్వభావసిద్ధములగు సుమఃగీతములు పాడుచు లేచుచున్నవి. ఆ దుర్భేద్యమైన యటవిని పర్వతసానువులయం దొకింతమోసి యెత్తుగా ఒలిసియున్న పెద్ద

పెద్దపాషాణ సముదయంబులు నల్లని నిగ్గులుదేఱుచుఁ దపస్సమాధిని నచలమనస్కులైన రాక్షససమూహముల వలె భయదమై పొడకట్టుచుండెను. ఆ నలుదెసలఁ నిరంతరాయముగా నెగురుధూళిసహితము వానినిఁ గలుషితము సేయలేకపోవుచుండెను. ఆ నీలనీరద ప్రభావిభానమైన శిలాసంచయములచే నాపరిసరప్రదేశమునం దంతయుఁ జిమ్మచీఁకటి వంటి నలుపు వచ్చియుండెను. తలపై నాకసముమాత్రము చెన్నుమాయక మిక్కిలి తేజఃపరిపూరితమై ప్రకాశించుచున్నది. సూర్యుని లేయెండలింకను నీలాసము లొప్పారుచు రాగమాలికలు దిద్దుచునే యున్నవి కొంతసేపటికి మహామహీధరములు నాదరీద్వారములు నిలిచిపోయినవి. మనసైనికులట్లే పోవుచున్నారు. వారికొక పెద్దవిశాలమైన సమప్రదేశ మెదురైనది. భయంకరమైన యడవులు నదులు సెలయేళ్ళచే లోతుగా గాడిపడిన కొండచఱియలు గల చిక్కుత్రోవలు వదలి పోయినవి.

వెనుకకుఁ దిరిగిచూచు వానికవి లోకమున కడ్డుగానెత్తిన గోడల వలెఁ గాన్పించుచున్నవి.

ఆభీరుల యవనాశ్వములు రింఖాఘట్టనము సేయుచుఁ దమవాహినికి వాహినీనామము సార్థకము సేయుచున్నవి. ప్రభాతకాలపు లేయెండలు బల్లెముల చివరలయందుఁ బ్రతిబింబితములై విద్యుద్దీపములవలెఁ బ్రకాశించుచున్నవి. అవి శత్రుహృదయాంతరాళములఁ జొచ్చి వారియజ్ఞానాంధకారమును రూపఱఁజేయు దివ్విటీలు, ఱివ్వు ఱివ్వున వీచుగాలిచే శిరోవేష్టమునందలి కుచ్చు లెగురుచుండుటవలన జాతీయములైన ధ్వజములో యనునట్లు పొడకట్టుచుండెను. అందఱును నొక్కటే తీరున నలంకరించుకొని యుండిరి. వారియలంకారములు బంగారుతోడను మణులతోడను చెక్కబడినవికావు అవి యయోమయ

నిర్మితములు వజ్రనిర్భేద్యములై భయావహ[illegible]గప్పఁ బడిన యినుపకవచమునకుఁ దాఁకి ఘళ్ళుఘళ్ళున మ్రోగుచుండెను. ప్రతిస్రోతయందును వీరలక్ష్మి సాక్షాత్కరించుచున్నది.

సేనకుముందటి భాగమున నొకసుందర నవయువకుఁడగు వీరుఁడు నడుచుచుండెను. వానిముఖము తేజమున దృష్టికి సూర్యమండలము వలెనున్నను సంతోషముచే వికసించి సొంపారుచున్నది. అది శత్రులోకమునకు మహానలజ్వాలవలెఁ దోఁచవచ్చును. అవి ప్రకృతియందలి లోపము. మనస్సునందలి జడత్వము. ఈర్ష్య. అసూయ మెల్ల కంటికిఁ జేలవుగింజ గంపంతయుండును. వారు పోవుమార్గమున నెన్నియో జనపదంబు లెదురయ్యెను. అవి పూర్వోన్నత్యములు దక్కి శిథిలములై యున్నవి. మనుష్యులజాడ లేమియుఁ గాన్పించుట లేదు. ఆవరి వరిమున ననేకసేంలు విడిసిన యానవాళ్ళు పెక్కులు గాన్పించుచున్నవి. సింహద్వారములకుఁ దాళజాలక యచ్చటి ప్రజలు లేచిపోయియుందురని యూహింపఁబడుచున్నది.

కొండంతదూరమున మఱికొన్ని పర్వతపరంపరలు గానవయ్యెను. అక్కడ మిన్నులు వ్రాలినట్లును నీలమేఘములు సుడివిరుగుచున్నట్లును బోఁచుచుండెను. అచ్చట నొకమహాపట్టణము నందలి దుర్గశిఖరములు జయస్తంభములు నెత్తుగాఁ బెరిఁగి యాకసముతో మాటలాడుచుండెను ఈసేన యానగరము సమీపించుటకే పోవుచున్నది.

శతఘ్నులు పేలుచున్నట్లును జ్యానాదంబులు మింటఁబడుచూ మ్రోయుచున్నట్లును, హయహేషలు మత్తకరీంద్ర ఘీంకారంబులు పెక్కులు పిక్కటిల్లినట్లును వాయువునందుఁ గలిసి వినవచ్చుచుండెను. అవి ముందర నడచుచున్న నవవీరుఁడు విని సాగరా! అని పిలిచెను.

సాగరుఁడు—ఎదురుగవచ్చి దేవా! యేమి సెలవు? అనియెను.

నవ—"ప్రళయకాల మేఘార్భటములఁ బోలిన ఆ మహాధ్వానములేమి!"

సాగ—అదే దుర్మార్గులైన చోళునిసైనికులు కల్యాణపురమును గొల్లఁగొట్టుచున్న కలకలము.

నవ—రోదసీకుహరనిర్భేదకమైన అరణభేరియేమి?

సాగ—చోళుఁడు దిగ్విజయము సేయుటకై దండునడుపుచున్నట్లు మనవారు తెలిపిరికాదా?

నవ—సరే. ఆ పల్లెలుఁగూడ వారి విధ్వంసముఁ జేసియుందురు

సాగ—అగును. చోళులకు బాధాపీడనము పరిపాటియైపోయినది

నవ—కిరాతులొనరించెడి పనులు దారుణములే కావా?

సాగ—ఈ చోళమహారాజులు [illegible] మేక[illegible]ముగాఁ బాలింపవలయునని పేరా [illegible] చేయుచున్నారు.

నవ—[illegible] మనోరథము [illegible] సఫలీకృత[illegible]

కావు. [illegible]

సాగ—[illegible] ధనము [illegible] యున్నారుగదా?

నవ—ఉండనిమ్ము [illegible] చింతింపవలసిన పనిలేదు. దుర్న్యాయమును వారించుటకై మనము పరమేశ్వర[illegible] మిన్నకుంట మైన కార్యమునకు నడుముగట్టుకొని పోవుచున్నారము. అనాథులను రక్షింపుమనిగదా ఆర్తులై కల్యాణపురవాసులు మనయొద్దకు సందేశపత్రి పంపుకొనిరి. వారిని రక్షించుట మనకెంతయు విధియై యున్నది.

సాగ—జయాపజయము లెవరెరుంగుదురు!

నవ — ధర్మమునందు జయమున్నదని యెఱుంగవా ? క్రూర
మృగములు సైతము తనువని యక్రమ మైనదని యెల్లెడసంచరింప
నోడుచుండును. చీమలు తిరుగునట్లు తేళ్ళు తిరుగనోవవు. నక్కినక్కి పాఱి
పోవుచున్నది. ఎవరి యధర్మము వారినే రూపఱఁజేయును. అధర్మవర్తను
నకు మోటుసాహసమే కాని పౌరుషముండదు. పౌరుషశాలికిం గాని
జయలక్ష్మి యలవడదు. అని వచించెను.

ఆనవవీరుని మాటలు సైనికులెల్లరకు గంభీరములై యుత్సాహ
దాయకములై శ్రవణశ్రావ్యములై యుండెను.

వానివయస్సు ఇరువది రెండేండ్లకు మైఁబడియుండదు. నూనూ
గుఁమీసముల [illegible] మనోహరముగాఁ జిత్రింపఁబడి యున్నవి.
ప్రకృతి వాని యనన్యసామాన్యలావణ్యముఁ [illegible] జప్పసి
తెల్లరంగున ముంచి యుంచలేదు. జపాప్రసూనారుణప్రతిబింబిత స్ఫటిక
శిలావిగ్రహమువలె స్నిగ్ధమై జ్యోత్స్నాపరిపూరితమై విద్యుద్[illegible]
శ్రీయమై నవ్యతేజము ననుకరించుచున్నది. వానినిఁ జూచిననెల్లవారును
దమ సౌందర్యగర్వమును వీడుకొనుచున్నారు.

ఆ యపురూపకాంతి సమన్వితమైన సోయగమునందలి వైఖరి
కేదియును నెనవచ్చుటలేదు. పున్నమచంద్రునివంటి గోళమనిగాని రేకలు
విడిచిన రక్తోత్పలమని గాని చెప్పుటసరియైన యుదాహరణములు గావు.
వాసిగాంచిన భగవత్సృష్టిమహాసౌందర్యమున కాతఁడు సూర్యప్రతిమానుఁ
డని చెప్పవచ్చును. విశాలమైన నన్నుదురును. ఎత్తైననాసికయును రక్త
రేఖాసముజ్జ్వలములై [illegible] నాసాగ్రాంత విశాలవిలోకనంబు
లును, మృదువైన పెదవులును, నునుపైన ముక్కుమూలఁగట్టు లేఁత
చెక్కిళులును నల్లని తలవెండ్రుకలును వానిసోయగము మాటిమాటికిని
దిద్దిపెట్టుచున్నవి. [illegible] మానసముల [illegible]
గించుచుండునోగాని [illegible] కనుపించును.

వానిదీర్ఘమగు బలిష్ఠకాయమును, ఆజానులంబితబాహుయుగ్మం బును, పరాక్రమముచే శోభితమైన బోలును, వానిసౌందర్యము ననేక రెట్లు లినుమడించుచున్నవి. అది మూర్తీభవించిన సౌందర్యమని గాని లేక సౌందర్యావతార మనిగాని చెప్పనొప్పును. ప్రతిసౌందర్యాభిలాష కుఁడును బ్రత్యేకించి యీ సుందరసుధాధవళకిరణమునం దొక లేశము నయినఁ దన్ననుసరించుటకు సాధ్యమగునేని తప్పక యుపాసింపక పోవఁడు అలావణ్య మట్టిది. అతఁడు కేవల సుకుమారసౌందర్య సుధా వారాశిచేతనే జగద్విభ్రాజమానుఁడు కాలేదు. వాని యాకృతియు నవక్రివిక్రమకళాకోవిదస్ఫూర్తినిఁ బ్రకటించుచున్నది.

లోహశలాకానీకనిర్మలమైనకుళ్ళాయి యాదముగాఁ దలపైఁ గ్రాలుచున్నది. దానిఁపై దెల్లని శిరోవేష్టము చుట్టఁబడి యున్నది. దానికిఁ గొంగజూలు వెండ్రుకలచేతను నాణెముత్యములచేతను గట్టఁ బడి పొడవైన తురాయియొకటి యమర్పబడియున్నది. అది చూచెడు వారల కీవీరయోధుఁ డొకమహారాజనిత్తోఁచక మానదు. దేహమంత యు నినుపకవచముచేఁ గప్పఁబడియున్నది. దానిపైఁ దళతళ మెఱయు నంగీ యొకటి గ్రాలుచున్నది. నడుమున కొకమ్రుదులమైనపటకా రత్న వైడూర్యములచేఁ జిత్రింపఁబడిబిగించియున్నది. దక్షిణభుజముపైనుండి యేటవాలుగా నెడమవెపు నడుముకిందివఱకు జలాశపుప్పొలచే నగిషీ చేసిన మఱియొకపటక [illegible] చుచున్న [illegible] ధనుర్బాణ ములును బ్రకాశించుచు [illegible]. రికాబు వానితలకంటెనాలుగై నడుముల యెత్తుగా నున్నబల్లెమును గాలిచే నల్లలాడు ధ్వజపటమును వానియౌ న్నత్యమును మఱింతగాఁ బ్రకటించుచున్నవి.

అతఁడప్పుడే నల్లమబ్బులలోఁ గనుపించిన ఘారమును సేనతో సమీపించెను. అనగి రెమొక [illegible] గోడచేఁ జుట్టఁబడి సారుమీరు చున్నది. అది సామాన్యశత్రుని [illegible]నుయుసను నిప్పుడెన్నో చోటుల [illegible] వేయఁబడి మాటి[illegible] యున్నవి. గూనంలియు, మహా

లాహలమై ధూమ్రావృతమై సంక్షుభితమై దుర్నిరీక్ష్యముగా నుండెను. అనేకప్రదేశములు రుధిరసమాసిక్తములై తెగిపోయిన వీరులు దీర్ఘనిద్రాముద్రితులై పడియుండ మహాభీభత్సమును శాంతమును బ్రబోధించుచున్నవి.

అదిచూచి మన నవవీరుఁ డొకటిరెండు కన్నీళ్ళను రాల్చెను వాని మానసమునకు జగత్పరిణామ మిట్టిదేయని తోఁచియుండవచ్చును.

కొందఱు జాగోడచరియలనుండి చెల్లాచెదరై పాఱిపోవుచుండిరి. వారి వెన్నాడి లేఁడివెంటఁబడు మృగయులవలెఁ గొందఱాయుధహస్తులు పరువిడుచున్నారు. వారు ఖిన్నకంఠముతో నేమేమో చెప్పుచు వగచుచుండిరి. అవి యస్పష్టములగుటచే సంతగా వినిపించుటలేదు. అందొక వృద్ధుఁడు వడివడిగాఁ గ్రింద కుటికి రావలెనని ప్రయత్నించుచుండెను; గాని మధ్యమధ్య నెన్నియో జాళ్ళచేఁ దాకఁబడి పడుచులేచుచు నెట్టకేలకు నవవీరుని కాళ్ళపై వచ్చి పడియెను. వాఁడు మిగులదుఃఖితుఁడని గ్రహించి లేవనెత్తి యిట్లనియెను.

నవ—ఓ వృద్ధవయస్కుఁడా! ఏల నీ విట్లు నిలుపోవక మరపిల్లుచున్నావు ?

వృద్ధు—దేవా! నే నొక వృద్ధబ్రాహ్మణుఁడను. నాపేరు పురందరభట్టారకుఁడు. ఈవయస్సు హిమవన్నగ పరిసరారణ్యములయందుఁ బరమేశ్వరార్పితబుద్ధిఁ దపంబుఁ జేయుటకు బదులుగా దుర్మార్గులైన చోళులతోఁ బోరాడుటకై చెల్లిపోయినది. ఎన్నినాళ్ళని యీ కడగండ్లు సహింపవలయును? ఇప్పుడు నా కాపాదించిన విపత్తు మనుష్యలోకమునఁ కెన్నటికిని రాకుండును గాక! నావలెఁ బదభ్రష్టు లెవ్వరును గాకుందురు గాక! అని యార్తుఁడై విలపించుచుండెను. వానిఁ గాంచినకొలఁదిని నవవీరుని హృదయము నీరై పోవుచున్నది. అప్పుడు,

నవ—మహాశయా! నీ యుదంత మేమో చెప్పుము.

వృద్ధు—ఉదయాదిత్యచోళుని సైనికులు నాహాయాను...

సంహరించి యాస్తినంతయు దోఁచుకొని యింటికి నిప్పంటించివేసిరి. ఇంక నా నిరర్థకమైన జీవనము భూభారమునకే కాని మఱి యెందుల కక్కఱకు వచ్చును?

నవ — ఈఘోర మెందు జరిగినది?

వృద్ధు — ఈ కళ్యాణపురమునందే.

నవ — ఎప్పుడు?

వృద్ధు — ఎప్పుడో కాదు. ఆశవములు దహనసంస్కారములైన లేక నాకంటిలోఁ గేరలాడుచున్నవి. నాచిన్నిమనుమలు [illegible] నా కన్నుల యెదుట [illegible]చియున్నట్లే యున్నారు. నా యుద్ధాంగి........ అని మూర్ఛపడిపోయెను. వానిని [illegible] శైత్యోపచారములు చేసి లేవనెత్తిరి.

నవ — [illegible] తసేపు ముఖమావుకొని జరిగిన పర్యవసానముఁ జెప్పుము.

వృద్ధు — నిన్న మధ్యాహ్నమువఱకు మే మందఱ మానందముగాఁ గాలక్షేపము చేయుచుంటిమి. [illegible] మూఁకలవలెఁ [illegible] [illegible]లు మార్గముపైఁ గొంతసేపు మాతోఁ [illegible] పోరాడి పుర ప్రవేశించి నిర్దోషులైన ప్రజలను బాలురనక వృద్ధులనక నిర్దయులై పురదేవతకుఁ గఱకుగరవాలములఁ [illegible] బలి యొసంగిరి. ఎవ్వరును [illegible]. నావంటి వృద్ధజంబుకము లేదబున్న నేమికార్యము? బలవయోపేతులైన నవవయస్కు లందఱును మడిసిపోయిరి. ప్రాచీనపుస్తకభాండాగారము లెన్నియో తగులఁబెట్టఁబడినవి. అందెన్ని మంత్రశాస్త్రములు, ఎన్నెన్ని ధర్మశాస్త్రములు, ఎన్ని శిల్పశాస్త్రములు, ఎన్ని కృషి వాణిజ్యచరిత్ర గ్రంథములైన నుండవచ్చును. అవియన్నియు నగ్నిహోత్రున కాహుతి యైపోయినవి. అదే కట్టెదుటఁ గనఁబడుచున్న ధూమ్రమురాశి. దాని ప్రతీకారము నీవుదక్క నొరులెవ్వరును సేయలేరు.

అనిన నవవీరునకుఁ బుస్తకభాండాగారములు తగులపడినందున

కింతయు దుఃఖమువచ్చినది. దానికిఁదో డనదల హింసించినదియుఁ దల పోసి యొకటిరెం డశ్రుకణములను రాల్చెను. మఱియు వృద్ధునితో,

నవ — నీ జాయాసుతులను దెచ్చి నే నొసంగఁ జాలను. వారూ హాలు చొరరాని నిర్గ్రాంపదమున కప్పుడే ప్రయాణము చేసిరి.

అని కత్తి నిఁదీసి ఓభూసురవర్యా! సికేకాదు దేశమునకును జాతికినిచిర కాలమునుండి మహానర్దాయకులైన చోళాధములను వేనవేల నే సినిశిత ఖడ్గధారకు బలియొసఁగి హూవసఁగించెదను. నీవు నీవంటివారు నుతెవ్వ రైననున్నచో వారిని దోఁడుచేసికొని మీని పథ్రుస్తకములను గాపాడు ము. నీ దారపుత్రులిక్కడ వగవకుము. వారును నీవును నిప్పటికి నశిం పవలసిన వారలే కాని పుస్తకము లట్టివిగావు. మన భారతదేశమునకు బీఱు. ివని ధనము. ఎందఱు పరరాజులు దేశము కొల్లగొట్టి భక్షించి నను మనము పుస్తకములమూలమున సంపులను దేశమునుఁ బరిపాలిం చుచున్నవారమే యగుదుము. మనయార్యులకిట్టిగానము లవి యొప్పు డునుఁ బాడుచుందురు. అదే మనకు గావలసిన మహాభాగ్యము.

వృద్ధు — ఇంక నేను నావిచారమునుఁ బరిత్యజించితిని. నీయాదే శముచొప్పున దబ్బావశేషములైన గ్రంథములనుఁ జేర్చి దేశభక్తులతోఁ బ్రభువైన నీసేవకు నంసిద్ధుడనై యుండెదను. ఇందుకొరకు నాకుఁ గొం తవ్యవధి కావలసియున్నది. ఆపత్సొర్యంత మోపికపట్టి దండయాత్రను నిలిపి వెనుకకు మరలుట మంచిదని తోఁచుచున్నది.

పిరునికన్ను లెఱ్ఱవడియెను. కోపముచే వానివదనమండలము తప్తమైనది. 'నేనేల వెనుకకుఁ దిరిగిపోవలయును ?" అని కఠినముగా నిప్పు లురాలున ట్లడిగెను.

వృద్ధు — నా యుద్దేశ మదికాదు. నీ వీ స్వల్పసైన్యముతోఁ బరివంథి రాజమండలమును దాఁటుట కడుదుర్లభము. నీ కపజయము వచ్చినయెడల ని న్నొకనావఁ జేసికొని విపదబ్ధిని దాఁటు నున్న మము బోంట్లక తెగని దుఃఖ ములపాలు గావలసియుందును.

నవ — ఎంతవఱకుఁ గాకతీయాంధ్రులమైనఁ బ్రాణము లల్లాడు చుచుండునో, అంతవఱకు శత్రురాజులకు జయ మసంభవమని నమ్ముము. వారి సైన్య మింతగాదు మఱివేయింత లుండినను నేల యీనినట్లు లోక మావరించి దుర్భేద్యమైనను మాకు లెక్కలేదు.

వృష్ణి — సరే! దుష్టవర్తునకు సర్వదా హానియే సంధిల్లును. శ్రీరాముని యల్పమైనబాణమునకుఁ గామసంచారులైన దానవులుభస్మీభూతులై పోయిరి. రాముని బాణమునం దేమిశక్తియున్నదో పామరు లుగ్రహింపలేరు. మేము నీశక్తి తెలిసికొనఁజాలము. జయము మహారాజా జయము.

రెండవ ప్రకరణము.

యుద్ధము.

రేయుంబవళ్ళచేఁ గాలపరిమాణము పెరుఁగుచున్నదియో తఱుఁగుచున్నదియో తెలియదు. దినములు గడిచినకొలఁదిని కాలమునకు ముదిమి గాంత్రిము రాలేదు. కాలమునకు దినములునిమిత్తమో దినములకుఁ గాలమునిమిత్తమో చంద్రచంద్రికలవలెనవి యెడతెగక ముంపుచున్నవి. కాలము జగత్సృష్టిని బ్రతినిమేషమును దనతోఁ బాటు మార్చివేయు చున్నదని కొందఱిమతము.

మెఱుఁగుమఁ బుర్వులవలె మినుకుమినుకు మనుచుక్కలు మింటి యం దెన్నినాళ్ళకును నట్లే వ్రేలాడుచున్నవి. సముద్రమునందుఁ దరంగములు సుడివడి యొడ్డునకు వచ్చి తలమోఁదుకొనుట మానలేదు. నేఁడు పర్వతముల యౌన్నత్యమునకు లోటువడినదనుట కంతకన్న లనువ

పడదు. కొన్నిటియందు మార్పును గొన్నిటియందు స్థిరత్వమును నైజ విలసనమే కాని కాలమున కుత్తరవాదిత్వములేదు.

ఉచ్ఛ్వాసవాయువువలె నసంకల్పముగా నుదయించిన సూర్యుఁడు నేఁడాగిపోయినయెడలఁ గాలముగాని దినములుగాని లెక్కింపఁబడవు; కావునఁ జంద్రసూర్యులు కాలాధ్యక్షులని చెప్పవచ్చును. అందొకఁడు యోషధీనాథుఁడు, రెండవవాఁడు కర్మసాక్షి. వీరిమూలముననె జగత్ప్రకాశములు గోచరించుచున్నవి.

యౌవనము పగిలినకుండలోని జలమువలెఁ దఱిగిపోవుచున్నది. పండినఫలమునకుఁ బతనము దుర్నివార్యమైనట్లు మరణమువచ్చుచున్నది. కమలములపై మంచువలె ముదిమి ప్రవేశించుటకు కుతూహలమగుచున్నది. కరతలమునుండి జలము కారిపోవునట్లు వాయువులు పోవును. వ్యాధిబుసలు వునందు సారెతీగవలె నాశ పెరుఁగుచున్నది. పర్వతమునుండి ప్రవహించునదివలె శరీరపాటవము దిగజాఱుచున్నది. వింటినుండి విడిన బాణము వలె సుఖములు పరువులెత్తుచున్నవి. అరఁటిచెట్టులోని భాగమువలెనిస్సారములైన వ్యవహారములు విరక్తిని గలిగించుచున్నవి. దేనిచే నీదుఃఖముల మరల నాపాదిల్లవో అట్టిసుఖకరమగు వస్తువు ఈసంసారమునందు లేదు. లేదని యెవ్వరైన నూహించుచున్నారా? లేరు.

కల్యాణఘంటను శోభనిస్వనముగా మ్రోగించి [illegible] చుచున్నారు. తల్లుల యొడలందలి పిల్లల నఱికివేసి [illegible] యాక్రందనరవముచే దిశలు మాఱుమ్రోగుచున్నవి. [illegible] నిరపరాధుల మని అనాథులమని సంహరింపవచ్చువారిని బతిమాలుచున్నారు. కాని వారు నిర్దాక్షిణ్యతతోఁ దెంపుగా మొండెము నుండి తలలు వేఱుసేయుచున్నారు. వధానంతరభూమియు [illegible] చుండెను. అది మూఁడవదినము.

ఒక కొంత సైన్యము ఉత్తరదిశనుండి వచ్చెను [illegible]

దృగ్గోచరమైనది. వధలు మూనివేసి చోళసైనికులు సమరసన్నాహులై శస్త్రములను దూసి వ్యూహాకారముగా నిలువంబడిరి. ఆవాహినీమధ్య మున నౌకధ్వజము పాఁతియున్నది. రణదుందుభివాద్యములు కోలాహలము గా మ్రోయింప నారంభించిరి. సైనికు లావేశభరితులై హుంకరించు చుసింహనాదములు సేయుచుండిరి. అదియొక పెద్దవిహ్వలదృశ్యము.

ఈసైన్యము సిద్ధుఁడను దండనాయకునిచేఁ బరిరక్షింపఁ బడుచు న్నది. వాఁడుకవచముచేఁ గప్పఁబడి దారుణాస్త్రశస్త్రబాణతూణీరము లచే నలంకరింపబడి భయంకరముగాఁ జూపట్టుచు డెను. వానిశిరోవేష్ట మునందతికఁబడిన మణియందు సూర్యుని కెంజాయలు ప్రతిబింబితము లగుచున్నవి. వాఁడు సేనమధ్య నిలువంబడి వారిని సంబోధించి "ఈ కల్యాణనగరవాసులు విద్యాగర్వముచే రాజకీయము లన్నియు మాకుఁ దెలియును. మే ముదయార్కునకుఁ బన్నులియ్యమని మనచక్రవర్తిని నిరసించినందులకుఁ దగినశిక్ష ననుభవించిరి. వారిపక్షమున నెవ్వరో మన పై కెత్తి వచ్చుచున్నారు. వారికిఁ దోడుగా వీరినిఁగూడ మాపడఁగించి యమసదనమున కంపివేయవలయును." అని యుపన్యసించుచుండెను.

దూరముగాఁ గనుపించిన రిపుసేన సమీపించినది. అందలి వా రప్పుడే కోటగోడదాటి వచ్చుచున్నారు. వారికేతనసమూహములు [illegible] లఁ గలిసి యారణ్య[illegible] నొప్పారుచున్నవి. [illegible] వనం తునివలెఁ మన నవవీరుఁ [illegible]. వానిఁ గాంచుటతోడనే సిద్ధు సిగుండె లనంకల్పముగా [illegible] పోయెను. నవవీరుఁడు సేనతో సమీ పించి తన సైన్యమును కెలఁగత్తి "[illegible] దు మీ రప్పుడప్పుడు [illegible] శత్రువులు వీరే. ఈ దుర్మార్గులను మన మీ వేళసూర్యుఁడు గ్రుంకక ముందే హతమార్చి వీరి క్రొన్నెత్తుటిచే మన మాయుధములు గడుగవలయును" అని పరాక్రమము రేకెత్తునట్లు సుగంభీరవచనముల

పలుకుచుండెను. అప్పు డుభయసేనామధ్యమున నిలచిన యాతఁడు పార్థునికయి గీతలుపన్యసించు శ్రీకృష్ణునివలెఁ దోఁచెను. అంత నిరువాఁగుల సేనయుఁ గలియఁబడెను.

యుద్ధము ఘోరముగాఁ గాసాగనారంభించెను. వేనవేలు తలలు తెగి ర్యాళ్ళపై బంతులవలెఁ దూలుచున్నవి. మొండెము లవ్యక్తనాట్యములు సేయుచుండెను. రక్తముప్రవాహమువలెఁ బర్వతమునుండి నేలకుఁ బ్రవహించి గడ్డలుకట్టి పోవుచున్నది. శస్త్రాస్త్రములు రాపాడిన ధ్వనులు మిన్నులు ముట్టుచుండెను. వీరయోధులకాయములు పూచినమోదుగ వృక్షములవలె రక్తసిక్తములై యున్నవి. వరుణాదిగ్నిలంకరించిన భానుఁడును రక్తరేఖలచే జగమ్మును ముంచివేసెను. ఎక్కడఁజూచిన నరుణకాంతిచ్ఛటావహమైధూమ్రమునఁ గలితమహాకోలాహలము మూర్తనాదములచే భయంకరమైయున్నది. కోశస్థనిసాలు చాలవఱకు క్షీణించిపోయెను. దుర్గద్వారమునమాత్రము దట్టముగాఁ జేరుకొనియుండిరి. నవవీరుఁడు సంపూర్ణపరాక్రమమున విక్రమించి యెదిరిసైన్యమును వొంతరవొంతరలుగాఁ దునుమాడుచుండెను. ఒకింతసేపటికావ్యూహమును భేదించి సిద్ధుని సమీపించెను. వృద్ధుండగు సూసిద్ధుఁడా క్షుద్రుండైనను వీరయోధుని సాహసౌదార్యములకు మిక్కిలి నచ్చెరువడియెను. వాని సౌందర్యరూప శోభావిలాసములు పరిమిర్చనముగా నా రాజపుత్రుని మనసు గ్రహింపుచుండెను. నవవీరుఁడు వానిని భాగ్యముగా [illegible] ముఖ్య రెండుమూడునిముషములగుచున్నంగా నాఁగెను. సిద్ధుఁడు సాహసించుచు సమ్మతముగఁ దనడాలునఁ దప్పించుకొని యక్కోచితముగా నిలువంబడియెను. వాని యుద్ధముద్ధతిమహా విశేషమును నవవీరుఁడు మిగులఁగొనియాడెను. సిద్ధుఁడు మందస్మితవదనుఁడై యిట్లనియెను.

సిద్ధు — మావంటి మహావీరులతోఁ గలిసి కొలఁబడుటకు సాహసింపకుము. నీకంతటికౌశలము లేదు.

నవ — (కోపఘూర్ణితవదనుఁడై) నారక్తనాళములయందుఁ గాక

తీయరాజవీరుల వీరరక్తము స్వచ్ఛమైగంగావలిలమువలెఁ బ్రవహించుట లేదనుకొంటివా ? మీ చోళాధముల కకాలమృత్యువో యనఁదగు కర వాలము నాకరమునఁ గ్రాలుచుండుట లేదనుకొంటివా? పౌరుషము మొక్కవోయినట్లు పలికెదవేటికి ? అని మఱియొక దెబ్బకొట్టెను.

అది తలపైఁ దగిలినది. కవచ ముండుటవలన నఱుకులోనికి దిగ లేదు. సిద్ధుఁడాగ్రహముచే మండిపోయెను. ఇరువురును గలియఁబడి ఘోరముగాఁ బోరాడుచుండిరి. సిద్ధునిగుఱ్ఱము గాయములచే నేలఁగూలవలసివచ్చినది. దానితోఁబాటు సిద్ధుఁడును బడిపోయెను. ఉంకించి లేవ నెంచెను గాని అదివానికి సాధ్యముగాలేదు. వాని కేతువు తునియలై పోయినది. పరికయాకాలసన్నిభమైన యాపోరాటమున సిద్ధుని దురవస్థను సైనికు లెందరో సాహసించి తొలఁగద్రొబ్బపోయిరి కాని నిష్ఫలమైపోయినది. అప్పటి కప్పుడే సంజపడినది.

సూర్యుఁడు తన్ను కోరుచుకొని పోవువీరులకు స్వర్గమార్గమును జూపించుటకుఁ జడిచెనేమో యనునట్లు అంతరించిపోయెను. ఆనాఁటివిచ తిచంద్రుఁడు నవచంద్రహాసమువలె నభోవిధి నలంకరించెను.

నవవీరుఁడు గుఱ్ఱము దిగి గదాదండము బాహాదండమునఁ ద్రిప్పుచు సిద్ధునిఱొమ్ముపై మృత్యుదేవతవలెఁ గూర్చుండెను. సిద్ధుఁడత్యంత సన్నిహితమైన మృత్యువున కనివార్యమని తలపోసి యీర్ష్యతో నవవీరు నుపలక్షించి కన్నులు మూసికొనియెను. ఇంకను జీవింపవలయు నను నైహికవాంఛాకల్లోలినీ వీచికలు అంతరంగ సాగరభూమిపై దృఢముగాఁ గొట్టుచుండుటను వాఁడుగ్రహించి చిరకాలాశ్రితయు నున్న తనశస్త్రమిప్పుడు తనప్రాణరక్షణమునకుఁ దగదని వసర్జించి యెట్టయినా యేపాయమున నవవీరుని గెలువవలయునని సంకల్పించుకొని కన్నులనుండి నీరు విడువ నారంభించెను,

నవ—సిద్ధునికత్తిని దూరముగఁ దనగదతోఁ ద్రోసివైచి యా

తనిఁ గాంచి "యేల నీవిట్లు దుఃఖించుచున్నావు? ఇంతసేపటినుండియుఁ బలికిన యుత్తరకుమారప్రజ్ఞలు మంటఁగలిసినవా? ఇప్పుడు నీకుఁ బ్రతుకుపై నాసపుట్టుకొన్నది కాఁబోలును. అయిననేమి? అనికత్తిఁ దూసినిన్నుఁ బట్టుకొన్న నాకృపాణము నెట్లువిడిపించుకొనఁజాలుదువు? అనివార్యమైన యీకాలసర్పము నీయసువులు పీల్చుటకు వ్విళులూరుచున్నది. నీశిరశ్ఛేదనముతో గాని దీనికిఁ దృప్తి తీరదు ఇదే నఱికివేయుచున్నాను. సిద్ధముగా నుండుము. ఇంతటితో నీపాపచారిత్రము ముగియనున్నది." అని కత్తి నెత్తెను.

సిద్ధు—ఓవీరుఁడా! ఆఁగుమాఁగుము. నేను నాకుచితమైన వీరశయన మలంకరించుటకు సిద్ధముగా నున్నాను. నేను నాయాశలన్నియు వదలి ప్రాయోపవిష్టుఁడనై యున్నాను. నేను మృత్యుకోరలనందున నగము నొక్కఁబడి యున్నాను. నాజీవితాశలన్నియు నన్నుఁబాసి యామడ దూరము పోయినవి. నాకు కాలము సమీపించినది. నేను నాజీవితకాలమున నాచరించినపాపములకొఱకు దైన్యముతో వగచుచున్నాను. అందుకొఱకుఁగూడ నిప్పుడు నాకుఁ జింతలేదు. ఒక్కదాని కొఱకు—

నవ—అది యేమి?

సిద్ధు—పాపి పుణ్యాత్ముఁడైన మహానుభావునిచేతఁ జచ్చినయెడల వానికి స్వర్గలోకసంప్రాప్తి యగునని ధర్మవిదులైన పెద్దలచే వినియున్నాను. పరకాంతాలోలుఁడైనరావణుఁడు రామచంద్రునిచే వధింపఁబడి పుణ్యలోకవాసి యయ్యెను. శిశుపాలుఁడు విష్ణుచక్రనిహతుఁడై పరమేశ్వరునందు లీనమయ్యెను. ఇట్లెందఱో కలరు.

నవ—ఇప్పుడు నీ కాప్రసక్తి యెందులకు?

సిద్ధు—నేనును నొకపుణ్యాత్ము......

నవ—నీ కున్నసంశయ మెట్టిది?

సిద్ధు—వాచఱచిన వాని వధింప రాని—

వాని మనోభీష్టము నవవీరుఁడు గ్రహించి వానిఱొమ్మునుండి లేచుటకుఁ బ్రయత్నించెను.

అప్పుడొకస్త్రీ వ్యక్తి ప్రసన్నమై "రాజా! వలదు! వలదు! చేతఁ జిక్కినవైరిని విడువవలదు." అని కేకలువేసెను. అప్పటికి నవవీరుఁడు వానిని విడిచి లేచినిలువంబడియెను. ఆప్రయత్నము నిష్ఫలమైనందులకు నిరుత్తరురాలై గోడమీఁద వ్రాసినచిత్తరువువలె నిశ్చేష్టయైనిలిచిపోయెను. తోడనేసిద్ధుఁడుపరిత్యజించిన కత్తినిమఱల స్వీకరించియాస్త్రీమూర్తి తలనఱకఁబోయెను. ఆవిపరీతపరివర్తనము నవవీరుఁడు గ్రహించి "ఓరీ! దురాత్మా! ఆఁగు మాఁగుము" అని సంవిధానముచేసెను. అదివాఁడు లక్ష్యముసేయునట్లుగాఁ దోఁచలేదు. తోడనే సమీపించి వానిఖడ్గహస్తము నొబట్టుకొని "ఏల స్త్రీయబలను వధింప నుంకించుచున్నావు?

సిద్ధు—ఏల యనెదవా? నామృత్యువునకీమె పురికొల్పుచున్నది కాదా?

నవ—నేను నిన్ననుగ్రహించి విడిచితిని మఱి నీదారిని నీవు వెడలిపొమ్ము. ఈయువతి జోలికేలఁ బోయెదవు?

సిద్ధు—నే నీమెను విడుచువాఁడను గాను.

నవ—స్త్రీవధము ధర్మవిరుద్ధమని యెఱుంగవా? వలదు. వెడలి పొమ్ము.

సిద్ధు—,,అందఱును నీవంటి వెఱ్ఱిబాగులుండరు. అట్లు నేనుసామాన్యముగా వదలిపోవుటకు రాలేదు. ఇక్కడ నాయంతమో దీనియంతమో కావలయును. నాచెయ్యి వదలుము. నే నిప్పుడీమురాత్మురాలిని రెండు తునకలుగాఁ జేయనిదే యిందుండి కదలువాఁడనుగాను." అని అని చెయ్యి వదల్చుకొనఁ బోయెను.

నవ—ఆశ్చర్యమగ్నమానసుఁడై 'దురాత్మా! నాచేతులనుండి తప్పిపోయితివనుకొంటివా? అనితనవాడితలవారిని శిరము రెండుగానఱికి బల్లెముకొనకుగ్రుచ్చి పైకిలేవనెత్తెను.

సేనానిశిరము వీక్షించినతోడనే హతశేషమైన చోళసైన్యము పంచబంగాళమై పోయినది యుద్ధమాఁగి పోయినది. రణదుందుభులు మ్రోఁగలేదు.

మూడవ ప్రకరణము.

నూతనయువతి

ఆ యువతి యట్లే నిలువఁబడి యున్నది. ఆమెదృష్టి నవవీరుని వంకనుండి మరలలేదు. నవవీరునివంకనుండి మరలలేదు. నవవీరుఁడామెను నచ్చెరువుతోనవలోకించి „కాంతా! నీవెవ్వతెదానవు" అనియడిగెను

„నే నిప్పుడు నీ దాననే."

„అనఁగా నేమి?"

„హంతకుని నుండి నాప్రాణములను రక్షించితివిగావున నీకు నే నాత్మీయముగా ఋణపడియున్నాను. కావున నేను నీదానను."

„నీవు మిగుల సాధుస్వభావము గలదానివలె నున్నావు. నీవంటి యువతు లుండుటచే దేశమునకుకూడఁ గీర్తి రాఁగలదు. నీ నుండి నాకెద్దియుఁ బ్రతికార మవసరములేదు. నీవుపోయి నీ నికేతనమున సుఖముండుము. నీకు శుభమగును గాక." అని వెనుకకుఁ దిరిగిపోఁబోవుచున్నాఁడు. ఆయువతి వానిని వందనపురస్సరముగ వారించి,

„దేవా! నేనెవరివలనఁ బ్రాణములను గాపాడుకొనఁ గలిగితినో వారి శుభనామాక్షరములైన స్మరించుకొన వలదా? అదియైనఁ బ్రసాదించి పోవలయును."

„నాపేరు కాకతీయ ప్రతాపుఁడు."

„అట్లైన నేను భ్రాంతిపడి యుండలేదు."

,,ఇదివఱకు నీవు నన్నెఱుంగుదువా ?"

,,తమ్ముఁడా మెఱుంగనివా రున్నచో నీపేరు విననివారును గలుగవచ్చును. రేయుంబవళ్ళును, విధియు, ధర్మదేవతయు నీశ్వరసృష్టియందివి యాస్తికము లయ్యెనేని నీవంటి యార్తరక్షకుఁ డొక డుండునని మే మెఱుంగుదుము."

,,అల్పజ్ఞుఁ డైనమనుష్యు లేదేని రక్షణ మొనరించిన నది యీశ్వరోద్దేశమును నెఱవేర్చుటయే కాని యం దెవ్వరిఘనతయును లేదు. సమస్తమును విధిచేయుము.

,,పాతకేశుఁ డైన యీకళ్యాణపురవాసులను గాపాడితివి. కాని దుష్టుఁ డైన యుదయాదిత్యుని దుఃఖమూడకున్న దేశమెల్ల శాంతినిఁ బడయఁగలదు ?"

,,నా భావిప్రయత్న మదే."

,,మహారాజునకు జయమగుగాక ! నే నంతటిమాట వినఁగలుదునా ?" యని నోఁచుకొని యుంటిని. 'ఇందులో నీదాసి యాలోచనమును నొకింత వినవలయును. ఉదయాదిత్యచోళుఁడు మాల్యవంతపురాధీశుఁ డైన తైలపదేవుని యూతఁ జేసికొని యున్నాఁడు. వానిని బంధించి వచ్చో సితని నిరాయాసముగా నిగ్రహింపవచ్చును."

,,మధ్యదారి నుదయాదిత్యుఁ డడ్డుకొనఁడా ?"

,,అట్లు రాకుండునట్లు నేను బ్రయత్నించెదను."

అందుల కాశ్చర్యపడి ,,నీవు ఉదయాదిత్యున కేమైనఁ జుట్టమవయ్యెదవా ?"

,,కాను."

,,స్త్రీస్వరూపిణి వైన నీ వెవ్వతెవో నా కెట్లు తెలియును?"

,,నా పేరు వకుళ యని మాత్రము జ్ఞాపకమునం దుంచుటకు వేఁడుచున్నాను. నేను వెళ్ళిపోవుచున్నాను."

"మాల్యవంతమున కేమార్గ ముదితమో చెప్పఁగలవా ?"

ఉత్తరపుదిక్కుగా నేఁగు డని వ్రేలితోఁ జూపుచు "ఇది యుక్త మైనదారి. ఎప్పటనైనఁ బాట నీ చెవిం బడెనేని యచ్చటికొగ్గారి - విచ్చేసి మఱివెళ్ళుము."

నాల్గవ ప్రకరణము

కాకతీయ చరిత్రము.

ఈ కాకతీయ వీరప్రతాపరుద్రదేవ మహారాజును గూర్చి మా చదువరు లెవరనియు, సీతఁ డిదివఱ కనామధేయుఁడై బెండెపోటు గాం డ్రను సమకూర్చి దేశములు కొల్లఁగొట్టుచుఁ గొండకనుమలమధ్య దొం గరాజ్యము స్థాపించి తిరుగాడు సామాన్యుఁడేమో యనియుఁ దలపోయు దురేమో ! సామాన్యముగా నార్యావర్తనమునఁ గాని మఱి యేయితర దేశములందుగాని పెద్ద పెద్దమహారాజు లని కీర్తిగాంచి నిరంకుశాధికార ము చేసినివారంద ఱించుమించుగఁ [illegible]లుత దొఁగవుడుమృత్తి నుండి పైకి లేచినవారే. ఈప్రతాపుఁడు మాత్ర మట్టివాఁడు గాఁడు; గాని వీనిపూ ర్వులు త్రిలింగదేశమునా నేకచ్ఛత్ర[illegible] ఏలి[illegible] వర్గులకు సామంత మండలాధికారులుగా నుండి [illegible] వతిక్రమించి బహుదేశములు జయించి [illegible] చిరి. [illegible] వన్నియు వాసికిఁ గాంచిరి. [illegible] వ్యాపించిన మొదటి ప్రోలరాజునకుఁ గొమ్మకైన త్రిభువ[illegible] ధ్రదేశమునం దొకచిన్నభాగము[illegible] "సమస్త భువనాశ్రయ శ్రీపృథ్వీవల్లభ మహారాజాధిరాజ [illegible]

మభట్టారక బిరుదము'' తాను ధరించి సబ్బిసాయిరా మండలమును బరి పాలించుచు హానుమకొండ రాజధానిగా జేసికొని 'కాకతి' యను జైన దేవత నారాధించి తన వంశనామముగాఁ జేసెను.

తరువాత నీతనిపుత్త్రుఁడు కాకతి ప్రోలరాజు రాజ్యతంత్రజ్ఞుఁడైన మహాయోధుఁడు. చాళుక్యచూడామణియైన తైలపదేవునితో యుద్ధము జేసి క్రీస్తుశకము 1126, 27 సంవత్సర ప్రాంతమునఁ గొండపల్లిసీమకుఁ బరిపాలకుఁడుగా నుండి వెంగీపురమును దగ్ధముజేసెను. గోంకరాజును గోవిందదండేశ్వరుని నిర్జించి ఈడప్పను బంధించి విడచిపెచెను. ఇట్లనేక పరివంధి రాజమండలమును హతమార్చి విస్తీర్ణమైన మహారాజ్యమాం ధ్రధేశమున సంపాదించి సర్వతంత్ర స్వతంత్రుడై త్రిలింగ సామ్రాజ్య మును నిర్మించుటకై పునాదు లేర్పఱిచెను. అప్పుడు నలువంకల విరో ధాగ్ని రగుల్కొనినది. జగతి కేసరి యని బిరుదుగాంచిన యీ బిరుదు ప్రోలరాజు అకస్మాత్తుగాఁ బరలోక గతుండయ్యెను.

అతనికొడుకు వీరప్రతాపరుద్రదేవుఁడు క్రీ.శ. 1140వ సంవత్స రమునఁబట్టాభిషిక్తుడయ్యెను. ఈతఁడే మహాకథానాయకుఁ డగు ప్రతాపు డు. తండ్రిని సైతము పరాక్రమమున మించినవాఁడై యాతండేర్పఱిచిన పునాదులపైఁ దిలింగసామ్రాజ్యభవన నిర్మాణమును గావించి సుస్థిర మైన యశమును సంపాదించెను.

ఎనిమిదవ శతాబ్దములో రేనాటనిఁ బరిపాలించిన ప్రాచీన నాం ధ్ర చోళులు వర్ధమానపురమును రాజధానిగాఁ జేసుకొని ప్రజాపాలన ము సేయుచుండిరి. దీనిసిబట్టి పదునొకండవ శతాబ్దమునందుఁ గరికాల చోళాన్వయుండును గాశ్యపగోత్రుఁడును నైన భీమచోళన్నపాలుఁడు ప రిపాలనము సేయుచుండెను. ఈతని కొడుకు గోకర్ణుఁడు వాని మనుమఁ డే యుదయాదిత్యచోళుఁడు. ఇతఁడుకొన్ని నూతనచట్టముల నిర్మాణ ముచేసి ప్రజలనుబీడించు సుంకముల నన్నిటినో యుతికిదేశమును [illegible]

రిపాలనకు లోఁబఱిచెను. కల్యాణపురవాసు లందుల కతిక్రమించుటచే వారినెల్లఁ దనప్రధానదండనాయకులను బంపి చంపించెను. ఆదాగుణవశ నాపి దేశముద్ధరింపవలయునని ప్రతాపుఁ డకస్మాత్తుగాఁ దనకుఁ దెలిసిన వార్తననుసరించి పోలవాసమునుండి పరిమితపరివారముతో సత్వాహా ఘుఁడై బయలుదేఱెను. అది వెనుక ప్రకరణములందుఁ జదువరులకుఁగో చరమైన యంశమే.

---

౫ వ ప్ర క ర ణ ము.

ప రా భ వ ము

ఆ కల్యాణపురమునుండి ప్రారంభమైన పర్వతపఙ్క్తులుత్తరముగా బహుదూరము వ్యాపించి వింధ్యపర్వతశిఖరములతో దాదాపు సమావేశములగుచున్నవి. తత్పరిసరప్రదేశములు కొన్ని రమణీయములై వింత విన్నాణములను గూర్చుచు వనలక్ష్మికి నిలయములై మహానందదాయకముగా నుండెను.

ఆదినములు నిరంతర కలహసముత్పాతంబులచే దేశమున నరాజకము మెండై తగిన పరిపాలనావిధాన మంతయు తగ్గి పోవుటచేఁ జోరనిశాచరులకు జనపదంబులు ఘంటాపథంబులై పోయినవి. నేఁటిభయముచేత నీ వనప్రదేశములు మనుష్యసంచారము లేక నిర్జనములై సంక్షుభితములై దిగులును గలిగించుచున్నవి. ఎవరికిని నాఁటనుండియు నల మహామహీధర విహారసాహసము సమకూడనేలేదు. యా యదృష్టవంతులు సృష్టివైచిత్ర్యములు, ప్రకృతిసౌందర్యవిలాసభాసమానంబులు. అరణ్యక నానాముఖసత్వసంచార సమ్మర్దములు కుప్పతిప్పలుగాఁజూడఁగలభాగ్యమునకుఁ బోయియుందురు. ఈపర్వతసమూహాముల యందొక దుర్గ

మహైన లోయయొకటి యున్నది. అది కల్యాణపురమునకుఁ బోవువారికి సులభమైనత్రోవ. దానికీవలిత్తట్టున నొక పెద్దసమప్రదేశము తీవ్రముగాఁ బొలుపెలయేళ్ళచేఁ బ్రకాశమగుచు నెంతయు నేత్రోత్సవము సేయుచుండెను.

ఆ నలువంకల గిరిదరీముఖములనుండి నిర్ఝరీప్రవాహములు దిగివచ్చుచుండెను. వచ్చి యొక పెద్దనదియందుఁ బడి తత్పార్శ్వములిన సీమలయందుఁ దుషారకణంబుల జల్లుచు కలకలధ్వనులు సేయుచు మనోహరముతో విలాసము లీనుచు పడిపడిగాఁ బొలుచుండెను.

విహగకదంబులు పర్వతశిఖరముల పై కెగసి కుహూకలస్వనంబులు సేయుచు గంధర్వగానములను స్ఫురణమునకుఁ దెచ్చుచున్నవి. కొన్ని మధ్యమధ్య నుత్సాహముతో నాకసమువంక లేచిపోవుచునొకటి రెండు వలయములు తిరిగి దేలకుటికి నదీతటంబునఁగూర్చుండి రెక్కల నల్లార్చుచు నెంతయు మోదము నొడఁగూర్చుచున్నవి.

ఇప్పుడు మా పాఠకమహాశయులే స్వభావసుందర వినూతనవనమునందు మానసాశ్వులనుఁ బ్రయాణము చేయించుచున్నారో యావనమం నేఁడు మిక్కిలి యానందమునకు నిలయమైయున్నది.

ఒకమేఘపుఁదునుక యప్పుడే యాప్రదేశమునఁ గల్లంపి జల్లినట్లు వర్షించి యాకాశరంగమునుండి నిర్గమించినది. ధూళిధూసరపరిత్యక్తమైన యాకాశపు నీలిరంగులు ప్రకృతములైనవి. ఇప్పుడు వర్షించెడు మేఘములు లేవు. తెల్లని నిగ్గులుఁదేఱు మబ్బులు గగనవీధి నలముకొని జావళు దీర్చియున్నవి. తీవ్రముగా వీచు వాయుప్రవాహములచే నవి బర్హిని మేవమును నూతన పరివర్తనములను బడయుచున్నవి.

పచ్చికపట్టు రేకెత్తి మృదులమై యున్నది, ప్రాచిన పచ్చని ఫల వృక్షములు నానందవారాశిని ముంచి యెత్తుచున్నవి. మనుష్యసంచారము బొత్తిగాఁ గానరాలేదు. మృగములు విచ్చలవిడిగఁ దిరుగాడుచున్నవి. లేళ్ళకదుపులు చెంగుచెంగున దాఁటుచు వచ్చి నదీజలను లానియాని

పరువిడుచున్నవి.

దక్షిణదిశనుండి భేరీభాంకృతులు మ్రోఁతలు భయంకరముగా వినవచ్చినవి. ఆధ్వనికి పక్షులన్నియు నెగిరిపోయినవి. హరిణకుణకంబు పలాయనముగా పోయినవి. గానము లన్నియును మాటుమణఁగినవి.

ఇప్పు డేజంతువును గానరాలేదు. ఆవల నొక్కముహూర్తమాత్రమున మఱియొక క్రొత్తసింగారము గైకొన్నది. ఒకపెద్దసైన్య మీ వనరంగబ్రదేశ మలంకరించినది. వారెన్నియో సింగుణులఁ బూరించుచు దుందుభుల మ్రోయించుచు నొకయున్నతస్థలమున ధ్వజమును నాఁటిరి. ఆ స్రవంతీతటంబున సరుసగా గుడారములను నిర్మించి యందందును విడిసియుండిరి. కొంతసేపటి కక్కడ నొక మహానగర మేర్పడియెను.

వెనుకనుండి గంధపల్లకులు దాసీజనపరివేష్టితములై వచ్చినవి. అందుండి యువతులు స్త్రీలు దిగి శిబిరములోనికిఁ బోయిరి. ఆ గుడార మన్నిటికంటె రమణీయముగా నున్నది. దానియెదుట నొక మేజాబల్లయును గుర్చియునువేసి వానిపై నమూల్యమైన రత్నములచేతను నాణెముత్యములచేతను ఖచితమైన గలేవులను బఱచిరి. ఆకుర్చీపై వడిదిరిగినమీసములను దెనవేయుచు నొకదీర్ఘకాయుఁడు వచ్చి కూర్చుండెను. వాని తలపైఁ దురాయిచేఁ జెన్నారుచున్న నుళ్ళాయి యమర్పఁబడి యున్నది వాని యెదుటఁ జేతులు జోడించుకొని కొందఱు నిలువంబడియుండిరి. ఆతఁడు భయంకరమైన తన వదనమండలమును బైకెత్తి "బాహాలుకా!" అని పిలిచెను.

బాహాలుకుఁ డెదుటకువచ్చి "ఏమి సెలవు?" అని యడిగెను.

"కాల్యాణపురము మనచేతినుండి మరల వదలి పోయినదా?"

"చారు లట్లే వధించుచున్నారు"

"రాజద్రోహు లంతఱు వధింపఁ బడినారు గదా!"

"కాకతీయులకు వట్టి బూడిదమాత్రము మిగిలినది."

,,మనసైనికుల యుద్దేశము మరల దండెత్తవలయునని యున్న
దా ! లేక మరలుటకు నిశ్చయించిరా ?"

,,అది నే నెట్లు చెప్పఁగలను ?"

,,వారందఱిని నాయెదుటకు రావింపుము."

బాహుకుఁడు సైన్యమంతయు వచ్చుటకు నాజ్ఞాపన మొసఁగెను.

వారందఱు నిమిషమాత్రమున నాయుధాలంకృతులై వచ్చినిలు
వంబడి ,,మహారాజా ! జయము జయము !" అని యఱచిరి.

ఈతనినిఁ జదువరులు "ఉదయార్కచోళు"డని గ్రహింతురుగాక.

రాజశిబిరమునుండి మెఱుఁపుదీఁగవలె నొకకన్య యీవలకు వచ్చి
యుదయార్కుని పార్శ్వమున నిలువం బడియెను. ఆమె కప్పుడే యౌవన
మంకురించుచున్నది. సంపూర్ణపూర్ణిమా చంద్రరేఖవలె శోభిల్లుముఖ
మండలము పైకెత్తి యెడమచేతఁ గత్తిని గీలించి తీవిమెఱయ మూర్తి
భవించిన వనలక్ష్మినా నొప్పారుచుండెను.

ఉద—సైనికులారా ! కల్యాణపురముపై మరల దాడివెడలుట
యందు మీయభిప్రాయ మేమి ?

సైని—ప్రభువునాజ్ఞప్రకార మాచరించుటయే మా యభిప్రా
యము.

సుందరి—ముందునకు వచ్చి ,,ఓ చమూసమూహములారా !
కల్యాణపురమాక్రమించిన పరిపంథిరాజమండలమును దఱిమివేయుట
మన కవశ్యకర్తవ్యము. అట్లుచేయక తిరిగి వెళ్ళిపోయినచో మన కవనిం
దరాకపోదు. ఏచోళవీరులు రణప్రాంగణమున రక్తము పాఱించి రిపుల
హతమార్చి జయలక్ష్మితోఁబాటు రాజ్యలక్ష్మిని స్వీకరించి యశఃకా
ములై దివి నలంకరించిరో వారి యంశములను విడిచివెళ్ళిరి. అవి మన
మందఱము నై యున్నాము. కావున మనము వారివలె వీర్యశౌర్యములు
వెచ్చించి వారికీర్తిని నిలువఁ బెట్టుదుమని వారియాత్మలు దివినుండి చూ
చుచుందురు. వారియుత్సాహరక్తము మనరక్తనాళములయందు బీఱువా

వక ప్రవహించుచున్న యెడల మీరు మీపురుషార్థములను సార్థకపఱు
చుకొనఁ దలఁచునెడల మీ తల్లులను వీరమాతలుగను మీ యువతు
లను వీరపత్నులుగను మీదేశమును వీర్యవంతముగను జేయఁ దలఁచు
కొందురేని మీవాఁడి ఖడ్గములను దూయుఁడు; వైరికంఠలుంఠన సము
త్సాహులై రణవసుంధర నలంకరింపుఁడు." అని సైనికుల కాసుందరి
యావేశము పుట్టించుచుండెను. వారందఱును జంపుటయందును జచ్చు
టయందును సంసిద్ధులై యుండిరి. జయజయధ్వనులతోఁ దమ స్వాగత
మెఱింగించిరి.

అప్పటి కొకింత కనుచీఁకటి పడవచ్చినది. ప్రాగ్దిశనుండి యొకసై
న్యము వచ్చుచున్నట్లు కాననయ్యెను. అది యేవైరిరాజమండలమో యె
త్తి వచ్చుచున్నదని తెలిసికొనిరి. గట్టుతెగిన వాఁగునీటివలె వారికుటిలవ
ర్తనముఁ జూచి చోళసైనికులు రాజాజ్ఞను గైకొని వారిపై బాణవర్ష
ములను గురిపించిరి. ఆ యెదిరిసైన్యము "హతోఽస్మి, హతోఽస్మి" అని
శరణుచొచ్చెను. వారదఱిని ఖైదీలనుగాఁ బట్టుకొనిరి. వారెవ్వరు? కల్యా
ణపురమున హతశేషమైన చోళసైన్యము.

ఆఱవ ప్రకరణము

ప్రథమావలోకనము

మఱునాఁడు రాత్రి యంతరిక్షము నక్షత్రములచేఁ దుఱుమఁబ
డి కలకలలాడుచు ప్రకాశించుచున్నది. గుడారములయందు దీపములును
మిలుకుమిలుకుమని శోభిల్లుచుండెను. ఒకసారి దీపములవంకఁ జూచి త
లలుపైకెత్తినచో నక్షత్రముల గతులెన్నియో తెఱంగుల మాఱిపోవు
చున్నవి. కాని చప్పుడేమియును వినుపించుట లేదు. గడచినరాత్రి క

ల్యాణపురమునుండి పరువిడివచ్చిన స్వసైన్యముతోఁ బోరాడిన యలజడి చే నేనయంతయు గాఢనిద్రాముద్రితమై స్వప్నస్థ సుఖదుఃఖమయ ప్రపంచమున నోలలాడుచుండును.

ఆప్రదేశము పెద్ద పెద్ద కొండలచేఁ జుట్టుకొనియున్నదని కదా చెప్పియుంటిమి. దానికిఁ బశ్చిమమున నజంటాపర్వతములు గూడఁ గాన్పించుచున్నవి. అవి చంద్రుని ధవళకిరణ ప్రసారమున దూరమునుండి చప్పరములవలె రూపించుచున్నవి. వానియందుఁ గ్రూరమృగములు ఖడ్గాభములైనగోళ్ళను గోఱలను వెలికిఁదీసి సంచారగరిమను జూపుచున్నవి. ఈగుహాంతరములయందు భటులు విచ్చుకత్తులతోఁ గావలి కాయుచున్నారు. కొంతసేపటికి నిద్రాదేవత వారినిఁ గూడ సంపూర్ణముగా నిర్జించినది. వాగువంకలు గులకరాళ్ళపై జలజలలాడునదీప్రవాహమునకుఁ దోడగుచున్నవి. చంద్రుఁ డాకాశగోళమునం దొక భాగము ప్రయాణము చేసి యస్తాద్రిశిఖరమున కున్ముఖుఁడై పోవుచుండఁగా నక్కడిపర్వతము లస్పష్టపడియెను. అదిమనోహరాకృతినిఁ దలయెత్తిచూచుచున్నయద్రికన్యవలెఁ గాంతిని వెలార్చుచుండెను. ఆసుధాధవళ కిరణములు కొండచఱియలనుండి దిగజాఱి యిసుకతిప్పలపైఁ బడుచున్నవి. ప్రతిసైకతకణమునందును జంద్రుని సపూర్ణప్రతిబింబ మభివ్యక్తమగుచుండుటచే నాప్రదేశమంతయు మణులచేఁ బ్రకాశిత మగు ఫరషు సహజముగాఁ బఱచి నట్లున్నది. ఇప్పుడా కిరణజాలములు ద్వారములనుండి గుహాంతరములలోనికిఁ బ్రసరించుచున్నవి.

ఆకిరణము లెన్నియోపటకుటీరములు దాఁటి నడిమిగుహాంతరపుఁ బ్రాంగణమునకు వచ్చి నిలిచినవి. అక్కడొక తిరస్కృత దేవాంగనయగు సుందరీమణి ముఖపద్మముతో నైక్యమునొందినవి. ఆమె గాఢనిద్రయందు నిమగ్నయై యున్నది. ఆయవస్థయందా కిరణములు, ఆమెసౌందర్యకళలములను విడఁదీసి ఉపాకరునకరణ మొనంగి వచ్చుచుండినట్లు

డెను. ఆమె పవళించిన మంచముచుట్టు సన్నని తెరవేయఁబడి యున్నది. ఆచంద్రికిరణములు దానినిజింపుకొని యాగాఢనిద్రాముద్రితయైన రాజీవాననతో నెన్నియో చరలాటము లాడుచున్నవి. అప్పుడామె ముఖమండలమునుండి యెన్నియో విలాసములు పొడముచున్నవి.

చంద్రుఁడేగాక మింటనున్న రిక్కలు సైతము కన్నులువిప్పి యానవమోహనాంగినిఁ జూచి తనియుచున్నవి. ఆమె యానన లంబిత కేశజాలములు ముడినుండి విడి యలుముకొనినవి. ముంగురులు లలాటదేశమునను జెక్కిళులపైని జిందఱవందఱగాఁ బడియున్నవి. ఆ నీలాలకమ్ముల సందులనుండి వెల్వడిరియు సౌందర్యప్రభాపటలము మఱియొక వింతసోయగమును దిద్దిపెట్టుచున్నది. అప్పుడు చికురములచేఁ గలుషితమైనవదనముతోఁ జంద్రుఁడు పూర్తిగ వియ్యమందఁ గలుగు.

మందమలయమారుతములు చల్లగా వీచుచున్నవి. పిల్లవాయువులామె వక్రాలకములతో మంతనములు సేయుచు నటునిటు జరఁగ నారంభించినవి. తుదకు జంద్రుని కిరణములును గంధవాహుని చల్లనిచేతులును నామెను నిద్రనుండి లేపివేసినవి. ఒక్కసారిగాఁ గన్నులు విడిపోయెను. కట్టెదుటఁ జంద్రుఁడు దోషదృక్కులతో వీక్షించుచున్నాడని గ్రహించి యామె సిగ్గువడియెను. పయ్యెదపటమునుచే మొగమును గప్పుకొనియెను. మరల నిద్రాపరయునని కొంతసేపు [illegible]చెను. గాని [illegible]గాఁ దీఱిపోయినవి. ఆసమీపమున నొకకన్య మేలుకొని యుండఁ గ్రహించెను. ఆమెవిలోకనములు భయానూపకము[illegible]

సుందరి.—"పకుళా ! ఏమే అట్లుచూచుచున్నావు?" [illegible]ను

పకు.—మాటలాడలేదు.

సుందరి—ఏమే మాటలాడవు ? నీకేటిని [illegible]

పకు—గద్గదకంఠముతో. అ...మ్మా నాకు బాలభయము వేయుచున్నది. అని పడపడ వణకుచుఁ జెప్పెను.

సుంద—నీకు భయమేటికి వేయుచున్నది? అట్టిదానవు యుద్ధరంగ మెట్లుచూడఁ గలిగితివి?

వకుళ కల్యాణపురయుద్ధముఁ జూడనేగి యావేళనే వచ్చినది.

వకు—ఇప్పుడా సంగతులు లేమియు స్ఫురణమునకుఁ దేకుము.

సుంద—సరే పడి నిద్రపోవరాదా?

వకు—నాకన్ను లెంత చిట్లించుకొన్నను నిద్రరాలేదు, నాకెవరో దేవతలు పట్టుకొనియున్నారు. నిద్రపట్టనివారలకు రాత్రిజాములు గడియుట కష్టము. పాపమువియోగులిట్టి యగచాట్లుఁ బడుచుందురు గాఁబోలును! రే మెల్లను గ్రూరమృగముల యార్భాటములవలన నా చెవులు చిల్లులు వడిపోయినవి. కల్యాణపుర దుర్గమునందు జరిగిపోయినా కన్నులలో మెలఁగుచున్నది. నాకనుఱెప్పలు ప్రమాదవశముచేతమూఁతవడియెనేని కాకతీయ ప్రతాపరుద్రుని సిద్ధుని గావించిన చిత్రవధ దృశ్యో చరమై నాగుండెలు నీరు విడుచుచున్నవి. ఈప్రభాతముననే నేనిందుండి లేచిపోయెదను. ఓ పరమేశ్వరుఁడా! శీఘ్రముగఁ దెల్లవారనిమ్ము. నీకనేక సహస్రనమస్కారములు. నేను బ్రతికి బాగుంటినేని, ఓదుర్గా! నీ కొకటిగాదు రెండు దున్నపిల్లలను బలిగా నిచ్చెదను.

సుంద—ఓసీ! తెల్లవాఱిన వెనుక నెక్కడకుఁ బోవుదువే?

వకు—మాంత్రికుని యొద్దకు.

సుంద—ఎందుకు?

వకు—ఈపాదుకలలు, ఈ పాడు కలవరింతలు రాకుండ రక్షఁ గట్టించుకొనియెదను.

సుంద—అరక్ష పిశాచమునకుఁ గాని పులి కక్కుఱకురాదుగదా! నిన్నే పులియైనఁ గొట్టికొనిపోయినచో నప్పు డేమి చేయుదువు?

వకు—అయ్యో! ఇఁక నే నేమిమిచేయుదు? బ్రతికియుండఁగనే నన్ను బులినోటిలోనికిఁ ద్రోసివేయు చున్నావు!

సుంద—నీవు బ్రతికియున్నచో దుర్గాదేవికి రెండుదున్నపోతుల

బలియిచ్చెద నన్నావే యా నోరులేని జంతువులు రెండుపోవుటకన్న
నీ దొక్క ప్రాణము పోయిన జగత్తునకుఁ గొఱంతరాదు.

వకు—నేను దిక్కుమాలినదాన నయియే నీయొద్దకు వచ్చితిని.
ఇంక నేనింటికిఁ బ్రాణములతో వెళ్లెద ననునమ్మకము నాకులేదు. ఆమా
టలకు సుందరి పక్కుననవ్వెను.

ఎటనుండియో భేరీనాదము వినవచ్చినది. అదిసుందరి చెవియొగ్గి
విని "వకుళా! ఆధ్వనియేమి?" అని యడిగెను.

వకు— దేవి! సింహము గర్జించుచున్నది.

సుంద—ఓసి! వెల! సింహగర్జనము గాదు. అదిభేరీధ్వని.

వకు—"అయ్యో! శత్రురాజులు గారుకదా! ఇంక నాకెయ్య
ది శరణ్యము." అని కంపించుచుండెను.

సుంద—శాత్రవులున్న మధ్యను నీకు భయమెందులకు?

వకు—ఎందుల కనియెదవా? చోళరాజ్య ముండుటచేతనే మా
వంటివడపుఁజెలులఁ కింతకూడు దొఱకుచున్నది. అదివఱ కెన్నఁడైన రా
జాంతఃపురములయందు బుణ్యస్త్రీలకుఁ బ్రవేశము గలిగినదా? దేవాల
యములలోనికి భోగకాంత లెన్నఁడైన రాఁగలిగిరా? గోపురముల
యందు బంధనపత్రికము లెన్నఁడైన జిత్రింపఁ బడినవా? శ్రీకృష్ణుని జార
శిఖామణి యని యొవ్వరైన బాకొనఁ గలిగిరా? ఈనాఁటి శృంగారరస
భావములన్నియుఁ బూర్వపుఁ జోళచక్రవర్తులు బలవంతముగా దేశమం
తయు జయించి నూతననీతిని యథాశాస్త్రముగా * నెలకొల్పిరి. అదే
నేఁటికిని వచ్చెను. ఇంకఁ గాకతీయరాజులే మనదేశమునకు వచ్చినయె
డల మాయాట లేవియు సాగిరావు. కావున మావారలకే జయము
సమకూడవలయునని విధిని వేఁడుచున్నాను.

సుంద—వకుళా! రాజు దుర్నీతిని నెలకొల్పెనని సంతసించుచు
న్నావు. నీవు కులటవని నాకుఁ దెలియును. ఇదివఱకె య ప్లుతెంగియుం

టినేని నీచేతి విడియమైన నేనంటకపోయి యుందును.

వకు—అమ్మా ! ఇది యేమిచిత్రము. మా ప్రపితామహులనుం డి యీయాచార మనుశ్రితముగా వచ్చుచున్నది కదా ! నీవు క్రొత్తవన్న మాత్రమునఁ బోవునా ? రాజమందిరములనుండు దాసీజనము కులటలై యుండవలయునని శాస్త్రములు శాసించుచున్నవి.

లుంద—చాలు నిఁక నీయుపన్యాసము కట్టిపెట్టుము. స్త్రీజనసామాన్యమైన స్వీయనీతిని సత్పరిపాలనాభూయిష్ఠమైన రాజనీతినిఁ బోషించువాఁడే రాజు. వానినే రాజ్యలక్ష్మి వరించును.

వకు—నీవో ?

నుంద—ఆసంగతి యిప్పుడెందులకు ? నీవు నీపవిత్రవర్తనము సరి చేసికొనుము. అని యామె కెన్నియో నీతులు చెప్పనారంభించెను. అందు సీయనతీచరితము, సావిత్రీపాతివ్రత్యము, మున్నగుపురాణగాథ లొక్కకటిగ నేకరువుపెట్టెను.

వకుళ కవి రుచించుటలేదు. ఏమనిన నామె తనవిలువైనయావన మంతయుఁ బైకిఁ బడవృత్తియందే గడపుచున్నట్లున్నది. అయిచ్చ యామె కేమాత్రమును దగ్గలేదు. ఇప్పటికిని నామెసౌందర్య మొకింతయుఁ జెడలేదు. తేజోవంతమైన యామెఫాలప్రదేశము నిగ్గులు దేలుచునే యున్నది. నాసికము తిలపుష్పమువలెను, గన్నములు శ్రీకారములవలెను, చెక్కిళ్లు లద్దములవలెను, కురులు నీలమేఘమువలెను. భాసమానములై యున్నవి. ఆమెతలను దువ్వుకొని కొప్పువఁబుప్పులు తురిమి చీరను సవరించుకొని నిలువంబడిన నిరుపదిరెండు వత్సరముల తరుణి యని చెప్పనివా రుండరు.

ఆ నవమోహనాంగిఁ ముప్పదేండ్లప్రాయముపైఁబడినను గాలనాథుఁడు నవమోహితుఁడై మఱచియుండవచ్చును. శేకున్న నిగనిగలాడు పసిడి కాంతివలె జిగిమీఱిన యామేనిపాటవ మొకింతయేని నడలకయుండునా? అట్లుకాలేదు. ఆమెకు శృంగారములగు గానములెన్నియో వచ్చును.

ఇప్పుడు పాడుటకుఁగాని పాడుమనుటకుఁగాని సందర్భము రాలేదు.

మరల భేరీనాదము వినవచ్చినది.

సుంద — వకుళా! అది యేమిధ్వనియోకాని మరల వినవచ్చినది. అది శత్రుసైన్యమే యైనయెడల నేను బోరాడి నిర్జింపవలయునని యున్నది. నీవిచ్చట నుండుము. నే నాపర్వతముమీఁదకు నాయుధసహాయున్నై పోయి పరికించి వచ్చెదను. అనితరవారిని బట్టుకొని సుందరి నిలువఁబడియెను.

వకు — భర్తృదారికా! ఇప్పుడు నీవు నిజముగా వీరపత్నివలె నున్నావు.

సుంద — నీకీ యప్రస్తుత ప్రసంగమేల?

వకు — పోనిమ్ము. మానివేసెదను. నీవును నీప్రయాణముమాని వేయుము. రాత్రియింకను బూర్తిగాఁ గడవలేదు. నీ వీయరణ్యదుర్గములు భేదించుకొని కొండశిఖరమునకుఁ బోవుట దుర్గమము. ఎటునుండి యేమివచ్చునను మహారాజు మాపైఁగినియును.

సుంద — నీవు నన్నీప్రయాణమునుండి వారింపవలదు. తెల్లవారకముందే నేనిచ్చటకు వచ్చివేయుదును. నా వెడలిపోవుటయొరులెవ్వరికిఁ దెలియకుండఁ జేయుము.

వకు — నేనును నీవెంట ఛాయవలె వచ్చెదను.

సుంద — సరే! అని యిరువురును శిబిరములు విడిచి అత్యంత సమీపమైన యయ్యడవిదారి పట్టి వడివడిగా నడుచుచుండిరి. ఒకమార్గము కొండశిఖరమునకుఁ దిన్నగాఁబోయి చేరుకొనుచున్నది. దానికుండఁ బైకి వెళ్లిపోయిరి.

అప్పటికింకను జీఁకటియున్నది. ఆభీకరత్వముమాత్రము లేదు. ఏది మాత్రముసర్వదా జిగితగ్గక నిలిచియుండును? నదీనీరము పాటిపాటి వడి తగ్గిపోవుచున్నది. చెట్టుముదిరినకొలది పుల్లవిరిగిపోవును. ఉదయాద్రిని లేచినచంద్రుఁడు అస్తాద్రికివచ్చి వెలవెలఁబోవుచుఁ గాంతిఁ దఱఁగి యు

న్నాఁడు. పక్షులు గూండ్లనుండి లేచియుషఃకాలగీతములు పాడుచుశ్రీ వణశ్రోత్ర్యమునఁగూర్చుచున్నవి. పద్మములువికసించినవి. భృంగములు మనోహరమగు పాటలఁబాడుచున్నవి. శాంతిప్రతిపాదకమైన యీనవ యౌవనభావ్యానకుఁడు సైతము యమయోగం బలవడఁజేయుచున్నది.

భేరినాద మిచ్చటినుండి వచ్చినదోయని సుందరి దృగంచలములు తలువంకలసారించుచుఁ జూచుచుండెను. సంగీతవినోదలాలసయైన వకుళ కెటుచూచినను నానందచిహ్నములే కానవచ్చుచున్నవి. అచ్చోట నొ కనల్లని శిలావేదిక యున్నది. దానిపై నల్లిబిల్లిగా నల్లుకొనిన పువ్వుఁదీఁ గలనుండి రాలినవిరులక్కడక్కడఁ బడియున్నది. అందుపై వకుళ గూ ర్చుండి కంఠమెత్తి యిట్లని పాడ నారంభించెను.

గీ త ము లు.

"గాలిచే మింటమేఘముల్ ♦ కలిసికొనిన
మెఱపదేటికి రావలె ♦ నెఱుఁగరాదు;
యువక యువతీసమాగమం ♦ బొదవెనేని
విరహమేటికి వచ్చునో ♦ యెఱుఁగరాదు."
"మందుదీపపుకళిక ను ♦ మాయకానిఁ
జేరి శలభంబువలె సంత ♦ సించు చుంటి;
వకట! నీనామరూపవ ♦ ర్ణాళి నెల్ల
రూపడఁచునో! యిదునో! నవ్వ ♦ రూపమహిమ."

ఆగానమాధురీరస మాయరణ్యమంతయు నలముకొనియెను. అది తిర్యగ్జంతుసంతతులకు సైతము మనోహరముగు గూర్చుచున్నదో యను యనునట్లంతటసద్దణఁగియుండెను. ఆసమీపమునుండి యొకవీరపురుషుఁడు వచ్చివారియెదుటనిలువబడియెను. సుందరి యాశ్చర్యపడి యవనతవదన యై తాతివెనుకకుఁబోయి దాఁగొనియెను. వకుళగానముగట్టిపెట్టిశిలావేది కనుండిలేచియొకటిరెండునిమిషములునిర్విణ్ణయై నిలిచిపోయెను. ఆవెనుక స్మృతిఁ దెచ్చుకొని యిట్లనియెను.

వకు—మహాశయా! తామెవ్వరో యెఱింగించి మమ్ముఁగృతా

ర్థులను జేయఁగలరా ?

వీర—నే నెవరినైన నేమి ? నీపాటను నీవుపాడుము. నీ మనోహర మైనపాట వినుటకుఁ గుతూహలినై నేనిందు వచ్చితిని.

వకు— మఱినేను బాడలేను. నా మానసము సంశయాకులమై కలఁగిపోయినది. ఒకవేళ బలవంతముగా బాడినను సొగసుగానుండదు.

వీర—అయిన నేనిటకువచ్చి చాలయపచారము చేసితిని.

వకు—లేదు. లేదు. మమ్ము గృతార్థులను జేసితిరి.

వీర—మీయుత్సాహమునకు భంగముఁ గలిగించితిని చాలదా?

వకు—మీదర్శన సముత్సాహము మాకులభించిన దంతేచాలును.

వీర—మీ రొంటరిగా నీభయంకర పర్వతారణ్యమార్గముల కేలవ చ్చితిరి ? మీ రలెవరు ?

వకు—మేము స్త్రీలము. మీ యెదుటఁ బలుకుటయే సిగ్గుచేటు. అదిగాక నామవర్ణాశ్రమములు చెప్పి స్వచ్ఛమైన మీ రాజవంశమునకు మచ్చఁ దెచ్చుటకన్న హైన్యమింకేముండును ?

అని వకుళ చెప్పిన సూచనముచేత వీరపురుషుఁడు వారలెవ్వరో సంపూర్ణముగా గ్రహించెను. ఆశిలచాటున దాఁగియున్న కన్యనొకసారి చూడవలయునని యాతనికభిలాష ముదయించినది. అప్పటికిఁ దూర్పు తెల్లవాఱుచుండెను. సుందరి వీరపురుషుని సౌందర్యము శిలచాటునుండి చూచి తానును నొకశిలయైపోయినది. ఆమెచేతినుండి ఖడ్గముజాఱి క్రిందకుఁ బడిపోయెను. అది యెదురుగానున్న శిలలపైఁబడి ఘణేల్లున మ్రోఁగెను. వీరపురుషుఁడదివిని చకితుఁడై వకుళను "అదియేమి?" అని యడిగెను.

వకు—అది మా రాకుమారి చేతినుండి జాఱినఖడ్గము.

వీర—అది యెవరిని సంహరించుటకుఁ గొనితేఁబడినది ?

వీర—కాకతీయాంధ్రులకు రాజైన వీరప్రతాపుని సంహరించు టకుఁ దెచ్చినది.

వీర — ఏమేమి? మీరాకుమారి యంతశౌర్యవంతురాలా! కాకతీయవీరప్రతాపుఁ డసమానపరాక్రమవంతుఁడని యెఱుంగదు గాఁబోలును.

వకు — ఎఱుంగకేమి? కల్యాణనగరమున నాని శౌర్యమందఱకుఁ దేటపడినదిగదా?

వీర — జగద్విఖ్యాతకీర్తి వహించిన యొక శూరశిఖామణి పైనొంటరిగాఁ గత్తిపట్టి వచ్చిన వనితాలలామ నిజముగాఁ గాకతీయప్రతాపుని జయింపకున్నను జయించినట్లే! ఈయువతీమణి సాహసమునకు వీరలోకమంతయు మెచ్చవలసియున్నది. ఇట్టిశౌర్యస్థైర్య సమన్వితలైన వీరనారీమతల్లిక లున్నచో భారతవర్ష పుణ్యభూమి పశ్చిమోత్తరాఖిల దేశసంస్తూయమానమానితమై శోభిల్లకపోవునా?

కావున నోగాయనీమణీ! నీయేలిక యేవీరపురుషుని ఏకాకతీయ ప్రతాపుని సంహరించి కీర్తిఁ గాంచఁదలంచినదో యా వీరప్రతాపుఁడను ఱేఁడు నేనే.

అనుటతోడనే వకుళ తాను నిలువఁబడిననేల జాఱిపోయినట్లు తలఁచెను. ఆమెకుఁ గంప ముదయించినది.

వీర — నన్నొకరవాలమున రెండుతునియలుగాఁ జేసి తన తండ్రియొద్దకుఁగొనిపోయి వానివైరిని శ్యేషతకు సంతసింపవలసినదని చెప్పుము

ఈవీరప్రతాపుఁ డింత దవ్వేటుల వచ్చెనని చదువరు లడుగవచ్చును. ఈఘటనము వకుళయే చేసినది. నాఁడు కల్యాణపురమునఁ బ్రతాపుఁడు కవచధారియై యుండుటచేత నిప్పుడు పోల్చలేక పోయినది. ప్రతాపుఁడు తనంతటఁ దానెఱింగించుకొనినతరువాతఁ దనయపరాధమునకై మిక్కిలి నొచ్చుకొని క్షమింపుడని వేఁడుకొనియెను. ప్రతాపుఁడామె నూరార్చి హితములు పలికెను. సుందరి దిగ్గునలేచి మఱియొకచెట్టు చాటునకుఁ బోయి నిలిచినది. ప్రతాపుఁడామెను రెండవసారిదర్శించియామె యపురూపపు సౌందర్యమున కచ్చెరువడియెను. వజ్రపంజరనిభంబైన సహా

ని మానసము కరఁగి నీరై పోయినది. సౌందర్యమున న[illegible]ది.

వకుళ సుందరి సమీపించి మరలివచ్చి ప్రతాపునితో ,,మాదేవి మీపాదసరోజములకు నమస్కరించుచున్నది.,, అని చెప్పెను మరల దుందుభిమ్రోఁత విన వచ్చినది. అది యేమార్గము నుండి వినవచ్చుచున్నదో యని సుందరి నలుదెసల విలోకించెను.

అనతిదూరమున నొక సైన్యముఁ పోవుటఁ గాంచెను [illegible] ప్రతాపుని గాంచి యూఁగిపోయినది. ఆ సైన్యము ప్రతాపునిదే యని సుందరి గ్రహించెను.

వకుళ—దేవా! ఆసేన నీకొఱకె ప్రతీక్షించుచున్నదని [illegible].

ప్రతా—అగును.

ఈరెండవదండయాత్ర యే దేశముపై [illegible]?

ప్రతా—మధ్యమాగాణములను జయింపఁబోవుచున్నా[illegible].

వకు—మాకుఁ బునర్దర్శన మెప్పుడగును?

ప్రతా—అది దైవఘటనము గాని నేను చెప్పలేను.

వకు—ఇట్లు మరల సమావేశమగుటకు వర మొసంగుము.

ప్రతా—ఈపద్మావతి...

వకు—,,ఆఁగుమాఁగుము ఈసుందరి పద్మావతి యని నీకెట్లు తెలియును.''

ప్రతా—ఈవికసితసరోజాస్య పద్మాలయనుఁబోలియుండుటచేఁ ,,పద్మావతీ!'' అని సంబోధించితిని

వకు—సరేకాని యిది దైవఘటనమని నాయభిప్రాయము.

ప్రతా—కావచ్చును. మీదేవిగారితో 'ఈనరపతిప్రతాపుఁడు నీకొఱకుఁ బ్రాణములైనను నర్పింపఁగలఁడని మనవిసేయుము' అని చెప్పెను

పద్మావతి ప్రతాపునితో మాటలాడలేదు. అతని ప్రతివాక్యము ను నామె మానసముఁ గరఁగించి నీరుసేయుచున్నది. అశ్రువులు వెల్లువలై కారుచుండెను. ఆప్రతాపుని సౌందర్య మామె హృత్ఫలకమున

వీర—ఏమేమి? మీరాకుమారి యంతశౌర్యవంతురాలా!

కాకతీయవీరప్రతాపుఁ డవమానపరాక్రమవంతుఁడని యెఱుంగ దు గాఁబోలును.

వకు—ఎఱుంగకేమి ? కల్యాణనగరమున వానిశౌర్యమందఱకుఁ దేటపడినదిగదా ?

వీర—జగద్విఖ్యాతకీర్తి వహించిన యొక శూరశిఖామణి పెనొంటరిగాఁ గత్తిపట్టి వచ్చిన వనితాలలామ నిజముగాఁ గాకతీయప్రతాపుని జయించవలెనని జయించినట్లు ఈయువతీమణి సాహసమునకు వీరలోకమంతయు మెచ్చవలసియున్నది ఇట్టిశౌర్యస్థైర్య సమన్వితలైన వీరనారీమతల్లిక లున్న నీభారతవర్ష పుణ్యభూమి పశ్చిమోత్తరాఖిల దేశసంస్తూయమానమానితమై శోభిల్లకపోవునా?

కావున నోగాయినీమణీ! నీవేలిక యేవీరపురుషుని ఏకాకతీయ ప్రతాపుని సంహరించి కీర్తిఁ గాంచఁదలంచినదో యా వీరప్రతాపుఁడను నేను నేనే.

అనుటతోడనే వకుళ తాను నిలువఁబడిననేల జాఱిపోయినట్లు తలంచెను. ఆమెకుఁ గంప ముదయించినది.

వీర—న న్నీకరవాలమున రెండుతునియలుగాఁ జేసి తన తండ్రిపొద్దకుఁగొనిపోయివానిపై రిసి శ్వశురకువంతసింపవలసినదని చెప్పుము

ఈవీరప్రతాపుఁ డింత దవ్వేటుల వచ్చెనని సూచదువరు లడుగవచ్చును. ఈంఘటనము వకుళయే చేసినది. నాఁడు కల్యాణపురమునఁ బ్రతాపుఁడు కవచధారియై యుండుటచేత నిప్పుడు పోల్చలేక పోయినది. ప్రతాపుఁడు తనంతటఁ దానెఱింగించుకొనినతరువాతఁ దనయపరాధము నకై మిక్కలి నొచ్చుకొని క్షమింపుడని వేఁడుకొనియెను. ప్రతాపుఁడామె నూరార్చి హితములు పలికెను. సుందరి దిగ్గునలేచి మఱియొకచెట్టు చాటునకుఁ బోయి నిలిచినది. ప్రతాపుఁడామెను రెండవసారిదర్శించియాయపురూపపు సౌందర్యమున కచ్చెరువడియెను. వజ్రపంజరనిభంబై నహా

ని మానసము కరఁగి నీరైపోయినది. సౌందర్యమున నట్టిది.

వకుళ సుందరి సమీపించి మరలివచ్చి ప్రతాపునితో ,,మాదేవి మీపాదసరోజములకు నమస్కరించుచున్నది.,, అని చెప్పెను మరల దుందుభిమ్రోఁత వినవచ్చినది. అది యేమహాత్మునికై వినవచ్చుచున్నదో యని సుందరి నలుదెసల విలోకించెను.

అనతిదూరమున నొకసైన్యము పోవుటఁ గాంచెను. ఆమోహిని ప్రతాపుని గాంచి యూఁగిపోయినది. ఆ సైన్యము ప్రతాపునిదే యని సుందరి గ్రహించెను.

వకుళ — దేవా! ఆసేన నీకొఱకై ప్రతీక్షించుచున్నట్లు తోఁచును.

ప్రతా — అవును.

ఈ రెండవదర్శనమాత్ర మేదేశమున జరిగియుండును?

ప్రతా — మధ్యమార్గములను జరుగఁబోవును గాఁబోలు.

వకు — మాకుఁ బుష్పార్చన మెప్పుడగును?

ప్రతా — అది దైవఘటనము గాని నేను జెప్పలేను.

వకు — ఇట్లు మరల సమావేశమగుటకు వర మొసంగుము.

ప్రతా — ఈపద్మావతి...

వకు — ,,ఆఁగుమాఁగుము ఈసుందరి పద్మావతి యని నీకెట్లు తెలియును.''

ప్రతా — ఈవికసితసరోజాస్య పద్మాలయమునఁబోలియుండుటచేఁ ,,పద్మావతీ!''అని సంబోధించితిని

వకు — సరేకాని యిది దైవఘటనమని నాయభిప్రాయము.

ప్రతా — కావచ్చును. మీదేవిగారితో 'ఈనీరవప్రతాపుఁడు నీకొఱకుఁ బ్రాణములైనను నర్పింపఁగలఁడని విన్నవించుము' అని చెప్పెను

పద్మావతి ప్రతాపునితో మాటలాడలేదు. అతని ప్రతివాక్యము ను నామె మానసముఁ గరఁగించి నీరుసేయుచున్నది. అశ్రువులు వెల్లువలై కాఱుచుండెను. ఆప్రతాపుని సౌందర్య మామె హృత్ఫలకమున

ముద్రింపఁబడియెను. మోహాభరమాయిక పురుసరిసమానముగాఁ జించు కొనుచుండిరి. ఎవరెవరిని గామించిరో వారిరువురకు సంశయము విడ లేదు. ఒకరికొకరలభ్యులని భావించుకొనుచుండిరి. కామదేవుని మహా మహిమంబును, వకుళా పుణ్యంబును వారలింకను నెఱుంగరు.

ప్రతాపుఁడు వెడలిపోయెను. వాఁడు కొండదిగునంతలో నెన్ని యోసారులు పద్మావతీముఖమును దిరిగి దిరిగి విలోకించుచుచుండెను. వాని బాష్పవారి వారిదృష్టిని నిరోధించినకొలఁది నామోహినివిగ్రహము దూరము కాఁజొచ్చెను. దారి మలుపుదిరుగుటచేఁ జంద్రుఁడ స్తమించిన నభమువలె వానికంతయు నంధకారమయమైపోయినది. పద్మావతి యిప్పుడు కాన్పించుట లేదు.

పదవప్రకరణము

కొండదెవత

వకుళయును బద్మావతియును మరల శిబిరములకు వచ్చి ప్రవేశించిరి.

పద్మావతి పర్యంకముపైఁ గూర్చుండి యేమేమో విచారించుచు న్నది. ఆమె మానస మిక్కడలేదు. పరధ్యానమై యున్నదంటిమా యదియును లేదు. వకుళచేయు సేవలన్నియు నుపలక్షించుచునే యున్నది.

వకుళ నేఁడు సింగారించుకొనినదా? లేదు. ఆమె తన యపురూపమైన సౌందర్యమునకు వన్నెఁదెచ్చు కురులకు మెఱుఁగుపెట్టినదా? అదియును లేదు. మఱియేమి చేయుచున్నది? తలవిరియఁబోసికొని మోకాళ్ళపై వదనమూని యటునిటు నూరకే జోగుచున్నది. పాపము రేయెల్లయు నిద్రలేమిచేఁ గునుకుచున్న రేమోయని పద్మావతి తలపోసెను. వకుళ యంతకంత కాజోగుఁడ్పెంచి తల గరగిరఁద్రిప్పనారంభించెను. తలవెండ్రుకలీఁతతువ్వవలె నలువంకల వెల్లవిరిసి భీభత్సమును గలిగించెను. కాటుక మొగమంతయు నలుముకొని బొట్టుపాడిచన దృష్టిపిడుగువలె వికారద్యోతకమై

గుడ్లగూబను దిరస్కరించుచుండెను. ఆయద్భుతపరివర్తనమునుం జూచి పద్మావతికి నవ్వును నాశ్చర్యమును నొక్కసారిగా జనించెను.

పద్మ—వకుళా! ఇదియేమి వేషము? అని రెండు మొట్టికాలు మొట్టినది.

వకు—మాఱు పలుకలేదు. యథోచితముగం దలనాడించుచు నేయున్నది.

పద్మ—నీ కేదేని పిశాచ మావేశించినదా? ఇదిగంగవెఱ్ఱిలా! లేక నీకు బిచ్చియెత్తినదా? అని తిర్గించి యడిగెను. తలపట్టి యూపెను.

వకుళ—కూనిరాగము తీయుచు నేదో యవ్యక్తరాగమాలాపింపం బ్రారంభించెను. అది విని నలువురు మూఁగిరి. ఈవింతగతి రాణివాసముం దెలిసి సతీద్వితీయుండై రాజబాలికాంతఃపురముం బ్రవేశించి వకుళను వీక్షించెను. ఆమె యేమేమియో మూల్గుచు కూనిరాగములం దీయుచుండెను. అందులోంగూడ నొకవిధమైన మాధుర్యము తెలుచుండెను. ఆరిగానస్వాదనమున నుదయాదిత్యుండు తల యూఁచుచుండెను. గాన కళాభిజ్ఞుడు లేడ్చినను బాగుగనే యుండుననుమాట నిజము.

అప్పుడు పట్టమహిషి పద్మావతితో నిట్లనియెను.

పట్ట—పుత్రి! ఈ వకుళ యిట్లేమి చేయుచున్నది?

పద్మా—దీనికేమో వెఱ్ఱి పట్టినది.

పట్ట—నీ వినోదార్థ మీవేషము వేసినది కాదు కదా?

పద్మా—ఎప్పుడును మనోహరములగు కథలుం జెప్పి నవ్వించుట గలదు గాని యిట్టి విపరీతము నెన్నఁడును జేయలేదు.

పట్ట—ఈమె కేదో పిశాచ మావేశించినది. అని తలంచుకొని బిలిచి సాంబ్రాణిం దెప్పించి ధూపము వేయించెను. దానితో వకుళకు మఱియు నిన్ని గంగవెఱ్ఱులు వచ్చినవి. అందులో పల్లవులు నారంభించెను, 'నేను గొండదేవతను' అనుచుం గంతుకొని,

'నీ వెందుకొఱకు వచ్చితివి?"

„నాకు బహుకాలమునుండి యాహారము లేదు. నిలుచుట కా
లయములేదు. ఇవి రెండును నాకెవరు సమకూర్చెదరో వారికిలువేల్పు
నై సమస్తకార్యములను సఫలముజేసిపెట్టెదను. కోర్కెలీడేర్తును. జయ
ముకలిగించెదను.” అని పెద్దకేకలు రోదనము నానాభీభత్సము సేసి చిం
దులు త్రొక్కనారంభించినది.

„కాకతీయులను హతమార్చి రాఁగలవా ?”

„అది యెంతసేపు !”

„ఇప్పుడు వారెక్కడనున్నారు?„

„ఈ సమీపమునందే యున్నారు.”

అక్కడ నున్నవారందఱాశ్చర్యనిమగ్నులై „ఇది నిజమేనా ?”
అని యడిగిరి. ఆవకుళ ప్రతివాక్యావసానమునందును దీర్ఘశ్వాసము తీయు
చుఁ గడపట నొకటిరెండు సంగీతపు సంగతులు వేయుచుండెను. అక్క
డనున్నవారి కెల్లనవి శ్రావ్యముగాఁ దోఁచుచుండెను.

రాజు—„కాకతీయసైన్య మీప్రాంతమునందుండినయెడల నీవు
కోరినవెల్లయు నొసంగెదను. ఆయొక్క నిదర్శనము మాకుఁ జూపినఁజా
లును.” అనియెను.

„అట్లు చూపించఁగలవా ?” అనికంచుకి యడిగి మఱికొంతధూ
పమువేసెను.

„ఈక్షణము దక్షిణాశనున్న పర్వతము నెక్కి యావలివంక వీ
క్షించినయెడల వీరప్రతాపుఁడను దత్సైన్యమును దృష్టిగోచరమగును.”

రాజు సత్వరగామియైన సైంధవము నెక్కి స్వయముగావెళ్ళి వా
రిని జూచెను. వకుళపై నావహించిన దేవతయందాతని కఖండభక్తి
యుదయించినది. అదివఱ కాతనికి దేవతలని గాని శక్తులనిగాని యొకతె
గ కలదన్న నమ్మకములేదు. నమ్మనివానికి నమ్మకఁగలిగినచో నాతనికుం
డు దృఢవిశ్వాసము మఱియొకనికుండదు. నిరీశ్వరునకు నీశ్వరభ్రాంతి
యుదయించెనేని యదియును నిట్టిదే.

ఉదయార్కుఁడు కొండదిగివచ్చి వకుళపై నున్నదేవతతో 'సర్వా గతానాగతవేదివైన యీశ్వరావతారమవుగా నేను విశ్వసించుచున్నా ను. నీకేది కావలయునన్నను నొసంగెదను. నీవు చెప్పిన చొప్పున నడు చుటకు సంసిద్ధుఁడనై యున్నాను" అని రెండుచేతులు జోడించిచెప్పెను.

,,నీ విప్రుడు రాజధానికి మజిలి వెళ్లిపోవలయును. మార్గము నందుఁ బ్రితాపు నెదుర్కొంచి యుద్ధముచేసినను జయము నీ పక్షమున రా నేరదు.'

,,సరే! నేనా జోలికి వెళ్ళను. నీవిప్పుడేమి కోరెదవు ?'

,,నా కిచ్చట నొకపెద్దదేవాలయము కట్టించుము. నీధనము నం దర్ధభాగమందుఁ బెట్టివేయుము. తరువాత నీకొక్కొలఁది నేటేట ధాన్య రాసులను బంపుచుండుము. అట్లుకాదంటివేని నిన్నును నీసంతతిని మ్రిం గివేయుదును." అని యెలుఁగెత్తి దీర్ఘముతీసెను. అదిపాలికేకవలెఁ గొం డలన్నియు మాఱుమ్రోగినవి. రాజట్లు చేయుటకు సమ్మతించెను.

వకు— మజిల నే మేమో గొణుఁగుచుండెను. కంచుకిధూపము దట్టముగా వేసెను. అందఱును నిర్విణ్ణులై నిలిచి చూచుచుండిరి.

రాజ— ,,ఇప్పుడు నీవెక్కడికిఁ బోయెదవు ?"

,,ఈవకుళా సహితముగా నన్నుఁ గాకతీయప్రతాపునిసేనయందు విడిచి రావలయును."

,,వకుళ నాపరివారములోని దని సంహరించి వేయరా ?"

,,నేనుండఁగ నట్టి యద్భుతాచరణ మెన్నఁటికిని గలుగనేరదు.'

ఏనిమిదవ ప్రకరణము.

దుష్పరిపాలనము

అతివిస్తీర్ణమైన భూభాగమునకు నుదయార్కచోళుఁడు వర్ధమా నపురము నిరంకుశాధికారము సేయుచుండెను. ప్రజాపీడాకరమైన శాంప

ములఁ బెక్కంటిని గల్పించి ధనాకర్షమే ప్రధానము చేసికొని దేశమును, క్షోభపెట్టుచుండెను. కృషికిని వాణిజ్యమునకును బన్నులుకట్టఁబడినవి. సుంకము లియ్యక యేమార్గములందును నడచుటకు వలను పడకుండెను. పూరింట్లకుసైతము పన్నులతకఁబడినవి. నీరములు ధనములేకుండ లభించుటలేదు. నీతిబాహ్యములైన సురాపానాది దుర్వ్యాపారములు సుంకము లిచ్చి నిరాఘాటముగా నడుప వచ్చును. ఎక్కడఁజూచినను జూదగాండ్రును, కామినీవిషయ లంపటులును, సురాపానమత్తులును, తస్కరులునే కానంబడుచుండిరి. దేశవృత్తులపై ననాదరణములు గలుగుటచే నవి క్రమముగా నంతరించి పోయినవి. స్వల్పధనముతోఁ బ్రజలు జీవించుట సాధ్యము గాకుండెను. వారిని నిరంతరము జారచోరులు కికురించుచుండిరి. దానికిఁ దోడు క్షామము ప్రవేశించెను.

అదివఱకుఁ జిరకాలమునుండి సత్పరిపాలనకు లోనైన దేశము వివిధపీడాభూయిష్ఠమై సంక్షోభమును బొందుచుండెను. అనదల మొఱ వినువారుగాని యార్తులఁ గాపాడువారుగాని లేకపోయిరి. న్యాయవాదులకును నధికారులకును వారు కోరినంత ధన మివ్వవలయును. లేకున్న వారి పాలు వదులుకొనుటకైగాని చెఱఁబడుటఁగాని శరణ్యముగా నుండెను.

రాజ్యమునందుఁగాని దేశమునందుఁగాని కల్పించు ప్రతినూతన సంస్కారమును బ్రజలద్రవ్య మేరీతినైన నాకర్షించునట్టిదిగా నుండెను. అందువలనఁ బ్రజలరక్తమాంసములుగూడ హరించిపోయి శల్యావశిష్టులై యుండిరి. వారి యస్థిపంజరములపైఁ గప్పఁబడిన తోలుఛాయారూపమై యుండెను. సామాన్యులకుఁ గూడుదొరకుట కడుదుర్లభ మైపోయినది. దేశమునుండి లేచిపోవుటకు నాకాలమున నిప్పటి నిర్భీతమార్గములుగాని యిట్టికట్టుదిట్టముగల సత్పరిపాలనముగాని లేదు.

ఇట్లనేక విధములఁ బీడించి సంపాదించిన ధనము ఉదయార్కనియొక్కఁ గొండలపాదవునఁ బడియుండెను. దానిచే విశేషసైన్యమును గూర్చి దిగ్జయము నేసి భారతవర్షమంతయుఁ గబళింపవలయు నని తల

పోయుచుండెను; గాని వానిసేవయందుత్తము లెవ్వరును బ్రవేశించ కుండిరి.

కల్యాణపురవాసు లిట్టి శాసనము లసంగతము లనియు దేశాభివృద్ధిదాయకములైన మార్గములు ప్రజాక్షేమమును గోరి చేయుమనియు లేకున్న నీదుష్పరిపాలనమునకు లోఁబడి యుండమనియు సమ్మెకట్టిపన్నులు చెల్లింపమానివేసిరి. వారువిద్యాధికులై రాజతంత్ర మెఱుంగుటచే నీ యరిష్టము వచ్చినదని సింధుఁడను దండనాయకునిఁ బంపి వారందఱిని నాబాలగోపాలము వధింపఁజేసెను. ఆమండగము మహవీరప్రతాపుఁ డెట్లు వారించెనో చదువరు లెఱింగియే యున్నారు.

ఈయుదయార్కునకుఁ గొండదేవత ప్రత్యక్షమయ్యెను. ఆమె సహాయమునఁ దనవిరోధుల నందఱిని జయింప వచ్చునని నిశ్చయించుకొనియెను. ఆమెతో వాగ్దత్తము చేసినప్రకారం మా యరణ్యమధ్యమున నొక పెద్దదేవాలయమును గట్టించి తలధనమునందు సరిగాఁ జెఱసగము భాగమందు వేయించెను. ప్రతివత్సరమును వేనూఱువేలపుట్ల ధాన్యము వచ్చుటకుఁ బంపునట్లేర్పఱిచి, ఆయేఁడు ద్విగుణముగా దేవతకుసమర్పించి యారాధించెను.

ఈవార్త దేశదేశములయందు వ్యాపించినది. క్షామపీడితమైన యాకాలమునఁ గడుపు మండినవా రెందఱో కూటికై మోమువాసి యక్కడకుఁ బోవుచుండిరి. అది "సన్యాసిగడము" అను పేరఁబిలువఁబడు చుండెను.

తొమ్మిదవ ప్రకరణము

పాణిగ్రహణము

ఇప్పుడు పద్మావతి యెక్కడ నున్నది?

వర్ధమానపురమున కుత్తరముగా నొకపెద్దపర్వతమును దానిసను

సరించియొకనదియును బాఱుచుండెను. ఆపరిసరప్రదేశమునందుసృష్టియ
నుపూలిమికాఁడు తన రచనాకౌశలమును బ్రకటించుటకై పూగనారంగ
పున్నాగంబులపై మల్లికావకుళ మాలతీతిలకఁ బ్రాకించి యాప్రఫుల్లప్ర
సూనసౌరభంబుల నలువంకలఁ జిలికి యేడాకుల యనంటులురాల్చిన క
ర్పూరరజముతో మేళవముఁ జేసి వెలలేని యానందము నొడఁగూర్చు
చుండెను.

అందొక సమప్రదేశమునఁ బద్మావతీపాఠశాల కేవలసుందరమం
దిరముగా నిర్మింపఁబడియున్నది. దానినంటి యొకచిన్నకాలువ స్ఫటికశి
లాపరివేష్టిత ప్రాంతమై యొప్పారుచుఁ జూచుటకెంతయు వినోదముగా
నున్నది.

ఆ తటిసితటముల నొక్కొగాఁ బెరిగిన తీవపొంపముల నుండి రా
లిన పువ్వులను, బుష్పాడిని ప్రవాహావేగముత్వరపెట్టుచు నతిక్రమింప జే
యుచున్నది.

ఆసింగారము గవాక్షమార్గమునుండి యొకలేమ చూచుచు మం
చముపైఁ బరుండియుండెను. కరపద్మములయం దామె వదనమండల మ
మర్పఁబడి యున్నది ఆమె చక్షులు కొంతసేపు నదీప్రవాహమువంకను,
గొంతసేపు పర్వతసానువులవంకను బోవుచుండెను. అప్పుడెన్నియో వ్ర
ష్టివై చిత్ర్యములతో నరణ్యము విశాలమై దీర్ఘమై మనోహరముగాఁ
గన్పడుచుండెను.

పర్వతశిఖరములు, ఫలభారముచే వంగినవృక్షములు, పువ్వులచే
నింపి తుమ్మెదదిండుచే నాఘ్రాణితమైన లతానికుంజములు, వానతో
యిల వారిదములకై రోదసీకుహరమధ్యంబున సేయుసంచారపరిభ్రమణ
ములు శకుంతము లటునిటు నెగురుచు లతావల్లవములపై ప్రాలి చేయు
చుండు కుహూకలస్వనము లామె నెంతయు నలరించి వినోదములఁ దేలిం
చెను. చాలసేపటివఱకు స్వభావచైతన్య మహారంగమును తెప్పవాల్చక

చూచుచుండెను. ఆమె మానసమున నిలకొనియున్న యూహాలన్నియు.
తరంగములవలె వెలికివచ్చినవి. కన్నులనుండి యశ్రుప్రవాహ మారం
భించెను. నాఁటిపర్వతసంచారము, తన చేతియందు ఖడ్గము, హృదయము
నందు [illegible]ర్మల్యము, వకుళపాట, యివి క్రమముగా నొకటి తరువాత
నొకటి స్ఫురణమునకు వచ్చెను. ప్రతాపుని సందర్శనము. అంతలో నా
మె యొడలు పులకరించెను. ఆమహో[illegible] యుసౌందర్యప్రభావము[illegible]. మె
ఱుఁగువెట్టిన బంగరుప్రతిమను గోత్రీకరించి నిగనిగలాడు [illegible],
వెన్నెలఁబోలు నగుమోమును, అన్నిటికిని వన్నెఁ[illegible]
ను నొక్కసారిగా గన్నులఁ గట్టినట్లైనది. [illegible]
బ్రతాపుఁడే కాన్పించుచుండెను. కాని [illegible]
బ్రమాదము వచ్చునని [illegible]
మాటికిని వాని గుణానువర్తనము [illegible]
నీరై యశ్రుధారారూపమున వెల్లువలై ప్రవహించినది. [illegible]
వేఁడినిట్టూర్పులు విడుచుచుండెను. అందెన్నియో [illegible]
ట్టుకొనివచ్చి కలఁచుచున్నవి. అవియేమి? ఆమె యేమని మాట్లాడు
కొనుచుండెను.

,,ఓ మానసమా! నీయందు జలనముండునని నే ననుకొన[illegible]
నీవొక సుందరకల్పభూరుహమును జూచియా సౌందర్య[illegible]
గిపోయెదవని తలంపలేదు. నీ నా [illegible]
కును మఱవకున్నావు. నిన్ను [illegible] నాకు [illegible]ము
కాకున్నది. వాని రూపపటము నాహృదయమునఁ గూర్చుకొనిపోయినది.
ఎవని పవిత్రనామము మాటిమాటికి స్ఫురించుచున్నదో యెవని మనో
హరాకారము నాకన్నులఁగట్టినట్లు మెలఁగుచున్నదో యది యెవ్వరిది?
నే నాపేరెత్తను; ఎత్తను. ఎంతమాత్రమును నెత్తను. ఎవ్వరైనవిన్న నెంత
సిగ్గులచేటు! ఎంతప్రమాదము! [illegible]? నా
వంటియువతి యిట్టియసంగతకార్యములకుఁ గడఁగిన నింక సంసా[illegible]

మన నేమి ?”

“ఓ పరమేశ్వరుడా! ఆ సుందర రాకాసుధాకరుని పటము నా మానసము నుండి తీసివేయుము. నన్ను మఱపించివేయుము. లేనిచో నే నకారణముగా అవ్వపాలయ్యెదను. ఈప్రజలు నన్ను నిందింపకమానరు. నేను దేనినైన సహించెదనుగాని యపకీర్తిని మాత్రము సహింపనోపను. ఒక్క క్రేఁగంటిచూపుతో నామానస మాకర్షించుకొనిన యానవమోహనునికి ననేక నమస్కారములు. నేను వానిచరణములు సేవించుటకైనఁ దగుదునా? నాకవియలభ్యములుగదా! నేనంతటి పుణ్యమును జేసితినా? తొలుబామున నేనట్టి సుకృతములకుఁ బోయి యుంటినా? నానోములూర్జితములగునా? స్వామీ! నాఁడవనిలోనన్యాపదేశముగాఁగాక నన్ను బ్రేమపూర్వకముగా సంబోధించి యేమంటివి? ప్రాణార్థములు నీ కొఱకు ధారవోసితినని యా? ఓ వకుళా! పద్మావతి ప్రతాపుని నలుకవచ్చినదని చెప్పితివి. నీ వెంతయుఁ బాపాత్మురాలవు. అయ్యో! నిన్ననేల! పాపాత్మురాలను నేను. నీగానమాధురీరవశ్రవణముననే మత్ప్రాణవల్లభుఁడు పరిసన్నుఁడైనది మొదట నేను వానినినీ బరమశత్రువనిదాక భావించితిని “ఇప్పుడాతఁడు నా ప్రాణేశ్వరుడా! పరమేశ్వరుడా! నీవన్ననుగ్రహింపుము. ఓ వీరప్రతాపమహారాజా!” అని ప్రేమవశమున గట్టిగాఁ బైకి వచ్చివేసినది. తోడనే యామె భయావిహ్వలయై మంచముపైనుండి లేచియెవ్వరైన వినిపోయిరేమో యని చకితదృగంచలములు నలుదిశల సారించి సారించి చూచెను. అక్కడ నెవ్వరును లేరు. గదితలుపులు విడిసవి. పద్మావతిగుండెలు ఝల్లుమనియెను. మఱి యెవ్వరురాలేదు. వచ్చినది వకుళ.

పద్మావతి యేమియు నెఱుఁగనట్లు పరిపన్నయై నిలిచెను.

వకుళ—“పద్మా! ఏమి చేయుచుంటివి?” అని యడిగెను.

“ఏమి చేయుచుంటిని? నీ వేటికి వచ్చితివి”

“ఏటికి వచ్చితినా? నీ గుట్టు బయలు చేయుటకు. నీ వింతసేపటి

నుండియు నేమిచేయుచుంటివి ? "

"ఈ వనరామణీయకమును జూచుచుంటిని. "

"ఈ వనము నేడు క్రొత్తదియా ? "

"ఈశ్వరసృష్టి కెన్నఁడైనఁ బ్రొఁత యని యుండునా ? ఇటు చూడుము. అవకాశ-నీవు గాదు. ఆ లతామతల్లిక మల్లికామాలతికా తులలో నిన్నటి పువ్వులను రాల్చినేఁడుమరల నూతనపుష్పముల నెట్లు తొడిగినదో ! "

"అగునగును. నీ యన్యాపదేశము నేను గ్రహించితినిలే."

"ఆ తరుషండములయందుఁ గొన్నియాకులు పండఁబాఱినవి. కొన్ని చిగిరించుచున్నవి. పాఱుచున్న నీరు మరలవెనుకకు రాలేదు. చాతకపక్షి జలములకై యట్లు తన్నుకొనుచున్నది; కాని నదస్తీరములకుఁ దిగలేదు."

"అగు నది నీ వంటిదే"

"నే నంతటి యదృష్టవంతురాలను గాను. దానికున్న స్వేచ్ఛలో నా కావంతయులేదు. ఇప్పు డది కష్టపడుచున్నను నెప్పటికైన వర్షబిందువులు లభింపఁగలవని దానిమనస్సు నిబ్బరముగా నున్నది."

"అగును. పరితాపునికొఱకు నీ మనస్సు చలించుచున్నది."

"ఓసీ ! దౌర్భాగ్యురాలా ! నన్ను కారణముగా నిందలపాలు సేయుచున్నావు. ఇంక నోరు మూయుము. "

"నిన్ను నిందించుట కిక్క డెవరున్నారు ? "

పద్మావతి బాష్పములను జేరుమాలుచేఁ దుడుచుకొనుచుండెను ఆమె కేమో పెద్దదుఃఖము వచ్చినది.

"బిడ్డా ! నీ శారీరపరితాపునియందంత యనురాగ మున్నచో నీహృదయము నా కెఱింగింప లేకపోయితివా ? నీ యుద్యమమునకు నేను ద్రోహపడ కుందునా ? "

"అతఁడు నా కెట్లు సమకూడును? "

,,నమకూడనిమాట వాస్తవమైనదే. ప్రతాపుఁడునీతండ్రికిఁబ్రతి నవఘ్నుఁడు. అతని పేరెత్తిన నాతఁడు మండిపోవును అతనినంహరించుట కొఱకే యిప్పుడు కొండదేవత నుపాసించుచున్నాఁడు. బొక్కసమునం దున్న ధనమంతయు నందుక్రింద వ్యయమైపోవుచున్నది. ధాన్యాధికము లన్నియు నక్కడికే పోవుచున్నవి. ఏది యాదేవాలయమున నుంచినను దెల్లవాఱుసరి కొక పినరంతయు మిగులదు. ప్రస్తుత మది యొక గొప్ప మహత్తుగా నున్నది."

,,ఈమాయ యంతయు నీలోనున్నది."

,,ఇప్పు డాసంగతి యెత్తకుము. ప్రతాపుఁ డిప్పుడు మీతండ్రి పై దండెత్తి వచ్చుటకు సంసిద్ధుఁడై యున్నాఁడట! ఆసంగతి వేగులవలనఁ దెలిసినది."

,,అయ్యో! మరల సమరాగ్ని రగులుకొనునా?"

,,దానిని నీవు సునాయాసముగాఁ బరిమార్పఁ గలవు."

,,ఎట్లు?"

,,వీరప్రతాపుఁడు నాఁడు నీవడిగినఁ బ్రాణములనైన నిచ్చివేసె దనని చెప్పెను. అతఁ డాడినమాట దప్పువాఁడు గాఁడు."

,,మహానుభావుల గుణము లట్టివియే."

,,వానియొద్దకు సందేశమంపుము. నీమాటను శిరసావహించి వచ్చును. విరోధిచేతఁ జిక్కినప్పుడు చేయవలసినదేమో యది చేయ వచ్చును."

అనుటతోడనే పద్మావతికిఁ గోప ముప్పొంగెను.

,,పాపాత్మురాలా! ఇంత తెంపరికత్తెవై యెందఱను వధించితివి" అని యడిగెను.

,,ఆమాత్రము సాహాయ్యము నీతండ్రికి నీవుసేయవలదా! అతఁడు నిన్నుఁ గడుపారఁ గాంచనేలేదా? వాని రాజ్యదాహము చల్లార్చుటకై యింతపాటి మాయపన్నిన నష్టమేగిపోవు నదేమున్నది? నీవతనిఁ గా

మన్న మఱియొకని వరించవచ్చును.''

'పాపాత్ముఁరా లన్నఁబోయిన దేమున్నది ?''

పద్మావతి బొమలు ముడిచి నేత్రములతో నిప్పులు గ్రక్కుచు ,,ఓసీ! వకుళా! నీవు మానిసితిండివై జన్మింపక యిట్లేల మనుష్యరూపము ధరించితివి? ఇప్పుడైన నీకారూపము వచ్చునట్లు నిన్ను రెండుతునుకలుచేసి వేయుదునాఁగుము'' అని గోడకు వ్రేలాడవైచిన ఖడ్గమును దీసెను. వకుళ యేమియును భయపడలేదు. అట్లే పాతినగుంజవలె నిలుకంబడియున్నది. మొగమున నొకింత మందస్మితముగూడ నంకురించి విలాసము ప్పారుచుండెను. అది యాగ్రహాలసమైని పద్మావతినిఁ బరిహాసించి నట్లుండెను. ఆమె యొఱనుండి కత్తిని దూసి వకుళను నఱుకుటకుఁ జేయి పైకెత్తెను. ఒకనిమేషములో వకుళ రెండుగా లెక్కింపఁబడును.

,,ఓ వీరప్రతాప మహారాజా! పాహిమాం, పాహిమాం'' అని వకుళ మెల్లగా నఱచెను.

,,ఓ బానిసా! పవిత్రమైన నానాథుని పేరెత్తెదవేల ?''

గదితలుపులు గభీలున రెండుగా విడిపోయినవి. ఒక మహాపురుషుఁడు వచ్చి పద్మావతి యెత్తినఖడ్గహస్తమును నెత్తినట్లుగనే బాహువల్లరిచేఁ బట్టుకొని ,,దేవీ! ఆఁగుమాఁగుము. త్వరపడ వలదు.'అనియెను.

వకుళ యీవలకు వచ్చి ,,చెలీ! పాణిగ్రహణమైనదిలే'' అని చేతులుతట్టి గదికిగొళ్లెముపెట్టి వెళ్ళిపోయినది. అందున్నవారు పద్మావతిగాక యారెండవవాఁడు ప్రతాపుఁడే.

పదియవ ప్రకరణము

అదృశ్యము

రాత్రియామములన్నియుఁ గడచిపోయినవి. ఉషఃకాలము వచ్చినది

కేకుఁజుక్క చుక్కలతోఁబాటు ప్రభాతయవనికాభ్యంతరమునఁ దాఁ
గొనియెను. విహంగకదంబములు మేలుకొలుపులు పాడుచుఁ దుఱంగ
లించుచున్నవి. పరిశుభ్రమైన యభ్రమున నభ్రంకషములు కలుషితము
జేసినను, అదియొక వింత యగునందమునే తెచ్చినది. కోయిల రసాల
తరుశాఖలపైఁ గూర్చుండి తన పంచమస్వరమును విప్పి హాయిగాఁ బా
డుచున్నది. కోటబురుజులపై నెత్తిన తెల్లనిజాడా సంచలితమగుచుండెను
మనుష్యుల సుఖదుఃఖముల నించుకయు ననుసరింపవు. ఎన్నినాళ్ళకును
నవి యిట్లేయుండును. ఆసమీపవనములనుండినవవికసితకుసుమసుగంధము
లు వచ్చిరణనిహతులైన యోధులమేనుల కర్ష్యము లోనంగుచున్నవి.
రేయెల్ల కురిసినమంచుబిందువులు తృణాగ్రములయందు ముత్యములవలె
వ్రేలాడుచు శూర్యునివన్నెలకు గిటుత్తాలవలె రూపించుచున్నవి. ప్రా
గ్దిశను వరుసగా వ్యాపించిన పర్వతశిఖరములపైఁ దాఁకి సూర్యుని సువర్ణ
కిరణములు చీలికలుగావచ్చి యాప్రదేశ మాక్రమించుకొనుచున్నవి.
ఆకిరణజాలములు కాకతీయుల బల్లెములవలెఁ బొడవుగా నున్నవి. ఆకు
పచ్చని చిగురుగొమ్మలకు బంగారు గిల్టురంగులఁ బూసినవి.

కొందఱికి ప్రాణవాయువు లింకను బూర్ణముగాఁ బోలేదు. వారి
చర్మభస్త్రిలవంటి గళములందు ధ్వనినిఁ జేయుచున్నవి. కరచరణాద్యవ
యవములు తెగిన మొండెములు దాహము దాహ మని మొఱ్ఱలెత్తుచు
న్నవి. కొందఱుశత్రుల గాడినవాఁడి బాణములు పెకలించుకొని వేదన
కోర్వలేక గొల్లనిగోల పెట్టుతున్నారు. ఇట్లు కదనరంగము నానా ముఖ
ముల భయోత్పాతముగా నుండెను. పలలఖండములకై గద్దలుమూఁగి
యార్తనాదములకు భీతిల్లి పైపైనెగురుచు దడిఁ గట్టినట్లున్నవి.

అందు సైనికులు కొందఱు మృతకళేబరములు ద్రొక్కుకొని పో
వుచుండిరి. వారు ప్రతిశవమును నవిమర్శముగా నెత్తియెత్తిచూచిరి. త
మకుఁ గావలసినవాఁడు దొరకకపోవుటఁ గాఁబోలును వ్యసనకలుషిత
మైనవారి ముఖమండలము లావిరిపోఁకిన యద్దములవలెఁ గాంతిఁ దఱిగి

పోయినవి. అన్ని రణరంగమంతయు వెదకివెదకి వేసారిరి, కాని తమనాయకుఁడు గాన్పింపలేదు. అందొకఁడు నిట్టూర్పువిడిచి,

„ఓ వీరప్రతాపమహారాజా ! నీకళేబరమైనఁ గాన్పించనంత సూక్ష్మముగాఁ గత్తిరింపఁ బడితివా ?,' అని యొకచోటఁ జదికిలఁబడియెను.

రెండవవాఁడు „మన ఱేఁడింక సంహరింపఁ బడలేదు."

„మఱి యేమై యుండును?"

„ఎచ్చటికైనఁ బోయి యుండును."

„ఒంటరిగా నెందుఁ బోవును?"

„ఆయుధద్వితీయుఁ డొంటరియా?"

„అగును గాని, యాతఁడ[illegible] నెవ్వరెఱుఁగకుండఁ బోవువాఁడు కాఁడు. అతని నెవ్వరైన బంధించికొని పోవుట యుండఁగాఁ గన్నెత్తియైనఁ జూడలేరు. వానిచేతిలోఁ గత్తియున్నది."

చాళుక్యసైన్యపాలుఁడైన „తైలపదేవుని" బరిమార్చి మాల్యవంతమును స్వాధీనము చేసికొని, యీకోటబురుజుపై చిన్న సంధ్యాకాలమునందు మన వీరప్రతాపమహారాజే కదా ధ్వజము నాటినది? శత్రువిజయానంతర మీతఁ డెందేగియుండును? మనము ఒడలు మఱచినిద్రించుటచే వచ్చిన యరిష్టమిది."

అని చర్చించుచున్నంతలో దండనాయకులు యుద్ధాంగమంత్రులు వ్యూహనాయకులు వచ్చి మూఁగిరి. ఎవ్వరికిని నేదియును, బోడకట్టలేదు. అందఱును రాజశిబిరమునకు వచ్చి చూచిరి. అం దంతటను దిన్నబోయి యున్నది. అందొకఁడు,

„రాజు సంహరింపఁబడియే యుండవచ్చును." అని కన్నులనీరు పెట్టుకొనియెను.

„అశ్లీలము లాడకుము. అతఁ డేయార్తరక్షణమునకై వెళ్ళియున్నాఁడో! ఒకింతసేపులోఁ రాఁగలఁడు. మనమిక్కడనే ప్రతీక్షింపుచుందుము."

అని యందఱు సభగాఁ దీర్చికూర్చుండిరి. ఆ రాజశిబిరమునకుఁ

దీన్నిగాఁ జికిత్సాలయపుఁ బటకుటీరము గాన్పించుచున్నది. అది గాయములు తగిలిన సేనానాయకులకొఱకై యేర్పడియున్నది. అందొకశయ్యపై నొక వీరయోధుఁడు శయనించి యున్నాఁడు. వానిని దీర్ఘదర్శిగా నెఱింగి యందఱును వానియొద్దకు వెళ్ళిరి. వానియురమున నెన్నియో శిలీముఖములు నాటుకొని యున్నవి. వాఁడంపశయ్యపై నిద్రించు భీష్మునివలె వెలుఁగుచుండెను. వానిపేరును సాగరభీష్మవర్ధనుఁడు.

వైద్యుఁడు వానిఱొమ్మును నూరువులను గోసికోసి యమ్ములు తీసివేయుచుండెను. వాఁడు సమాధినిష్ఠాగరిష్ఠుఁడైన యోగివలె నిర్లక్ష్యముగాఁ జూచుచుండెను. మధ్యమధ్యను జుట్టకాల్చుచు వ్రేళ్ళనందునవొక్కిపెట్టియుంచెను. వాఁడొకింతయు వ్యసనపడుచున్నట్లు తోఁచబడలేదు. అతఁడు వచ్చినవారిని జూచి ,,మీరు చక్రవర్తికొఱకై వెదకుచు వచ్చినారా?'' అని యడిగెను.

,,అగును నీవేమైన నెఱుంగుదువా?''

,,కొంతవఱ కెఱుఁగుదును. నన్నుశయుటకై రాత్రి రెండుజాములైనవెనుక వచ్చి నావామభాగమునఁ దగిలిన బలీయమైనగాయమునకుఁదానె యాపట్టీని వేసి బిగియించెను. మహారాజుచే నే నంత గౌరవింపఁ బడినందుకు నాకు జనియించిన యానందమునే నిప్పుడు చెప్పఁజాలను. నాక్షతములబాధ యొక్కసారిగా నుపశమించినది. నే నదివఱకుఁ జావుబ్రతుకుల మధ్యఁ జెరలాఁడుచు మూగమూల్గు వేయుచుంటిని. నాకది నిద్రావస్థయును గాదు మెలఁకువయును గాదు. నిమీలితాక్షుఁడనై యేదో యొక దుఃఖమయలోకమునఁ బ్రయాణము చేయుచుంటిని. అది తెల్లని తేజమునుగాదునల్లనినలుపునుగాదు. అది యొక స్వప్నావస్థలోని రంగమునందు వ్రణకిణాంకములతో నాట్యము చేయుచుంటిని. అది యంతయుముహూర్తమాత్రమునఁ బటాపంచలైనది. నే నప్పు డానందసముద్రములో నోలలాడుచుంటిని. నాయెదుట దీపము హిరణ్మయమండలమువలెఁ దేజోవంతమై

వెలుఁగుచున్నది. పులుఁగులు గూండ్లనుండి యీవలకు వచ్చి వికారము
గాఁ గూయుచుండెను. వెన్నెలవెలుతు రింకను బాగుగా వచ్చియుండలేదు
నక్షత్రము లంతరిక్షమున నెన్నియో రాలుచుండెను. తారామండలము
పట్టుతప్పి నేలఁ గురియుచున్న దన్నను గాదను వారుండరు. మహాపురుషు
లు జన్మకు వచ్చుచున్నా రను నార్యసూక్తి నాకు స్ఫురణమునకు వచ్చి
యీవైచిత్ర్యమును తెప్పవాల్పక చూచుచుంటిని.

దక్షిణదిశనుండి యొక యశ్వారూఢుఁడు వచ్చుచున్నట్లు డెక్క
ల చప్పుడు వినిపించినది. ఒకింతసేపులో నా యాశ్వికుఁడు రాజశిబిరమున
మీపించెను. వాని నెవ్వరును నడ్డుకొని యుండలేదు. కావలి వారందఱు
నిద్రించుచుండిరి. వారికి తేఁడే యుద్ధ నిచ్చెను. పాపము సంజ వఱకు ప
ర్యంతము రణనిహతులకొఱకును గాయములచే నపాయమును బొందినవా
రికొఱకును కష్టపడుచుండిరి. ఆయాశ్వికుని మహారాజు చూచి సన్మా
టఁ బలికి వెళ్ళిపోయెను. వారిరువురేమేమి మాటలాడిరో గాని చక్రవర్తి
యు నొక యశ్వమధిరోహించి వానితో నిర్గమించెను. అప్పటికి వెన్నెల
యొకింత స్ఫుటపడఁ జొచ్చెను. ఆవచ్చిన యాశ్వికుఁడు పురుషునివలె లేఁ
డు. అది యొక స్త్రీమూర్తి యని తలఁచెదను.

పదునొకండవ ప్రకరణము

మిథునానురాగము

మహాకవి కాళిదాసు రఘువంశాది మహాకావ్యములను భవ
భూతి మాలతీమాధవోత్తరరామచరితములను శ్రీహర్షుఁడు నైషధ
మునందును వాల్మీకిరామాయణమునందును నంతరంగభావప్రపంచమును
దాచక వెల్లడించుటచేతనే వారు జగద్గురుతుల్యులైరి. ఆ యుత్తమకావ్యము
లు వాగ్దేవికిఁ దొడవులై ప్రకాశించినవి. ఆభావములు చిత్రలేఖనములువలె

కరించి చిత్రఫలకము నేకస్త్రరించిరి. పురాణదంపతుల ప్రకృతి విలసన
ములు సృష్టి మనుష్యులలోఁ గలిగించిన మార్పులునిప్పుడు మనము వి
స్పష్టముగాఁ జూడఁ గలుగుచున్నారము. ఆయుర్వేదము కృపణులు లో
భాభిరతులై నశింపఁజేసిరి. హేమవిద్య యిట్లే పోయినది. దీపమునుమూ
సిపెట్టినచో నారిపోవును. రాజరహస్యము తప్ప ప్రతిసంగతియుయోగ్య
మైనంతవఱకు వెల్లడించుటయే మాయభిలాషము.

సూర్యుఁడు దృశ్యమానపదార్థములయందే తన వేఁడివెలుతురును
ప్రకాశింపఁ జేయుచున్నాఁడు ముకుళితాక్షులయందును ఘూకములయం
దును నాతఁడభావమును బొందుచున్నాఁడు మూఁతపడిన పుస్తకమునం
దుఁ బ్రతిపత్రమునుఁ జీఁకటియందే యున్నది. ఇంక సూర్యుఁడు చొర
రాని వెన్నిలేవు? కవియొక్క భావ మన్నిటిలోఁ జొచ్చుకొని పోవుచున్న
ది. మేఘదూతను వ్రాసినకవి కేది యసాధ్యము?

కవియొక్క వాక్కు సృష్టిరహస్యమును పెట్టెను విప్పనవకాశమువప
ట్టదని మీరనుకొనినయెడల మానసికశక్తి విద్యుచ్ఛక్తికన్న వేయిరెట్ల
ధికమైనదని మీరెఱింగియున్న యెడల మేమీవేళ వకుళ పెట్టె నెట్లుగది
గోళ్ళమట్లు యుంచి అందున్న యువక యువతీజనమనోహార చేష్టావిలస
నములు చదువరుల కన్నులయెదుటఁ బెట్టెదము. అది మీకిష్టము లేని
యెడల ససహ్యాదృష్టులతో మాత్రము పరికింపకుందురుగాక ప్రాంతులు.

పద్మావతి వకుళను నలుకఁబోవుచున్న ఖడ్గహస్తమునుండి నార్తరక్ష
ణమునకై వీరప్రతాపుఁడు వచ్చి పట్టుకొనెను. పద్మావతి స్త్రీజనస్వభా
వమైన సిగ్గునఁ దలవంచివేసినది. హఠాత్తుగా వచ్చిన ఆ మనోహరునిఁ జూ
చి యామె తనకన్నులను నమ్మకొనలేక పోయెను.

నిజముగా నామె కది స్వప్నమువలెఁ గన్పట్టెను. లేకున్న
నాయొక్క పురూపమైన— ఆ లక్షణమైన స్వర్గతేజము తలఁచుకొనినే ప్రసన్నమ
గుట వలన గల్గిన యానందోత్కర్షములు పొంగిపొరలుచున్నలను బుష్ప

పరిమళమువలెనాతురఁగొట్టి వేసియుండును. అప్పుడు పద్మావతికిఁ గంప
ముదయించినది. చేతిలోనున్న ఖడ్గము నేలఁబడి కంగున మ్రోగెను. ఆ
ధ్వని ప్రతాపునకుఁ బునస్మరణఁ దెచ్చెను. ,,దేవి! ఈ ఖడ్గ మీ నాఁటిది [illegible]
కిఁ దెచ్చినదేనా? అప్పుడును. నిన్ను విడిచితిని జ్ఞాపకమున్నదా?" అని [illegible]
మ యుద్విగ్నపడుచున్నట్లు పలికెను. పద్మావతి కాయుత్సవముం [illegible]
వచ్చినది. చేయి పట్టించుకొని గోడదాపునకు వెళ్ళి తల వంచి [illegible]
లు నేలవ్రాయుచుఁ [illegible] పళ్ళసందునఁ గఱచిపెట్టి క[illegible]దమ్ములు [illegible]
నిగిడించి కేరఁగంటఁ బ్రతాపుని వీక్షించుచుండెను.

అప్పుడా మనోహరవిగ్రహము [illegible] భవముల [illegible]
చిన సకలాంగ [illegible] లావణ్యము, [illegible] చితము [illegible]
రదశ్యామలము [illegible] కేశబంధములు, [illegible] లోచనము [illegible]
గుళుల నక్రవిలాసములు, [illegible] సుకు [illegible] సిడి [illegible]
ముఖము [illegible]
శరీరముపై ధరించిన [illegible] పీతాంబర [illegible]
తోఁదిరియుఁ [illegible] నను బ్రతాపుని నాకర్షించక మానునా?

పద్మావతిని బ్రతాపుఁడొకింత సమీపించి [illegible]
ముఖపంకజము విలోకించెను. చంద్రబింబదర్శనంబున [illegible] తప్రాబో
ష్మ ద్రవించినటులామె కరఁగి నీరై పోవుచుండెను.

ప్రతా—దేవి! న న్నెఱుఁగ [illegible]?

,,ఒక్కింత [illegible] దెచ్చుకొని [illegible]
ముడిచి నాపేరు ,,దేవి" గాదు. పద్మావతి." అనపలికెను.

ప్రతా—నవ్వుకొని ,,నరే! పద్మావతీ—

పద్మావతి కప్పటి [illegible] దీర్చి పోయినది. [illegible]
మోముని లేఁతనవ్వు వెన్నెలలు [illegible] మంచి [illegible]
మనోహరగాఁ బెట్టి ప్రతాపునివంకఁ జూచి ,,నే [illegible]
దేశ [illegible]ంపలేదు."

ఈ కైతవ మంతయు వకుళదేనా?"

"అదియును నాకుఁ దెలియదు."

"సరే తనప్రాణ సంరక్షణార్థమై నన్నుఁ బిలిచికొని వచ్చియుండవచ్చును. నేను పొరపడి వచ్చినందుకు క్షమింపుము. నేనిప్పుడే వెళ్ళిపోయెదను."

"వకుళ యీవతలనుండి యీ గదికి గొలుసు పెట్టి వెళ్ళిపోయినది. దీనికి మఱియొక మార్గము లేదు"

"తలుపును గాని గోడను గాని నా పదఘాతమునఁ బ్రద్దలుగొట్టి వెళ్ళిపోవుదును."

"రణవ్యూహములు చీల్చి చెండాడిన మీకదియొక లెక్కగాదని నేనెఱుంగుదును." అని కన్నీళ్ళు బొటబొట కార్చెను. స్త్రీలకుఁ బురుషులకన్న వేగముగా నేడ్వవచ్చును. పద్మావతి యట్టిదని తలంపవలదు.

"ఏటికిట్లు నీవశ్రువుల విడుచుచున్నావు?"

వకుళ యింతదనుక నాతోఁ జేసిన సంభాషణములనుబట్టి యామెయు ద్రోహము సేసియున్నట్లు తోఁచదు. నాజనకుఁడు మీ పరిపంథి రాజవర్గమున నొకఁడు. మీరు కల్యాణపురము జయించినప్పటి నుండియుఁ దోఁచినదారిని పామువలె నాడిపడుచున్నాఁడు ఈమధ్య మీరు మధ్యమార్గమున మహాల్యవంతము మున్నగునవి స్వాధీనమైనట్టులు విన్నవి. అది యెంతయు నతనికిఁ గనుకుట్టుగా నున్నది. అట్టి యాతనితో వకుళ మీరీ యభ్యంతర మందిరమున నున్నట్లు చెప్పెను. దానివలన నిరువురకు హాని సంభవిల్లక పోదు."

"వకుళయందు నాకేమియు సందేహము లేదు. ఇంతవఱకు నీతో నాడిన సంభాషణము లన్నియుఁ బరిహాసమునకుఁ గాదు నిక్కముగాను. ఆమె కట్టి దుస్సాహసమున్నచో నీ సందర్శనము నాకెట్లు లభించును? ఇంతమాత్రము నీవు యోచింపవలదా!" అని యనియెను.

అది యేకాంతప్రదేశము. ఇరువురును సౌందర్యముచే బంధుర

మైన బంగారు ప్రతిమలవలె నున్నారు. అదియుఁగాక యన్యోన్యానురాగ వల్లరులచే బాధింపఁబడి యవిసియున్నారు. కొన్నియడుగుల యెడము వారిరువురి మధ్యనభేద్యమైన పర్వతమువలె నున్నది. మాటలుజరుగుచునే యున్నవి. అందులో వారొకరికొకరు నిలుపోపలేక లోలోపల నువ్విళులూరుచుండిరి. కామదేవుఁడు తన చెఱకు విల్లెక్కుపెట్టి పుష్పబాణములు సరిసమానముగా నాట వేయుచుండెను. „అదినిజమా?" యని కొందఱడుగవచ్చును. పై వారికీ దంపతులెల్లదృశ్యులో మోహమన నేమో యెఱుఁగని వారికిఁ గాఁడవ్రసూన బాణము లట్లె యెఱుంగఁబడవు.

వీరవ్రతాపుఁడు పట్టరాని మోహాభరంబున వివశుఁడై పద్మావతి సౌందర్యమునందుఁ బ్రతియంగకమును భావన సేయుచు దాని యద్వితీయావురూప ప్రభావమును దృష్టి మరల్పక చూచుచుండెను.

పద్మావతి సౌందర్యవనమున నూతనముగా వికసించిన [illegible] రాజము. ఈ మువురూపవ్రసూనముల క్రొత్తదగు రాజభ్ర[illegible] వర్గము నాదెల్లెడలఁ గన్పడుచుండెను, ఆమె [illegible] రుఁగుచుండుటచే నా సౌందర్య [illegible] వించినది. ఆ నంతరము చంద్రవ[illegible] యను జంకుచుండిరి. అందు [illegible] లేదు. వ్రతివారి నతఁడు తిరస్కరించుచుండెను. [illegible] యకుఁ దోడ్పడినది. పద్మావతినిగూర్చి వ్రతాపుఁడును నప్పుడప్పుడు వేదుక చెలికాఁడు చెప్పఁగా వినుచుండెను. గాని యింద్రియలోలత్వమననేమో యెఱుంగని ప్రతాపున కంతలక్ష్యముకలుగలేదు.

సౌందర్యగర్వముచే మిట్టిపడు వారిగర్వము భంగముసేయు నా సౌందర్యసుధానిధికి సౌందర్యమున నేమో తెలియదు. దానియం దెంత విలువయున్నదో అది తనవరోక్షమున నెల్లగాఁ బరిగణింపఁ బడుచున్నదో సౌందర్యమునకును మానసాతులకును నెట్టి సంబాధమున్నదో, మది

యును దెలియదు. ఆమె కన్నులు కాటుకదవ్లై నిష్కాపట్యసూచకములై తళుకుఁబెళుకులతో నిండి విలాసముప్పొంగుచుఁ జూచిన వారి హృదయములాకర్షించుచుండెను. ఆమె ధరించిన దుస్తులును సామాన్యములైన విగావు. ఆయొయ్యారమునకుఁ దగినపాఠములు నేర్పుచున్నవి. వజ్రాల కమ్మలు వదన పద్మముపై వ్రాలి మిలమిల లాడుచున్నవి. తాంబూలరాగముచే నధరమును లత్తుకతో నించిన చరణయుగళమును నివియన్నియుఁ గలిసి ప్రతాపుని హృదయమునఁ గామాగ్ని నెట్లు రగిలించుచున్నవో పద్మావతి యెఱుంగదు. సౌందర్యమాధురీ విగ్రహము దాల్చిన శ్రీయువలభు లేరీతికలఁగుదురో తెలియదు. తనకేలమహాశయునిఁ గాంచిన వ్యక్తిని డియు విరహజ్వాలలు ప్రజ్వలితమైనవని తనలోఁ దాననుకొని సిగ్గునఁ గ్రుంగిపోవుచుండును. ప్రతాపుఁడు మోమోటచేఁ గౌఁగిలించికొ యామె సంశయనివారణము సేయలేక పోయెను. అదే వారిద్దరిమధ్య నున్న కాండపటము.

ప్రతా—“చెలీ! ఏమి విచారించుచున్నావు?” అని మిషపెట్టి యడిగెను.

“ఎవరో, ఒక యపరిచితమైన కన్యకొఱకు ప్రాణములు నాక వోసెనని చెప్పెనో వానికొఱకు విచారించుచున్నాను.”

“అదామఁడితఁడే.”

“పద్మావతి మనస్సు కరఁగిపోయి యశ్రువులు కన్నులలో గిరగిరఁదిరిగినవి. ప్రతాపుని రెండుచేతులతోఁ గౌఁగిలించికొని చెక్కిలిముద్దాడెను. ఏదో చప్పటిలు గొట్టినట్లు పెద్దచప్పుడు వినవచ్చినది. అందుండి “ప్రతాప! ధర్మవిరుద్ధము రానీయకుము.” అని యశరీరవాణి గంభీరముగాఁ బలికినట్లయ్యెను. ప్రతాపుడు తాను పాతాళమునకు దించుకొనిపోయినట్లు తలంచెను. పద్మావతి దూరముగవెళ్ళి నిలువంబడియెను. ప్రతాపుఁడట్లే కన్నులు పైకెత్తి చూచుచుండెను.

ఈశూరశిఖామణి తా నెన్నఁడైన నిట్టి విపరీతమైన మార్పును బొంది యిట్టి విభ్రమావస్థను పగులొందుదునని యనుకొనియెనా? లేదు. జీవయాత్రగడచిన కొలఁదిని వచ్చుచున్న వచ్చినకొలఁదిని నేమేమి విచిత్రములు గలుఁగునో యెవరు చెప్పగలరు? ఎవరు సర్వజ్ఞులు?

అదివఱకుఁ బద్మావతి రాజకీయవిషయవిన్యాసములతో శౌర్యాదివీరలక్షణ సమన్వితయై విద్యావ్యాసంగములయందును నాటపాటలయందును మెలఁగుచుండెను, గాని, యెన్నఁడైన మోహపాశమువల్లించినదా? ఏదేని విషయవాంఛావాసన మానసవీథిని జనియింపనిచ్చినదా? ఆమె నిరంతరము స్వచ్ఛమైన గంగాసలిలమువలె నిర్మలిన హృదయయు సంతతమానసముఖవిలాసలాలసయు నై యుండెను.

అప్రభావము, కల్యాణనగరప్రాంతాటవిని నుదయార్కునితోఁ బ్రయాణమై వచ్చినప్పుడు చదువరు లామె సాహసౌదార్యములు చూచియేయున్నారు. నేఁడవి పలాయన మైనవా? లేదు.

వేదపాఠకుని గానమువలెను, పటబద్ధమైన ఘంటవలెను, శైవాలజాల సమాచ్ఛాదితమైన కాసారమువలెను, స్తబ్ధములై యున్నవి. ఏమనిన నీడు వచ్చినకొలఁదినిఁ గ్రొత్తక్రొత్త మార్పులు వచ్చుచుండును. అమరాలుకాలములో గ్రీష్మకాలము నీడు సేయరాదు.

అతరుణారుణపల్లవములు, నాచల్లనివాయువులు, రసాలకిసలయఖాద్యైన కోకిలగాన మాధుర్యము, షట్పదముల మృదుమధుర సంగీతము కీరశారికలకుహూకల స్వనములు నెంతయానంద మొడఁగూర్చుచుండును? దానితో రెండవఋతువును బోల్ప వచ్చునా; రాదు. కొందఱేఋతువున కాఋతువే యానందమని చెప్పుదురు. అది నిజమేని పద్మావతి ప్రతాపుని యెదుట నానందమునే పడయుచున్నది.

కొంతసేపటివఱకును బ్రతాపుఁడు పరీక్షించెను; గాని గదితలుపులు తీసికొని యెవ్వరును రాలేదు. అతఁడు తనలో నిట్లనుకొనియెను.

నావెంట నిరంతరము కామరూపులైన దేవత లంటియేయున్నారు. నా ప్రతివాక్యమును వినుచు ధర్మాధర్మ విచక్షణఁ జేయుచు నన్నధర్మము నుండి తరింపఁ జేయుటకు వారిగగనవాణిని నాతో మాటలాడుచుండిరి. వారేలేకున్న నీ నీకల్యాణనగరము గాని మధ్యమార్గాణములు గా నిజయింపఁ గలుగుదువా? మానవుల ప్రతికార్యమును నవాగ్మాననగోచరులైన దేవతలే యాచరించుచున్నారు. ఏ దేవతలు బలీయముగా నుందురో వారు జయించుచుందురు. వారినే జ్యోతిషులు గ్రహములని చెప్పుదురు. స్వభావవాదులు బుద్ధియని పాడుదురు. శక్తిస్వరూపమైన యీశ్వరశాసనమే జడరూపమైన ప్రపంచమునకు మూలాధారమని యొప్పుకొనక తప్పదు. ఆజగచ్చైతన్యమే నన్నీ విపత్తునుండితప్పించునుగాక!"

పద్మావతి తలుపునొద్దకుఁ బోయి "వకుళా! వకుళా!" అని పిలిచెను. ఎవ్వరును బలుకలేదు. ప్రతాపునితో,

"నాథా! మనయానందమునకు విఘ్నము గల్పించినది యెవరు?"

"ఎవరని చెప్పఁగలము? అదృశ్యులైన దేవతలు వివాహముకానిదే నిన్నంటవలదని నాకు ధర్మోపదేశము సేయుచున్నారు."

పద్మావతి కాలాటినమ్మకములు లేవు. "సరే!" యనితలయూఁచి మాత్రమూరకొనెను.

ఎవరో ద్వారమునొద్ద గుసగుసలాడు ధ్వని విన వచ్చినది. వకుళ తమగుట్టు బయలు[illegible]నని సిద్ధాంతము చేసికొనిరి. గదితలుపులు విడిపోయెను. మహర్షి కౌశికుఁడు వారిరువురకు బ్రసన్నుఁడయ్యెను. వానినిఁ బ్రతాపుఁడు సాక్షాచ్ఛంకరుఁడని తలపోసెను. పద్మావతీ ప్రతాపు లిరువురు నమస్కరించిరి.

ఋషి—వారిశిరములపై నక్షతలు చల్లుచు "వత్సలారా! మీరు పార్వతీపరమేశ్వరులవ[illegible] నన్యోన్యానురాగంబున వర్ధిల్లుదురుగాక! మీరిప్పుడు నా[illegible]శాస్త్రీయముగా వివాహితులైరి. [illegible] మింక ని

ష్టులుమమై పొలుపారును. మీదంపతులిరువురకుఁ బరమేశ్వరుఁడు సుఖమిచ్చునుగాక!'' అని యాశీర్వదించి మేడ మెట్లు దిగి యోగి తిరోహితుఁ డయ్యెను.

పదురెండవ ప్రకరణము

వియోగము

ఆ మఱునాఁడు దయూర్యుని పరివార మత్యంత వైభవముతో వచ్చి మందిరావరణమునందుఁ బ్రవేశించుచుండెను. గవాక్షమునుండి పద్మావతి యావివస్తువుఁ జూచి భీతిల్లి తన కన్నియు నరిష్టములే కూడుచున్నవని నిందించుకొని మానసము బట్టలేక మోమునఁ బటాగ్రమూని యెలుగెత్తి యేడ్చెను.

ప్రతాపుఁడు నిశ్చేష్టుఁడై పర్యంకము దిగి ,,దేవీ! ఏలయేడ్చెదవు?'' అని యక్కునఁ జేర్చి యడిగెను.

,,అప్పుడు తనకు రానున్న విపత్తును, తన తండ్రి సైన్యముతో వచ్చుచుండుటయును వ్రేలితోఁ జూపి చెప్పినది.''

,,అందుకొఱకా నీవు భయపడుచుంటివి? నాచేతియందాయుధమున్నదిగదా? ఈసైన్యము [illegible]? ప్రాణాశఁ జెందివచ్చినను భయములేదు.'' అని [illegible] దు వలెఁ బ్రకాశించెను.

,,నాథా! [illegible] ప్రతివన నంబి. [illegible] నా [illegible] యున్నదా? నేనన్న మీకు విశ్వాసమేనా? నావంటి [illegible] కాపాడుకొనఁగలదా? మీకు నేను [illegible] యయ్యెదనా? నాపాపఫలమున నేను మీప్రాణములకు వచ్చితినా? [illegible] మీరు చిత్తనువులఁ

జూచిరప్పుడు తలంచుకొనియెదరా? మీరుద్యానవనము లోనికి వెళ్ళినప్పుడు కాసారములం దెప్పుడైనఁ బంకజము మీకన్నులయెదుటఁ బడినేని యప్పుడు దానిని మీరే మని పిలిచెదరు?"

"పద్మావతీ!—ఇంక నేదో చెప్పఁబోవు చుండెను. నాకదే కావలసినది"

"చెలీ! అల్లల నన్నిన్ని ప్రశ్నలపైఁ బ్రశ్నలు వైచి యడుగు చున్నావు? నీవు నామానసమును బరీక్షించుట కిప్పు డేమంత యవసరము వచ్చినది?"

"ఏది రావలయునో యదే వచ్చినది."

"ఈసైన్యముఁ జూచి నీవుభయపడుచున్నట్లున్నది. మన కేహాని యు రానేరదు. మహానుభావులైన సంయమీశ్వరుఁ డాశీర్వదించి వెళ్ళెనుగదా! వారిదీవెన లమోఘములు."

"కావచ్చును."

"ఇంక నేమి?"

"మీకు నేను ధర్మపత్నినైతిని. మీరీ రిపులను సంహరించి జయమును బ్రకటింతురు. పద్మావతి పరపురు—కటాకటా!" అనిచెవులు మూసికొని "ఇంటఁ బెట్టుకొనినదని జగతిజనులు వన్నె అవ్వ సేయక పోరు. అది మాత్రము నేనీప్రాణముతో నుండఁగ భరించలేను."

అన విని ప్రతాపుఁడు తలఁచి యొకక్షణ మూర్ఛవిడిచెను. వాని కేదియుఁ గర్తవ్యము తోఁచలేదు. యుద్ధముచేసినను జేయకున్నను ప్రమాదమే వచ్చుచున్నది. మధ్యనకారణముగాఁ బద్మావతి యపకీర్తిపాలగుచున్నది మిండనికైనను వచ్చెనాఁడని జనులు ప్రతాపునిమాత్రము నిందింపకుందురా?

"ప్రాణేశ్వరా! నే నీస్థానమునుండి వనిలోని నదికి ప్రాణముల ను విడిచెద. అవల మీరీ రిపులను నిర్జించితి రేని నాయుత్తరక్రియ నా నాచరింపుఁడు.

ఆమాటలు వినఁగనే ప్రతాపునకుఁగన్నీళ్లు బొటబొటరాలెను.

„దేవీ! అప్పుడుమాత్రమపకీర్తి తప్పునా? కీర్త్యపకీర్తులకు మనుష్యుల చావుబ్రతుకులతో నిమిత్తము లేదు. సీతాసతీత్వము బ్రతికినప్పుడేకాదు, నేఁటికిని పూతమై యశోగీతములందు వచ్చుచు వినిపించుచునే యున్నది.”

సీతామహాదేవి పాదరజోలేశమే నా కాశ్రయముఁగాక. నేను బ్రతికియుండఁగా నీయోటుమాట నాచెవిం బడకున్నఁ జాలును. ఎప్పటికైన నీప్రాణము పోవలసినదేకదా? అది యిప్పుడే పోనిండు. ఎవరుమాత్రము నిరంతరాయముగా జీవింపగలరు?”

„నేను ప్రపంచమున జన్మించినందుఁలకు, ఎవని సౌందర్యమునకు సూర్యచంద్రులు సిగ్గుపడి దిగఁమునుఁగ బడుచున్నారో, ఎవనిమనోహరాంగములు జయంత వసంతులను దిరస్కరించుచున్నవో, ఎవని శౌర్యప్రతాపములకు నీ శేషలోకము లల్లాడుచున్నవో, ఎవనికీర్తి దిగంతవిశ్రాంతమై రిపుల గుండెలు నీరు చేయుచున్నవో, అట్టి మహారాజునకు భార్యనైతిని. నాసాటివారలలో నాకీడువచ్చువారెవ్వరును లేరు. నేనింతకన్నఁ గోరుకొనవలసినదిగాని పొందవలసినదిగాని లేదు. నామనువు లాలానందపూర్వకముగా విడిచెదను. నన్నింతమాత్రము నాఁపవలదు. ఇదే మీపాదసరోజములకుఁ గడసారి నమస్కారము.” అని చేయుచున్నది.

„ప్రతాపుఁడొకింత సేపాలోచించి దేవీ! నీవు తొందరపడవలదు. నాకొక యాలోచనము తోఁచుచున్నది. దానిచే నేను సులువుగాఁదప్పించుకొనఁగలను.”

„అది యేమి?”

ఈనది యెంతవడిఁబ్రవహించుచున్నది?”

„ఇది యీశాన్యముగా బహుదూరము గహనారణ్యములలోనికిఁ బోవు

చుకొని పాటిపాటి యొక యెత్తైనపర్వతమునుండి క్రిందకుఁబడి గౌతమీ నదియందుఁ గలియుచున్నది.''

''ఇంక నేమి? ఈగంగాప్రవాహము నపరువులకు గాపాడదనని నా కభయ మిచ్చుచున్నట్లు ప్రవాహవేగముచేఁ గలిగినధ్వనులు నన్ను భ్రాంతునిఁ జేయుచున్నవి. నేనీగవాక్షమార్గము నుండి యిందులో దిగి తప్పించుకొని వెళ్ళిపోయెదను.''

అనిపద్మావతివదనము ముద్దాడిప్రతాపుఁడు గంగలోనికిఁ జికినిర్గమించెను.

పదుమూఁడవ ప్రకరణము

భ్రాంతి

ఉదయార్కుని పరివారము పద్మావతీమందిరాపరణము నందుటి గా ప్రవేశించుచున్నదని చెప్పియుంటిమి. వారు భేరీతూర్యములు ఘల్లు గా తిక్కటకములుకంపించునట్లు మ్రోయింప నారంభించిరి. అనినదంబులకు గజ్జియలు గట్టిన పెంపుడులేడ్లు ఛెంగు ఛెంగున దాఁటుచు విల్లువిడిచి న బాణములవలె వనమునుండి వెడలి పోయినవి. అక్కడక్కడ వానర ములు తరుశిఖరములపై కెక్కి కూర్చుండియున్నవి.. కెంధూళి దట్టము గా నెగురుచుఁ బచ్చని యాకులపై నెఱ్ఱరంగు పూయుచున్నది. పొగ్గు వ్రాలుటచేఁ బర్వతపుఁగ్రిసిడలు దీర్ఘములై మేఘావరణములవలెఁ జా పట్టుచు నాప్రదేశమంతయుఁ గప్పివేసినవి. చల్లని పిల్లగాలి యాథేచ్ఛము గాఁ జిగురుకొమ్మలతో సయ్యాటలాడుచు విహరించుచున్నది. ఒక గొ జ్జఁగిపువ్వు వికసించుచున్నది. రెండవది తేకులను రాల్చివేయుచున్నది. దానిని మందారము తలవంచి వ్రెక్కమొగ్గ జగత్పరిణామము ప్రేలుపెట్టి చూపించుచున్నట్లు లావంక నాటిగా నలరారుచున్నది.

ఆసమీపమున నొక కాసారము దానిచుట్టు నాలుగువేదికలు,వే వేదికలచుట్టు దీపపు స్తంభములు, స్తంభములచుట్టుఁ బూలమొక్కలచే నలంకరింపఁబడిన్న సోపానములు నివి యన్నియు జలయంత్రములచేఁబ బరిప్లుతమై సహజ సౌందర్యవిలాసములకు నెలవై మనస్సుల నాకర్షించు చున్నవి. అక్కడొక నెమిలి పింఛమువిప్పి మైమఱచి చక్కగానాడుచు న్నది. దానివంక తెప్పవాల్పక పద్మావతి సౌధమునుండి చూచుచున్న ది అదియు నాటమాని చెట్లపై కెగిరిపోయెను. లతావిసరములపై వ్రా లియున్న తుమ్మెదదిండు రేఁగి సంభ్రమించుచుండెను.

ఆమెకుఁ గడపటి ముద్దిడిపోయిన ప్రతాపుఁడు స్ఫురించెను. ,,నా థా! వైరులు వైరులు.'' అని కేకలు వేసెను.

,,అమ్మా! ఇందు వైరులెవ్వరును లేరు. ఇది మహారాజుగారు పంపిన పరిజనము.'' అని చెప్పుచు నొక చేటిక ప్రవేశించెను.

,,ఏటికిఁ బంపియున్నారు?''

,,ఆస్థానకవి యగుబద్దెన ,,ఉదయాదిత్యాలంకార'' మను కావ్య ము మహారాజున కంకితముఁజేసి రచియించి యున్నాడు. దానిని రేపు పేరోలగంబునఁ జదువుటకు నిశ్చయింపఁ బడినది.అందుకొఱకు నిన్నుఁదో డ్కొని పోవుటకుఁ బరివారసహితముగాఁ బల్యంకికను బంపియున్నారు.''

,,సరే!'' యని లోనికి వెళ్ళెను. గవాక్షమును సమీపించి నది వంక నెంతయు ననూయాదృష్టిని విలోకించుచుండెను. ఇప్పు డెక్కడను బ్రతాపుఁడు గానరాలేదు. ,,మిథ్యానుమానముచేతఁ బ్రాణవల్లభుని బోఁగొట్టుకొన్న పాపాత్మురాలెందైనఁ గలదా!''యని నిందించుకొనియె ను. అగదియంతయు నిప్పుడు కాంతి తఱఁగి బావురుమనుచుండెను. మ ఱియు బువ్వులన్నియు రాలిపోయి మోటికలు నిలిచిన పొదరింటివలెఁ జెన్నుమాసి భయము గొలుపుచున్నది. పద్మావతి నిలువుటద్దము నొ ద్దకుఁబోయి ప్రతాపుని వెదకెను.అద్దమునందు రూపమటు నెడలఁబద్మా

వతి కప్పుడు ప్రత్యక్షుఁడు గన్పించి యుండును. అందుఁ దన్నే వీక్షించినది.

"ఏమిా! ఇంకను బద్మావతి బ్రతికియున్నదా! మేఘమాలతో మెఱపు పోలేదా? చంద్ర చంద్రికలకును, బింబ ప్రతిబింబములకును వేర్వేరు రూపగమనములున్నవా?" అని తలపోయుచు మెట్లుదిగి వెళ్ళిపోయెను.

పదునాల్గవ ప్రకరణము

పునర్జీవితము

ఆర్య లీదేశమున నడుగు పెట్టినప్పటినుండియుఁ బ్రాచీనసంస్కారములందు సన్యాసము ముఖ్యమైనది. ఈపరివ్రాజకులు కొందఱు వాన ప్రస్థులుగను గొందఱు దేశ సంచారులుగను నేర్పడుచుందురు.

వీరు సంసారసంబంధమైన దారపుత్రాదికచే నేర్పడి తమజీవయాత్రి మత, సాంఘిక, సమ్యక్ప్రచారమందు వ్యయముచేయుచు, జితేంద్రియులై వైరాగ్యముచే దృఢమైన స్థితి ప్రజ్ఞానమన్వితులై స్వచ్ఛమగు బ్రహ్మతేజముతోఁ బ్రకాశింపుచుందురు.

వీరు కేవ లాముష్మికవిషయములే కాక పారివంచిక రాజకీయ ధర్మములను లెస్సగ నెఱుంగుదురు. ధర్మమీామాంస తర్కవ్యాకరణాది వివిధశాస్త్రము లీయోగిజనముచేతనే యేర్పడినవి. నిష్కాములైనవారు తమ యాత్మికమైన యోగశక్తి లోకోపకారమునకై ధారవోసి పూత చరిత్రులగుచుందురు.

ఆఋషి సంప్రదాయ మనేకమార్పులను వడసినను నేఁటికిని బాహ్యవైనగద్దము, కాషాయధోవతులు, కండక మండలాద్యలంకారములు మాయలేదు.

ఏరాజరహస్యమైనను బ్రయత్నించి తెలిసికొనవచ్చునుగాని, యీ కాటిగట్టిన వారిగుట్టు తెలిసికొనుటకు సాధ్యముగాదు. వీరువలసినచోఁ బుట్టలోలఁది బంగారము మూలికా ప్రభావమునఁ జేయుదురు. అదివ న మన్నిగనులు త్రవ్వినను బడయనేరము.

ఇప్పుడు వారు శస్త్రములను ధరించి తిరుగఁబడినచో లోకమంతయు ననాయాసముగాజయింపఁగలరు. కాని జగమశాశ్వత మను వేదాంత సూత్రము వారిని గేవలవిరక్తులను జేసి విడచినది. రెండవది యహింస, యజ్ఞరక్షకుఁడైన రాజునందు వారి కమిత విశ్వాసము. అరణ్యకసమాచారములు వారికిఁ దెలియనివి యుండవు.

వర్ధమానపురప్రాంత మహారణ్యములయం దొకచోట కొన్ని శిథిలమందిరములు వాని యానువాళ్ళు గానఁబడుచున్నవి. అందొక దుర్గాలయము మనకథాకాలమునఁ జెక్కుచెదరక పూర్వౌన్నత్యమును దెలుపుచు దేదీప్యమానమైయుండెను. దానిచుట్టును బదరీవృక్షములు ఫలభరితములై వంగియున్నవి. దానిప్రక్కనొక పెద్దనది నిర్మల సలిలపూరమై కొండవాగులవంటి వేగముగాఁ బ్రవహించుచున్నది. ఇదే పద్మావతీ సౌధసమీపమునుండి వచ్చిన నది.

ఆదుర్గాలయమున నొకయోగి కొన్నాళ్ళనుండి కాపురము సేయుచుండెను. వానియొద్ద నిరువురుశిష్యులు వ్యాకరణము నేర్చుకొనుచుండిరి. వారలకుఁ బాఠములు చెప్పుచు నదీతీరమున కేఁగి యోగిసంధ్య వార్చుచుండెను. ఒకఁడు ప్రవాహవేగమునఁ గొట్టుకొని వచ్చుచున్నట్లు చూచి శిష్యులఁ బిలిచి వానినిఁ దీయుట కాజ్ఞాపించెను. వారుమునుఁగుచుఁ దేలుచు వచ్చుచున్నకట్టెను యొడ్డునకుఁ జేర్చునరికి సూర్యుఁడును పూర్ణముగా నస్తమించెను. వానితో వెలుతురంతయుఁ బోయినది. చెట్లచే మూయఁబడిన యాప్రదేశము యామినీ రమణికిఁ గొప్పువలె నుండెను. అందు బువ్వుల వలె మిణుగురుఁబురువులు ప్రకాశించుచుండెను.

వ్వాడే యనని జీబుధుమను ఈలపురువుల ధ్వనిచే సంక్షుభితముగానుండెను.

యోగి యాలయములోనికి వెళ్ళి దీపమును దెచ్చెను. ఆవెలుతురును సహాయము చేసికొని కొట్టుకొని వచ్చిన కళేబరమును గుడియెదుట నుంచిరి. వాఁడు విశేషముగా నీరు త్రాగుటచేఁ గడుపు బిఱ్ఱబిగిసియున్నది. మొలను దరవారియు, వీపున ధనుర్బాణములు నొప్పారుచున్నవి. దానినిబట్టి యాతఁ డొక వీరయోధుఁడని గ్రహింవగలిగిరి.

యోగి నాడిని బరీక్షించెను. ఒక్కింతయుఁ గానరాలేదు. ఎట్లైన శవస్పర్శనమునకు స్నానము చేయవలయునని యనుకొని తలవెంట్రుకలు పట్టిపట్టి చూచుచుండెను. ప్రాణమింక నున్నట్లు గ్రహించి కడుపు నొక్కి నీళ్ళు తీసివేసెను. మంట వేసి యొడ లాపాదమస్తకము కాచిరి కొంతసేపటికాతఁడు [illegible] కదలి జీవితాశను గలిగించెను. తెల్లవాఱువఱకును గడియ గడియకు మందులు పోయుచు వాని క్షేమమరయుచుండిరి.

ప్రాతఃకాలమైనది. చల్లనిపవనములు విసరుచుండెను. సూర్యుఁడు తూర్పుకొండపై పాదము మోపుటకుఁ దలనెత్తెను. రేయెల్ల రాలినబదరీ ఫలములు పండుటాకులలోఁ గలిసి కనుపింపఁజొచ్చెను. వీర పురుషునకు సంపూర్ణస్మారకము వచ్చి రెండవ సూర్యునివలె లేచి నిలువంబడియెను. „మునీంద్రా! నమస్కారము” అని యోగి కాళ్ళకెరఁగెను.

„పుత్రా! నీకుఁ బద్మావతితో వివాహ మాచరించితినిగదా! యిట్లేల నదినిబడి కొట్టుకొని పోవుచున్నాఁడవు? అట్టి దురవస్థ నీకెట్లు తటస్థించినది?”

ప్రతాపుఁడు తనయుదంతమంతయు మౌని కెఱింగించెను.

„నాయాశ్రమమునఁ గొన్నినాళ్లు రాజలక్షణములువీడి రాజఋషివలె వసింపుము.” అనిచెప్పె.

"శిష్యులారా! మహారాజున కర్ఘ్యపాద్యము లొసంగి యర్హాస త్కారములఁ బూజింపుఁడు. నేను సన్యాసిగడమునకుఁ బోయి వచ్చెద ను." అని వెడలిపోయెను.

పదునేనవ ప్రకరణము

మోహము

ఋష్యాశ్రమమునకుఁ జేరినదుర్గాలయ ప్రాంత బదరీవనమున నొ కలోయయందు మాధవీలత ప్రాఁకిన పొగడచెట్టు గాలిచేఁగదలుచుండు టచే రాలినపువ్వులు అక్కడి చంద్రకాంత శిలపై సెజ్జవలెఁ బఱువఁబడ్డ యున్నవి. అందుఁగొన్ని యాకులును గలసియున్నవి; గాని, కర్పూరరది ముచేఁ బొదుగఁబడి యవియు మనోహరత్వమున కేమిఁదీయలేదు. ఆవేది కపైఁబ్రతాపుఁడు విశ్రమించియుండెను. అక్కడికాతఁడువచ్చి కొన్ని రేయింబవళ్ళు గడిచినవి. వానిమానసమున కెన్నియో యాలోచనము లాకసమున మేఘజాలములు పెనఁగొనినట్లు ల్లల్లుకొని పోవుచుండెను. అం దుఁ బ్రతిదానియందును బద్మావతి మూర్తీభవించుచున్నది. ఆయనుప మాన సౌందర్య రూపరేఖావిలాసము లొక్కొక్కటిగా శృంగార ముట్టి పడునట్టు లెన్నియో యతిశయోక్తులు గ్రుచ్చిగ్రుచ్చి యొకటవి తెలుం గున హాయిగా నభివర్ణించి కొంత సేపానందమును, విహారముచేఁ దప్త మైన హృదయమున నామెఁదలఁచితలఁచి కొంతసేపు దుఃఖమును నెండవానల వలెఁబడయఁజొచ్చెను. ప్రియురాలి విరహమెట్టిదియో యామెసమాగమ వాంఛయేతీరునఁ బరిణమించునో యాతఁడు గ్రహించెను. పచ్చికబయ ళ్ళవిశ్రమించి మోరలెత్తి యేమేమో మాటలాడుకొను కురంగదంపతు లను, దుప్పిజంటలను జూచినాఁడి "నాకట్టిభాగ్యము లభించునా? నాయు వతితో నే నట్లాటలాడుచు వనసంచారమునుజేయు పుణ్యమునకుఁబో

యియుండునా?" యనియువ్విళు లూరుచుండెను.

కీరశారికాకదంబములు చంచుపుటములు చంచుపుటంబులఁ గలిపి కిచకిచలాడుచు రుతములు సేయుచున్నవి. కపోతదంపతులు పూవుటీరములఁ గూర్చుండి సల్లపనంబు లాడుచున్నట్లు లూఁగుచున్నవి. అవి వీక్షించినకొలఁదిని వ్రితావున కానందబాష్పములు కురియుచుండెను. అతఁడిప్పు డేలోకమునో సంచరించుచున్నాఁడు. వానినోటినుండి యీగీతములు శ్రావ్యములై వినవచ్చుచుండెను.

గీతములు

,,అకట! విరహాగ్ని యెన్ని నాఁ•ళ్ళావవలయు
దగ్ధ మగుచున్న దీమెను•దాఁగియుంట
అశ్రుధారలు బాణంబు•లట్టులురము
నాటి వ్రయ్యలు సేసె యీ•నాఁటి కబల.
,,కౌఁగిలింతలు ప్రేమాను•రాగవచన
వైభవంబులు జ్ఞప్తికి•వచ్చినపుడు.
అసువులా పోవు బ్రతుకాన•యెనఁగఁబోదు
నీవు రాలేవు-నన్ను రా•నీయ వబల.
,,వలదు మానసమా! చెలిఁ•దలఁప వలదు
ఆస్థితిని నాఁగి పొమ్ము; రా•జ్యాంగకముల
కవులకలములు మొక్కవో•గడచినట్లు
పొరలు వాఁగునీటికి గట్టు•పోసినట్లు.
,,అతివపై నీకు నిజవిర•హానలంబు
దగిలియుండిన లోలోన • దగ్ధమగుము
గాని యాలేమ కపకీర్తి • గలుగునట్లు
వెలువరింపకు మనుమతిత • విరహచింత.

"ఆశలన్నియు పండిరి • యబ్బలమురె
నీవనెడు తీఁగదానిపై • నెక్కి తుదకు
జీర్ణమైపోవునో వయ • శ్శ్రీవహించి
కాంతిని వెలార్చునో సుమా • క్రాంతమగుచు.

ఎదురుగా నొక చాలవృక్షముపై నొక కోకిల వ్రాలి గానముసే యుచుండె. దానిని జూచి, "ఓ కడుపునిండినదానా! విరహులపాలిట నీవు శత్రువనిగదా పేరుపడసితివి. నీ గానము నాముందెందుకొరకుఁజే యుచుంటివి? విరహానలముచే మరగుచున్న నాహృదయము మఱింత యుడికించుటకా సమకట్టితివి? ఓ వన్యకుసుమములారా! మీరు వికసిం చుచుంటిరి. నాహృదయము ముకుళించి పోవుచున్నది."

నాయభిముఖముగానున్న పర్వతముపై బొదుగునుండి పాలుకార్చు కొనుచు పరుగిడుచున్న లేడిని జంపుటకుఁ బులియొకటి పొంచి యుండె ను. దాని కొక ధూర్త పత్రము కదలుట పటశంకను గలిగించి నిరో ధించెను. పరిశ్రాంతుఁడనై గాంచి ధనుర్బాణములఁ గైకొని పోయి దాని నుక్కడించెను.

ఉత్తరదిక్కు పోయినపర్వతముల కావలిపక్క జన లల్లుకొని పో యి నల్లనేక పర్వతపఙ్క్తులు బహుదూరమున వ్యాపించి యున్నవి. ఆవ దేశమున మనుష్యసంచారము బొత్తిగాఁ గానరాలేదు. పూర్వము రాక్ష సులనఁ దగు నారణ్యకజాతులు మాత్రమక్కడక్కడ నద్రిసానువులయం దు గోచరించుచుండిరి. అంతనక్కడ కెవ్వరైనను వారి ప్రాణములతో రాలేక పోవుచుండిరి. అప్పర్వతశ్రేణిఁ బ్రిపరాఘ్నిపుపౌత వర్ధ్రరేని ప్రకృ త్యంగములందలి మహాద్భుత ప్రపాతాదులు గాంచి చరితార్థులైన మహానీ యులగుచున్నారు. అట్టి మహానీయుల పాశ్చాత్యదేశములయందుఁ బ్రతివారిని జాలనీయకుండ బరమేశ్వరుఁడు హిమాలయజాతులనుఁ గాపురమునుంచ యందును గాంచి యుందురు. నాపైఁ బుడమి ఱేఁడుల పరిపాలనాఘ ట్టముగాని శిరోన్నతిగాని పనికిరాదు.

సంసారముచే, విసిగి యేవగించుకొని లేదిపోయినవారి నంబరించుట కచ్చట ననేకవిధ వికసిత వరిమాన తరుమండములు, ప్రవహించుని ర్ఝరీసముదయంబులు గానవగుచున్నవి. ఎవరిని జగద్వైచిత్ర్యము దైన్యముచే సంసారమునందు విరక్తిని గలిగించి జనపదంబులనుండి వేఱుజేసెనో యట్టివారందు మెలఁగుచున్నట్లు దూరమునుండి పరిగాప్రుఁడు గ్రహించి వారిని సమీపింపఁ బోయెను. కొంతదూరమునుండి యొక యెత్తైన ప్రదేశమున నిలిచి వారి పై ఖరులఁ బ్రతీక్షించెను వారారణ్యకప్రమోబాజాతులలోఁ జేరిన వారివలె లేరు. సన్యాసులవలెనే యుండిరి. తలలపైఁ జటాజూటములు కిరీటములవలె నొప్పారుచున్నవి. తెల్లని బూడిదచేఁ బ్రలిప్తమైన వారి సర్వాంగకములు కఫనీకప్పివేసినది. మొగము కాళ్ళు చేతులు మాత్రము చెక్కిన సుద్దవిగ్రహములవలె తేజోవంతములై యున్నవి. ఒకరిని మఱపించి మఱియొకరు కాంతిమంతులై యుండిరి. ఇప్పటి(యూనీఫారము) అప్పుడు సన్యాసులం దుండెను. వారైదాఱుగురికన్న మించి యుండరు. సామాన్యముగా ఋష్యాశ్రమములు చిన్నచిన్న పూఁదోటలచేఁ జుట్టఁబడి వారికి వలయుపూజాద్రవ్యము లందుంచును. ఋక్షులు నివ్వరిధాన్యములు గొనివచ్చుటకుఁ బెద్ద పెద్ద తొఱ్ఱలుగల వృక్షములు, వేదస్వరము నేర్పిన కీరవారములు, పెంపుడుజింకలు మున్నగు తపోవనలక్షణము లందేవియుఁ గాన్పించుటలేదు. ఒక పర్ణకుటీరము మాత్రము కొండబిలము నంటియున్నది. అది చూచుటకు రమణీయముగా మాత్రము లేక పోలేదు. దానికిఁ దోఁటావనరంగమును నత్యంతశోభాయమానముగాఁ బ్రదీపించుచుండెను. అం దొక బాలయోగి వృద్ధయోగితో,

„గురువర్యా! ఇక్కడ మన మానందముగాఁ బాడుకొన్నచో నాక్షేపణమేమున్నది?" అని యడిగెను.

„ఉన్నది"

„ఏమి! అరణ్యములయందును మన స్వాతంత్ర్యము చెల్లదా? పా

టకుఁ గూడఁ బన్నియ్య వలయునా? లేక యిదియును రాజద్రోహమే యగునా?"

„ఏది కావలసినను, కర్మబాహుళ్యులమైన మనకీ పాటలతో నేమి పని? నీ గానరస మకస్మాత్తుగా నవసరించిన నాకష్టమగును."

„ఆకష్టమునుగాక. ఎవరియానంద మెవరు మానుకొనియెదరు?"

„మనప్రయత్నమునకు హానివచ్చునేమో?"

అది యెవరికిఁ దెలియును?"

ఇక్కడ గూఢచారు లుండరా?"

„వారినిగూడ మనము నిద్రింపవలయును."

„దేని చేతను?"

„గానముచేత?"

„సరే! పాడుము."

గీతము.

„భానుబింబంబు చెడమేఘ స • ర్పానువలన
చంద్రుఁడుడుగఁడు నీరదా • చ్ఛాదనమున;
అహము లాగఁగ్ను గశియూర • మాగియున్న;
భస్మములఁదిన నుసిటిపై • బ్రాఁత పోదు."

అని తనవిరళమైన మనోహర గాత్రముతో రాగ మాలాపించుచు ననేక సంగతులు వేయుచుండెను. ఆ సుధామధురని నాదము మందమలయమారుతమునందు లీనమైనది. అక్కడి గుహాలయందు, శిలావేదికలయందు, గిరిశిఖరములయందు నానాదము తాఁకి ప్రతిధ్వనితమై యాకాశప్రదేశమంతయు నావరించినది.

దేనిని వేదాంతు లానందబ్రహ్మమని ప్రాపించిక క్రియాసమారంభములు పరిత్యజించి బ్రహ్మానుసంధానులై పఠియుదురో యాస్వచ్ఛాపవర్గమైన యానందతేజమం దుదయించినది.

నిష్కలుషహృదయమును సదాచారసమన్వితయునునగు నిజసతీ

వదనారవింద సందర్శనము వీఁయున కెట్టియనురాగలతాంకుర ముదయిం పఁజేయునో నీలాకాశప్రతిబింబితమైన నిర్మలగంగాతరంగ డోలికాసముద యములు వీక్షించి నప్పు డెయానందమునఁ హృదయమాలలాడునో యా మాధుర్యమాగానామృతరసమునం దైక్యమైనది

అతఁడు కొన్ని గీతములు గీర్వాణభాషను బాడెను.

భరతవర్షము భాషచే సముద్ధరింపఁబడినదో, ఆర్యవరు లేభాషచేత నాధ్యాత్మిక యోగబలము గడించి దిగంతములు గెలువఁగలిగిరో, ఏభాషచేత వేదశాస్త్రములు నింప బడి సాంఘికతత్త్వనారస్యతములుచ్చస్థితికిఁ గొనిపోఁబడినవో అట్టిసంస్కృతి భాష నిప్పుడెవ్వరును దలపెట్టెడివార లేలేరు. ఈనాటియింకెట్టిముగును? అది యిప్పుడెవ్వరయిన గ్రహించి నచోఁ బ్రతివాక్యమునందును, నాయాగ్నికమనోహర సింహాసనములలోఁ బోల్చిన పరమేశ్వర ప్రతిపాదకమైన యుక్తిగాన మొక్కొక్కనూతన భావముతోఁ గూడి జనానన మిట్టిట్టులాడి వేసియుండును. అది వృద్ధయోగి తెలిసికొనియెను. ఆయానందమున వానికి మూర్ఛవచ్చినది పదజడ మును బ్రచలితముగు మన్నది.

ఆప్రక్కగుహనుండి మఱియొకఁడు కర్కుడు నమ్ముచుండెను. వాడుఁను వీరలవలె విభూతికాషాయవస్త్రములఁ దాల్చె. రెండవ యోగీశ్వరునివలె నున్నాఁడు వానిమొగమునందు బ్రహ్మతేజము పొలుపారుచున్నది. ఎట్టివారికి వానినిఁ గన్నెత్తి చూచుటకు వీలుపడకుండెను. వాని వైఖరిమాత్ర మితఁడొక నూతనయువయోగి యనిచెప్పక చెప్పుచున్నది. వాఁడు పాడుచున్నవానిమొగముగా నొక వింతసొబగుతో మొదయు నడుమును యోగిల పెట్టి వానిపైఁ గటాక్షవీక్షణములుబఱపుచు నిలువఁబడెను. బాలయోగి రాగాంతమునఁ బాటమానివేసి వృద్ధయోగిని లేపెను. వృద్ధుఁడు నూతనయోగి కత్యానన మొసంగి,

„స్వామీ! మీరెందుండివచ్చుచున్నారు?" అని యడిగెను.

„ఈయుత్తరంలోఁ బడి వచ్చుచున్నాను."

„ఈనీలేఁబ్రాయ మేల బూడిదపాలు సేయుదువు? ఈయడవిసీకు భయము గలిగింప లేదా? నీవారు నిన్నెట్లు విడువఁ గలిగిరి?”

„ఏమి! నేను సన్న్యాసము స్వీకరింపఁదగనా?”

తగుదువు. నీచేత యోగిలోకము తేజోవంతమగును. శిరీషకుసుమకోమలమైన నీశరీరము శుద్ధాంతసుందరకాంతాజన పరివేష్టితమైయానందమునఁ దేలియాడ వలసినది. ఈవిపినభూములయందుశుష్కోపవాస దీక్షలఁ బోఁగడచుట నేమి ప్రయోజనము?”

„ప్రయోజన ముద్దేశించితినేని నేను సన్యాసిగా నుండనని యెఱుంగుదును.”

„సరే! ఇల్లెక్కడకుఁ బోవుచున్నావు?”

„మాల్యవంతమునకు.”

„అక్కడ నీ కేమిపని?”

„నామాత యందున్నది.”

„ఈసంగతి యెవరితోనైనఁజెప్పితివా?”

„లేదు.”

„ఇటుపైఁ జెప్పవలదు. మాల్యవంత మంతయుఁ బ్రతాపుఁడు జయించి వర్ధమానపురమునకు నుదయార్కునిపై నెత్తివచ్చునని ప్రతీతి యుదయించినది.”

„ప్రతాపుఁడతిస్వల్పపరివారము గలవాఁడు గదా! అంతసాహస మెట్లుచేయఁగలడు?„

„అతనికిఁ బరివారముతోఁ బనిలేదు. ఆయుధమున్నచో లోక మంతయు జయించిరాగలడు.„

„మఱి యెట్లు?”

„ఉదయార్కుని దుష్పరిపాలనకు విసిగినవారువానికి సాహాయ్యము చేయుదురఁట. ఆసంగతియుదయార్కునకుఁ దెలిసి మాల్యవంతమున కేగుప్రతివారిని రాజద్రోహులుగాఁబట్టుకొనుట కాజ్ఞయొసంగెను.”

„నా కాభయములేదు. రావలసినవిపత్తు లెక్కమున్నను రాక తీఱవు. అడవిమరాత్రి మొందఱిని దాఁచగలదు?"

„ధృతరాష్ట్రుఁడవైన నీకు భయములేదుగాని అందఱట్టివారల గుదురా?"

„ఆర్యభారత వీరయోధులఁ దలఁచుకొనవలయును. వారిచరిత్రములు మననము చేసికొని విలోకించినచో నాపరిశుద్ధరక్తవాహిని ప్రవహించుచున్నట్లు స్పష్టపడును. అట్టివారి కిక భయమెక్కడిది?"

సన్యాసులు వాని నానకిత్తోఁ జూచుచుండిరి. వాని ప్రతివాక్యమును వీరికిం కో యాలేశమును బుట్టించుచున్నట్లుండెను. వాఁడు కొండువాక్యములతో వారి మానసములను రంజింపఁజేసెను. వృద్ధయోగి లేచి „మే మందుకొఱకే లేచియున్నాము" అని యఱచెను.

„ఈయాంధ్రదేశమున మఱియొకసారి రక్తముచేతఁ దడుపఁబడును గాబోలును."

„ముమ్మాటికి యధర్మరక్తము నేలపైఁ జిందవలయును. ఉదయాద్యుఁడు నాశనము కావలయును. కల్యాణనగరమున నాతఁడకారణముగాఁ జోరులను జంపిన ప్రతికారము ననుభవింప వలయును." అని యెత్తి యెత్తి పలికెను. అందుఁ బిడుగులు గురిసినట్లు వానివాక్యములా పర్వతలోయలయందు ప్రతిధ్వనించినవి.

„నేను మీతో రాజకీయములు ప్రసంగించుటకు రాలేదు. మీ శిష్యునిపాట వినుటకై వచ్చితిని. మీకిష్టమయ్యేనేని యొకింతసేపు పాడుట కనుజ్ఞ నొసంగుఁడు. లేదా వెళ్ళిపోయెదను."

„నీవు పోవలదు. నీయిష్టమువచ్చినంతపాటవినవచ్చును." అని శిష్యునివంకఁ దిరిగి పాడుట కానతిచ్చెను.

బాలయోగి „అభ్యాగతిని సత్కరించుట నాకును సంతోషమే" యని గలగలలాడు తనమృదుమధురగాత్రముతోఁ „గల్యాణి" యను

రాగమందముగాఁ బాడెను. ఈసారి మఱింత రక్తిగా నున్నది. ఆగానమాధుర్య
ము తేజముఁ గూర్పఁబడి, శరత్కాలమునందుఁ దెల్లని వెన్నెల బయళ్ళ
నుజేయు బ్రియానందిత విహారమునందలి యానందముఁ బొందుదాఁ
గెను. ఆసన్న్యాసు లందఱకు మైకము వచ్చినది.

ఆహా! గానమునం దెంత మహాత్మ్యమున్నది? రాగమును ద్యజించి
జితేంద్రియులై యడవిని స్థాణువులవలె నున్న యోగులను సైతము రా
గమునందుఁ బరవశులను జేయుచున్నది. కావుననే శ్రీకృష్ణుఁడు మురళీ
గానంబొనర్చి గోపకులనెల్ల మోహింపఁజేసెను. అది చిన్న వెదురు
గొట్టము. ఊఁదినవాఁడు బాలకృష్ణుఁడు. వినినవి పశువులు, మూర్ఖులై
నవల్లెపజనములు. నాగరికుల మెప్పించవచ్చునుగాని పశుప్రాయుల నేమ
నుష్యమాత్రులు మెప్పింప సమర్థులగుదురు?

నదీతరంగములయందును, పిల్లవాయువులయందును, పక్షులచంచు
పుటంబులయందును, కోయిలకంఠమునందును, బిడ్డల ముద్దుమాటల
యందును గానమను మాధుర్యము సహజముగాఁ గూర్పఁబడియుండు
టచేత నవి సృష్టినలంకరించి మోహింపఁజేయుచున్నవి. ఆభాగ్యగతియైన
యోగి యాగానము వినుచున్నకొలఁదిని నాతనితీరు మదియొకతీరున మా
ఱిపోయెను. వానికేమి స్ఫురించెనో, యేది చలింపఁజేసెనో గాని వాని
కన్నులశ్రుపూరితములై సంతతధారగాఁ బ్రవహించుచుండెను. సంగీతక
ళావిశారదుఁడైన బాలయోగి వింతవింతలగు సంగతులు వేయుచు రాగ
మానందమున మిశ్రముచేసి హాయిగాఁ బాడుచుండ సుఖలుదిలుకుచుం
డెను. అప్పుడు మోళ్ళు చిగిర్చినవో తాలు కరఁగినవో గాని యభ్యాగతి
యొకఁడు వేఁడినిట్టూర్పు విడిచి లేచిపోయెను. వృద్ధుఁడు వానిని వెంబడిం
చెను; గాని యేలోయలోనికో పోయి యాతఁ డంతర్హితుండాయెను.

బాలయోగి పాటను మానివేసి వృద్ధునితో నిట్లనియెను.

,,నాపాట యెంత కటువుగా నున్నదా ? ''

,,లేదు చాల మాధుర్యముగా నున్నది.''

"ఆ యభ్యాగతి యేల ననహ్యావడి వెళ్ళిపోయెను ?"

"ఈతఁడెవ్వరో సంసారమునుండి విసిగి గృహాచారదుర్భలుఁడై గాలికెగిరి వచ్చిన ధావియాకువలె యడవులకువచ్చి తిరుగుచున్నట్లూహింపఁబడుచున్నాఁడు."

"ఫలకాంక్ష లేనివైరాగ్య మంత తేలికగా లభించునా ?

"మిథ్యాస్వరూపమైన ప్రపంచతత్వ మెఱిఁగిన విద్వాంసునకు వైరాగ్యమును ప్రపంచాభావమును గలుగుటొక వింతగాదు."

"ప్రపంచము మిధ్యయని యెవరు వాదింపగలరు? ఉన్నతముగ యాకాశమున కంటుచున్న యీ పర్వతము లెప్పటికైనఁదఱిగిపోవునా ? ప్రవాహవేగముచే జలజలలాడు నీ నదీనీరములం దెప్పటికైన మాధుర్యము తగ్గునా ? చెట్లు చిగుర్చుచునే యున్నవి. ఉదయాస్తమయములకు విసుగుటలేదు. నక్షత్రము లెన్నినాళ్ళకును మిలుకు మిలుకుమని నభోవీధిని నల్లమబ్బు తెరలచాటుననుండి యవనికాభ్యంతర యువతీజన విలోకనంబులవలె వీక్షించుచునే యున్నవి. ఇవియన్నియు మిథ్యయగునా ? ఇంక నేది సత్యము ? అసత్యప్రతిపాదకమైనదే మిథ్యయని మిథ్యయను నీజగత్తును సత్య మనవలదా ?"

"ఈప్రపంచ మెప్పటికిని సత్యము గాదు. దేహము జలబుద్బుదమువలెఁ బ్రతిక్షణమును జన్మాంతరమును బొందుచున్నది. వైభవములు స్వప్నానుభవములు. నీవెన్నఁడైన నద్దమును జూచితివా? నిర్మలమైన గంగ నిశ్చలత్వమును బొందినప్పుడు అందు నీ ప్రతిబింబమును వీక్షించి యుంటివా ? అందు నీవే కనఁబడుచుంటివి గదా ? కాదని నీవుగాని మ ఱియొకరుగాని వాదింపఁగలరా ? లేరు. అందుండి నీవు తొలఁగినచో నీప్రతిచ్ఛాయ యంటియుండునా ; అంటదు. ఇంక నది మిథ్యయైనదా లేదా ? కావున బింబ ప్రతిబింబాధ్యాసమున కొకదానియందు సత్యత్వ మును రెండవదానియందు మిథ్యాత్వమును నాపాదింపఁ బడక తీఱదు. జగత్తును నీవు వాస్తవమైనదనిన యెడల నీశ్వరుఁ డభావమునుబొందుచు

న్నాఁడు. ఆస్తికుని కన్నులలోఁ జూచిన నీకీసంశయములువదలిపోవును."

"ఆస్తికుని కన్నులు మిడిగ్రుడ్లుకావుగదా?"

ఆ మాట కందఱకు నవ్వువచ్చినది. ఆనవ్వులలో సన్యాసివచ్చి నిలువంబడియెను. ఈతఁడే యిక్కడనుండి వెడలిపోయిన యభ్యాగతి.

"స్వామీ! ఇంతవఱకు మీ రెందేగితిరి?"

అందఱును నాశ్చర్యముతోఁ జూచుచున్నారు.

"మీయొద్ద నేదేని చంద్రహాస మున్నదా?"

"ఎందుకని మే మడుగ వచ్చునా?"

"నన్ను బంధించుటకు సుదయార్కుని సైన్యము వచ్చుచున్నది. వారి నిర్జించుటకు నాయాయుధము లాయెదురుగా నున్న పర్వతముపై నుండిపోయినవి."

"ఏమి! నీవురాజపురుషుఁడవా?"

"అవుదును."

"ఆయుధము లేల విడిచి వచ్చితివి?"

"సాధువులైన మునిసత్తములయొద్ద కాయుధములతో రాఁగూడదని."

బాలయోగి—"నేనిప్పుడు నిన్ను వీరప్రతాపమహారాజువని గ్రహించితిని."

వృద్ధ—"అవును మహారాజా!" అని దణ్ణముపెట్టెను.

కొండలు భటులు వచ్చెడు చప్పుడు వినఁబడినది. వారనతిదూరమున నున్నట్లు స్పష్టమైనది. బాలయోగి ప్రతాపుని చెవిలో నేమో చెప్పెను. వృద్ధుఁడు ప్రతాపుని చేయి పట్టుకొని పర్ణశాలలోనికి వెడలిపోయెను. గూఢచారులు వచ్చి పెనువన్న సన్యాసులను ముట్టడించిరి.

బాలయోగి—"అయ్యా! మీరెవ్వరు?"

భటు—"మేము సుదయార్కుని చక్రవర్తి భటులము."

"ఇంకను మీవంటివారు కొంద ఱున్నారా?"

„ఎందుకు?"

„పాపము లాచరించుటకు."

„తల యమ్ముకొన్నప్పు డేది నూనను జేయకతీఱను."

„మీ రెందులకు వచ్చిరి?"

„ఇప్పుడిటు వచ్చిన బాలసన్యాసి యెచ్చటకేగెను?"

„మే మందఱము వృద్ధసన్యాసులము?"

„మీరు గాదు; అతఁడు వేఱు. వానియందు మాకనుమాన మున్నది."

„ఏమియనుమానము?"

„రాజరాహస్యములు నే నెట్లు వెల్లడింపఁగలను? ఈ పర్ణశాల యం దాతఁడు దాఁగొనలేదా?"

„మాయాచార్యపరివ్రాజకు లిందున్నారు."

„అతనిని వెలికి రమ్మనుము."

„గురునియెడల మేమట్టి యవిధేయులము గాము."

„అట్లైనచో మేమాతని బలవంతముగా నీవలకు లాఁగికొని వచ్చెదము."

„నీవు గురుస్వామిమహిమ నెఱుఁగవు. ఒక్కఁడుముగా పర్ణకుటీరమున నుంచితివేని భస్మముపోదువు. నీకుటుంబ లెక్కడ సాగిరానే రవు. ఆలుబిడ్డల శాసించితివేని యుద్ధసాహసములకుఁ బోకుము మఱలి పొమ్ము."

„నీలాటిబెదరింపులకు భయపడు వాఁడను గాను. నే నెవరినో దెలియునా? మొదటిరకము తార్తార జాతివాఁడను మమ్ముఁజూచి మీ నాపికార్ దేవతలు, గురువులు పాఱిపోవు చుందురు. మావంగడము లోని వారే చంగేజఖానుని వంశము ముసల్మానులు కాక పూర్వము వారందరు మాపేరువిన్న గోరీలలోని శత్రుశల్యములు గూడ కంపించు ను. చూడు నీ గురువును బయటకు రమ్మనియెదవా లేక నేనే తలుపు

బిడ్డలుగొట్టి లోనికిఁబోయి యీడ్చుకొని రావలయునా?" అని హాం కముగాఁ బలికెను.

ఈఘర్షణ మగుచుండగా వృద్ధసన్యాసి యివతలకు వచ్చెను.

నాయనా! సాధువులైన సన్యాసులపై నీ పౌరుషమేల చూపింప వచ్చితివి?"

"మారాజుగారియాజ్ఞ యైనది గావున వచ్చితిని. ఇచ్చటకు వచ్చిన బాలసన్యాసిని గనుఁగొనిచినచో వెళ్ళిపోవుదుము."

"వారెందఱిని జూచుచుండుటకు నెవ్వరైన నిచ్చట కాపుందినారా? నీయిష్టమువచ్చినచోట వెదకికొనుము. మాకుఁ దెలియదు."

"ఈపర్ణకుటీరమున నున్నాఁడు. నేను జూచితిని." అని లోనికిఁ బోవుచుండెను. బాలయోగి యాతని గట్టిగాఁ గౌఁగిలించుకొనియెను. వాఁడు వెనుకకు మఱలి "నాయొడలు పులకరించుచున్న దేమి? నీవాఁడు దానవా?" అని యడిగెను.

"అగును. నే నొకమాట చెప్పెద వినుము." అని పర్ణశాలనుండి యువతెలకు లాగెను. వాఁడీమె స్త్రీయని తెలిసియుండెనో డనే మైనము వలె కరఁగిపోయి మూలమూలానెచ్చు వేసెను. వానితో యోగిని

"అం దెవ్వరును లేరు. అది దేవతాగృహము. నీవు వెళ్ళినచో మైలపడిపోవును. నీకుఁ గావలసినది నాయొద్దనున్నది." అని మొగముపై వలదినబూడిదను బటాంచలమునఁ దుడిచివేసెను. కాంతిచేఁ బ్రకాశితమగుచున్న యాసుందరవదనము రెండవ చంద్రబింబమువలెఁ బ్రకాశించెను. భటుఁ డదిచూచి సుందరీ! నీవు సన్యాసిని వేల యైతివి?" అని యడిగెను.

"నేను దపసి కన్యకను",

"నీపే రేమి?",

"వకుళ"

,,నీవు రాజకుమారియైన పద్మావతి నెత్తి పెంచినదానవుగావా?''

,,అగును''

,,తపసికన్యక నంటివేల?''

,,అంకాడునది బొంకనేర్వదా?''

,,నామాట యేమి చెప్పెదవు?''

,,మమ్ములను విడిచి వెళ్ళిపొమ్ము. నేను పురము ప్రవేశించి నీయొద్దకు వచ్చెదను?'' అని మందస్మితముఁ జేసినది.

,,నేనొక్కఁడనే వచ్చియుంటినేని యది సాధ్యమైనదే.''

,,పోనిమ్ము నన్నెన్నడు విడిచివేయుము.''

,,నగరము ప్రవేశించిన వరుక నిన్నొకతెను మార్గము తప్పించుటకుఁ బ్రయత్నించెదను.''

,,నిజమేనా? నా చేతిలోఁ జేయివేయుము,, అని చాచెను.

,,వాఁడు ప్రమాణముచేసి యిది చాల రహస్యము సుమా?'' అనియెను.

,,ఇందులో నా క్షేమమే యున్నదిగదా.''

,,నేనుత్తరము వ్రాయఁగనే నీవు రావలయును. లేకున్న నీగుట్టు బయలు పెట్టక పోను.''

,,నీవన్ని యానువాళ్ళను స్పష్టముగా వ్రాసిపంపుము. నేనక్లే వచ్చెదను.'' అని మరల మొగముపై బూడిద మెత్తికొనియెను.

భటుఁడు తనవెంట వచ్చిన పరివారమునొద్దకు వచ్చి నీడ్చికొని పోయి,,పర్ణశాలయం దెవ్వరును లేరు.'' అని చెప్పెను.

సన్యాసులందరిని శృంఖలా నిబద్ధులఁజేసి వర్ధమానపురమునకు మరల వెళ్ళిపోయిరి.

పదునాఱవ ప్రకరణము

సన్యాసిగడము.

ఇప్పు డజాండము నంతయుఁ జిమ్మచీఁకటి జయించినది. కాలవ
ధూటి ప్రపంచనాటకరంగమున నల్ల తెరచాలును సిద్ధమించి యేమి నూ
త్నలను గలిగించుచున్నదో తెలియకున్నది. నక్షత్రములు లేఁతవెలుతు
రు గూడ మేఘమండలము నిరోధించినది. భూనభోంతరాళమునఁ గా
టుక పట్టినట్లున్నది. ఒక్కొక్కసారి తళుక్కున మెఱయు మెఱపు క్షణకా
లముండి యంధకారమైపోవుచు మూఢుని మానసమువలెఁ భయంకరమై
తోఁచుచుండెను. పరివ్రాజకుఁడు వనశాలనుండి యువతులకు వచ్చెను. ఆ
చీఁకటియందుఁ గన్నులు తెఱచినను మూసినను భేదము గాన్పించుట
లేదు. వానికొక పెద్దఱాయి తోఁచినది. అందుపై నిట్లుండి యిట్లా
లోచించుచుండెను.

„ఓపరమేశ్వరా! ఈనిశాకన్యకెంత మహాత్మ్య మొసంగితివి.! త
నతమోహాస్త్రముల మాటున జగమంతయు నిఱికించి రూపు మాపివేసిన
ది. ఇవి పర్వతములు, ఇవి యడవులు, ఇవి నదీప్రవాహములు, అను
భేదమును సడలించి యిది యంతయు నొక్కటియే సముద్రదేశమువలెఁ
దోఁపించుచున్నది ఎటు చూచినను మార్గము గానరాలేదు. తెల్లవాఱి
నచో నేను వైరులబారికిఁ జిక్కిపోవుదును. అహా! వకుళ యెంతబుద్ధి
మంతురాలు, ఆమె యోగివేష మేలధరించినదో? వెంటనున్నవారును
మానాసన్యాసులేమై యుందురు. పాపము! నిష్కారణముగా నామూల
మున విపత్తులపాలై పోయిరి. వారిని నేనెట్లు తప్పించఁగలను?"

„నేఁడు వకుళ యెంతమధురముగాఁ బాడినది? బధిరునియెదుట
శంఖమువలె విరహాతురుఁడనైన నాకది యేమిరుచించును? తొలుత నీ
వకుళపాట నామనోవాంఛాఫలసిద్ధిని గావించి యలరించినది. నేఁడు వి

పాదమున ముంచివేసినది. అగును, ఏల దుఃఖంపఁజేయ కుండును? నాఁడన్నియు జయసూచకములు. నాయదృష్టమగు భానునకది యుదయకాలము. వకుళ యుషఃగానము చేసినది. పద్మిని వికసించినది. అది నామనోహారియేకదా! ఈకనుగొలుకులనుండికారువేఁడినీరామె తెచ్చిపెట్టినదే.

,,నేఁడో ఆభానున కస్తమయసమయము. వకుళ పాడినవి సంధ్యాగీతములు. పద్మిని ముకుళించినది. నాయవస్థ దానికిఁ గలిగినదే?

,,పద్మావతి నాకొఱకంత యేలదుఃఖింపవలయును? నేను గవాక్షముల తలుపులు తీయునప్పుడామె హృత్పుటములు వ్రయ్యలై యుండవచ్చును. నేనుసదియందు దుమికినప్పుడామె దుఃఖాంబుధిని మునిఁగిపోయెను. నాయింతి చప్పుడుతో నామె యేడ్పుకలిసి రాగమునను శ్రుతివేసినట్లు నాకు బహుదూరము వినవచ్చుచుండెను. నేనెన్నఁడైన మరల పద్మావతిని గలిసి కొనఁగలనా? కలను. ఎప్పుడు? స్వప్నమునందైన..... నేనింతవఱకు జీవింపఁగలనా? గూఢచారులకైన నేను జిక్కవలసినది. నన్నుదయాదుర్గమునకు చెఱసాలయందు బంధించియుంచియుందురు.''

అక్కడ కేమియుచేసైన నాప్రియురాలు వచ్చి దర్శనమిచ్చియుండునేమో! అప్పుడేవిరహానలజ్వాలలు నమసి, ఏనూతనానందముచేత వికసించిన సరోజాస్యమును దర్శించుభాగ్యమునకు బోయి యుందునో, అది యీయరణ్యమునఁబడి యామినీ ముఖదర్శనముతోఁ జెల్లిపోయెనుకట్లు నంతప్తుఁడనై విలపించు నావంటి యదృష్టహీనుఁడెవ్వడును గలుగకపోవునుగాక.''

అని తలపోయుచు నాచిమ్మచీఁకటి నటునిటు గలయఁజూచుచుండెను. అతఁడింకను నందెక్కడైనఁ బద్మావతీముఖదర్శన మగునేమోయని యపేక్షించుచుండెను. అతని కాభ్రాంతి యుండియుండి మెఱయుచుండు సౌదామిని గలిగించి యుండును. ఒకదీపము కొండశిఖరమునుండి నేలకు వచ్చుచుండెను. అది యాశ్రమము సమీపించినది. ప్రతాపుఁడు వర్ణశాలలోనికిఁ బోయి దాఁగొనియెను.

„రాజేంద్రా! తలుపు తీయుము" అను ధ్వని వినవచ్చినది. తన్ని వ్వరో పట్టుకొనుటకు వచ్చిరని రత్నపాలుఁడు ఆలోచించుచుండెను.

„నీ వాయుధము లేదని చింతింప నగత్యము లేదు. ఇవతలకు రమ్ము." అని మరల వినిపించినది. ప్రతాపుఁడు వెలికివచ్చెను. ఇంతదాఁక దూరముగాఁ గాన్పించిన దీపమే యిచ్చట ప్రకాశించుచు ఆకాంతిని తన్ను బిలిచినవానిని విలోకించి „స్వామీ! నమస్కారము" అని సాగిలెను.

ఈతఁడే ప్రతాపుని నదినుండి తీసిన యోగి.

యోగి—రాజా! ఇందు నీ వేమి చేయుచుంటివి?

„పరులను సన్యాసులను గూర్చి చింతించుచున్నాను."

„ఇదివఱకిక్కడ జరిగిన వృత్తాంతమంతయు వినియుంటివి. [illegible] యార్యుఁడు పాడితప్పి యాచరించుచున్న మహాఘోరకృత్యములు వీక్షించుచుంటివికదా!"

„ఔను. నిది యెంతయు శోచనీయముగా నున్నది."

„నిర్దోషులైన ప్రజల సర్వకాంక్షచేతఁ బీడించుచు నిట్టి యెన్నియో పాపముల నలుపుచున్నాఁడు. వానివలన నతనికేమియు జాలియైనఁ గలుగలేదు. వాఁడార్యమర్యాద నతిక్రమించి యక్రమములకు వెనుదీయక యాచరించుచున్నాఁడు. అట్టి దానవాంశసంభూతుని లోకమున నాశనము సేయకున్న ధర్మము నిలువదు. వేదశాస్త్రము లంతరించి పోవును. ఏదేశము పుణ్యక్షేత్రములకును, [illegible], యోగీంద్రులకును నిలయమై భారతామ్నాయమునకుఁ బుట్టినిల్లో యట్టి పరమ పవిత్రమైన దేశమునందు పాపము పెరిగిపోవుచున్నది. పాపమునకన్న వేఱువినాశనకరమగు నగ్ని లేదు. ఒకపాపమును దాఁచుకొనుటకనేక పాపముల నాచరింపవలసియుండును. అట్టి పాపపరివ్యాప్తుఁడు రాజార్హుఁడు గానేరఁడు."

„వాని దుష్కృత్యమే వానిని త్వరలో రూపఱఁజేయును."

„నీవు భారతదేశమునందు శాంతిని బ్రతిష్ఠాపించుటకు సమకట్టి

నీబాహువీర్యమును వెచ్చింప వలయును.

ప్రతాపుఁ డవనతవదనుఁడై యూఱకొనియెను.

"నీవు నీకాంతకై విచారించుచున్నావు కాఁబోలును. ఆ చింత సంపూర్ణముగాఁ బరిత్యజింపుము. ఆమె యిప్పుడు నీకు సులభముగా లభించదు.

ప్రతాపుఁడవి యమోఘవాక్యములని తలఁపోసి

"నేను మీయాజ్ఞానుసారము ప్రవర్తించెదను' అని యంగీకరించెను.

"నీవు సైన్యమును గుఱించిగాని ధనమును గూర్చిగాని శంకింప వలసిన పనిలేదు.

"నాకు సంశయ మెన్నఁడును లేదు.

"సరే. నావెంట రమ్ము." అని యాయన రాత్రిని మిలుకుమిలుకు మనుదీపపుఁ గాంతిని దోడుచేసికొని యావిప్పినసంకుచిత మార్గమునం బడి యాయిరువురు కొంతదవ్వు నడచిరి. అక్కడొక శిలామయనిర్మితమై భయంకరమైన దుర్గద్వారమువలె నొక గుహాద్వార మెదురయ్యెను. దానిని విప్పుకొని లోనికి నిరాఘాటముగా వెళ్ళిపోయిరి. అక్కడొక పెద్దమైదానము దృగ్గోచరమైనది. అందెన్నియో సౌధములున్నవియునై విరాజిల్లుచున్నవి. ప్రతిభవనమునందును దీపములు వేనవేలు వెలిగింపఁబడి మనోహరముగా నుండెను. ఇదియే పాతాళలోకమయి యుండునని ప్రతాపుఁ డాశ్చర్యమునఁ దిలకించుచుండెను. సన్న్యాసి అది యేమైనదియుఁ జెప్పలేదు. ప్రతిభవనద్వారము నందును

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ. అనియు

శ్లో. పరిత్రాణాయ సాధూనాం వినాయశాయ చ దుష్కృతామ్

ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే.

అనుగీతాశ్లోకమును వ్రాయఁబడి యున్నది.

యోగి యందొక విశాలమైన భవనమునకుఁ బ్రతాపునిఁ గొని పోయెను. అది గాజుకుప్పెలయందు వెలిఁగించిన దీపములతో డను.

బల్లలును కుర్చీలును, మఱికొన్ని వరుసగాఁ బేర్చిన యాసనంబులతోడ ను, మధ్యనెత్తుగా నమర్పఁబడిన యుపన్యాసపీఠముతోడను మిక్కిలిద ర్శనీయముగా నున్నది. స్నిగ్ధశశాంకశిలానిర్మితములైన యావెల్లగోడల యందు భారతయోధులు మనోహరముగాఁ జిత్రింపఁబడి యున్నారు. యోగియును బ్రతాపుఁడు నుపన్యాసపీఠములపై కేఁగి మఱియొక కుర్చీ పైని గూరుచుండిరి. యోగిప్రతీహారి కేదో సాజ్ఞఁ జేసెను. వాఁడెక్క డ నుండి యెవరెవరిని యేమని పిలిచెనో గాని మాటలోపలనే యొంద ఱో యోధవీరులు వచ్చియున్న తాసనములపైఁ గూర్చుండిరి. వారం దఱాజానుబాహువులును, పరిశ్రమచే బలిసినయమోమయసన్నిభమై నకాయము గలవారునునై వీరశౌర్యలక్షణలక్షితమైన తేజముతోఁబొలు పారుచుండిరి. యోగి వారి నుద్దేశించి,

ఓవీరులారా! ఈమహానీయుఁడే వీరప్రతాపుఁడు. అని కంఠమె త్తి చెప్పెను.

సభ్యులందఱు లేచి ,,మహారాజునకు మేము స్వాగత మొసం గుచున్నారము'' అని కూర్చుండిరి.

,,యోగి ప్రతాపుని వంక నభిముఖుఁడై మహారాజా! వీరందఱుద యార్కునిచేఁ బిలిపింపఁబడిన మహాజనులు. వీరిసంఖ్య యిప్పటికినేఁబదివే లవఱకుఁ గూడియున్నది. వీరు తొలుత విద్యచేతను, బ్రతాపముచేతను సభివానాతిరేకమయిన దైశ్వర్యముచేతను వర్ధిష్ణులైన మహానీయులు, పరిపాలనాసామ్రాజ్యముచేతఁ దమజీవితఁ సర్వస్వమును బోఁగొట్టుకొని దేశ దిమ్మరులై [illegible] నానాదేశములను ముష్టిమాత్రే [illegible] దకుజీవనము [illegible] భిక్షాన్నముగా [illegible] తప్పెట్టుచున్నదని తెలిసికొని యిప్పటికిఁ జేరించి [illegible] తిష్టించవలయు సమాధానముతోఁ [illegible] స్వీకరించిరి.

మంచికొఱకుఁ గాని చెడ్డకొఱకుఁ గాని మొదలుకొని [illegible] చు వారుమీఁదు తాము [illegible] అవి [illegible] దలఁచా

ల్పిగాని దివ్యశిలభములను మాడ్చివేయఁజాలదు కొమ్మ విరిగిగానియె క్కినవానిని బడఁడోయనేదు. ఇటు పరీక్ష్యతిసర్వత్ర సమవర్తనముగ లదై యున్నది.

ఈవీరులు పుణ్యనదీతీర్థసందర్శన మిషచే [illegible] మహాశాస్త్ర మైవెడలి యేమూల నేమి జరుగుచున్నదో తెలిసికొని తమనాయకునకు దుండఁగలిగినవానిఁ గైకొని వచ్చి [illegible] వ్యవసాయోగొనిన చ్చుచున్నారు. ఇదివఱకు ధనవంతులైన క్షత్రియులు వర్తకుల [illegible] దోఁ చితెచ్చిన ద్రవ్యముచేఁ గాలక్షేపము సేయుచుండిరి, కాని వారియొక్క బుద్ధివైభవమునకు గల్పించిన క్రొత్తదేవతపేరున [illegible] వస్త్రా రములు ధాన్యరాసులు చిక్కుటచే మాకిప్పుడే కొదువయు లేదు మా సైన్య ముచ్ఛస్థితియందుండి బలపడుచున్నది. మాకు నీవుతప్ప మఱియే కొఱంతయును లేదు. నీవు [illegible] మదరాసుని నొక్కరాత్రి టిలో ధ్వంసమొనర్పఁగలము. [illegible]; వీరికి రణ [illegible] గలదు. ఏటసంఖ్య యాయేఁబదివేలకంటె నధి కముగా పెరుఁగుచున్నది.”

«మాకేమైన సాంకేతికనామము గలదా?”

కలదు. దీనికే «సన్యాసికలహ” మని పేరు.

[illegible] సన్యాసిగడుదు?” మిమ్ము [illegible] వాడల్లుచే [illegible] దురు గాఁబోలును. [illegible] దేశస్థులైన [illegible] వారిచేత సన్యాసులుగా [illegible] వలయును? ఆశ్రమవాసులైన సన్యాసుల నేల [illegible] బాధింపవలయును? ఇది యంతయు శోచనీయము కాదా!”

ఇదివఱకు రాజద్రోహశాసనము కల్యాణపురమునకే యుండె
ను. ఇప్పుడంతట నది యాచరణములోనికి వచ్చినది. అడవులయందు సాధు
మృగములతో దిరుగుసన్యాసుల నెందఱినో చెఱఁబట్టుచున్నారు. ఇదిమ
ఱియొక నూతనవిషయము."

"ఆసన్యాసులెవరు? వారికి వారితో నేల ప్రయాణము సేయుచున్నరు."

"వారందఱు మాసంఘమునకనుసరించినవారలే. నిన్ను న్వేషించు
టకై బయలుదేఱిరి. నాకు రాజభటులచే జిక్కుటకు న్యాయనములేదు. నీవు
కాపాడఁబడుటయే మాకు గావలసిన భాగ్యము."

"మీ స్వార్థపరిత్యాగమునకై నేను పరవశా క్రాంతుఁడనగుచు
న్నాను. నేను జయించిన దేశము మరల సదయుడు నాక్రమించు
కొనన్ నూహించుచున్నాఁడట' నేనాతనిపైకి మఱలుచుటకు వ్యూహా
నపురముపై దండెత్తవచ్చును. అప్పుడు మీరు నాకు సహాయులుగావ
చ్చును. దేశక్షేమమునకే నేనీనిరవధిసాహసాలు చేయుచున్నాను
నాకిందేమియు ఫలకాంక్షలేదు. మాతృదేశముకొఱకు ముకుందుడు
ప్రయత్నములయందు సహాయము చేయుదురని నమ్ముచున్నా" యుపన్యా
నము చేసి కూర్చుండెను.

సభ్యులు కరతాడనములు చేసి "జయజయ" ధ్వనులు గావించిరి.
సభను బరిసమాప్తిఁజేసి యోగి పరిశోధన నంతయు భవనమునకుఁ
దోడ్కొనిపోయెను. అదియును నేలమాళిగలో దేవస్థానము మగుచుండె
ను. అందెన్నియో మారాయుధములు, ఫిరంగులు, బాణములు, ఖడ్గము
లు, మున్నగు యుద్ధోపకరణము లెన్నియు గానిపించుచున్నవై బీరువాల
యందమర్చఁబడియున్నవి. అవి యంత్రమువలన తెరవనుపయోగింప
ట్టలేవు. నిరంతరము లితోమి చికిలి చేయబడు చుండవచ్చును. ఆహా
ర్యము నందెల్లడ

"శ్లో. హతోవా ప్రాప్స్యసి స్వర్గం జిత్వావా భోక్ష్యసే మహీం"
"యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వార మపావృతం

సుఖినః క్షత్రియాః పార్థ! లభంతే యుద్ధ మీదృశం.”

భగవద్గీత.

అని వ్రాయఁబడి యున్నది. ప్రతాపుఁడది చూచి చూచి యానందమున నుప్పొంగుచుండెను. యోగి తెల్లవాఱుపర్యంతము సాముగరిడీలు, ధాన్యఁపుగొటారులు, ధనాగారములు మున్నగునవి కొన్ని చూపి గమ్యమార్గమున మధ్యమాగాణములకుఁ బంపివేసెను.

పద్మావతి

రెండవ భాగము

మొదటి ప్రకరణము

శిక్ష.

నేఁడు వకుళను విచారింపవలసిన దినము. రాజభవనము పరివారముచే నిండియున్నది. నానామణిగణఖచితమై కాంచనమయంబైన సింహాసనమున సుదయార్యుఁడు వచ్చి కూర్చుండెను. సామంతరాజులు కానుక లర్పించి వారును గూర్చుండిరి. పద్మావతి సింహాసనమున వెంటనిలువంబడియెను. వందిమాగధులు జయజయ ధ్వానములు గావించుచుండిరి. కైవారములు ముగిసినతోడనే కొలు వత్యంతనిశ్శబ్దముగా నుండెను. సూదిజాఱి నేలఁబడినను ధ్వని వినవచ్చుచుండెను. అప్పుడు సిద్ధ ధ్వజుఁడను తనమంత్రితో రాజు

„వకుళను దోడ్కొని వచ్చినారా?” అని యడిగెను.

„దేవా! వచ్చుచున్నారు.” అని ప్రతీహారిలో సాజ్ఞఁజేసెను.

మాటలలోపలనే కొలువునందు వకుళను దీసికొనివచ్చి నిలువఁబెట్టిరి. ఆ
మెకిరుపార్శ్వములయందును నిద్దఱు రాజభటులు విచ్చుకత్తులతో నున్నా
రు. ఆమె రెండు పర్వతముల మధ్యఁ బాఱు గంగాతరంగిణివలె నొప్పుచుం
డెను. చేతులకు గొలుసులు కట్టఁబడి యున్నవి. ఆరాపిడిచేర క్తము చిమ్మి
గోరింటపెట్టుకొనినట్లు లూక్షతకాంతి సముజ్వలిత మగుచుండెను. కన్గొలు
కులయం దశ్రువు లిప్పుడు రాలలేదు. శోకముమాత్ర మభినయింపుచుం
డెను. నొగిలిన దేహమునందు గ్రమ్మిన స్వేదజలముచే మలినమైన యా
పాదమస్తకమును మూర్తీభవించిన శోకదేవతగఁ బ్రతిసేయవచ్చును.
ఆమెదురవస్థ చూచి పద్మావతి కింతయు జాలివేసినది చిన్ననాఁటి చెలి
కారమంతయు నొలుకఁబోసిన కలశజలమువలె పొలుపాఱ నారంభించె
ను. ఆమె మృదుమధురగాత్రముచేఁ బాడుచు తన్ననేకసారులు [illegible]రింపఁజే
సినయానంద మందులకుఁ దోడయ్యెను. [illegible] భరిత
మైన వకుళ నేఁడు బొటబొట కన్నీరు కార్చుచు బందిగాఁబట్టుకొనఁబడి
నందులకు మిగుల దుఃఖించెను. వకుళయును దన్నుఁజూచుచున్న పద్మా
వతిని గాంచఁనే బడబాగ్నిచే సంక్షుభితమైన సముద్రోదకముపొంగిపొ
రలునట్లు వ్యసనసమాసిక్తమైన హృదయము కరఁగి నీరై కన్నులనుండి
ప్రవహింపమఁ దనస్వాగత మొసంగించెను. ఆమర్యాదయాయుభయుల
కేయర్థమైనది. చిఱుత కూఁకటి నాఁటినుండియు వారిద్దఱు బద్ధానురా
గులు. ఆయనురాగలతలు దూరమైన కొలఁదిని బెరుఁగుచునేయుండును.
ఒకనాఁటి కొకనాఁడింతు తేటు వచ్చుచునే యుండును. దీనికి విచ్ఛిన్నత
యనునది లేదు. చంద్రసందర్శనముచేత సముద్రముప్పొంగి తరంగములు
కొట్టుచు స్వాగత మొసంగించుచున్నది. దానినే ప్రేమయని పిలిచెదరు. దీ
నియం దెంతమహత్తు గలదో ప్రేమాస్పదులకే తెలియును. ప్రేమదో
షముల లెక్కింపనియ్యదు.

పద్మావతి—ఉదయార్కునితో,

"నాయనగారు! ఈవనిత యిట్లీల శృంఖలానిబద్ధయై విలపించుచున్నది?

ఉద—ఈమె చేసిన నేరమున.

పద్మా—అది యేమినేరము?

ఉద—ప్రతాపుఁడు మనదేశమున ప్రచ్ఛన్నవేషధారియై తిరుగుచున్నాఁడని తెలిసి వాని నిర్బంధించుటకు నేనెందరినో గూఢచారులనేర్పాటుచేసితిని. మన సన్యాసిగవాలయు సమీపమున నడవులయందు దాతఁడు దిరుగుచుండనని వజీరుఖానుఁడు తన సహచరులైన గూఢచారులతో వారిని బట్టుకొనఁబోవఁగా నక్కడనున్న కొందఱు సన్యాసుల నాతఁడు శరణుజొచ్చెనఁట. అందీవనితయు నొకసన్యాసివలె నుండి ప్రతాపుని దాఁచియాగూఢచారులను బెదరించెను. దీనిని బట్టి సన్యాసులందఱు రాజద్రోహులని తెలియుచున్నది. తుదకుఁ బ్రతాపుఁడుమాకుఁ జిక్కలేదు.

పద్మా—ఇది యసంభవమైన చరిత్రమువలెఁ దోఁచుచున్నది, యని స్పష్టముగాఁ జెప్పెను. మంత్రిసింహుఁడందులకు లేచి, రాకుమారి నుపలక్షించి,

"ఇది యెంతమాత్రమసంభవము గాదు. గూఢచారులట్లుబద్ధమాడరు. ఈవజీరుఖానుఁడు మనకెంతయు హితముగోరెడువాఁడు దేశమునందరాజకులు ప్రబలియున్నారు. మనరాజకీయ సంస్కారములు వారలకు బొత్తిగా నిష్టములేదు. ప్రతివానికి స్వాతంత్ర్యాభిలాష ముదయించియున్నది. పన్నులతకఁబడినవనియు ఇది కేవలము దేశద్రోహమనియు, నింతకన్న జనపీడాకరమైన పరిపాలనము మఱియొకటిలేదనియుసభాముఖముల వాద ప్రతివాదములు జరుగుచున్నవి. అందుపై మన బద్దెన కవివ్రాసిన "నీతిశాస్త్రముక్తావళి" రాజపక్షపాతముగ నున్నదనియు, నందుగల నీతి పెరుఁగుతోటకూరవంటిదనియు నధిక్షేపించుచు, కరపత్రములుపంచి పెట్టఁబడుచున్నవి. అల్లరినాయకులు బందిపోటులై బయ

లు దేఱుచున్నారు. వారికీదహన్యము లత్యంతగూఢము [illegible]ల్లు గాల్పు
వేరుపురుషులవలెనున్నవి. వీరలెప్పుడో రాజ్యమునందు [illegible] భవము [illegible]
వం జేయుదురు. చలిపిమలును బలవంతమైన సర్పమును పోలియుందురు.
పిలయేళ్ళు గూడి సర్వతములను ముంచివేయును. [illegible]
గును, భిక్షుకుల [illegible] ఉపాధ్యాయుల [illegible]
మతపరిచారకులయందు రాజద్రోహులు [illegible] వేషములతో
దిరుగుచు రాజ్యవినాశనము గోరుచున్నారు. [illegible]
వారిసర్వస్వమును వలిమిని గ్రహించి [illegible]
లేక చెఱనిడుటగాని సాగించవలయును. [illegible]
పలె వధించివేయవలయును.

పద్మ—దేశమునందు [illegible]
రాజద్రోహశాసనమును మీవ చే సమూల [illegible]
గాదు. ఏది దేశాభ్యుదాయక [illegible]
గణింపబడుచున్నదో దానిని నిర్వ[illegible]
లు దేఱును. మనమీశాసనములే చేయు సగత్నము [illegible].

సిద్ధ—అత్రిసాధుపథములకే మనము పోయియుండుచో నుదకు
రాజ్యమునకే నీళ్ళువదలుకొనవలసి వచ్చును, ఈప్రజలు [illegible] సైన్యశక్తిం
జూపియే పరిపాలించవలయును; గాని [illegible]
యెంతమాత్రమును సమంజసము గాదు.

పద్మ—ఎందఱిన్ని వధించి యొకరిని బాలించెదవు?

సిద్ధ—ఉన్నవారలే చాలును.

ఉదయార్కుడు పుత్రికను వారించి [illegible]

[illegible] కీవిషయ మింకను దెలియదు [illegible]
యు ననుగుణ్యమైనవియే కావున బాలించవలసియున్నది. [illegible]
మధికారమైన లేకున్న నింక భూభారముండున్న గోడేమున్నది.

సిద్ధ—రాజెప్పుడును చండశాసనుండే కావలయును. లేకున్న

నొకయెఱ్ఱని యేగానియైన రాజ్యమునుండి లభించనేరదు.

పద్మా—ఆర్జించినధన మంతయుఁ గొండదేవత కర్పించుటకే కాదా?

ఉద—పుత్రికా! నీకా దేవతయందు నమ్మకము లేదుగాఁబోలును.

పద్మా—లేదు.

ఉద—నీవు పసిపిల్లవు గావున దేవతామహాత్మ్యమును గ్రహింపలేకున్నావు. మనశత్రువులనెల్ల నామెయే హతమార్చివేయును.

పద్మా—అటులైన ద్రోహశాసనము తీసివేయరాదా!

ఉద—రాజప్రయోజనముఁ డని ప్రజలు తలంచెదరు.

సిద్ధ—పద్మావతికిఁ దనచెలికత్తెయగు వకుళను విడిపించుకొనవలయు ననుతలఁపున్నదేమో?

పద్మా—ఎంతమాత్రమును లేదు.

ఉద—వకుళా! నీవు ప్రతాపుని ఋష్యాశ్రమంబున నేలఁ దాచితివి?

వకు—దేవరవా రెట్లునమ్ముచున్నారు?

ఉద—అట్లు గూఢచారి సాక్ష్యమిచ్చుచున్నాఁడు.

వకు—ఆతఁడెవరు?

ఉద—బందల్ ఖానుఁడు.

వకుళ—"ఈతఁడేనా?" అని వజీరుఖానుని వ్రేలితోఁ జూపి మందస్మితముసేసినది. అది సభ్యులందఱి కన్నివిధములైన యాలోచనములను గలిగించినది. ఖానుని గుండెలు పగిలినవి.

ఉద—వకుళా! ఇందుల కేమనియెదవు?

వకు—నే నాప్రతాపుని దాఁచిన ట్లీతని కెవ్వరైన సాక్షులున్నారా

ఉద—ఖానుఁడా! నీ వాదమును నీవు బలపెట్టుకొనుము.

ఖాను—"ఈమె చెప్పునది సత్యమువలె నున్నది. ఆకిఁకను నేను మాత్రమే గ్రహించితిని." అనిచెప్పెను; గాని వానికి ముందరాబోవు ప్రమాదమును తలఁపునకు రాఁజేసి కంపింపఁజేసినవి, అప్పుడే భిన్నవద

నము దానియందు శోకచిహ్నములు చిత్రింపబడుచున్నవి.

వకుళ—ఈఖానుఁడు నాయందు వైరముచేతఁ గల్పించిన కైతవము గాని యిందావంతయు వాస్తవములేదు.

ఆమాటలు ఖానుని గుండెలు రెండుగాఁ జీలికలు చేసినవి.

ఉద—అది నీ వెట్లు స్థాపించుకొనఁగలవు?

వకుళ—నానంకెళ్ళు విప్పించినయెడల శీఘ్రమే దేవరవారియెదుట నానిర్దోషత్వమునుఁ బ్రకటించుకొనియెదను.

సేవకుఁడు వచ్చి విప్పివేసెను.

ఖానునితల తెగి నేల రాలినట్లైనది. ఏమూల [illegible] చేరము మోపఁబడినది స్త్రీ బొంకచేసిన స్త్రీ. అది [illegible] మాట కారి తనగుట్టు తెలిసిన యీలాటి నెఱజాణ [illegible] తలపోయుచుండెను.

వకుళ—ఒడిలో దాఁచుకొనివచ్చిన యుత్తరమును తీసి పీఠముపైఁ బెట్టెను.

ఉద—అది చదివి "ఖాన్! ఈయుత్తరము నీవే వ్రాసితివా?" అని చూపట్టెను.

ఖాన్—నిర్విణ్ణుఁడై తనకింకఁ జావువచ్చెనని నిశ్చయించుకొని "దేవా! నేనేవ్రాసితి" నని యొప్పుకొనియెను

ఉద—వకుళా! ఈయుత్తరమునకు నీవేమి సమాధానము చెప్పెదవు?

వకు—రాజసన్నిధి దైవసన్నిధియే [illegible] సము [illegible] ప్రార్థ్యకముగా [illegible] ను. ఇందేమాత్రము నసత్యమున్నను నాకి [illegible] యగాక. నాతల్లి పట్టమహిషి యగు [illegible] దేవి [illegible] సేయుచు నామెవెంట [illegible] ఆమె [illegible] గుటచేత నాస్థానపురోహితు [illegible] మహిషి నడిగి యామెను స్వీకరించెను [illegible]

నుక భట్టారకుఁడు రాజశాసనోల్లంఘనము చేసిననేరమునకునూరునుండి వెడలఁగొట్టఁబడి కల్యాణనగరము బ్రవేశించెను. అప్పటికి మాయమ్మ గర్భవతి నన్నిచ్చుటనే కని పొరుగింటి పరిచారిక కిచ్చివేసి తాను భర్త వాసమునకుఁ బోయెను. ఈసంగతి తెలిసి పట్టమహిషినన్నన్నివిధములఁ సంరక్షణము సేయుచుండెను. నాకు వచ్చినతోడనే మరలనివాసము సపరిచారికగాఁ బ్రవేశించితిని. యౌవనప్రారంభమున నన్ను*రాజరాజవరించెను. చోళసైన్యమును నడిపించుకొని దక్షిణదిగ్విజయయాత్రకు దండనాయకుఁడుగా వెడలి విజయయాత్రానంతరము జ్వరపీడితుఁడై యాతఁడు దివికరిగెను. అప్పటినుండియు నాదురదృష్టమునకు వగచుచు పట్టమహిషి యొద్దనే కనిపెట్టుకొని యుంటిని. ఆమెకు కొన్నినాళ్ళకు పద్మావతిజన్మించెను. ఈమె నెత్తి పెంచినది నేనే.

ఇంతవఱకు నేనాటపాటలచే నీమెను మెప్పించుచుఁ గాలమును గౌరవముగాఁ గడుపుచుంటినేకాని నాయందు దుర్గుణములు లేవు. నన్ను దుర్వ్యాపారములకై కాంక్షించి యెందఱో ప్రయత్నించి యుత్తరములు వ్రాసివ్రాసి విసిగిపోయిరి. అందులో నీఖానుఁడొకఁడు. వీఁడునన్నొంటిగాఁజూచి బలవంతపెట్టెను. ఇది యయుక్తప్రదేశమని మిషపెట్టి తప్పించుకొని వచ్చితిని. ఆమఱునాఁడీయుత్తరము వ్రాసిపంపి యున్నాడు. అందులకు నేనియ్యకొనకుండుటచేత నన్నీప్రమాదమునఁ జిక్కించెను.

ఉద— ఖాన్ నీవిందు కేమనియెదవు?

ఖాన్— మాముసల్మానుఁడు ప్రాణము పోయినను నబద్ధమాడఁడు. నేను చావునకు భయపడలేను. నేనీమె మాయలోఁబడి చెడిపోయితిని. లేకున్నఁ బ్రతాపుఁడు నాచేతికిఁ జిక్కవలసినది.

పద్మా— నీవు కామాంధుఁడవై దొరికినపగవానిని విడిచి ద్రోహమాచరించితివి. ఇట్టి యయోగ్యులు గూఢచారిత్వమున కెంతమాత్రము తగియుండరు.

ఉద—అగునది వాస్తవమే ఖాన్! నీవు నేరము నొప్పుకొంటివి నీవు చేసినవి రెండుతప్పులు. ఒకటినులభముగా లభించిన వైరిరాజును విడిచివేయుట. రెండు అంతఃపురదాసియైన యీవకుళపైఁ గన్నువేయుట. కావున ఈనేరములకు నీ యావజ్జీవము చెఱసాలనుగడపివేయవలసియుండును. వకుళా! నీవు వర్తాపుని యాంతరంగికురాలవని తెలియవచ్చుచున్నది. కావున ఈనేరము నీపై మోపకతప్పదు.

వకు—అది యెట్లు?

ఉద—నీతండ్రియగు భట్టారకుఁడు మాచేనూరినుండి తఱిమివేయఁబడినాడు. నీప్రియుఁడు మాకుశత్రువగుటను వానిని మేముచంపించితి మనుప్రతీతిగలదు. ఈరెండువిరోధములు నీయందు బనిచేయుచుండవచ్చును.

వకు—దేవరవారి చిత్తమువరకు మరల్పఁగలరు? నే నాఁడుదాననని చెప్పనున్న నేమైనఁ బ్రయోజన మున్నదా?

ఉద—నిజము తెలియుపర్యంత మీామెను గూడ బందిగమున నుంపుడు.

రెండవ ప్రకరణము

మోసము

వకుళ బుద్ధిపూర్వకముగాఁ గల్పించిన కొండదేవతపై నుదయార్కున కధికవిశ్వాసముదయించినది. మూర్ఖుల మనస్సులు పిశాచముల యందును నమ్మకముతోఁ బనిచేయుచుండును.

కొండదేవత కాగతానాగతములు తెలియుననియు దానిని గ[illegible] పిశాచిగాఁ జేసికొనవలయుననియు నది యఖండమైన భక్తిచేఁ గలుగుననియు నాతనియుద్దేశము. దేవత యనుజ్ఞ లేనిదే తానేపనియుఁ జేయ[illegible]

గూడ దనియుఁ, జేసినను జయము చేకూరదనియుఁ గృతనిశ్చయుఁడై యుండెను.

ప్రతాపుఁ డొకనాఁటి కొకనాఁడు సరిహద్దులు దాఁటి దాఁటి దేశ మాక్రమించుచు నెదిరించినవారిని హతమార్చి ముందుముందున కుఁ గాలుసాగింపుచు వచ్చుచుండెను. నానాఁటికి రాజ్యము క్షీణింప నారంభించినది.

బాలుని దండించినప్పటినుండియు గూఢచారులు సరియైనవార్త లు దెచ్చుట మానుకొనిరి. సైన్యవ్యవస్థ మంచిస్థితియందుఁ బెట్టుటకు సమర్థు లెవ్వరును లేరు. కల్యాణనగరమున సిద్ధుఁడు ప్రతాపునిచే సం హరింపఁబడెను, సిద్ధధ్వజుఁడు కఠినముగాఁ బన్నులనువసూలుచేయు చుఁ బ్రజలను దినదినము పీడింపుచుండెను. దేశమందరాజకము నలువం పులఁ బాఱఁగ ముష్కరులు తమయిచ్చవచ్చిన తెఱఁగుల నడతలను గికురింపు కల వ్యాప్తిఁ జెలరేఁగి తిరుగుచుండిరి.

ఆవేళ పద్మావతి తండ్రియొక్క బలవంతమున ధనమును ధా న్యమును విశేషముగా బండ్లయందు బెట్టించి కొంతపరివారము వెంటఁ దీసికొని కొండదేవత నర్చించుటకుఁ గన్యాసిగడమునకుఁ బోవుచుండెను. ఆమె సర్వాభరణభూషిత యున్నది. జనపదములు దాఁటియడవియందుఁ గొంత దవ్వుపడని కొండలోయలయందుఁ బ్రయాణము చేయుచుండిరి. అందం దుఁ గల పుళిందనివాసములు గూడఁ గడచిరి. సంధ్యాకాలము సమీ పించుటకుఁ గాలపురుషుఁడు సమకూర్చిన పరికరములు సాక్ష్యముగాను న్నవి. ఆపరివారము సందోశుఁడు వారందఱును ఆఁగుటకు సంజ్ఞఁ జేసెను. ఆవాహిని గట్టువోసిన వాహినివలె నాఁగిపోయినది. సవారీనిబోయ లోఁ గొనిపోవుచున్నారు, పద్మావతి యందేమి చేయుచున్నదో మ నకుఁ దెలియదు. ఆమె నిదురించి యుండవచ్చునని యనుకొనవలయును లేకున్న బండ్లయెద్దులకుఁ గట్టియున్నగంటలు, పదాతులగమనక్రీంకార ములు, వినరానందున నామెయనుమానపడియుండును. అట్లుజరుగలేదు.

పల్యంకికము రెండుమూఁడుకొండమలుపులు తిరుగువఱకును జూచి మఁదొకఁడు పరివారముతో నిట్లనియెను.

"భ్రాతృసైనికులారా! ఈయశేషమైన ధనములు ధాన్యమును మన మెంతకాలమునకు గడింపఁగలము? ఇది మన యదృష్టవశమున దొఱికినది. అందఱమును సమానముగాఁ బంచుకొని వెళ్ళిపోవుదము రండు" అని వారి నుత్సాహించెను.

రెండవవాఁడు "రాజు మనలను బట్టుకొని దండింపఁడా?"

"తప్పించుకొనుట కనేకమార్గములు కలవు అట్టిప్రమాదము వచ్చినచో నేనుండి సమాధానము చెప్పి మిమ్ముందఱిని విడిపించెదను" అని చాటెను మఱియొక కొండచఱియలోనికి బల్లకీను మరలించి బోయులు సవారిని గొండప్రదేశమును దాఁటించి యొక పెద్దమైదాన మునదించి ఆపరివారమును గలిసికొనుటకు వెనుకకు వెళ్లిపోయిరి. అప్పటికొకింత కనుచీఁకటి పడినది.

ఏకాకినియైన పద్మావతి సవారినుండి లేచి నలుగడల విలోకించెను. తనపరివారమును గానక పశ్చాత్తప్తయై తనయొద్ద నొకసేవకురాలైన లేనందుకు మిక్కిలి విచారించెను. ఆయరణ్యమున నటునిటు కొంతవఱకుఁ బరుగిడెను గాని యెవ్వరును గానరాలేదు. కృతఘ్నులైన పరిజనులను దూఱి ఇదితనకు దురదృష్టసూచక మని ఆయంధకారమునఁ బల్లకీ నాను కొని వకుళను దలపోయుచు నేడ్చుచుండెను. "ఓవకుళా! నీవున్నచో నా కీవిపత్తు రాఁబోదుసుమా" యని యొకవేడినిట్టూర్పు విడిచెను. అప్పుడు పద్మావతి హృదయ మెట్లున్నదో చదువరు లాలోచించుట సుకరము. అతిశయోక్తిదోషము పొరయనియెడలఁ బూర్వకవికృతవర్ణనమార్గము సమంజసమైనయెడల నేనొక్కటి చెప్పివిడుచుచున్నాను. హాలాహలముచే మండుచున్న సముద్రమువలె నుండెను.

ఆకాలకూటవిషమును మ్రింగుటకు వచ్చిన శివమూర్తివలె నొక యోగి యాదారింబట్టి వడివడిగాఁ దలవాల్చుకొని పోవుచుండెను. పేద

సన్నిధిని గన్నెల్లు పద్మావతి వానిని జూచి „స్వామీ! నేనొక దిక్కు
మాలిన యబలను. ఆర్తరక్షకుఁడ వైననీవు నన్నుఁ గాపాడుము" అని
ప్రార్థించెను. వాఁడు వెనుకకు తిరిగిచూచి సమీపించి „నీవు అబలన
నుచున్నావు. ఇంతదవ్వేరీతిని రాఁగలిగితివి."

„నా దురదృష్టము కొట్టుకొని వచ్చినది."

„దాని నెవరు ప్రోత్సాహ పెట్టిరి?"

„నా పరివారమే నన్నిట్లు మోసము చేసినది."

„అగు నెఱుఁగుదును. మోస మెప్పుడు నమ్మినవారలే చేయు
దురు. నీ యుదంతము సవిస్తరముగాఁ జెప్పుము." అని యడిగెను

పద్మావతి అప్పుడు జరిగినకథ యంతయుఁ బూసగ్రుచ్చినట్లు చె
ప్పెను. అని విని యోగి పశ్చాత్తాపునివలె నటించి,

„అమ్మా! నీవు ఉదయార్క దేవుని పుత్త్రిక పద్మావతివా?"

„అగు నటులని సిగ్గుపడుచున్నాను."

„అదియేమి! మాకాతఁడే ప్రభువు. మా యజ్ఞము లాతఁడే
రక్షించువాఁడు. మాతపస్సులయం దాఱవపాలు నాతనికే విడుచుచు
న్నాము. నీ వట్టిమా యేలికకుఁ బుత్త్రివి గావున మాకుఁ బూజ్యురాలవే
యగుదు" వని బుజ్జగించి, „ఈచేరువనున్న కొండపైనొక మఠమున్నది
అం దీరేయి విశ్రమింపుము. రేపు వర్ధమానపురమున నిన్నుఁ గొని
పోయి విడిచెదము, రమ్మ.," అని పిలుచుకొనిపోయెను. ఆపదకడ్డుపడిన
వాఁడు పరమాప్తుఁడు గదా!

మూఁడవ ప్రకరణము

గానము

జటచల్లదుర్గమును స్వాధీనము చేసికొని ప్రతాపుఁ డందుఁ దనసేన
తో విడిసి మూఁడు దినములైనది. వైరు లెవ్వరును పురల దండెత్తిరా

లేదు. సైనికులావేళఁ దొలిజామునందే పడి నిద్రపోయిరి. ప్రతాపుఁడొ కగుడారమున శయనించి యుండెను. వానిపై శీతమయూఖుఁడు తనకిరణజాలములు ప్రసరింపఁజేసి వంతరింపఁజేయుచుండెను.

అస్వచ్ఛమైన వెన్నెలను విలాసపరిపూర్ణమైనచంద్రబింబమును జూచుట తోడనే తనమనోహరాంగియగు పద్మావతివదనము నామె నవ్వును స్ఫురణమునకు వచ్చినవి. ఆమె హావభావములు, ఆసుకుమార సౌందర్యవిలాసములు, ఆభాగ్యశీవులనదగు ఆమె కనుదమ్ములు, తాను నది యందుఱుకునప్పుడు తెలికన్నుల నించినయశ్రుకణములు, నొక్క సారిగాఁ దలంపునకుఁ బొడసూపి అంతు కానఁదు నిలుపోవలేక వియోగ దందహ్యమాన మానసమును బ్రజ్వలింపఁజేసి తనప్రియురాలి సౌందర్యానంతతేజమునందుఁ దన్మయత్వమును జేసెను. ఆయేకత్వసంధానమయిన మాధుర్యము తనానందసముద్రమునవోలలాడించుచు లాలోకించుకొనుచుండెను. అయ్యో! లేనిపోనివి కల్పించుకొనుసంస్కారములు పదు కవివంటి వెఱ్ఱివాఁడేకదా కామి.

అప్పుడొక మనోహరమైన గీతము వాని చెవికి సోకుచుండెను. ఆది తనపైని కులం దెవ్వరో పాడుచున్నారని గ్రహించెను. అదియెంతయు సుధామధురముగా నుండెను. ఎంతసేపు వినినను తనివితీరలేదు ప్రతాపుఁ డదివఱ కొకటి రెండు సారులు వినిన పాటవలెననుమానముతట్టినది. వెంటనే లేచి పాడెడువానియొద్దకుఁ బోయి వానివైఖరి నంతయు విలోకించెను. ఆతఁ డొక గంగరావిచెట్టుక్రిందఁ గూర్చుండి చితారువాయించుచుఁ బాడుచుండెను.

ఆగాయకుఁడు చెట్టుక్రిందనుండెఁ బ్రతాపుని బోల్పనేరక సైనికులలోనొకఁడని తలంచి „నాయనా! కూర్చుండుము” అనిపలికెను.

ప్రతా—„అట్లేకూర్చుండెదను. దయచేసి పాటనుమాత్రము మానక కొంతసేపు పాడి నన్నానందింపఁజేయుము.” అని ప్రార్థించెను.

పాటకుఁడు—పాటకన్న మాకేమియని యున్నది? మారేయుంబ వల్లీతంత్రినినాదమునందే గడచి గడచిపోవుచున్నవి. ఇదియే మాకు జీవనము. ఇదియే మాకురాగము. ప్రీతిరాగమునందునుఁ రాగముచేతనే మాధుర్య ము వచ్చినది. రాగము జగమును మోహింపఁజేయుమంత్రము రాగము రోగభోగముల నుపశాంతి సేయుసంకల్పము. రాగముచేత నేపశువున్న ర యని తెగడఁదగినభృంగము పశువులవలె రసాలకిసలయంబులమేయుకో యిల ప్రసిద్ధికీర్తి ని బడసినవి. నారదాదిఋషిగణంబు లీరాగములోపలనే పరమేశ్వరుని దర్శించిరి. నేనును రాగము నాశ్రయించియేతిరుగుచున్నా ను. రాగమునందలి తేజ మరసికులకు గ్రుడ్డివానియెదుట చంద్రునివంటి ది. నీవు గానామృతమాధురీరస మెఱుఁగుదువు. కావుననే యిక్కడకు వచ్చితివి. నాగానము నీయెదుట వినిపించ వలయునని నామానసముత్సా ర పెట్టుచున్నది. ఇది నాకు మిక్కిలి సుదినము. వీరప్రతాపునకును సుది నమే. వానికేతుపటమో వెన్నెలవెలుగును నందెంతచక్కగా నీబురుజు పైనెగురుచున్నది! అది వానియశో విరుదెసలను వ్యాపింపఁ జేయుచు న్నట్లు గాలిచే నీప్రక్క నాప్రక్కకుఁ బోయిచూపుచున్నది. ఆపాటనే నేనిప్పుడు పాడుచున్నది" అని సితారుపై వ్రేళ్ళాని మీటుచు గాన ముచేసెను. ఆగానరసాస్వాదనమునఁ బ్రతాపునకుఁ బూర్వమువలెనే సు ఖము వచ్చినది. వానికిఁ దనప్రియురాలి చరిత్రములన్నియు జ్ఞప్తికిఁ బా ఱినవి. మరలఁ [illegible]ర్భవించెను. అదిచూచి ఆగానముసేయువాఁ డాతఁడు ప్రతాపుఁడని యానవాలు పట్టెను. అంతటితో నాగీతమునాపి వేసిమఱియొక యభిప్రాయగర్భితమైన నూతనగీతమును ప్రతాపునిఁగూర్చి యిట్లు పాడెను.

గీతము

„కరణి యంగచా[illegible] వదుటకై • ధరణిధరము
నెక్కి పోవఁగ గరినాథుఁ • డెఱుఁగఁడయ్యె;
గండములవ్రాలు తుమ్మెద • దిండు రేఁపి

పోవునే కాని సహచరిఁ ♦ బొక్క విన్నఁడు.

అది వినినతోడనే ప్రతాపునకుఁ గన్నీళ్లొలుకఁ జొచ్చెను.

„గాయకుఁడా! ఈపాట యేమునిప్రియమూతోఁ బాడుచుంటివి." అని యడిగెను.

„నీచెలి కొఱకు"

„నాచెలి యెవ్వరో నీకేమి తెలియును?"

„నే నెఱుంగుదును. నీకామెయెడలఁ జెలికారమున్నచో నిప్పుడే ప్రకటింపుము."

„ఆమాట లానవాలు పట్టి నీవు వకుళవు గావా;" అనియడిగెను.

„అగును. నేనే దురదృష్టవంతురాల నైనవకుళను."

ప్రతాపుఁ డాశ్చర్యమున జూచి „వకుళా! పరమేశ్వరుఁడు నీకేయిశక్తి ప్రసాదించెనో కాని సూర్యునివలె నెక్కడఁ జూచిననీవే కాన్పించుచుందువు నీమాటయే వినిపించుచుందును. నీవిచ్చట కెట్లు రాఁగలిగితివి? నిన్ను రాజభటులు బంధించి కొనిపోయిరిగదా! అదియేమైనది?"

„మమ్ముందఱను గారాగారమున బంధించిరి. నేను మరలివచ్చుటకుఁ గారాగృహాధికారి నొప్పించి నీయొద్దకువచ్చితిని పద్మావతినేఁడు విపత్తులఁ దగులుకొన్నదై యున్నది. నీవుపోయి కాపాడవలయును.

తండ్రిచే సంరక్షింపఁబడు పద్మావతి కేమివిపత్తు?

ఇంతవఱ కట్లే. పద్మావతికిఁ గొండదేవతయందు నమ్మకము లేదనియు నందుచే నాదేవత తనకుఁ గర్దపిశాచియై యనాగతానాగతము తెలిసికొనఁజాలకున్నదనియు సూర్యకుండు బలవంతముగాఁ బద్మావతి నొడించబఱచి దాని నారాధించుటకు విశేషధనమును, కాసుధాన్యములను నొసంగి సన్యాసికడమునకుఁ బంపెను. నేఁటికి మూఁడుదినములైనది. నేఁటి సాయంకాలమునకుఁ గొండకనుమలు ప్రవేశింతురు. వెంట వెడలిన పరిజనమా ద్రవ్యమపహరించుటకు నుద్దేశించి యుండిరి. వారి రహస్యము నేనక్క డెవరితోఁ జెప్పినను నమ్మరు. నీవు వెడలి వ

ద్మావతిని గాపాడుకొనవలయును.'' అని సంగతులన్నియుఁ జెప్పివేసెను.

ఇప్పుడే పోవుచున్నాను. వకుళా! నీవును నావెంట రాఁగలవా?

నే నెట్లు రాఁగలను? కారాగారమునకుఁ బోవలయును గదా?

"అగును. నీవు వెళ్లుము.'' అని యశ్వశాలాలోనికి వెళ్ళి యొకగుఱ్ఱమును విప్పితనవయస్యునకీసంగతి గూఢముగా నుంచుమన్లు చెప్పి కోటదాఁటి వెళ్ళిపోయెను.

నాలవ ప్రకరణము

పునస్సమావేశము

ఆమఱునాఁడు ప్రతాపుఁ డశ్వారూఢుఁడై యొకపెద్దమైదానము లోనికిఁ వచ్చినిలిచెను. అప్పటికి జామున్నర రాత్రిగడచినది. వెన్నెల సుధావర్షము గురియుచున్నట్లు తెగించి కాయుచున్నది. ఆప్రదేశమును కతిన్నలతో నిండి మిలమిలలాడుచుండెను. ఆదేపద్మావతిని బోయీలు విడిచివెళ్ళిన స్థలము. అందెక్కడను దారిగాన్పించుటలేదు. కొంతదూరమున నొకపర్వతము దృష్టిగోచరమగుచున్నది. దానికిసూటిగాఁ బ్రతాపుఁడు తనగుఱ్ఱమును బోనిచ్చెను. ఆయర్ధనిశీథమున నెడారియంతయు మాటుమణఁగియుండెను. ఏవైపునుండియో యొకయార్తనాదము మందముగా గాలిలోఁ గలిసి వినవచ్చినది. అది యేమో వినవలయునని యావహితుఁడయ్యెనుగాని మరల చాలసేపటివఱ కేనాదమును నుప్పతిల్ల లేదు. మఱియొకగడియ కాపర్వత సమీపమునకు వెళ్ళెను. దానిపైనుండియే యాదీనస్వరము వచ్చుచున్నది. ప్రతాపుఁ డదివిని దట్టిల్లి యొక్కసారిగా నెగిరి యక్కడకు వెళ్ళవాలవలయునని తలపోసెను. కాని అది మనుష్యున కెట్లుసాధ్యమగును?

సాధ్యమైనంతవఱకు గుఱ్ఱమును వడివడిగాఁ దోలినడిపించి తల

పైకెత్తి చూచెను. ఆశిఖరమున నొకపురాతనమందిర మున్నట్లు కనఁబడియెను. అక్కడనుండి గుఱ్ఱముమఱి వెళ్ళలేకపోయినది. దానినివిడిచియాయుధములు సవరించుకొని మార్గ మేమియు గనుపించకపోయినను ఆనిశీథిని పెద్దపెద్ద రాళ్ళు ముండ్లపొదలు దాఁటి పైకివెళ్ళిపోయెను. క్రిందకుఁ దిరిగి చూచునరి కాతఁడు బహుదూరము వచ్చినట్లు గ్రహించెను. ఆభవనము బొత్తిగానమీపి చిన్నది కానఁబడినది. అదిచాలయెత్తై నల్లరాతిగోడలచేఁ బరివేష్టింపఁబడి దుర్గమైనదిగా నున్నది. దానిపైఁ జిరకాలమునుండి యెండవానలు ప్రభుత్వము చేయుచుండుటచేత నల్లగా మాడిపోయి దనశతాయువును స్వభావముగా బ్రకటించుచున్నది.

దానిపై నుదయార్కుని ధ్వజము కట్టఁబడియున్నది. అదిచూడఁగనే పరితాపునియొడ లొకింత పులకాంకురితమైనది. అదియేమియును నాశ్చర్యముగాదు. కేవల మపరచితమైన యమ్మహానగహారి శిఖరమున నొంటరిగా నా నడురేయిని నడుచుచున్నప్పు డెంతటిధైర్యశాలికైనను తడబాటు జనింపకపోదు. ఆ నిబిడాంధకారము సహజముగా భయోత్పాతముచే సమాక్రాంతమైనది. అదిగాక అరి రిపులకుఁ గాణాచి విలువైన తమయుత్తమజీవనము నొక్కతృణముగా నైనను లెక్కచేయక నిరాఘాటముగా నెవరైన దుర్గమప్రదేశములకుఁ బోవఁగలరు?

పరితాపునకు భయములేదు. చీకటియు వెలుతురును నొక్కరీతిగాఁ దలపోయును శీతోష్ణసుఖదుఃఖములు తమంతటఁ దామువచ్చినవి యనియు తనచేతియందాయుధమున్నఁ దన్నెవ్వరేమియు జేయనోపరనియు, ఉన్నతసదృఢనిశ్చయ మాతఁడెన్నఁడును మఱచువాఁడుకాఁడు. ఏమనిన. నార్తత్రాణపరాయణుఁడై వచ్చుటలో నాతఁడీ యిడుముల నేమియు లెక్కింపలేదు.

కాలిచప్పుడు కాకుండ మందిరమున కావలిప్రక్కను గోడనీడ చాటుచేసికొని నిలువఁబడియెను. మరల నార్తనాదము కడుదీనముగా వినవచ్చెను. అదియేమి? అని చెవియొగ్గి వినియెను.

ఒక యువతి కంఠస్వరముతో.

„నన్నుఁ బరమేశ్వర ప్రీత్యర్థము విడిచివేయుము. నీకేమి కావలసిన నది యిచ్చెదను.

రెండవస్వరము పురుషునిది „నాకేమియు నవసరము లేదు నిన్ను జంపుటయే కావలసినది.

„నన్ను నిర్దయుఁడవై సంహరించిన నీకేమి లాభము ?

„ఏమి లాభము కావలయును ? నా పగ తీఱుచున్నది చాలదా ?"

„పగసాధించుటకు నిన్ను నే నేమి చేసితిని ?"

„నన్ను మఱచిపోయితివి గాఁబోలును. నాయెడల నీ వేమి ద్రోహము చేసితివో విచారించుకొనుము."

„దుఃఖవివశము నైన నేను నిన్నుఁ బోల్చుటకు జాలకున్నాను."

„పోనిమ్ము. నీ విరోధులయందొకనిని బేర్కొనుము."

„నాకెవ్వరును విరోధులు లేరు."

„బందలఖానుని మఱచితివా ?"

„అతఁడే నీవని యెఱుంగను. నీయందును నాకు వైరము లేదు."

„నేను మీయిరువురను సంహరింపక విడువను. పగసి తీర్చుకొనుటకే నే నిందుఁ జెఱను దప్పించుకొని వచ్చి కాచుకొనియున్నాను."

మఱియొక వృద్ధుని స్వరము—నన్నేల బాధించెదవు ? నీకు నే నెన్నఁడైన నపకృతిఁ జేసి యెఱుఁగుదునా ! ఈయబల నన్ను రక్షింపఁ గోరినది; గావున మే మీరాత్రి యందుఁ దలదాఁచికొనుటకు వచ్చితిమి. ఇందు నీ వైరులను నీ యిష్టము వచ్చినట్లు సంహరించుకొనవచ్చును. మధ్యను నా ప్రాణములనుఁ దీసిన నీకేమి నిండివచ్చును ? బ్రాహ్మణహత్యకన్న మహాపాపమింకేమున్నది ? నీకు పాపభీతి లేదా ! పాపమునకన్న నధఃపతనము సేయునది యింకొకటి లేదు. మనుజుని నంధునిసేయుటకిదియే పెద్దకిలీముఖము.

,,అయిన నగునుగాక. ఎప్పుడో వచ్చుపాపఫలమునకు నేటిది చేతియందుఁ జిక్కిన విరోధులను విడుచుమూర్ఖు లిక్కడెవ్వరును లేరు. నీవీ కన్యకకుఁ దోడ్పడితివి గావున నీమెదోమము నిన్నుఁగూడ రూపుమఁ జేయును.'' అని వాఁడు కత్తియెత్తుటకు సవరించుచుండెను.

ప్రతాపున కంతటితో శాంతము వదలిపోయినది. తోడనే లో నికిఁ జొచ్చుకొనిపోయి వారియెదుట నిలువఁబడియెను ఆకన్య వాని రెండుకాళ్ల పైఁబడి ,, దేవా! రక్షింపుము రక్షింపుము!'' అని ప్రార్థించెను.

ప్రతాపుఁ డామె యెవ్వరో యింకను గ్రహింపలేదు. స్త్రీయని మాత్రమే గాత్రముపలనఁ దెలిసినది అచ్చటకుఁ జంద్రకిరణము లోకిం తదూరమునం దున్నను వారిపైనున్ననీడ చీకటినే కలిగింపుచున్నది. కావున నెంతపరిచయులైనను నొకరినొకరు పోల్చుకొనుట కింతమాత్ర ము వీలువడలేదు.

ప్రతా—భయపడవలదు. ఎంతవఱకుఁ గాకతీయవీరుని చేతి యందాయుధముండునో అంతవఱ కెవ్వఁడును మిమ్ముఁ గన్నెత్తియైనఁ జూడఁజాలఁడు.

హంతకుఁడు—ఏమీ! మృత్యుదేవకు మఱియొకని నీడ్చికొని వచ్చితిని.

ప్రతా—నిన్ను యమసదనమున కతిథినిసేయుటకు వచ్చితిని.

హంత—ఇవి యాయువుచెల్లిన మాటలవలె నున్నవి.

ప్రతా—ఏమో చూడుము. అ వానిని గత్తితో రెండు తునుకలుగా నఱికివేసెను. తరువాత వారు ముగ్గురు వెన్నెలలోనికి వచ్చిరి.

ప్రతాపునకుఁ బద్మావతి దివ్యమంగళవిగ్రహ మెదురయ్యెను. వానిమానసమున నానందవార్ధివీచికలు గొట్టుచు నుప్పొంగెను. పద్మావతియు నప్పు డాస్థితియందే యున్నది. మృత్యుముఖమునుండి

యీవలకుఁబడి వెనుక నదృశ్యుఁడైన మనోహరుని గాంచుచుఁ దనవరి
వ ఎనమునకు నాశ్చర్యమోదములఁ దేలియాడుచుండెను.

ప్రతా—పద్మా! ఎంతవిపత్తునందుఁ జిక్కితివి." అని కౌఁగిలిం
చుకొనియెను.

పద్మావతి—యోగి యచ్చట నుండుటఁ జూచి యోరమోమిడి
సిగ్గున దలవంచి నేనిప్పుడే సనాథనైనాను. నాభర్త నదినుండి జీవించి
వచ్చినాడు. అని యనుకొనియెను.

యోగి—ఆయువక యువతీమణులయానందమున కభ్యంతరమై
నందుకు వానిమనస్సులో నేమనుకొనియెనో మనకుఁ దెలియదు.

ప్రతాపుఁడు పద్మావతిని కౌఁగిలినుండి వెంటనే విడిచిపెట్టెను.

యోగి—వీరప్రతాపమహారాజా! నీవు వచ్చుట కొంతయును
గాలస్యమైయుండినచో మేమిరువుర మకారణముగా నీపాపాత్మునిచే
వధింపఁబడి యుందుము.

ప్రతా—యోగికి నమస్కరించి ,, ఇది యంతయు మీయా
శీర్వాదప్రభావము.'' అని సన్నుతించెను.

యోగి—ఈయుదంతము నీకెట్లు తెలిసివచ్చితివో నాకెంతయు
నాశ్చర్యముగానున్నది. ఇచ్చోటి కెవ్వరైన రాఁగలరా? నీకాకాశవాణి
తోడ్పడియుండవచ్చును.

ప్రతా—ఏకాగానమునఁ దవరవాణియైన వకుళ నాకీసమాచార
మెఱింగించినది. అని యావృత్తాంత మంతయు మొదటినుండి కడవఱకుఁ
జెప్పి మీయుదంత మేమని యడిగెను.

యోగి—తనకుఁ దెలిసినంతవఱకుఁ జెప్పెను.

ప్రతా—మనము ,,జటచర్లదుర్గము''నకుఁ బోవుదము రండు.
అని వారిరువురిని సంబోధించి చెప్పెను.

యోగి—పద్మావతి మొగమువంక జూచెను. ఆమెయిష్టమున్నట్లు
సూచింపఁబడుటచే నూరకొనియెను.

ప్రతా—(పద్మావతి కభిముఖుఁడై) దేవీ! ఏమి యాలోచించుచున్నావు అని యడిగెను.

పద్మా—ఏమియుఁ బలుకలేదు.

యోగి—సౌందర్యముచేతను గుణగౌరవములచేతను విఖ్యాతికెక్కినదిగదియని మీయిరువురిచేత నటుచోళవంశము నిటు కాకతీయాంధ్రవంశము శోభిల్లుచున్నది. నిండినజలముచేతను బద్మములచేతను బద్మాకర మట్లే శోభిల్లును. శరదాత్రులయందలి వెన్నెలయుఁ గోకిలాగానమును మీయనురాగమున కిప్పుడు తోడగుచున్నవి. మీరు మీయానందములఁ దేలియాడుఁడు; నేనటు పోయి నిద్రించెదను అని పోవుచుండును.

పద్మావతి వానినాజ్ఞచే వారించి తాను దలవాంచి యుక్తిసిలువఁబడెను. ఆమెలోపలియుద్దేశ మేమో పైకిఁ జెప్పలేక పోవుచున్నది. తేజోవిరాజమానములైన కనుదమ్ము లానిమిషలు సంచలన మొందుచుండెను. నల్లమబ్బు తెరవంటి సీమంతము, అర్ధచంద్రాకృతివలె విలాసమొదవు లలాటప్రదేశము, అద్దములవలె నునుపైనచెక్కిలులు, ప్రతాపున కప్పుడొకనూతనామోదమును గలిగించెను. కామవికారము లెన్నియో వాని నలుముకొనియెను. మరల పూర్వమువలెనే,

,,ఈసుకుమార సుందరకల్పభూరుహ మేకదా నాయచంచలమైన మానసమును నాకర్షించుకొనినది. ఈవెలలేని పువ్వులతీవయే కదా నా హృదయమున నాటుకొని కలఁచుచున్నది. ఈనవ్వులబంతియేకదా నన్ను నవరతవిరహానల విదగ్ధమానమానసునిఁ జేసి విసుచుచున్నది.” అని తలపోసి (ప్రకాశముగా) ,,దేవీ! మనము వెళ్ళిపోవుదము గదా” అని మరలఁ బిలిచెను.

పద్మా—ప్రతిభంగము కలిగింపవలదని ప్రాణేశ్వరునిఁ బ్రార్థించుచున్నాను.

ప్రతా—ఇంక నాజీవనము వియోగాగ్నిని దహించిపోవలసిన

కేనా ? ఇంక నామనోహరాంగి నగునిన్నుఁ గలిసికొన జాలనా? వ్యర్థ
మైన నామనోరథ మింక నెన్నటికి ఫలప్రదము కాదా ? నేను వరించి
నది నవగంధ కుసుమ మాలికయో లేక గగనకుసుమమో నాకెట్లు తెలి
యును ? ప్రతాపుఁడను మృగము పద్మావతియను మరీచిక కయిబడి
పరువెట్టుచుండెను గాఁబోలును. ఓమానసమా ! నీయాశనింతటితోఁ
జాలించుకొనుము. ఈకాంత మాయాస్వప్నవధూటి యని తలపోయ
లేక యేల రేయుంబగళ్ళు మాయించెదవు?" అని యనుచున్నప్పుడు
వాని కన్నులయందు నీళ్ళు గిరగిరఁ దిరుగుచుండెను

అప్పుడు పద్మావతి గుండెలు చెక్కలై పోయినవి. చేతులు
మోడ్చి తలవంచి యెదురుగా వచ్చి నిలువ బడియెను. ఆమె కన్నుల
నుండి బొటబొట నశ్రువులు రాలుచుండెను. గద్గదకంఠమును సవరించి
కొని యూర్పుగమి లోలోపల మింగుచు నిట్లనియెను. „నాథా! నిన్నా
యాసపెట్టుచున్నందుకుఁ నాపైఁ గరుణింపుము. నీవు సౌందర్యముచేతను
సద్గుణములచేతను శోభించు మహారాజువు. నీయెదుట నేను సూర్యుని
యెదుటఁ బరాగమును బోలియుందును. కళంకము గాదేని నీకు నేను
ధర్మపత్నినైనందులకు నిజముగా గర్వించుచున్నాను. నన్ను నీవు దేవీ!
యని ప్రేమతో పిలుచుచున్నావదియే నాకు మహాభాగ్యము. ఎప్ప
టికైన నీయడుగుజాడలు వెదకికొని వచ్చి నీ నీడను నేను గాలము
గడపవలసిన పరిచారికను, నన్నెంత మాత్రము పరోక్షముగాఁ జూప
కుము, నాహృదయము నీతేజముచే నింపఁబడియున్నది. దానిముందుఁ
బరమేశ్వరుని తేజము ప్రకాశించినను నపేక్షింపదు." అని ప్రతాపుని
పదములపై వ్రాలుచున్నది. ప్రతాపుఁడు చాలసేపు విచారించి పద్మా
వతిని లేవనెత్తి,

„చెలీ ! నీమానసము నే నెఱుంగనా ?" అని చెప్పి యూర
కొనియెను.

„నా కింకొకసర మియ్యవలయును."

"అది యేమి ?"

"నీవు నన్ను గాంధర్వమునం గాని, గాఢనమునంగాని, వివాహమైతివను ప్రతీతి రావలదు. నీకు నాతండ్రి కన్యాదాతయై పాణిగ్రహణము చేయవలయును.

"మరల నేమి వివాహము ?"

"రహస్యముగా మనకుజరిగిన వివాహమువిమ్యక్తమైన జనులది నమ్మరు దానిచే నాకు సరినాగలంతుం డవమానము గాకమానదు. స్త్రీల బ్రతుకెంతయు నల్పమైనది వారి ప్రవర్తనను తెల్పుటెరయందు అకృత్యమను కళంకము స్వల్పమైన గాకింత రాజనదు. అది ప్రాణము పోయినను వదలి పోవదు. జనకనందనుంగూర్చియు, రఘువీరుని యిల్లాలగు సీతయుగూడ లోంబడి కువిమర్శయెన్నను. దగుయుంటి మరీ మనవసనములో నక్షే యుండెను. వారిచరిత్రము లత్యంతపవిత్రములై ప్రాతస్స్మరణీయములై శోభిల్లుచున్నవి. అదిసగానవతులకు భూషణము కాదా ! నేనల్పజ్ఞురాలనైనను నాచరితమును గలుషమార్గమైన పంకిలము స్పృశింపరాదని నానిశ్చయము. ఈవ్రతాంకురము నీదోహదమున ఫలింపవలయును."

"నీతండ్రి నాకుం బరమశత్రువు గదా ! మనదాంపత్యమున కాతం డెట్లంగీకరించును ?"

"అది నే నేమని చెప్ప గలను ? పరమేశ్వరుండా సంఘటింపం జేయునని నామనంబున కేదో తోచుచున్నది."

ప్రతాపుం డది యేదో యభిప్రాయగర్భితమైన [illegible] యూహించెను. [illegible] మున్నది. [illegible] యోజింపక [illegible] మున్నవి. అది [illegible] ; కావున [illegible] భావమును [illegible] లోంబడి మానస్సు [illegible] పునిగాం బ్రకటించుచున్నది. [illegible] మునపథము విడిచినవో, బహ్మాణతి

కంతరాత్మ సాక్ష్యమిచ్చిన యంశమునందు నాకును నమ్మకము గలదు'
అని వితర్కించుకొనుచుండెను.

పద్మా—ప్రియా ! నామాటలు విశ్వసింపుము. నీచెలి నీకెప్ప
టికిని వేఱుకాదు. అట్లెప్పుడును దలపోయకుము.

ప్రతా—పవిత్రమైన నీ యభిమతమునకు నే నెన్నఁడును భిన్న
ముగాఁ బ్రవర్తింపను. నేను నీకు నిజముగా దాసుఁడను. నాకు నీకన్నఁ
జూడఁదగిన బ్రహ్మపదార్థము లేదు. నిర్మలమైన నాయాత్మయం దే
ప్రేమలతాంకురములు జనించినవో యని యన్ని యు నిన్నేచుట్టుకొని పెని
గిరుగుచున్నవి. నాచక్షు లేస్వర్గతేజమును జూచుట కవినియోగించు
డెనో, ఆనీదర్శనమునఁ దృప్తికిని బడసినవి. నాకు నీకన్నఁబడయుఁగల
వేఱువాంఛలేదు. నీప్రేమాల నారాజ్యలక్ష్మి తృణప్రాయమైనది. నీకొ
అకు నాజీవితసర్వస్వమును ధారవోయుదును. నన్ను నీవు నీప్రేమదృష్టు
లతోఁ జూచుకొనుము. ఎప్పటికిని మఱచిపోకుము. అని ఆమెపై మో
హావలోకనంబులఁ బ్రసరింపఁజేయుచుఁ జూచుచుండెను. ఆతనిచూడ్కు
లామెనుండి మరలి రాకున్నవి. అప్పటికిఁ జాల రాత్రి గడచిపోయినది:
గాని అవధూవరుల కది క్షణకాలమువలె నైనను న్నదో లేదో యింక
నేమో మాటలాడుకొనుట కాలోచించుచున్నారు. ఉహా ! ప్రేమ
యనునది యనుపమానమైన పదార్థము గదా !

యోగి—రాజా ! తెల్లవారుటకు సమీపించుచున్నది. మీరి
[illegible] వసుట శోచనీయముగా నుండును. ఈపాటి కీసల
[illegible] వేఱువేఱుమార్గములఁ బోవుట [illegible]
[illegible] అని [illegible]

ఐదవ ప్రకరణము

వింతయగు యార్పు.

ముందు ప్రతాపుఁడును మధ్య పద్మావతియు వెనుక యోగియు బయలుదేఱి కొండదిగుచుండిరి. వారిపదములకు నెండుటాకులు తగిలి బరబరయను ధ్వనులు సేయుచుండెను. ప్రక్కనున్న లోయయం దెవ్వరో కొందఱు మనుష్యులు మాటాడుకొనుచున్నట్టు లలికిడి యయ్యెను ప్రతాపుఁడనుమానపడి నిలువంబడి శ్రుతినభినయించెను గాని యేమూలనుండియు ధ్వనివచ్చినజాడ పొడమలేదు. మరల నడచుట కుద్యుక్తులైరి. రెండడుగులు వేయుసరి కొకబాణము ప్రతాపుని యురమును రాచుకొనిపోయినది. దాని తాకఁ దులికిపడి „మహాత్మా, లిక్కడఁగూడఁ బొంచియున్నారు." అని తనఖడ్గ మొరనుండి దీయఁ పద్మావతి సమీపించి „ చెలీ! నీవును యోగియును, నెచ్చటనైన నేగి దాఁగొనుఁడు. ఈదురాత్ములైన రిపుపిశాచములను నిర్జించి వచ్చెదను." అని బాణము వచ్చినదెసకుఁ జిన్నగా వెళ్ళిపోయెను. యోగి పద్మావతిని వెంటఁదీసికొనిపోయి యొక పెద్దరాతిని జాటుచేసికొని కూర్చుండెను.

ప్రతాపున కేమి యాపదవచ్చునో యని పద్మావతి సంతతధారగా నేడ్చుచుండెను. కొంతసేపటి కామె సొమ్మసిల్లి పడిపోయినది దానితోఁ జైతన్యము గూడ మ్రగ్గిపోయినది.

యోగి తనమిథ్యామనోభ్రాంతినిఁ గూర్చి తలపోయుచుండెను. కాని ప్రతాపునిగూర్చి గాని పద్మావతిని గూర్చిగాని వానికిఁ జింత లేదు. వాఁడొకరాతిపైఁ గూర్చుండి కునుకుచుండెను. తలపై నెవ్వరో కఱ్ఱతో మోఁదినట్లైనది. వెంటనే వాని నిద్రాసమాధినుండి తిరిగి చూచెను. నల్లని కాఱుమబ్బువంటి శరీరచ్ఛాయ గలయొకపురుషుఁడు

గొండను బిగుల్చుకొనివచ్చినతెఱంగున వచ్చి యెదురుగా నిలువంబడి యెను. వానిచేతిలో గాలకందమువంటి ఖండమున్నది. అదే వాని తలపై నొకసారి ప్రయోగింపంబడినది. యోగిశరీరము గగుర్పొడిచెను. ధైర్యము తెచ్చుకొని „ నాయనా ! నీవెవ్వండవు ? " అని యడిగెను

„ నేనెవరైన నీకేమి? నీయొద్దనేమైన నాస్తియున్నదా ?"

„ ఉన్నది. "

„ ఏమేమి యున్నది ?"

„ సన్యాసుల కుండవలసిన కఫినీ, త్రిశూలము, కమండలువు, గారకాసులు, రుద్రాక్షమాలికలు కావలసినన్ని యున్నవి. వలసినచో నిన్ను నావలె మార్చివేయుంగలను. తిరిపమెత్తుకొనుట కేదేశము పోయినను క్షామము నిన్ను బాధింపదు."

„ నీవెంట నెవరో మఱియొక కాంత యుండవలయును. ఆమెను జూపెదవా ? లేక యీకత్తివ్రేటుతో నీశిరము రెండుచెక్కలుగాం గొట్టివేయుమనియెదవా ? చెప్పుము. " అని భీకరముగా నడిగెను.

„ఎక్కడకు వెళ్ళినను మృత్యువు నావెంటవెంటనే వచ్చుచున్నది. ఒకగండము తప్పినదన్న రెండవగండము సిద్ధమైనది. లోకమునందెవరి మీందంబడుటకు వచ్చినగండమును నన్నే వెదకికొని వచ్చుచున్నది. ప్రాణములు పోయినచో నెన్నిసారులు పోవును ? ఈబెదరింపులకే సగము ప్రాణము నమసిపోయినది. నే నీ దురదృష్టవంతురాలైన పద్మావతి నెట్టుగొని రాకున్నచో నాకీపాట్లు రాకపోవును గాంబోలును. ఈసంత నాకేమి కావలయును ?

దొంగ—ఈసోది మాకేమియు నవసరములేదు. నే నడిగిన దానికి సమాధానము చెప్పుము. 'పద్మావతి యనిపేర్కొనుచున్నావు.' ఆమె యెవరు ?

యోగి—ఎవరైన నేమికార్యము ? ఆమెయొద్ద నొకపైసాయైన

లేదు. దొంగిలించునెడల పేరుమాత్ర మున్నది.

దొంగ—ఆపేరు ఎంతవిలువచేయును ?

యోగి—అది యమూల్యమైనది. ఎన్నివేలిచ్చినను రాదు.

దొం—అందెన్నివీసెల బంగారముండును ?

యోగి—అది బంగారముగాదు బంగారమునకు వన్నెఁదెచ్చునది.

దొంగ—ఆలోహము పేరేమి ?

యోగి—అది లోహముగాదు „పద్మావతి" యని పేరు.

దొంగ—ఓరీ ! పేరనిన నేదది సువర్ణమయ మగునది యని యనుకొంటిని.

యోగి—అది సువర్ణమయ మైనదే.

దొంగ—నీవు మాతో వేళాకోళము లాడుచున్నావా ? ఇదే చూడుము. ఆకన్యను జూపించెదవా ? లేక నఱికివేయు మనియెదవా ? అని కత్తి పైకెత్తెను.

యోగి—దిగ్గునలేచి నన్ను వృథాగా నఱికివేయనేల ? నేనామెను జూపించెదను రమ్ము. అని చెప్పుచున్నంతలో మఱియిద్దఱచ్చటకు వచ్చిరి వారితో.

దొంగ— మనతోఁ బోరాడుచున్నవాఁ డేమయ్యెను ?

„భుజముపైఁ బెద్దగాయము తగులుటచే నేలఁ బడిపోయెను."

దొంగ—అయిన వానిపని చెల్లినదన్న మాటయేనా ?

„లేదు. ప్రాణమునకు హాని రాలేదు.

యోగి—వారలమాటలు విని ప్రతాపున కేదో మహాప్రమాదము సంభవిల్లినదనియుఁ దన ముందుప్రయత్నమున కేవిధమైన ప్రత్యవాయము సంఘటింపదనియుఁ దలంచెను. గాని వానికేమియు జాలికలుగలేదు. పద్మావతి పడియున్నచోటుఁ జూపించి మెల్లగా జాఱిపోవలయునని ప్రయత్నించెను. ఆసంగతి గ్రహించి దొంగలలో నొకఁడు వాని రెక్కలు చెట్టునకు విఱిచికట్టెను. కేకలు వేయకుండనోటిలో గుడ్డకుక్కి

నెత్తిపై నొకరాతినిఁ దాఁపువెట్టిరి. మఱియొకఁడు చావుమురాత్మా! అని పలికెను. తరువాత వారందఱు మూర్ఛానిమగ్నయైన పద్మావతిని సమీపించి వెన్నెల వెలుతురునం దామెను విలోకించిరి. నిమీలితవిశాలవిలోకనయుఁ గుంతల సమాచ్ఛాదిత వక్షస్థలయు నశ్రుధారాకలుషిత వదన రాకాసుధాకరబింబయు, సౌదామినీలతికాసన్నిభభాసురాంగియు నగు నాయెలనాఁగను దమ్మికరకుఁజేతులతోఁ దాఁకుటకై మోటురక్కసులు గడగడ వణఁకిపోయిరి ఆమె మొదలుతెగిన కల్పభూరుహము వలెను, కొలికి పాఱవేసిన పంకజమువలెను వివర్ణయై పడియుండెను.

అటులైనను నిండుసౌందర్యముతోఁ గూడిన యామె విన్నాణమైన జీవకళలు కన్నెత్తి చూచుటకు భయమును గంపమును గలిగించుచుండెను.

అంత నిరువురిట్లు మాటలాడుకొనిరి.

“ఇదియేమి వెలుఁగులరాశి! ఇట్టిసుందరముగల కోమలాంగు లీభూమండలమునఁ గలరా? లేక యిది స్వర్గమునుండి పడిన దేవకన్యకయా!”

“దేవకన్యకయో లేక మనుష్యకన్యకయో గాని “పద్మావతి” యని ఆదొంగయోగి చెప్పెను.”

“నిజముగాఁ బద్మమువలెనే యున్నది. ఈదేవికాళ్ళకుమ్రొక్కిన మనపాపములు పోయి మోక్షమువచ్చును. గుడిలో గౌరీతల్లికన్న నందమునందును జందమునందును మించియున్నది. ఇట్టిరూపరేఖావిలాసము లెన్నఁడైన మనకన్నులఁ జూచుభాగ్యము గలిగినదా? లేదు. నేఁడు తలవనితలంపుగా శ్రీయార్యామహాలక్ష్మినిఁ జూడఁగలిగితిమి. అని వాఁడు రెండుచేతులు మోడ్చి

“అమ్మా! తల్లీ! కాళికా! రక్షింపుము. రక్షింపుము.” అని మ్రొక్కెను. రెండవవాఁడు నట్లే చేసెను.

వరమదుర్మార్గురాలైన తస్కరుల మానసము లావణ్యవతిని గాంచుటతోడనే విపరీతమైన మార్పును బడసినది. ఇట్లు ప్రకృతిపదార్థములు నిరంతరము మారుచుండును. సూర్యసందర్శనంబున దమస్సును, గోలకులలోని తామరపువ్వులును విచ్చుచుండును. వసంతోదయమున మోళ్లు చిగురించి కీరశారికలకు విందులు సేయుచు, పరసువేదిచే మృత్తిక సువర్ణమై కాంతిని వెలార్చుచున్నది. అట్లు స్వాంతంజ్యోతిమంతమైన మానసఫలకమున బాపపంకిలము దట్టముగా బూయబడియుండును. ఒకప్పుడది నెత్తియులిచ్చి స్వచ్ఛమైన తేజము వెలుకరించుచుండును. మానవుడు కేవల పాపభూయిష్ఠుడై యుండడు, అప్పుడప్పుడు వాడు పుణ్యసంపర్కమునకు గూడ బోవుచుండును. అప్పుడా మానస పాపమును దుడిచివేయునదిగా నుండును. పాపజనితములైన [illegible] నసమా గాజుకుప్పెలోని దీపమువలె దేదీప్యమానమగును. అట్టియుత్కృష్ట మానసములు యా దొంగలకు గలిగియుండును. పద్మావతియందు వారికి [illegible] భక్తి [illegible] నది. ఆమె జోలికిబోకూడదని యక్కడ విడిచి [illegible] మార్గమును [illegible] వెళ్ళిపోవుచుండిరి.

అప్పటికింతో రాత్రిలేదు. చంద్రుడస్తమింపబోవుచున్నాడు. వేగుజుక్క యంబరవీధిని వెలువడినది. నిశాకన్య లోకాలోకములకు బోవుటకై ప్రయాణము సన్నాహము సేయుచుండెను. కాలగమనము ననుసరించి పాటచ్చరులును గాలుసాగించుచుండిరి. కాని వారి సంకేతస్థానమునకు జేరకపూర్వమే తెల్లవారిపోయినది. [illegible] దెవ్వరో వచ్చుచున్నట్లు చప్పుడైనందున ప్రక్కనున్న [illegible] తస్కరులు పాఱిపోయిరి. కొంతసేపటికా ప్రక్కనుండి [illegible] బయలుదేరిరి. వారు సన్యాసులు.

ఆఱవ ప్రకరణము

మర్మము

దుఃఖవివశయైన పద్మావతి స్మృతితప్పిగదా కొండపైఁ బడిపోయినది. ప్రకృతియం దేమిశక్తి కలదో గాని కొంతసేపటి కదియే నిద్రగాఁ బరిణమించినది. తరువాత నేమి జరిగినదో యామెకుఁ దెలియదు. తూర్పు తెల్లవాఱునరికి మెలఁకువ వచ్చినది. కన్నులు నలుముకొని చూచునరి కామె యొక నల్లరాతిపలకపై నున్నట్లు గ్రహించెను.

ప్రభాతవాతము చల్లగా వీవఁదొడంగెను. రేయెల్ల కురిసిన మంచు ఆకులపైనుండి చుక్కలవలె రాలుచుండెను. వానియందు సూర్యారుణకిరణములు ప్రతిఫలించుటచే ముత్యములందుఁ గెంపు లతికినట్లు వింతసింగారమును గూర్చుచుండెను. అందందు శకుంతములు స్వోదర పోషణాన్వేషణమునకై జంగమువలెఁ బాడుచుఁ గూండ్లనుండి పైకి వచ్చినవి.

పద్మావతికి రాత్రిజరిగినకథ యంతయుఁ గలవలెఁ దోఁచుచుండెను. కొంతసేపటికవియన్నియు స్ఫురణమునకువచ్చెను. "ప్రాణేశ్వరా" అని పిలిచెను. అక్కడెవ్వరును లేరు. అదరిపడి లేచి నలుకెలంకులఁ జూచెనుగాని ప్రతాపుఁడుగాని యోగిగాని గానరాలేదు, తన్నీయిరువురు విడిచి యెక్కడకు వెళ్ళియుందురు ? అని వితర్కించుకొనియెను. రాత్రి దొంగలు తమ్ము నలుముకొనుటయుఁ, బ్రతాపుఁడు వారితో బోరాడుటకు వెళ్ళుటయు జ్ఞాపకమువచ్చినది. తుద కావర్యవసాన మేతీరున పూడనో తెలియలేదు. అదొంగ లిరువురిని సంహరించి యుండరుగదా ! అని మనస్సునకుఁ బొడమినది. ఆమాటతోఁ బాపమామెకు శరీరమంతయు నీరు విడిచిపోయినది. భూమ్యాకాశముల మధ్యజంటఁబాసిన చక్రవాకివలె విలపించి నేలఁగూలఁబడియెను. రెండుచెవులును జేతులతో

మూసికొని ,,పరమేశ్వరుఁడా ! ఈపాపుఁజెవ్వల కే [illegible]
నగునో ? నాయదృష్ట మెటునుండి యెటుమారునో ! [illegible]
సిపువాపోయెను. మరల ధైర్యముఁ దెచ్చుకొని లేచి [illegible]
కించి చూచెను. అప్రిక్కనొక చిన్న కోవవయొకటి [illegible]
డనుబట్టి కొంతమేర పద్మావతి నెడఁ విలోకించెను. [illegible]
నకు యాగి భుజములు వెఱచికట్టఁబడి యుండెను [illegible]
గ్గుచుండెను. అత్రిముతో వానిని విప్పి నోటనున్న గుడ్డతీసి [illegible]
నిల్లనియెను.

,,నిన్నీదురవస్థ పాలు చేసినది యెవరు ?"

,, ఉందుము. ఒకింతసేపు సేదఁ దీర్చుకొని చెప్పెదను [illegible]
సినగలు రాళ్ళు కలియఁబోసినట్లు కొన్ని నిజములు [illegible]
సమకూర్చి చెప్పఁదలఁచుకొని శయి క్కినియెను. ,, నాదురదృష్ట [illegible]
తకుఁ గొనివచ్చినది. ,,

,, అగును. నామూలమున నీవిదుఃఖములకుఁ బాల్పడితివి [illegible]
ప్రాణేశ్వరునిజాడ నీకేమైనఁ దెలిసినదా."

,, అతని కేమి ?,,

,, అతఁడు సురక్షితముగ నున్నాఁడుగదా ? [illegible]
నాగుండె యింకి నేపటికిఁ గుదుటబడలేదు. ,, [illegible]
చెప్పఁదలఁచుకొంటివి ?"

,, ఏమున్నది ? నామనఃక్షోభము [illegible]
నంటివి. కాపుర మున్నన్నాళ్ళు దిగవిడచి [illegible]
దొంగలు నన్నెత్తుకొని యిచ్చటకు [illegible]
సకలమైన బాధలను బెట్టిరి. [illegible]
చితిని. తెల్లవారుటఁ జూచి వారును వెళ్ళిపోయిరి.

నోటిలో గుడ్డయుండుటచే సంగలాడ్చుటకుఁ గూడఁ [illegible]

చుతిని. మాచేతుల నలువుచేతను దల పై(దగిలిన గాయముచేతను రాత్రిరంతయు విలపించుచుంటిని.

కష్టకాలమునందు రాత్రి కదలక నిలిచిపోవును. కాల మేమియు గడచుచున్నట్లు గానరాదు. నిద్రగాని ప్రకృతి యుద్రేకములు గాని కలవర మొనరింపవు. కాని అందు సుఖస్వరూపమైన యానందబ్రహ్మ ముదయింపదు. దుఃఖాభాసమేయందు(దన్మయత్వము నొందును. స్ఫురదమానిత్వాదిగుణములు శోభిల్లుటకు(దమఃప్రతిబంధకమభ్యంతరమై యుండును. అదిగాక యది తపస్సుకూడ నైయుండెను.

ఈశ్వరప్రకృతి శాశ్వతమై యజాండమావరించియున్న తమోనామకమైన చీకటి జీవచిచ్ఛక్తి(దెగువణంగివేయును. కాని అది యభ్యాసమునగాని యలవడదు. అని యోగి యుపస్థితమైన సిద్ధవేదాంతశారీరకమూర్తిములను బ్రబోధించుచుండెను.

పద్మావతి శాంతత్వమునందు బౌత్తిగా(బ్రవేశములేదు. ఆమె యిప్పుడు—ఈశ్వరజీవవివాదములందు(గాని సదసత్పదార్థవివేకా కలనమునందు గాని లేదు ఆమె యెన్నడు "ఈశ్వరుడు ఉన్నాడా? [illegible]" యని యెవరితోడను జర్చించియుండలేదు. కేవలము జగత్తునకు కారణమైనసృష్టిశక్తి పాపపుణ్యంబులను విమర్శించి విపాకరూపముగా ననుభవింప(జేయునని మాత్రమే యెఱుంగును. ఆనల్పథ [illegible] జనులు [illegible] నంశయ మెవనిహృదయమున [illegible] యంతరాత్మ రహస్యముగనైన దుర్నీతి [illegible] శాశ్వతమైనది యు [illegible] అవినశ్వరానంద మైనదియు నగు నద్దివ్యసుఖ [illegible] శ్రయించునని పద్మావతి లెస్సగ నెఱుంగును. వివాదరూపకమైన [illegible] ప్రబోధితమైన అభిమానపరతమైన [illegible] విశ్వాసజన్యమైన యతీంద్రియతత్త్వము లామె యెన్నడు నభ్యసించ [illegible] యధార్థవాదిత్వమునందు నేదృశ్యమానపదార్థము

లభ్యమై యంతర్బాహ్యములను నిర్మలినవృత్తి యనుతేజము వ్యాపింపఁ
జేయుచు మానసికశారీరకస్థితు లత్యుచ్చస్థితికిఁ దేనేర్చునో అట్టి విజ్ఞాన
ధన్యమైన సత్కథయానమే పద్మావతి యెఱింగినది. యోగి నవలోకించి
మరల నిట్లనియెను.

" నీవు చెప్పిన వేదాంతరహస్యము మననము చేయునంతటివివే
కము నాయందు లేదు. అది సామాన్యజనదురవగాహమైనది. "!

యోగి—పుత్రీ! వ్యాఖ్యానవశమున మనోహారి యగుచుండును.
అని యతఁడే మహామహానుభవుని ముఖ్యోద్దేశముల మఱియొక వేదాంత
ప్రసంగ మారంభించుచున్నాఁడు. పద్మావతి గ్రహించి అది వినుట
కిష్టములేక మఱియొక ధారణిలోనికి దిగెను.

ఆమె మనస్సునం దేమేమో మఱల నాలోచనములు పుట్టుచు
హృదయమందామె నుల్లాసము తొక్కుచుండియును నందు శోకము
నం దొకప్పుడు వ్యసనము, వ్యసనసంహారకములగు నానందమును నిర్మిం
చుచుండును. ఉండియుండి యొకప్పుడు శోకము లన్నియు మొగసాల
మునఁ దిరిగివచ్చును.

తనయవస్థఁ దలపోసి త్రిలోకసుందరి యగు పద్మావతి తన కాలువ
లయందు నీరు గిరగిరఁ దిరిగెను. అది యోగి చూచి,

" అది యేమి ఖేదమునొందుచున్నావు? " అని యడిగెను.

" ఖేదము గాక నాకు మోద మెక్కడనుండి వచ్చును? "

" నీవొక మహారాజకూఁతుర వనియు ఒకమహారాజు పట్ట
మహిషివనియు నే నెఱుంగుదును. నీరాజసము పై నిప్పుడు నీబుద్ధి పో
లేదుగదా! అట్లు వలదు. నీకోరికేమో నాతోఁ జెప్పుము; నేను
సమకూర్చెదను. "

" నీవు నాయెడలఁ గాఠిన్యములు పలుకవలదు. నా కేరాజస
మును లేదు. కోరికయును లేదు. నే నింటి కెటులు చేరఁగలనో యని
విచారించుచున్నాను. "

“ నేను వచ్చి దిగఁబెట్టెదనను నమ్మకము నీకు లేదా ?”

“ అట్లయిన నేను సంపూర్ణధన్యురాల నగుచున్నాను.”

“ నకే నమస్సుము. వెళ్ళుదము అని లేచెను.”

“ గతదినరాత్రి నీవు నన్నొక విపత్తునుండి తరింపఁజేసినందుకే నేను నీకాజన్మముగా ఋణపడి యున్నాను. నాయూలమున నొకసారి నిన్ను [illegible] హంతకులచేతను [illegible]డవనాటి దొంగలచేతను వధింపఁబడి యుండెదవు. అది దైవికముగాఁ దప్పి నన్ను పాపమునుండి తరింపఁజేసి[illegible]. ఇఁక నీవు [illegible] బహిర్వేశింపుము. నావెంటనున్న నింక [illegible] విపత్తులు రానేరావో [illegible], మేఘములు వర్షించుటయు [illegible] నవ్వదును జెప్ప[illegible] మహాయోగివని నే ననుకొనుచున్నాను. [illegible] బ్రహ్మజ్ఞానధురీణమై యుండనోపును. నీకు ధన [illegible] లేక నీయూత్మ స్వచ్ఛమై [illegible] నిమిత్తము చేసికొనియెద [illegible] వెలసినంతధనము [illegible]టికి వెళ్ళి పంపెదను. అందుకొఁ అకు [illegible] లభింగ వచ్చునా ?

యోగి—లభింగ కేమి ? హంతకుఁ డున్నదే నాయాశ్రమము. అది ప్రాచీనము మిగుల [illegible] కట్టిన రాజభవనము. ఇప్పు డది శిథిలావస్థ వచ్చినది. నేను గొన్నినాళ్ళనుండి యిందు వసించుచున్నాను.

“ నీ వాచరించు యజ్ఞము లింక దవిఘ్నపరిసమాప్తి నొందు చున్నవా ?”

“ నే నొక్కటి తక్కువగా నూటుక్రతువుల నాచరించితిని అయొక[illegible]యు నాచరించిన నింద్రవైభవము చూఱఁగొందునని శతముఖుఁడు నన్ను వరోధించుచున్నాఁడు. ఆప్రతిబంధకము నీవల్లభుఁ డగు ప్రద్యుమ్నునివలనఁ దీఱునని నే నుద్దేశించితినిగాని యాతని విజయయాత్రా పూర్తియగు పర్యంతము నేనాతని గోరుటకు వలనుపడకున్నది.

నేనా యజ్ఞమే చేయునెడల నీవు మంచియజ్ఞధేనువు ధనము మొదలగు నవి యొసంగి సాహాయ్యము చేయవచ్చును."

"నా సౌభాగ్యము త్వరలో లభించునుగాక !"

"నీవప్రియుఁడు యోగరక్షకుఁడై యుండ నీవు ధనరాసు లలో సాగిన నింక నా క్రతువవిచ్ఛిన్నముగా సాగఁగలదు."

"మా దాంపత్య మింకను నీవు వెల్లడిసేయవలదు."

"ఇది యేమైన రహస్యమైనదా ?"

"అగును."

"ఇంక యువిమకూడ నిల్పియుండునా ?"

"నాపితరులచేఁ బ్రకటింపఁబడువాఁక నిల్చియుందును."

"అట్లు కాకున్న యెడల........"

ఈ జన్మమంతయు సన్న్యాసముఁ గడిపివేయుదును అత్యంతాను పురాతనకధార్థములు వాస్తవమైనచోఁ [illegible] [illegible] నానాథునిఁ దప్పక గలిసికొనియెదను. అని మాటలాడుచు గొండదిగి వెళ్ళిపోయెను.

ఏడవ ప్రకరణము

సమాధానము,

చంద్రికాంతోపల భర్మనిర్మితమైన యొక పెద్దభవనము. అది వైశాల్యమునందును రామణీయకమునందును జగమునం దేమనోహర మందిరమునకును నీడుదీయక శోభిల్లుచున్నది. అందు శిల్పికళానైపుణ్య మగ్రస్థానము నలంకరించుచు నపారమైన సౌందర్యముఁ దెచ్చిపెట్టినది. దాని కనుకూలముగా రంగురంగులచేఁ జిత్రింపఁబడిన తెరలు వ్రేలాడుచున్నవి. అం దొకగదియం దొకరత్నకుట్టిమంబునఁ బ్రతాపుఁడు నిద్రించుచున్నట్లు గ్రహించెను. వాని కప్పుడే తెలివివచ్చినది. యెదురుగా

వికసించిన యెఱ్ఱతామర పువ్వులచేఁ సొంపారుచున్న కొలను దృష్టిగోచరమైనది. దానిమీఁదనుంచి చల్లగా వీఁచుచు సౌరభము వెదఁజల్లు గాలి వాని కానందముం గూర్చుచున్నది. ప్రక్కనొక తివాసీపై బంగారుపళ్లెరమును దానిపైఁ బన్నీరుబుడ్డియు నుంచఁబడినది. చుట్టును దీపములు స్ఫుటముగా వెలుఁగుచున్నవి అక్కడొక సన్న్యాసి పతంజలి యోగసూత్రములు చదువుచు దలవంచుకొని కూర్చుండెను. అంతటనిశ్శబ్దముగా నున్నది. మొదట అది కలయని పరితాపుఁ డుద్దేశించెను. వెంటనే రాత్రిదొంగలతోఁ దనకు జరిగినకలహము తనబాహువు తెగినేలపడిపోయిన విధమంతయు జ్ఞాపకమువచ్చినది. వెనుకకు నొత్తిగిలఁ బోయెను కాని గాయమునకు కట్టినకట్లు నిరోధించెను. అచ్చట కూర్చొనియుండిన సన్న్యాసితో.

,,అయ్యా! ఇప్పుడు నేనెచ్చట నున్నాను?''

,,సన్న్యాసిగడమునందు''

,,ఇచ్చటకు నాయంతట నేను రాలేదుగదా!''

,,నిన్న దోపుడుగాండ్రు కొందఱు గాయపఱిచి యీప్రాంత కాంతారమున బాఱవేసిపోయిరి. మేము భద్రముగాఁ గొనివచ్చినిన్నుఁ గాపాడుచున్నాము.

,,గురుస్వామి కిక్కడనుండియే నమస్కరించుచున్నాను''

పరితాపుని పూర్వము నదినుండి తీసిన సన్న్యాసి యీతఁడే.

,,నీ కారోగ్యము త్వరలో రాఁగలదు''

,,నా కాచింతలేదు.''

,,నీకారోగ్యము మాస్వార్థముకొఱ కభిలషించుచుంటిమి.''

,,మహర్షులగు మీకుఁ బరితాపుఁడు సేవకుఁడు గాదా!'' అని తరువాత పద్మావతి యేమైనది? అని యడుగఁబోయెను గాని ఆమె సన్న్యాసినిఁ దోడుచేసికొని సురక్షితముగా గృహము ప్రవేశించి యుండునని తలంచెను.

వైద్యుఁడు వచ్చి చేయి చూచి "ఇప్పుడు ప్రతాపుని మాటలాడింప వలదు; జ్వరము వచ్చువేళయైనది." అని చెప్పి వెనుకకు మరలిన రెండుగడియలకుఁ బ్రతాపునకు జ్వరము పరాకువచ్చినది. ఆయపస్మారమున నాతఁడు వచించునవి యొకఁడు తాటాకుపై వ్రాయుచుండెను. అవి మనోరథమైన కథలుగ నుండెను. నూటరెండు డిగ్రీలజ్వరమునందు బుట్టిన యపస్మారమునందలి వాక్యములన్నియు నిజములు కావని వారెఱుంగుదురు.

ఎనిమిదవ ప్రకరణము

జానిసవిక్రియాపనము

సూర్యుఁ డస్తమించుటకుఁ బశ్చిమదిశాభిముఖుఁడై వడివడిగాఁ బోవుచుండెను. వానిగమనవేగముచే నాకసము రెంటుగా చీలుకొనిపోయినట్లు మేఘము లటునిటు లల్లాడుచుఁ బ్రకాశించుచున్నవి. మేఘాంచలములు బంగారపుఁ బూతపూయఁబడినంత సొబగులీనుచుండెను. ఇట్లు రాగయుక్తమైన ఖగోళము భామినీనగరము నంటిపాఱుచున్న మూసీనది వంతిలోఁ బడి ప్రకంపిత మగుచుండెను. ఆ సంతతప్రవాహోదకమునఁ బ్రతిబింబితములైన సౌధరాజములు గంధర్వాలయములను స్ఫురణమునకుఁ దెచ్చుచున్నవి: అందు విహారమిథునంబులు ప్రాసాదవిహారోత్సవవిలసనంబులను చూపుచు నటునిటు చెరలాడుచుండెను.

పురపురంధ్రీరత్నములు మంగళస్నానము లాచరించుటకై వచ్చుచున్నారు. కొందఱు కృతస్నాతలై కాంచనకలశములయందు నదీజలములు నింపి విన్యస్తమస్తకలై వింతరంగుచీరలచెఱఁగుల కుచ్చిళ్ళు కాళ్ళపైఁ జీరాడ విహారిసటనాపాటవంబునఁ బోవుచుండిరి. ద్విజప్రవరులు సంధ్యావందనములకై యక్కడికే వచ్చి చేరుకొనుచున్నారు. అమాస్యము

వంటి యొక పెద్ద యంగడి యున్నది. అందెన్నియో చిత్రవిచిత్రములగు
వస్తుసామగ్రిలు విక్రయింపఁబడుచుండెను. విలువైనపట్టుదుకూలములు
పువ్వులు సుగంధద్రవ్యములు కొనెడువారలే విశేషముగా నందువచ్చు
చుఁ బోవుచుండిరి. అవి స్వయముగా ధరించుటకుఁగాని వారియిండ్లకుఁ
గొనిపోవునటులుగాని లేవు. అక్కడనే యొకచోటఁ గన్యావిక్రయాప
ణము గలదు. దానియం దనేకదేశకన్యారత్నములు బానిసలుగా నమ్మఁ
బడుచుండిరి.

అది పశుప్రదర్శనశాలవలెఁ గట్టఁబడి గదులుగా భాగింపఁబడి
యున్నది. విశేషపు బాడిగకు నొకగీము వచ్చుచుండెను. అందుసామ
ర్థ్యముకొలఁది సంపాదించిన బానిసలను వేర్వేరుగా నుంచుచుండిరి. అం
దు వయస్సు చెల్లినవారు జవ్వనులు లేబ్రాయమున నల్లాడునిను గులుఁ
కలిసియుండిరి. వారినిఁ జూచినప్పుడు ప్రకృతినయన్ననుకుంచితో రూప
లావణ్యములం దేలాటిమార్పును గలిగించునో శారీరకపరిణామము లే
యేతీరున విడంబించునో యేదేశమునం దెట్టినాగరికత వ్యాపించి యేయే
రీతి నలంకరించినదో వానినన్నిటిని వ్య[illegible]కరించు గీటుతాలవలెనిందఱో
సుందరనారీమణు లందుఁ గ్రాలుచుండిరి. స్త్రీజాతుల నభివర్ణించు లా
క్షణిక కవిసార్వభౌముల కది పాఠశాలయని నుడువవచ్చును. రాని గాని
గుండెలు గలవాఁడు గాని పాపభీతిగలవాఁడు గాని యక్కడొక్క గడి
యయైన నడుపుమోపి నిలువనోపఁడు. ఏమనిన నంతకన్న యసహ్యరూప
ము మఱియొకటి లేదు. అది యబలల యార్తనాదముచే భయంకరమై
బానిసవర్తకుల హుంకారముచే సంక్షుభితమై దుస్సహముగా నుండును
పాపము కన్నులారఁ జూచుట కందఱకు సులభముగాదు గదా! పాపి
తనభావిపరిణామమునం దలక్ష్యముగా నుండును; గాని యెప్పుడో యొ
కప్పుడు దాఫల మనుభవింపకపోఁడు.

కొందఱుబానిసలనుగొని తీసికొని పోవుచున్నారు. అపూర్వపు
పట్టువస్త్రములు వీరలకొఱకే వ్యయమగు చున్నవి. ప్రపంచమునందుఁ

ప్రతి కానికార్యమును జరుగుచునే యున్నది. ఏకార్యముతప్పులదే, యీ కవృత్తిగా బరిణమించుచున్నది. అంతరాత్మయియ్యకొనిన వలదనువార లెవ్వరు ?

అం దొకమూల నొక సాలగలదు. అది పురుగులబూజచేతను, ఎలుక పెంటికలచేతను, గబ్బిలముల దుర్గంధముచేతను నిండి దూరము నుండి చూచువారికి సైతము రోఁతఁ బుట్టించుచుండెను. ఆ దొకదివ్య తేజము ప్రకాశించుచున్నది ఆనిగూఢ వెలుతురునకు మిడుతలవలె కొంద ఱో మూఁగుచున్నారు. మనము నక్కడకు వెళ్ళి చూచివత్తము

అది వెన్నెలగాని మెఱపుఁదీఁగగాని కాదు. మణులకాంతియైనను బుర్వులకుప్పవలెను న్నది. గాని యదియొక స్త్రీమూర్తి. ఆ లతాంగి మేనికాంతియే యీభ్రాంతిని గలిగించినది. ఆమెయొక్క చీరపావడపైఁ జతికిలఁబడియున్నది. ధూళిధూసరమిశ్రితమై కడుమాసియుండెను. అది వడకుఁ దన్ను నిర్బంధించి బలవంతముగా వికర్షించుచుండుటఁ దెచ్చిన భీతిని నేలఁ బొరలాడి యుండవచ్చును. ఇంకను మొగముపైఁ బటము కప్పఁబడి యున్నది. ఏమియు గానలేదు. ఆదివ్యతేజోవిగ్రహమున కొంచెం తదూరమునఁ గొందఱుజనులు మూఁగి చూచుచున్నారు. వారియెదుట నొకపొడవైన గడ్డముగలవాఁడు నిలువంబడి యుండెను. వాని మెడయం దు రుద్రాక్షపూసలతావళము లున్నవి. చేతియందు దండమొకటి గలదు. నడుమునకు కెంపు కొట్టుచున్న చేలమొకటి యుండెను. [illegible] ముఖముపై నెక్కువైన చిరుగుకఫని యొకటి తొడిగి [illegible] సక్కడ మూర్తీభవించినట్టొక బ్రహ్మరాక్షసుని యట్లుండెను [illegible] అవిరెన్నులతో భయోత్పాతమును గలిగించుచు [illegible] తో విలఁదీసిన గుండువలె నటునిటు పరికించుచుండెను. వాఁడే యీకపట నమ్మవచ్చిన బానిసవర్తకుఁడు.

వాఁడు చూడవచ్చిన వారి కభిముఖుఁడై యిట్లనియెను.

,,ఓమహాజనులారా! మీరెల్ల గావలసినయెడల [illegible]

యుంచెదను.'' అని గేదెదూడవంటి కంఠస్వరముతో బుఱ్ఱున నఱచెను. అవికారాకృతిచే నంచలన మగుచున్నవాని స్వరమా యువతికి వినిపించి మఱింత వెక్కివెక్కి యేడ్చుచున్నట్లు ఆమె చైతన్యమువలన దెలిసినది. ఆమె నెవ్వరును గొనుటకు బేరమాడలేదు. ఆసంగతియుఁదలపెట్టలేదు. వచ్చినవారెల్లరుక్రమముగా నాస్థలము విడిచి చనుచుండిరి. అట్లువెళ్ళి పోవువారినిఁ జూచి,

,,మీకీ యందకత్తె యవసరములేదా ? చాలఁజవక బేరమునకు నిచ్చివేయుదును. మీకెంతకుఁ గావలయునో అడుగుఁడు. అంతకే యిచ్చివేయుదును.'' అని కేకవేసెను. కాని యెవ్వరును వినిపించుకొనలేదు వాఁడిట్టు లీవేళనే కాదు. రెండుదినముల నుండి ప్రయత్నించుచుండెను. గాని వానిమనోరథము ఫలింపలేదు. ఆమె విక్రయింపఁబడు వాటమును గానరాలేదు. ఇంటియద్దెకును భోజనమునకును దగ్గఱనున్న సొమ్ముకూడఁ జాలవఱకుఁ జెల్లిపోయినది. అట్టి యవస్థయందు వాఁడు ఇటుపైదినము లెట్లుకడచును ? ఏదిన మద్దినియ్యకున్న నాదినమే యజమాని యంగడి నుండితఱిమివేయును. ఈకాలపురాజశాసనముల ననుసరించి వీధులందుఁ ద్రిప్పుచు బానిసలను విక్రయింపవలనుపడదు గదా ! ఎంతతక్కువ వెలకైన నిపుడఁతి నిచ్చివేయవలయునన్నఁ గొనుట కెవ్వరును ముందంజ వేయువారు లేకపోయిరి. ,,ఈమె యమ్ముడు కాకున్న నాదినములు బొత్తిగాఁ గడవవు'' అని బెంగపెట్టుకొనియెను. అతని కీయొకబెంగయే కాదు. ఆవరవర్ణినిఁగోర కెవరైన వెదుకుచు వచ్చిరేని తన్నుఁ జూఱఁగొందురని కూడ నొకబెంగ వానికడుపులోఁ బరమాన్నమాదిన్న కుక్కకువలె వేధించుచుండెను. ద్రోహియగు వాని కగుచింత నరకమునకంటె బాధాకరమైనది. వాఁడు నిప్పులు త్రొక్కిన కోఁతివలె నటునిటు పరువెట్టి యక్కడ నున్నవారిని దీసికొనివచ్చి చూపించుచు నామెను వదల్చుకొన నెంచెను గాని యదియును సాగలేదు. ఇదియేమి విపరీతమని వాఁడు తలపోసెను; కాని ఆకారణమెవ్వ రతనిచెవిలోఁ జెప్పుదురు ? వానిబుద్ధి

యే యేమైనఁ గీకరింపవలయును. పాపి కనుమానములు మెండు. వాఁడు తననీడకుఁ దానే భయపడుచుండును. ఇప్పుడు వాని మనస్సున నేమని యూహించుకొనుచుండెను?

“నాయాయుర్దాయమునఁ బెద్దభాగము బానిసవర్తకమునందే కడపితిని. ఎందఱినో బాలబాలికలను దెచ్చి దేశములం దన్ని ప్రాంతములయందును విక్రయించి వేలకొలఁదిధనము సంపాదించితిని. నేఁడేమో యీయెలనాఁగ విక్రయింపబడకున్నది. ఈమెపై నేమైన శక్తి వాలియుండలేదుగదా? ఆపెనుభూతము కొనువారి నేమైన రానీయకుండఁ బ్రతిబంధక మొనరించుచున్నదేమో. ఈరాత్రి యేభూతవైద్యునైనఁ దీసికొనివచ్చి పద్యము వేయించి చూపించవలయును; లేదా సోదికత్తెనవెళ్ళి తెలిసికొనవలయును; ఇందుకొఱ కెంతవ్యయము చేయవలయునో.” అని జేబులోఁ జేయివేసెను. ఏమియు దొరకలేదు. మఱల మఱల వెదకెను. ఏమియు దొరకలేదు. వానిబొమలు ముడివడి యాశ్చర్యమును బ్రకటించెను. ఇంకను జేబల్లలాడించుట మానలేదు. “ఏమీ! ఇందులో నాలుగు వేలు హరీలుంచితినిగదా? అవి యింతలో నెక్కడమాయమైనవి? ఎవ రపహరించి యుందురు? నేనంత ప్రమత్తుఁడనై యెన్నఁడును మెలఁగలేదే? ఇదిచాల మాయగానున్నది. నాకింకఁగడచుట యెట్లు? సాయంకాలము గాక పూర్వమే గృహాధికారి యిల్లరికై వచ్చి పీడించును. రాత్రిభోజనమునకైన నెట్లనియేగాని గాన్పించుటలేదు. ఇది కేవలపరదేశము. నాకేరీతి నిచ్చట నప్పుపుట్టును? నేనెప్పుడో వచ్చునను కొన్న కష్టములిప్పుడే వచ్చినవి.” అనియక్కడనే చితికిలఁబడి మోఁగాళ్ళపైఁ దల నిడికొని పెద్దవగందగిలి చింతించుచుండెను. అందు వానియూహ లనేకతెఱంగులఁబరువెత్తుచున్నవి. తనధనమపహరించినవాని నెట్లుపట్టుకొనవలయునని రంధ్రాన్వేషణము చేయుచుండెను. అప్పుడు వానికిఁ గలిగిన పరాభవము దవానలమువలె హృదయగహ్వరమును మాడ్చివేయుచుండెను. వాని మానసము కత్తితోఁ గోఁచినట్లుబీటలు వారుచుండెను. ఇప్పు

తూ వానిమనస్సు పుండుసలిపినట్లు నలుపుచున్నది.

దొంగకుఁ గూడ దొంగయం దసూయపొడముచున్నది. కాని తానొరుల సొత్తపహరించినప్పు డేల నట్లూహింపఁడో ? పరాంగనలను గికిరించువాఁడు తనవనితపై గన్నువేసినవానితోఁ గలహించును. ఇట్లే దుష్టునితో నైకమత్యముండదు. కావుననే దుర్వర్తనము సహజదూష్యమగుచున్నది. ఆబానిస వర్తకున కెదురుగా నొకఁడు వచ్చి నిలువంబడియెను. వానిఁ జూచి నివ్వెఱపడి తన్నెవ్వరైనఁ బట్టుకొనుటకు వచ్చుచున్నారేమో యని యతనిని బరికించి వానితో

“ఆర్యా ! నీవెవ్వఁడవు?” అని యడిగెను. వాఁడు మాటలాడకయే వెళ్ళిపోవుచుండెను. బానిసవర్తకుఁడు వానిఁబిలిచి నీవీకన్యను గొనెదవా యని యడిగెను వాఁడు మరల వచ్చెదను” అనివెళ్లిపోయెను. అప్పుడు బానిసవర్తకుఁడు తనలో ఈమెపైనున్న గ్రహము వదలినచో నొక్కక్షణమున విక్రయింపఁ బడిపోవును. “ఇట్టి సౌందర్యవతి నెవ్వరు గొనకుందురు ? ఈదయ్యమును వదలఁగొట్టుటకు భూతవైద్యుఁడేల రావలయును ? అంతమాత్రము నేను చేయలేనా?” అనిదిగ్గునలేచి యావగుచున్న కాంతను లోనికిఁ బిలిచికొనిపోయి చీఁపురుఁగట్ట చేతితోఁ బట్టుకొని యెదురుగా వచ్చి నిలువంబడియెను. వాని నామెతల యెత్తి చూచి నిర్విణ్ణయై యిట్లనియెను.

“ఓరీ దుర్మార్గుఁడా ! ఈచీఁపురేల తీసుకువచ్చితివి ?”

“పిశాచమును వదలఁ గొట్టుటకు.”

“ఎక్కడి పిశాచము.”

“నీపై వాలియున్నది.”

“ఏమి నీకనుల కావరము. నీకన్నఁ బెద్దపిశాచ మింకెక్కడన్నను? నీవు పిశాచముయొక్క యవతారము గావా ? పిశాచమును నే నెదురుగానే చూచుచున్నాను.”

“ఇంతవఱకు నిన్నెవ్వరును గొనుటకు రాకున్నారు. వచ్చినను

దిరిగి వెళ్ళిపోవుచుండిరి. ఇది కేవలము పిశాచ ప్రేరేపణముగాని వేఱు గాదు. నాజేబులోనున్న మొహిరీలను హరింపఁజేసినదియు నీపైనున్న పిశాచమే యని నాయుద్దేశము ”

„ ఏమి మొహిరీలు ?”

„ నీకుఁ దెలియకుండ నుండునా ?”

„ఔరా ! పాపాత్ముఁడా! న న్నన్నికష్టములకు లోఁబఱచుచుంటివి ? కాషాయవస్త్రధారివై యాత్రికునివలెఁ వచ్చిన నీవు బ్రహ్మణ్యుఁడవని యోచించి యెంతమోసపోయితిని. నాచేతిలో ఖడ్గమున్నచో నిన్నిప్పుడే రెండుతునకలుగాఁ జేసి నీ దుష్టచారిత్రమును ముగించి యుంతుముందు నీవలన నపహరింపఁబడువారి యెడల నుపకారమును జేసిన పుణ్యమునకుఁ బోయియుందును. నీ వింతిమహాపాపివని తెలిసియున్నచోఁ జోరులచే నీవు చెట్టునకు తెక్కలు విఱిచి కట్టఁబడినప్పుడు నిన్ను విప్పకున్న నన్నీవిపత్తులయందు ముంపకపోయి యుందువు.

„ఆసంగతి యిప్పుడు గతిజలసేతుబంధనము వంటిది. దెబ్బలాటముగిసిన వెనుకగుద్దు జ్ఞాపకము వచ్చినట్లు, ఇప్పుడు నీ వెన్ని తలపోసినను అంతమాత్రమున నేమియును బ్రయోజనములేదు. నిన్ను నేనీయంగడి నెంతకో కొంతకు విక్రయించి లేచిపోయెదను. నీవంటివారు నాచేతియం దెందఱు చిల్లిపోయిరి ?”

„ నీవడకుండఁగనే నీ కెంతధనము కావలసిన నంతధన మిచ్చెదనని నేను బలుసారులు చెప్పియుంటినిగదా ? ఆధనముతో నీవొక్కసారి కుబేరుఁడవై పోయియుందువు. అది విడిచి నన్నీరీతిని విక్రయించిన నీకేమివచ్చును ? ఇట్టి పాపార్జితమైన ధన మెంతకాలము తిని జీవించెదవు ? ఎప్పటికైన నీకుఁ జావులేదా ? నీకు నరకాగ్నిహోత్రమన్న భీతిలేదా ? ఇప్పుడైన నన్నుఁ జిక్కులుపెట్టక వర్ధమానపురమునకుఁ దెచ్చుము. నీకు వలసినంత ధనమిచ్చెదను.”

„ ఈబెదరింపులకు నేను మోసపోవువాఁడనుగాను. నీవు నన్ను

నీకోటకుఁ దోడ్కొనిపోయి యేచెఱయందైనఁ బెట్టిన నప్పుడు నేనేమి చేయఁగలను ?"

"నిన్నట్టి యిక్కట్టులకుఁ బాల్సేయను నాతిత్రికరణశుద్ధియందు నీవు సంపూర్ణనమ్మిక ముంచుము."

"ఇట్టి వేడుకమాటలయందు నేను లక్ష్యముంచినచో నింత కాల మీ పానిన వ్యాపారము సేయఁగలనా ? నాచేతఁ జిక్కిన పెక్కుమంది నీకన్న నెక్కుడుగాలాలనము చేయుచుండిరి. వారియెడల నేనేమాత్రము దయఁజూపినను నన్నప్పుడే మట్టముచేసి యుందురు. నేనొకరియెడల నట్టియవిశ్వాసినో నాయెడల రెండవవారు నట్టియవిశ్వాసులే యగుదురని నేను లెస్సగ నెఱుంగుదును."

"ఔరా ! ఎంతదయానిహీనుఁడవు ! నీవంటి దుర్మార్గునిఁ గాంచి భారతమాతనిజముగా సిగ్గుపడుచున్నది. నీహృదయము నల్లరాతికన్నఁ గఠినమైనది. నీవు కేవల రాక్షసుఁడవు. నీయసువులు దీయుటకిప్పుడే రాముఁడైన నవతరింపవలదా !" అని జొటజొట కన్నీరు రాల్చుచుఁ జెఱగుతోఁ దుడుచుకొనుచుండెను.

"నేనీదొంగ యేడ్పులకు బెదరువాఁడనుగాను. నాకుఁ గావలసినది ధనము. ధనమిచ్చి రెండవమాట మాటలాడుము."

"ఇక్కడ నే నెట్లు నీకుఁ గావలసినధన మీయఁగలను ?"

"నీయంతట నీ వమ్ముడువడి నాకు ధనముఁగూర్చుము. నేను వెళ్లిపోవుదును. లేదా నేనే విక్రయించెదను. ఈవలకు రమ్ము."

"అయ్యో ! అబలలను విక్రయించుటకు నీచేతు లెట్లాడుచున్నవిరా ? నీకు వారి బేలతనమునందైన విశ్వాసముదయింపదా ?"

"నాకేమి విశ్వాసము ? కడుపారఁ గాంచిపెంచిన ముద్దుబిడ్డలను ముక్కుపచ్చలారకుండ మూఁడుకాళ్ళ ముదుసలిపీనుఁగుల కర్థవాంఛాపరత్వమునఁ గట్టిపెట్టి కటికి గర్భాదానములు సేయుచు ననంతరము విధవలఁజేసి యింట వంటసేయుటకుఁ బెట్టుకొను తలిదండ్రులకు

లేనివిశ్వాసము నాకేలయుండవలయును ? ఏలయుండును ? నేనలవృద్ధ కణ్వుఁడనుగాను."

"పాప మెవ్వరికిమాత్రము శ్రేయస్కరము ? నీవింతటితోఁ బాపములజోలికిఁ బోవకుము."

"ధనముకొఱకై చేసినపాపము పాపముగాదు. ఎన్నిపాపములు చేసియైనను ధన మార్జించినవాని కపకీర్తిగాని నిందగాని లేదు. అనేక పుణ్యాత్ములాతనిసేవకులై స్తోత్రపాఠములు సేయుచుఁ జుట్టు దిరుగు చుందురు. వాఁడుకులముగూడ మఱవవచ్చును. తప్పుగడించినప్పు డది సహజమేకదా ! కొందఱది యెట్లని ప్రశ్నింపవచ్చును. చెడిబ్రతికిన వానికిఁ జోడిరొట్టె గోధుమరొట్టెగను ముతకపంచి దువ్వలువగను గాల్నడక వాహనముగను మాఱినప్పుడు కులముకూడ దానితోడనే మాఱిపోవును. ఎట్లనినఁ బరివ్రాజకుఁడైనప్పుడు జన్మాంతరమునే పొందు చుండలేదా ? ఇదియు నట్లే."

"ఇన్నిధర్మములు నేర్చిన నీవు పాపములన్నిటికిఁ దల్లివేరనఁ దగిన యీబానిసవర్తకమను మహాపాపము వీడవలదా ?"

"పాపములేని దేమున్నది ? జగ మంతయుఁ బాపమయమయియే యున్నది. ఈలోక మొకరినిఁజంపి యొకరుతినుట కేర్పడినదిగాని మఱియొకటికాదు. అట్లు గాకున్నఁ జిన్నచేఁపలను పెద్దచేఁపలు తినఁగలవా ? పులులను గద్దలను మాంసాహారులుగాఁజేసిన పరమేశ్వరుని యుద్దేశమేమి ? వానిని బాప మాచరింపుమనియే కదా ? అది పాపము కాదంటివేని నేను చేయునదికూడఁ బాపముచే మాన్పఁబడిన దుష్కార్యముగాదు.

"నీవు పాపపరివర్తనుఁడవు గావున నీమానసమును నేదో విధముగ సమాధానపఱచుకొనుచున్నాఁడవుగాని నీపాపము పండినప్పుడు రోగముచే నీదేహము పీడింపఁబడినప్పుడు వల్లించినపాఠము స్ఫురణమునకు వచ్చినట్లు నీదుష్కృతఫలము లెన్నగా ననుభవించి తీఱెదవు. దు

ర్మార్గుడా ! పెదనీతులు చెప్పి యుత్తముఁ డనుపించుకొనఁ జూచితివా ?''

''ఇవి యన్నియు నీమీఁదనున్న పిశాచములే మాటలాడించు చున్నవి. అవి వదలిపోయినచో నీవు సులువుగా నమ్మకైపోవుదువు.' అని చీఁపురుఁగట్ట పైకెత్తెను.

" ఆఁ ! ఆఁ ! " యని కన్నులెఱ్ఱజేసి గంభీరమైన స్వరముతోఁ బలికెను. అది మేఘగర్జనమువలె నలుగడల వ్యాపించి వానికర్ణపుటభేద నము గావించినది. దానితో వాఁడు గడగడలాడిపోయెను. చీఁపురుఁగట్ట చేతిలోనుండి జాఱిపోయినది. ఆకాశము విరిగి తననెత్తిమీఁదఁ బడు చున్నదా! యనిగోడమీఁదఁ జిత్రించిన బొమ్మవలెనిలువఁబడిపోయెను.

ఈమె మన కథానాయిక యగుపద్మావతి యనియు వాఁడు వెంటనున్న యోగియనియు మా పాఠకమహాశయులు తెలిసికొనియే యుందురు.

తొమ్మిదవ ప్రకరణము

పద్మావతి యుదంతము.

పద్మావతిని వర్ధమానపురమునకుఁ దోడ్కొని వచ్చెదనని యోగి వేషముతో వెంటాడించియున్న యీబానిసవర్తకుఁడు కల్లబొల్లులాడి భా మినీపురమునకుఁ దీసికొనివచ్చెను. అంతపర్యంతము పాపము! పద్మావతి వర్ధమానపురమునకే పోవుచుంటి నని తలంచెను. ఈ బానిసవర్తకుని నుం దుత్తమసన్యాసి యనునమ్మకము పోలేదు ఆమె యుత్తమకులసంజాత గావున నొరులను దోషదృక్కులతోఁ జూడఁ జాలదు.

వాఁడు సంధ్యానుష్ఠానములు క్రమముగా మూలవేసెను. ఒకట నాఁడు రహస్యముగా మాంసభక్షణము సేయుచు పద్మావతికంటఁ బడి యెను. అప్పు డాతనిసర్వోత్కృష్టత్వమున కొంకించి సంశయించెను. భుక్త

శ్రేష్ఠమైన యుచ్ఛిష్టాన్న మొకచోట దాచిపెట్టి మఱునాఁ డది భ క్షించుచుండెను. అది పలలఖండమిశ్రితమైనకూడను. అవసరమునుబట్టి యెడమచేయికూడ సాయముచేసికొని తినుచుండెను.

అప్పుడు వీఁ డెవఁడో రాక్షసుఁడు కానోపు ననియు, పిపీహాస్య పంజరమునఁ జిక్కిందిక్కుమాలినపక్షినై మహాకష్టములకు గుఱికావలసి నదాన నైతిననియుఁ బద్మావతి తలపోసికొనుటతోడనే యామె యొడ లు జల్లున నీరువిడిచిపోయినది. అయినను జేయులది యేమున్నది? దైవ ముపై భారమువేసి ధైర్యలేశము మనస్సునం దవిలి వానితో ,,ఈదిన మేమి భుజించుచున్నాఁడవు ?'' అని యడిగెను.

,,అన్నము.''

,,అగును. గడ్డి తినుచున్నానవని నేనడుగలేదు.''

,,మఱి నీవడిగిన దేమి ?''

నిన్నింతవఱకు నుత్తమోత్తముఁడైన మహాయోగివన భ్రమపడి వంతులకు విచారించుచున్నాము.''

,,ఇంకేటుపై విచారింపకుము.''

సరే. నన్ను విడిచివేయుము వెళ్ళిపోయెదను.'' అని రెండడుగు లు వేసినది.

,,అచ్చటాఁగుము. ఎక్కడకుఁ బోవుచున్నావు ?''

,,ఆనంగతులతో నీకేమిపనియున్నది? ''నికనున్నల నెట్టఁజేసెను.''

,,నిన్ను నేనీపురమున విక్రయించెదను. నీవు అమ్ముడైపోయి నాకు ధనమును గూర్పవలయును.''

పద్మావతి వినిపించుకొనక మార్గ్యాగము పెట్టుకొని వెళ్ళిపోవు చుండెను.

,,బానిసవర్తకుఁడు వెనుకకు మెడత్రిప్పి ,,పోవలదు. ఖడేరహా'' అని మిడిగ్రుడ్లు త్రిప్పుచు భీకరముగాఁ బలికెను.''

,,పద్మావతి నిలిచిపోయినది. పాపమామె యిప్పుడేమి చేయుఁ

గలదు ? ఒంటరికత్తె, నిరాయుధురాలు. తనయదృష్టమును నిందించుకొ
నుచు విచారముతో మొగము చిన్న జేసికొని యుండెను. తరువాత వాఁ
డు భోజనముచే సంతృప్తుఁడై కన్యావిక్రయాపణమునకు రమ్మని బల
వంతపెట్టెను. పద్మావతి యెన్నియో తెఱంగుల బతిమాలుకొనియెను.
గాని వినలేదు; కటికివానికి మేఁకయందు దయాయుండునా ? నిర్దయుని
మానస్థితి వానికేగాని యొరుల కగోచరము. మేము వర్ణించుటకు మా
కల మట్టిదిగాదు. ఇదిసంతతార్ద్రీభూతవిలసనమైనది అది దయార్ద్రీభూ
తరహితమైనది. ఇది మృదుపదఘటనాచరణమైనది. అది కేవలము కఱ
కయినది. వధ్యభూమినిఁ బోలిననిజలస్థలమందుఁ దీవ్రాతపంబుచేఁ దప్త
మై బగుళ్ళుదీర్చిన నల్లరాతికంటెఁ గఠినమై యభేద్యమై విషప్రాయమై
దవాగ్ని నతిశయించుచుఁ బరిఢవిల్లునని శబ్దజాలమునకు నిఘుదునంతవ
ఱకుఁజెప్పితిమి. ఇందుపై మీాకే వంచనము లేకుండ రెట్టించుకొనుచు వెళ్ళి
వెళ్ళి యాకడపట వానినుపలక్షించినచో నొకబానిసవర్తకుఁడు గాన్పిం
చును. లేక యొక కన్యాశుల్కమునకై చేయిచాఁచువాఁడు పొడసూ
పును. లేక యొకవడ్డీ వర్తకుఁడు.

కఠినుఁడైన యా బానిసవర్తకుఁడు పద్మావతిని దుఃఖపెట్టి అంగ
డిని దెచ్చిపెట్టెను. ఇప్పుడుపద్మావతి అంగడియుందే యున్నది. అమెను
విక్రయించు తెఱంగు వెనుకప్రకరణమునఁ జదివియే యున్నారు. తుద
కాభామినీపురమున నొకమాధ్వ బేరగాని కామె విక్రయింపఁబడియెను.
మృగయుఁడు పులినోటినుండి లేడిని దప్పించి కోసికొని తినుటకు నిం
టికిఁ గొనివచ్చునట్లు లామెను దోడ్కొని నడచెను.

పదియవ ప్రకరణము

పుస్తకభాండాగారము

పశ్రితాపున కానాఁటికానాఁ డారోగ్యము వచ్చినది. వానికిప్పు డేమియు జ్వరముగాని అపస్మారముగాని లేదు. నడయాడుటకు సంపూర్ణ దార్ఢ్యము గలిగినది. అది గుహాంతరము గావున సంచారయోగ్యమైన విశాలప్రదేశము లెక్కడను లేవు ఉన్నపాటి నాలుచితస్థలమంతయు మనోహర సౌధశిలాతలంబులచే నిండియున్నది. ఆతఁ డొకసౌధమునుండి మఱియొక సౌధమునకుఁబోయి యందందుఁ గలశిల్పికళానైపుణ్యములఁ దెలుపు చెక్కడపుఁ బనులను బొడవుగాలాదివయూర్చ్యలపైఁ దీర్చినయంతస్తులను వింతగా విలోకించుచుండెను. వెలుతురును, గాలియును జాలినంత వచ్చుటకు సౌరంగములు నానాముఖములఁ ద్రవ్వఁబడియున్నవి. ఆ మేడలగదులు నిలువుటద్దములచేతను, చిత్రపటములచేతను, నిండి సొబగులీనుచు రాజభవనములను దిరస్కరించుచుండెను.

అందొక విశాలమైన భవనమునందుఁ బెద్దపెద్దబీరువాలు వరుసగాఁ బేర్చియున్నవి. ఆనడిమి ప్రదేశమున మెత్తనితివాసియును దానిపైఁ దెల్లని ఫరషుచేఁ గప్పఁబడిన గద్దెయును నలంకరింపఁబడి యున్నవి. ప్రతాపుఁడవి విలోకించి వెంటనున్న సన్యాసితో నిట్లనియడిగెను.

„ఈ బీరువాలయం దేమున్నది ?"

„పుస్తకములు."

„ఈ నిలయము పుస్తకభాండాగారమునకై యేర్పడినదా?"

„అగును."

„ఇవి సర్వదా యూయఁబడియే యుండునా ?"

„ఇవి సెలవుదినములు గావున."!

„ఎవరికి ?"

„మాసన్యాసి సంఘమునకు."

„ఏల యొసంగఁబడినది?"

„నీకారోగ్యము గలిగినదను సంతసమునకు."

„ఈ గ్రంథముల సంప్రదాయమేమి? ఇవి యెట్లు సంపాదింపఁ బడినవి?"

ఇందు నానావిధశాస్త్రగ్రంథములున్నవి. వీనియందు విశేషభాగము నీవు కల్యాణనగరమునందు గురుపురందర భట్టారకునిచే నగ్ని నుండి సంరక్షింపఁ జేసినవియుఁ గొన్ని నానా దేశములనుండి తెచ్చినవియు నై యున్నవి.

„ఇచ్చట కెట్లు వచ్చినవి?"

„గురుభట్టారకులే తీసికొని వచ్చిరి."

„అతఁ డెందున్నవాఁడు?"

„తొలుత నిన్ని సన్యాసిగడమునకు. దీసికునివచ్చిన సన్యాసియే మాగురువు."

„నిక్కమేనా? అని పరితాపుఁ డాశ్చర్యపడి నేను గ్రహింపనే లేకపోయితిని. అతని చరితము నీకేమైనఁ దెలియునా?"

„తొలుత ఉదయార్కుని మూర్తియని మాత్రము తెలియును. వసుశక్తుఁ దండ్రి యీతఁడే."

„నిజముగా నాతఁడు మహానుభావుఁడు', అని ప్రశ్నించుచు గదెపైఁ గూర్చుండెను. తరువాత „ఈపుస్తకము లెవరయినఁ జదువుచుందురా?" అని యడిగెను.

„ఇందు మహామహోపాధ్యాయులైన విద్వాంసులు పెక్కురు గలరు. వారు తర్కవ్యాకరణాది వివిధశాస్త్రకళాకోవిదులు, నిరంతరము తత్వరసాయనశారీరకార్థిక దేశ చరిత్రవిషయిక తత్వములను వాద ప్రతివాదములు చేసి పూర్వపక్షసిద్ధాంతములందుఁ దేలిన సారాంశము మాత్రప్రాయముగా సంకుచితపఱిచి వ్రాయుచు భాండాగారమున నించుచున్నారు."

,,పరమపూజ్యులైన సీరి యత్న ముభయలోకచరితార్థమైనది. ఈపుస్తకము లివ్వు డెవరైనఁ జూపింపఁగలరా?''

,,నే నన్నియును జూపఁగలను.''

,,నీయొద్ద బీగములున్నవా?''

,,ఉన్నవి. నే నీభాండాగారమునకుఁ గార్యదర్శిని.'' అని యొక కాటియాకు పుస్తకము నందిచ్చి యీ దేపుస్తకము కోరెదవో చెప్పుము. తెచ్చి సమర్పించెదను.'' అని యెదురుగా నిలుచంబడియెను.

ప్రతాపుఁ డది విప్పి చూచెను. అందు అకారము మొదలు ఔకారమువరకు మాత్రమును వచ్చుపుస్తకనామములు వానికెదురుగా వానిని రచియించిన కవియొక్కనామములు అవి యెన్నిపుటలగ్రంథము లో అం దేయేవిషయములు క్రోడీకరించి యున్నవో అవివర మంతయు విస్పష్టముగా వ్రాయఁబడియున్నది. ఆపుస్తకమునందు దాదాపు పదు నైదువందలపుటలుండి యుండవచ్చును. ప్రతాపుఁడది చూచి వింతపడి,

,, ఇట్టి పుస్తకముల పట్టికలు వ్రాయఁబడిన సంపుటము లెన్ని గలవు?''

,,ఇప్పటికిఁ బదునొకటి యున్నవి. కొన్నిశాస్త్రము లింకను సం పూర్ణముగా లేదు. వానిని తత్వములు శోధింపఁబడుచున్నవి.''

,, నే నన్నియు నొక్కసారి చూచెదను. ఈబీరువాతాళము లన్నియుఁ దీసివేయుము.'' అనెను. సన్యాసి యట్లుచేసెను. ప్రతాపుఁ డందున్నపుస్తకము లొక్కొక్కటిగాఁ దీసిచూచెను.

అవి భాషాగ్రంథములు, నిఘంటువులు, విజ్ఞానసర్వస్వములు, ఆర్థిక రాజకీయధర్మశాస్త్రములు, చరిత్రగ్రంథములు, ఖగోళభూగోళ వివిధఖనిజశాస్త్రములు, నావికాయాన, ఆకాశయాననిర్మాణక్రమములు, శిల్పపదార్థ జీవవిజ్ఞానశాస్త్రములు, పురాణేతిహాసములు, తర్కవ్యాక రణములు, మనుయాజ్ఞవల్క్యపారాశరస్మృతులు, న్యాయవైశేషిక వేదాంతసాంఖ్యశారీరక జ్యోతిషమంత్రశాస్త్రములు, మున్నగుశాస్త్ర

ప్రపంచ మంతయు బయలుదేఱినది. ప్రతియుద్గ్రంథమునందును ఒక్కొ-
క్క మహావిమర్శనము వ్యాఖ్యానసహితముగా వ్రాయఁబడి యున్నది.
అవి యన్నియుఁ బ్రతాపున కొకమహాసముద్రమువలెఁ దోఁచినవి.
అప్పు డాతని కెంత యానంద మయియుండినదో గాని తనజీవితపరమా-
వధి యంతయు నందుండి యాగ్రంథము లన్నియు శోధింపవలయునను
కౌతూహల ముదయించినది. భాండారమునుండి విజ్ఞానసర్వస్వమును దీసి
చదువుట కుపక్రమించెను. వాని కకస్మాత్తుగాఁ గలిగిన యానికను
సన్యాసి గ్రహించి,

"మహారాజా! మఱియొక భవనమునందున్న వినోదములు
చూచెదవుగాని రమ్ము" అని పిలిచెను.

"నేనీపుస్తకములను జాగ్రత్తయుఁ జూడఁగలను. ఇంతకన్న
మనోహరములు విచిత్రవస్తువులు భవనములం దెక్కడను గలిగియుండవు.
అవశిష్టమైన నాయావజ్జీవమును ఈగ్రంథపఠనా సముత్సాహమునందే గ
డపివేయుదును. ఇంతకన్న నాకు రాజ్యముగాని ప్రపంచక సౌఖ్యముగాని
యధికమని తలంపను.

"నీవీదీక్షను బూనియున్నచో నింకను బ్రపంచమున నీవుచేయఁ
గలమార్పు లేమికావలయును? నిన్ను నమ్ముకొని యున్నవారందఱు
భగ్నమనోరథులు గావలసినదేనా? మహారాజులకు విద్యాచింతతోఁ
బనియేమి? లోకమున నీకెంత విధియున్నదో అది నెరవేర్చినపిమ్మట
నీవు విరాగివైనను విద్యానిధివైనను బాధకము లేదు."

"నీవన్నది వాస్తవమే గాని నాకన్నిటికన్న నీగ్రంథశోధనమే
మంచిదిగాఁ దోఁచినది. రాజ్యకాంక్షకై వేలకొలఁది మనుష్యులను సం
హరించి వసుంధరనురక్తపాతముచేఁ దడిపి తల్లభ్యమైన నెత్తురుకూడు
తినుటకన్న నోరు లెవ్వరికిని గానరాకుండఁ బాతాళలోకమునుం బోలిన
యాగుహాగర్భంబునఁ గాలము గడపివేయుటయే శ్రేయమని నాయభి

,, ప్రపంచమున మనుష్యుఁడై జన్మించుట కుండిన ప్రధానాశ యము కేవల స్వార్థపరత్వమునకుఁ గాదు. ఇది పరమేశ్వరునిరాజ్యము అందు నీకు బలమును, బాహువులయందు వీర్యమును, ధైర్యసాహసాది సద్గుణాలంకారములను గూర్చి విశేషరాజ్యమును నైశ్వర్యమును నొసంగి ధర్మసంస్థాపనార్థము తనకుఁ బ్రతినిధిగా నిన్నుఁ బంపించియున్నాఁడు. అట్టియెడ నీవు సంపూర్ణవిధిని నీవు నెరవేర్పవేని అదియే నీకొఱకుఁ బాపముగాఁ బరిగణింపఁబడును. సృష్టియందు నీవొక యనవరతమైన యుపకరణమై యున్నావు. ఎందఱో నీవలన బాధనుండి తరింపనున్నారు. నీవు విద్య నభ్యసించెడు కాలము దాఁటిపోయినది. విజయయాత్రకై బయలుదేఱితివి. అది యసంపూర్ణముగా నిలిపి వేసి మధ్య నీకీర్తి విఘ్నాపాదివగుట యసంగతమని నేను దెలిపి చెప్పినందులకు క్షమింపుము.

,, నీప్రబోధనమునం దొకింత న్యాయలేశమున్నను నామానసము మీకౌతుకమునుండి మరలదని నేను దృఢముగా నెఱుఁగుదును. ఏమనిన జీవ మస్థిరమైనది. అందు రాజ్యవైభవములు స్వప్నసీమాలోకప్రాయములు. అట్టివానికై యెందఱు మహాపురుషులు బరువులెత్తు మృగమువలె భ్రాంతింజేసి యపేక్షించుట నాముఖ్యముగాదు. ఈధనమును ధరాతలమును వెంటవచ్చునా? రావు. నామానస మిప్పుడు గంగాసలిలమువలె నిర్మలమై యున్నది. ఇప్పు డేవాంఛాదూషితమైన కల్మషమును నాశ్రితము గాలేదు. ఈయానందమును నన్ను కొన్నినాళ్లనుభవింపనిమ్ము. నేను కొండొకకాలమున నాజన్మమధ్యంబున నిట్టి శాంతియు సంగపరిత్యాగమును గలుగునని యూహించియుండలేదు. నాకీనవచరిత్రమునం దిది యొక గొప్పయవస్థ. దీనిని నీవు విఘ్నము సేయుటకుఁ బ్రయత్నింపకుము.

,, ఇంక మా కెప్పటికి రాజ్యముతోఁగూడ నేమీఁ బనిలేదు గాఁబోలును!"

,, అది నేను చెప్పఁజాలను, అరణ్యమునం బోలిన యీరాగింధరాజములం దేమియున్నదో తెలిసికొనక నామానసార్ద్రములవలెఁ బుష్పి

నచోటనే గిట్టిన నదిమాత్రము తూనుమజన్మముయొక్క అవధియని నెవ్వరైనఁ జెప్పఁగలరా ? నేనొకవేళ ముందెప్పుడైన విధివశమున రాజ్యము చేయవలసి వచ్చినను సంపూర్ణవివేకము లేక పరిపాలనము చేసితినేని దానఁ గలుగుదోషమునకు నేనుఁ బాధ్యుఁడనై యుండవలసివచ్చును. దోషరహితమైన వివేకము విద్యాసంపాదనమునఁ గాని గలుగదు. అట్టియుత్తమవిద్య కీగ్రంథములు రత్నాకరమువలె నున్నవి. ఇవి జనసామాన్యమున కలభ్యములు, ప్రాప్తించినసమయముననే నివి చదువక చేతులార విడుచుకొంటినేని ఇంక నేనెన్నఁటికిని నిట్టి మహాభాగ్యమును బడయఁజాలను. ఇది నాకన్నులకు వసంతకాలమునఁ బుష్పించిన వనరమావైభవముకన్నను శరత్కాలములయందుఁ దెల్లని నీరదశకలంబుల యందుఁ బ్రకాశించు వెన్నెలరాయనికన్నను సరసిలోపల ముద్దారవికసించినపద్మ......అని యూరుకొనియెను. అప్పుడు తనలో నిట్లనుకొని యుండవచ్చును, „ అన్నియు నాపద్మావతి తరువాతనే. ఆమె జనకుని యింట వసించుచున్నంతవఱకు నేనీగుహాగర్భంబున వసించెదను, ఆమె లేనిది నేనొకవేళ రాజ్యముచేయుచున్నను, నరణ్యమునవలెనే యుండును. పద్మావతీ నామోచ్చారణమున నాయొడ లెంతగాఁ బులకరించినది.”

„రాజా! నగము నగము చెప్పి యూరుకొంటివేల ?”

„మఱియేమియును లేదు. సరోవరములోని తామరపువ్వులకన్న నీభాండాగారమే నాకు మనోహరముగాఁ గానఁబడుచున్నది.”

ప దు నొ కొం డ వ ప్ర క ర ణ ము

దుః ఖ ము

అనుంగుగూతుఁ రగుపద్మావతి సన్న్యాసిగడమునఁ బ్రవేశించి మరల రాలేదు; మార్గమధ్యమునందుఁ దస్కరులచేఁ బరాభవింపఁబడిన

దో లేక దేవీమహాగర్భాండకోశమున మాయమైపోయినదో యని చింతిం
చుచు నుదయార్కుఁడు శుద్ధాంతమున నివ్వెడొక సోఫాపైఁ జెక్కిటఁ
జేయిఁ జేర్చుకొని తదేకదీక్షగాఁ జూచుచుండెను. వాని కన్నులయెదుట
నేలఁ బొర్లుచు దుఃఖముచే స్మారకము తప్పిన యొకరమణీవిగ్రహము
గ్రాలుచున్నది ఆమె యెవరు? దురదృష్టవంతురాలైన సరోజినీదేవి.
సంతతము నెయ్యముం గూర్చు పుత్రికకై విలపించుచున్నది. ఆమెను
జూచి యుదయార్కునకు దుఃఖము పొర్లిపొర్లి వచ్చెను.

వారిగర్భము లెంతచుమ్మలు చుట్టుకొని పోవుచున్నవో వారిహృ
దయములయం దేదుఃఖాగ్ని ప్రజ్వలితమై యెట్లు రాజ్యము చేయుచు
న్నదో వారిపైనది యెంతకఠినమైన యవస్థయో నిష్కలుషమైన బుద్దిని
గాదిలి కూతురుపైఁ గల ప్రేమానుబంధము వారి నెంతయొకయుక
కలిగించినదో అనదలవలెను యూహింపవలెను సతీదీనావనతవదనులై
ఘోరముగా విలపించుచుండిరి. దీనినిబట్టి ప్రపంచమున మానవకోటిని
బరమేశ్వరుఁ డొక్కటే యవసరము నిమిత్తము సృష్టించె నని తోఁచక
మానదు. ఇప్పుడు పెనువగం దగిలి కన్నీరు కాలువలు గట్టినట్టుగాఁ
దనసతీతిలకముతోఁ బాటు నేడ్చుచున్న యుదయార్కుఁడు తనయాగ్ర
హానుగ్రహములే దేశమునకు స్థితిలయములని భావించుచుండెడివాఁడు
తన కిప్పటికిని బరాభవకళంకము దాపరింప దని సునిశ్చయుఁడై యుం
డెడివాఁడు. మఱికొన్ని నాళ్ళతీరున వానిమనోరథము ఫలించియుం
డినచో నిరీశ్వరుఁడై స్వయం బ్రహ్మత్వమును బ్రకటించి యుండును.
అట్టిబలవంతుఁడు తనప్రయత్నము లన్నియు విఫలములై [illegible]
గొఱగాక పోవుటచేఁ దుదకీరీతిని నస్వతంత్రుఁడై విలపింపవలసివచ్చెను.
అప్పుడు వానికెన్నియో యూహాలు తరంగములువలె వచ్చుచుఁ బోవు
చుండెను. దేహధారులకు సుఖదుఃఖములు శుక్లకృష్ణపక్షములవలె నెడతె
గక వచ్చుననుపారమే వర్తించుచుండెనో లేక యీజగన్నియామకుం డీ
సృష్టియం దిట్టి మహావైచిత్ర్యములు తెచ్చిపెట్టెనో యని తలపోయు

చుండెనో కాని వానిజన్మమున కడే వైరాగ్యచింతనమునకుఁ గలిగిన ప్రథమావధి.

ఆ విచారపుగడియలు గడచిపోయినవి. హతశేషమైన చింతపై లోకమోహమను గాలివిసరెను. అందసుఖములు నగలు మైకములు శోషలు వదలిపోయినవి. పుత్రికానురాగమునకు విరక్తి రాలేదుగాని యాశలకు జిగి తగ్గిపోయినది. స్వీయదేశాభిమానము క్రమముగా నన్నిటి నాకర్షించినది. అప్పుడొకరితో నొకరు మాటలాడుకొనుటకు సంకల్పములు ప్రజ్వలిత మయ్యెను.

ఉదయార్కుఁడు— దేవీ! నీవగపు వీడవా? ఇది నీవంటి యోగ్యురాలికిం దగునా? ఇట్లెన్నినాళ్ళు కురపిల్లెదవు? ఒక దినము రెండు దినములు మఱికొన్ని దినములు అంతేగాని నిరంతరాయముగా దుఃఖించుట భావ్యమగునా? అని లేవఁదీసి కూర్చుండబెట్టెను.

సరోజిని— కన్నులు తుడిచికొని నాథా! నిరంతరదుఃఖవివశనైననేను మీకు సంతసమును గూర్పఁజాలను; గావున నన్నీదుఃఖాగ్నికింధనముగా విడిచి మీరు మీరాజ్యవిస్తారమును హాయిగాఁ బాలించుకొనుఁడు. నాప్రసక్తి మఱి తలపెట్టఁబోకుఁడు ఇదే నాఁడసారి విన్నపము. అని కన్నీరు జొటజొట కార్చెను.

ఉద— సరోజినీ! యివి యేమిమాటలు? అన్నియు నెఱింగి నీవిట్లనఁ జెల్లునా? ఇంత ధైర్య మవలంబింపవా?

సరో— ఇంక నేమిధైర్యము? నేనొక్కకడియయైనను నాకూర్మి పుత్రికను గాంచనిదే యుండఁజాలను. అంతకన్న నాజన్మమధ్యమునఁ గాంచి సంతసింపవలసిన మనోహరపదార్థ మింకొక టేదియును లేదు.

ఉద— ఇప్పు డేమచేయఁగలము? మనుష్యప్రయత్నమునకు దాఁటిపోయినది. ఆమె యతీతమైన దేవీగర్భమునఁ బ్రవేశించి రాజ్యమేలుచున్నదఁట.

సరో—అయ్యో నిష్కారణముగా నాయనుంగు బుత్రికను గొండదేవతపేర బలినిచ్చితిని. ఆమెకు వెళ్ళుట కిష్టములేకున్నను గుడికి మేకపోతువలెఁ దోలితిరి. తుదకట్లు జరిగినది. పైగానామెయొక్కతనో రాజ్యమేలుచున్నదని సంతసింపవలయుననుచున్నారు.

ప్రతీహారి రాజాజ్ఞనుగొని గూఢచారినొకని దెచ్చి నిలిపెను. సరోజిని లోనికి వెడలిపోయెను. అప్పుడు గూఢచారితో.

ఉద—ఏమివార్తఁ దెచ్చితివి ?

సన్యాసిగనేమంతయుఁ బరీక్షించివచ్చితిని. అందరాజకులు ప్రబలియున్నారు. కామమనోభీష్టములు సఫలీకృతములగుటకు రాజకుమారిని బలియిచ్చికొండదేవతను సంతృప్తిపఱిచినదినిజమని తెలియవచ్చినది,

ఉద—తుద కది నిజమేమైనదా ! ఆయరాజకు లెవ్వరో నీ వెఱుంగుదువా ?

గూఢ—వారలే సన్యాసులని పిలువఁబడుచున్నారు.

ఉద—ఏమి ! మాధనము దిని మామీఁదనే కత్తిఁగట్ట నెంచిరిగా ? వారిప్రయత్న మిప్పు డేమగుకొలఁకో నీకేమైనఁ దెలిసినదా ?

గూఢ—ఆకొండగుహాయందు విశేషసైన్యము చేరియున్నది. వారు ప్రతాపుని సహాయుని జేసికొని మనపై దండువెడలి వచ్చి యీ చోళసింహాసనము కాకతీయుల కంకితము సేయుదురట,

అని వినుటతోడనే ఉదయార్కుఁడు తోఁకద్రొక్కిన త్రాచువలె లేచెను; వానిమోము నెఱ్ఱగాఁగాల్చిన యినుపపెనమువలె రూక్షారుణమై చూచువారిగుండెలు బ్రద్దలు చేయుచుండెను.

,,ఏమీ ! చోళరాజ్యము కాకతీయాధముల కలవడునా ? అ... చేయుట త్రినేత్రునికైన సాధ్యమగునా ?'' అని గొంతు చిరుగున... అఱచి చెప్పెను. అప్పు డెదురుగా నున్నవారందఱు కంపించిరి. మరల గూఢచారితో, ,,నింత నేమివిశేషము లార్జించితివి ?'' అని యడిగెను.

గూఢ—ఆ యువరాజకులైన సన్యాసులు ప్రచ్ఛన్నవేషములతో వెళ్లెడఁదిరుగుచున్నారు.

ఉద—సరే! సన్యాసిరూపధారుల నెల్లరనుబట్టి చెఱసాలయం దు బంధించి వీఁచ మణంచెదనుగాక.

పదు రెండవ ప్రకరణము

విద్యాభూషణుఁడు

ఈవార్త వారాపత్రికలు లేని యాకాలమం దానోట నానోట దేశమంతయు వ్యాపించినది. సన్యాసిగడమునం దున్న కృత్రిమ సన్యాసులు తమప్రచ్ఛన్నవేషములు మాని గుహాలోనికిఁ జేరుకొని యాదాక్షలు జాలతో మూసికొనిరి, నిజముగా సన్యసించిన యోగులు విజ్ఞాన సామ్రాజ్య మేలుచు నిర్లిప్తులై క్షేత్రయాత్రల కరుగుచు నందందుఁ బొడగట్టుచుండిరి. ఉదయనార్కుని సైనికు లిట్టిబ్రహ్మణ్యులైన మునిశ్రేష్ఠులనే చెఱయందు బంధించుచుండిరి.

ఇప్పు డెన్నియో యాశ్రమములు నిరాశ్రయములైపడియున్నవి. ఋషికుమారు లెల్లరు పలాయనులై పోయిరి. మొక్కలకు నీళ్లుగాని లేళ్ళకు మేఁతలు గాని వేయువారు లేరు. జడదారులు బంధింపఁబడున వ్వటి విలాపములు నేర్చి చిలుకలు గోరువంక లుదయాస్తమయములు రోదనము చేయుచుండుటచే నరణ్యలక్ష్మి యేడ్చుచున్నదో యనున ట్లుండెను. లతాతనీరుహములు నీళ్లులేక బాష్పములు రాల్చినట్లు పువ్వు లను రాల్చి వేయుచుండెను. పులులు సాధుమృగములపైఁ బడి హాయి గా విందులారగించుచు విచ్చలవిడి తిరుగుచున్నవి.

ఈసంగతులు ప్రతాపున కేమియును దెలియవు. అతఁడు కొ ంటి దేశమునం దీతిబాధలు తొలఁగింపవలయుననియు దుష్పరిపాలకుల నడఁచవలయు ననియు బయలుదేఱెను గాని దానికిమధ్య నంతరా

యము వచ్చినది. ఆగుహాంతర్గత సౌధరాజమునందలి యపూర్వపుస్తక భాండాగారమును వదలిపెట్టలేదు. చూచినపుస్తక మెల్లయు సాంతముగాఁ జదివి చదివిన సారాంశము గుర్తుకొఱకు కందందు వ్రాయుచుండెను. కేవలవిద్యాజిజ్ఞాసతప్ప వానికి వేఱు చింతలేదు. జితేంద్రియుఁడైన యోగివలె నాతఁడు తదేకదీక్షగా మననము చేయుచుండెను. అదృష్టిని మరలించుట కెవ్వరును దలపెట్టరైరి.

అధ్వరదీక్షా పరతంత్రుఁడైన రాజును, సమాధినిష్ఠాగరిష్ఠుఁడైన సంయమిని, ప్రియావిరహంబున విసిగినమానసము గలవానిని ధనుస్సునువిడిచినబాణమును మధ్యనుండి త్రిప్పివేయుట కెవ్వరితల చాలును ? ప్రతాపుఁ డప్పటికిఁ జాలవిద్య సంపాదించెను. ఒకనాఁటి యుదయకాలమున నక్కడి పండితులమధ్య నొక గొప్పయుపన్యాసమును, వివిధశాస్త్రములంగల ముఖ్యాంశములపై వ్యాఖ్యానమును, పండితులతో నాశ్యార్థమును గావించెను. అది యెంతయు నద్భుతమైన వివేకమును పాండిత్యమును బ్రకటించెను. అప్పుడు పండితులందఱుఁగూడి "విద్యాభూషణుఁడు" అను బిరుదునొసంగిరి. ప్రతాపున కప్పు డొకవిధమైన యానంద ముదయించెను. ఆయానందమున నాశ్రితులకుఁ బారితోషికములియ్యవలయు నన్న నాతనియొద్ద ధనముగాని స్వాతంత్ర్యముగాని లేదు.

బహుకాలము మహీవలయమేలిన నృపాలునకీ లేమి సంతాపకరమని వేఱె చెప్పనవసరములేదు. వానికి మరల పద్మావతీముఖసందర్శనాసక్తియు రాజ్యకాంక్షయు నుదయించినవి. ఏనిమిత్తముకొఱకు మానవుఁడు ప్రయత్నించునో అది లభించినవెనుక దానికొఱకు మఱి తలపెట్టఁబోఁడు. విద్యాసంపాదనమువలన బిరుదము వచ్చిన ప్రతాపున కటుతరువాత నంత యుత్కృష్టమగు నాసక్తి లేకపోయినది. ఈగుహాయును నచ్చటి దర్శనీయములైన మనోజ్ఞములగు కట్టడములును జిరకాల నివాసము కతన నతిపరిచయమువలన ననాదరణపాత్రము లయ్యెను. ఈయవధానమందు నాంధ్రభాషను నీతిసారమను గ్రంథ మొకదానిని రచిం

చెను. అది దేశ మంతయు వ్యాపింపఁజేయవలయునను నూతనకౌతుక
ముగూడ నుదయించినది. జటచ్చల్దుర్గము—ఆసేన—తనవిజయ దండ
యాత్ర మున్నగు గతచరిత్రము లన్నియు జ్ఞాపకమువచ్చి వానిని గుహ
నుండి వెగిరించుకొని పోవలయునని ప్రేరేపించినవి. ఆతనికిం దేమియు
దోఁచలేదు. వాని విరాగ మంతయు రాగముగా మాఱినది. విద్యాదీ
క్షయంతయు విజయకాంక్షగాఁ బరిణమించినది. శరీరధారులకు మార్పు
వడనిదీక్ష ననుసరించుట దుర్లభము గదా! తరువాత బ్రతాపుఁ డీగుహా
గర్భంబున నిలుచుట. సంగతము కాదని కృతనిశ్చయుఁ డయ్యెను;
కాని అది యెవరికిఁ దెలియును. మరల వానిపుస్తకభాండారమున కేతెం
చెను. సన్యాసిగురువు లోకవృత్త మెఱుంగుటకు బయలుదేఱెను.

పదమూఁడవ ప్రకరణము

బాటసారి.

మూసీనదికిఁ బ్రక్కగా ననేకయోజనముల పర్యంత మెత్తరాతిచే
బఱువఁబడిన విశాలమైన మార్గ మొకటి వేయఁబడియున్నది. అది భా
గనీపురమున కంటిబహాదూరముపైకి వెళ్ళిపోయినది. దాని కిరుపార్శ్వ
ములందును మఱ్ఱివృక్షములు దట్టముగా వ్యాపించియుండెను. బాటసా
రుల కవి వేసవికాలమందును నిరాఘాటముగాఁ బ్రయాణము సాగించు
టకు సాయపడునవిగా నున్నవి. ఒత్తుగా నల్లుకొనియున్న యాకులసందు
లనుండి సూర్యకిరణములు చొఱుచుకొని వచ్చుచుండెను గాని అవి కేవ
లము వెలుతురునకే యుపయోగ పడుచుండెను.

ఆమార్గ మెంతదూరము నడిచినను విసుగుగాని యాయాసము
గాని యనిపించదు. అది మనోహరమై దర్శనీయములగు లతావిసరము
లచేఁ జుట్టుకొని యున్నది. ఒకపార్శ్వమునందు ఫేనావృతమైన నదియు

రెండవవంక నెత్తైనపర్వతమును దానిపై వివిధజంతుసంతానంబులు స్వే
చ్ఛావిహారలాలసత్వై తిరుగాడుచు దృష్టిపర్వము సేయుచుండెను. ప్రయా
ణికుల నలయించు జంతువులను సర్వదా తఱిమివేయుటకుఁ దగినభటు
లాకాలపు రాజశాసనములను బట్టి యేర్పడి యుండిరి. వారు చోరనిశా
చరులనుగూడ నెంచి యెంచి యుఱుమాడుచుండిరి. కావున భయము
ప్రకృతియందుఁ దప్పఁ దక్కిన ప్రదేశములందు బొత్తిగా లేదు. అం
దందు విశ్రాంతిగృహములు కూడ నిర్మింపఁబడియున్నవి. ఆమార్గమునం
దుఁ బ్రయాణము చేయువారల కెందరెందఱో భిన్నదేశములనుండి
వచ్చువారు పరిచయులగుచుండిరి. ఎవ్వరెక్కడనుండి వచ్చుచున్నది
యు వారెవరైనదియు మనము వారివైఖరులనుండి పోల్చి చెప్పుటకు
వీలుగనుండెను. ఏమనిన నొకదేశస్థుల వేషభాషలు రెండవదేశస్థుల వే
షభాషల కేమియు సంబంధము లేకుండ నుండెను. ఒకమార్గమునకు
మఱియొకమార్గము భిన్నముగా నుండెను. ఒకదేశమున లోకులము
స్పష్టముగాఁ బోలిక పట్టుటకు సులభముగున్న వారివారి ముఖవర్చస్సు
లేక నొసటను మెత్తిన విభూతిపుండ్రములు తెలుపుచుండెను. మఱియు
వారికూఁకటులును సిగలును అంత నాగరకముగ లేకున్నను నాకాల
మున వాని కెంతయుఁ బూజనీయత యుండెను. ఒక్కొక్కఁడు తన
సిగకుఁ బట్టుత్రాడును బంగారపుఁగుచ్చులును నమర్చి చిత్రసింగా
రము సేయుచుండెను. మొలయందు బంగారు వెండిగోవత్రాళ్ళును
చెవులయందు జాపులును, కంటె, చిప్పలమొలత్రాడు, దండకడియము,
ములుకోల, తలపై నడ్డబిడ్డముగాఁ జుట్టిన పాగా, మొలయందుఁ గోఁచి
యిడుకొని యుండువారు కొందఱును సువర్ణాలంకారములఁ గిందుసేయు
కావివలువలు ధరించి విభూతిచే వెల్లనైన తనువల్లరితో రూపనామవ
ర్ణాశ్రమంబులు దాఁచి పోవువారు కొందఱును నడచుచుండిరి. ధనవం
తులు గుఱ్ఱములను సవారీలను నెక్కి సిబ్బందితో వైభవముగాఁ బ్ర
యాణము చేయుచుఁ బోవువారు కొందఱు గాన్పించుచుండిరి. సన్న్యా

నులకుఁ దవ్వఁ బ్రతివాని చేతియందును విల్లును నమ్ములును గ్రాలు చుండెను. కావున వారందఱు ధనుర్విద్యాపారంగతు లనియేమనము చెప్పవచ్చును. వార లాపౌరుషవ్యాపార ముగ్గుపాలదగ్గిరనుండి నేర్చుకొనుచుండిరి. కావుననే యార్యమహావీరులు దిగంతములు గెలిచి జయధ్వజములు పాతివచ్చిరి. ఆచరితార్థములైన పవిత్రచరిత్రములు మనలను బొత్తిగా విడిచిపోయినవి. ఆ తెరువునం దొకసన్యాసిని రుద్రవీణె భుజముపై వేసికొని కక్షపాల వ్రేలాడుచుండ సిగముడిచి విభూతినలఁదిన నొసటపైఁ దిలకము దిద్ది యతిరయమునఁ గాలు సాగింపుచుండెను. సూర్యుఁ డపరాద్రికి విచ్చేసెను. ఎండతో గాలియుఁ జల్లఁబడినట్లు యుండెను.

అప్పుడు బాటసారులు మఱియెంతయో ప్రొద్దులేదు. సూర్యుఁ డస్తమించినచో దారి బొత్తిగా గుర్తించుటకు వలనుపడదు. చెట్లు దట్టముగాఁ గ్రమ్ముకొనియుండుటచే నక్షత్రముల కాంతియు రానేరదు. త్వరలో చీఁకటి యైపోవునని చింతించి యూరేయి గడపుటకు బసలు వెదకుచుండిరి. అచ్చటి పక్షులకును నదే ప్రయత్నము. నిద్రాహార కామ భయ శోకంబులకు మనుష్యులును బశువులును నొకేరీతి సమవర్తనులై యుందురు. రూపములు భేదములైనను సృష్టిచైతన్యమొక్కటియేకదా!

కాని యీ సన్యాసిని కాచింతలేదు. ఆమె యాఁగక యే పోవుచుండెను. ఒకరిద్ద „ఱెం దేగెదవు ?” అని యడిగినను వారికి సరియైన యుత్తరమియ్యలేదు. కార్యపరతంత్రులయందుండు లక్షణము నప్పుడామెను జూచి నేర్చుకొనవచ్చును. కొంతసేపటికిఁ బ్రొద్దు గ్రుంకిపోయెను, సమయాంగన నల్లచీరఁగట్టి భూనభోంతరాళమున నాట్యము సేయుచుండెను. బాటసారులసంచారసమాగమము క్రమముగాఁ దగ్గిపోయినది.

ఆమహాగాఢాంధకారబంధురమైన యరణ్యమార్గమున నొంటరిగా నీయోగిని వెడలుట మానలేదు. కాలి కెన్నియో ఱాలు తగులుచుండెను. ఒక్కొక్కచోటఁ దూలిపడి సర్దుకొని లేచుచు నాయాలస్య

ము గమనవేగమునఁ గలిసికొనుచుండెను. అట్లు బహుదూరము గడచిన
తరువాత నడతెగని వృక్షసంతానములును గడచిపోయినవి. నక్షత్రము ల
వెలుతు రొకింత ప్రకాశమయ్యెను. చల్లనిగాలి యామె మేనును సోకి
పులకిత మొనరించినది. మార్గ[illegible]నమాలు తెలియుచుండెను. దానిఁ
బట్టి పోనుపోను బ్రహ్మజిజ్ఞాసానంతరము తమోవిరహితమై బ్రహ్మసా
క్షాత్కార మైనట్లు వేగుజుక్క యుదయవీథిని నెమకయ్యెను. ఆమెయు
వృటి కెంతసవ్వవచ్చినదో తెలియలేను. తెలియఁజెప్పుట కాదా[illegible]లు
రాష్ట్రము గలిగియుండలేదు. నడకయొక్క వేగమును బట్టి బహు[illegible]
నవేళ గడియలను లెక్కించి చూచిన నది యేఁబది మైళ్ళభూమి [illegible]
న్నముగాఁ బ్రయాణము చేసినట్లు తెలిసినది. మఱికొంతదూరము [illegible]
చిన తరువాతఁ గోడిమూతలు వినిపించెను. అవి పురము సమీపించెనని
తంతివార్తఁ బంపినట్లుగా నుండెను.

రాజమందిరమునుండి వెలువడు సుమఃకాలసూచక[illegible]
ములు గాలిలోఁ గలిసి యేమూలనుండియో వినవచ్చుచు [illegible]
వంగు చున్నట్లుగా నుండెను. ఇవి యన్నియుఁ దన భావికార్య[illegible]
చములని హర్షించెను.

ఆవేళ బహుళత్రయోదశి శనివారం చంద్రుని [illegible]
నాఁటి నెలవంకవలెఁ దూర్పుకొండపై భాసిల్లెను. ఆతని [illegible]
మూసీనదీజలతరంగములయందు బ్రతిబింబితమై [illegible]
ఆయల్పకాంతి నాధారము చేసికొని రాత్రించరులు చిన్న [illegible]
జెంచువులతోఁ బొడిచి తినుచుండెను. సాంధ్యవర్ణాపిత [illegible]
దించుకయు మాంద్యము రానీయలేదు. అట్టిఁగినఁ [illegible]
నది యిసుకపెట్టిన [illegible] కానవచ్చెను. అది యూపు[illegible]
న తయు నింపుసొంపాయు నైరావతమునుఁ బోలి తెల్లగా ప్రకాశించు
చుండెను. అం దక్కడక్కడ తాడిచెట్లు గానఁబడుచున్నవి. [illegible]
తమేర్వఁ బొడవైన సౌధాగ్రములపై విలాసార్థ మెత్తినా [illegible]

స్తంభముల చాలువాఱుచుండెను. అది గాంచినతోడనే సన్యాసిని తన శ్రమమంతయు మఱచిపోయినది. రాత్రితోఁ బాటు దారియు గడచిపోయినందులకుఁ దనలోనిట్లు చాల సేపు వితర్కించుకొనియెను.

ఈచీఁకటి యుండెడిది నాల్గుజాములు. అదిసంతోషముతోడనో కష్టముతోడనో గడచిపోవును. నక్షత్రములు తమతమ నియుక్తకార్యము లాచరించి అవియును గాంతి తఱిగిపోవును. ప్రభాతము కొలఁకుల లోని సరసీరుహముల నవవికాసమునకుఁ దోడై గిలిగింతలుసేయు సూర్యుని సువర్ణకరములకు తన్నుఁబెట్టి వెడలిపోవును ప్రభాతవాతము సుగంధముల హరించి దొంగచాటునఁ జప్పుడుగాకుండ దూరముగా నెత్తుకొని పోవును. ఇట్లే వనములయందలి వసంతుఁడు లతానికుంజములకుఁ బువ్వులు దొడుగుచుఁ జిగురుఁగొమ్మలకు రక్తము సంతరించును. అందుఁ గోకిల తన గానమాధుర్యమునందు రసముప్పొంగఁజేసి యాహ్లాదతరంగము లుపపాదించి రసికలోకము నూఁపియూఁపి యెగిరిపోవును నీలాకాశమునఁ జీఁకటి నవ్వులకుఁద్రోసి నలుగడలఁ దీర్చి పుచ్చపూవు వలె గాయు వెన్నెలతో జక్కవకవయును తలఁదాఁచికొనఁబోవును. దినావసానకాలంబునఁ బశ్చిమగగన భాగమును రక్తపుఁబూఁత పూసి తన్ననుసరించి పోవుజీమూతంబులకు బంగారుకాంతుల నలంది సుందర గంధర్వ మందిరములకుఁ జందనపుఁ గాంతులచే శృంగారించి చెలువారు నస్తమిత సూర్యుఁడును గ్రుంకిపోవును. వెన్నెల బయళ్ళయందుఁ బ్రసూనశయ్యలపై పూబంతిదంపతులు క్రీడావిలాసలాలసులై రేకెత్తిన ప్రణయకలహంబుల గొజ్జగిపూదండల మోదికొనుచు సల్లాపంబులాడు విలువైన మనోహరమగు కాలంబునుఁ బ్రయాణము కట్టుమందును విశాలమగు భవనము వందలకొలఁది దీపపుఁగాంతులచే సముజ్వలింపఁబడి ఆణిముత్యములచేఁ గూర్పఁబడిన మసలందుపై నిగనిగలాడు వజ్రములచేఁ దుఱుమఁబడిన సువర్ణపాత్రములోఁ బొంగిపొరలు మధురరసము చెలులతో నారగించిన వినూతనామోదముకై వుగాఁ బరిణమించి యది

యును మఱువొంది పోవును.

వీణ చేతియందు గీలించి తంత్రులను బగడపుఁ గొంతులనీను నంగుళంబులచే మీటుచుఁ జిగురాకు జొంపములనో వారిపూరిత నదీతీరములనో విలాసార్థము మందమలయమారుతమున కెదురుగాఁ గూర్చుండి శంకరాభరణమునందు రాగపల్లవి నందికొని ప్రియావిరహారలంబునఁ దన్మయత్వము నొందిన హృదయముతోఁ బ్రమోదభావము లినుస్సులుగాఁ బాడును సహకారపున్నాగంబుల నహాకారులు గండని కోరుకొను నారిమునకై పరిణామమును గడచిపోవును. ప్రతివిపత్తును గడచును గడవక నిలిచిపోవునదేమైన నున్నదా! లేదు. కాలమునందే క్షణక్షణము గడచు స్వభావమున్నది. ప్రకృతిస్వభావమునందును క్షణక్షణము మార్పు నొందుచు నున్నది. కాని సుషుప్తిమాత్రము గడవదు. గడవదనిమాత్రి మనకు వర్ణింపఁ దగిలదు? అది యదృష్టవంతుల కబ్బివచ్చును. నేఁడదృష్టము కొలఁదులు గాకున్న నాము ప్పొటులు గడచును? గడవదని నిర్భర నిరాశ నొందిన నేమైనఁ గార్యమున్నదా? లేదు. ఏది యెట్లుకానున్నదో యట్లగును గాని ప్రయత్నములో లోపముండవలదు గదా? నే నింతదూరము తెల్లవాఱకముందే వచ్చితిని. పశ్చిమవాహిని తెప్పుగదా రాజునకు విక్రియించునని తెలిసినది నేఁడే యామెజాడ తీయుదును గాక! అని వితర్కించుకొని పురము సమీపించుటగాంచి మూసీనది వంతియందు సుప్రసిద్ధమై విభూతి నలఁదికొని కూలమునఁ గ్రాలుచున్న పెద్ద మఱ్ఱివృక్షపువ్రేళ్ళసైఁ గూర్చుండి వీణాతంత్రుల సవరించి శ్రుతి కలుపుటకై డగ్గుత్తికతో నకారమును త్రిస్థాయిగాఁ దీసిపాడెను.

రేయెల్లయు మేలుకొనినను గాత్రము మసిగి పోవనందున మేలయ్యెనని సంతసించెను. ఓవీణా! నామంత్రము పాఱినప్పుడు నీవేగదా నాప్రియత్నమును నెఱవేర్చుదానవు? ఏగీతమునకైన జగము మోహింపక పోవచ్చును గాని నీగీతము జగన్మోహనమైనది. నీవు సరస్వతి కరస్వరూపిణివి. నీయందు బ్రహ్మతేజమున్నది అమృతమున్నది. మృతము

లైన వ్యక్తులకు నీవు జీవమునుఁ బోయుచున్నావు. నీతంత్రీవినాదమునఁ గల కడపటిస్థాయి పరమేశ్వరుని సాయుజ్యసోపానమునకు మొదటిమెట్టు అని యక్కడనుండి లేచి గ్రామాభిముఖముగా నున్న మార్గము ననుసరించి వెడలిపోయినది.

పదునాలవ ప్రకరణము

రాధ.

యోగిని గ్రామమునందుఁ బ్రవేశించినతోడనే మొదట నొక [illegible] గోచరమయ్యెను. దానిచుట్టు మట్టిగోడ యున్నది. దాని [illegible] జోడీకర్షదుబ్బులు దుబ్బులుగాఁ బెరిఁగి యెండచేఁ దెల్లబడి [illegible] శుష్కవృక్షలతలతోఁ దులదూఁగుచున్నది. దానికిప్పుడు నిళ్ళు [illegible] బడదు. కాలము దపటిసవ్వు దందఉపరిణామమును నిర్ణే[illegible].

[illegible] వలుకఁబడిన యాగోడకును ద్వారమునకును వెల్లచుక్క[illegible]. వీధిగుమ్మము వెదురుతడకచే లాంఛనమునకు మూ[illegible]బడి యూఁగులాడుచున్నది. దానివైఖరి యంతయు కేవల [illegible] యిల్లని ప్రకటించును. సన్యాసిని తడకయొద్ద కేఁగి నిలి[illegible] గొళ్ళెముచేతఁ గాని త్రాటిచేతఁగాని బంధింపఁబడి యుండ [illegible]దనే యెత్తిగిల్లినది. ఆమె లోనికి వెళ్ళెను. నులక [illegible] నొకవృద్ధాంగన నిద్రించుచుండెను. దానిక్రిందఁ గుంప [illegible]. అందుండి సన్నముగా వెలువడు పొగయొక్క దు[illegible] సవాసారపువాయువుగాఁ బరిగణింపఁబడుచుండెను. అలవాటు [illegible] యది యాఘ్రాణించుట దుస్సహమే యగును. యోగిని వీ[illegible] నొకదానిని టెంగున మ్రోఁగించెను. వృద్ధాంగన విని లేచెను

ఆమెపై నఱువదికిమించినసంవత్సర్యమేదో యొకటి యధికారము చేయు
చుండెను. అకడచిపోయిన యాయుర్దాయములోని పెద్దభాగము ఆమె
కెన్నియో మార్పులను గలిగించినది; ఆతఘూటి వదనమునందును, అవ
యవములందును సుందరపాటవమును దొలఁగించి జిగిని సడలించి జవ
మును రూపడఁచి పుల్లవిఱిగిన ముదిమ్రానువలెను, గృష్ణపక్ష క్షపాక
రునివలెను, దినదిన క్షీణావస్థకుఁ దెచ్చి విడిచెను. లేకున్న నామెయం
తప్రొద్దెక్కువఱకును మంచముపై జీనాడుచుండక పోవును. ఆమె యో
గిని నవలోకించి యెదురుగా వచ్చి నమస్కరించి యర్ఘ్యాసనం బిచ్చి కూ
ర్చుండబెట్టెను.

ఆకాలమున సన్యాసాశ్రమమున కత్యంతపూజనీయత యుండెను.
ఎట్టివారైనను గాషాయవస్త్రధారణులన్న బెగ్గిలుచుండిరి. కొందఱియం
దట్టిగుణసంప్రదాయములును గలిగియుండెను. ఇప్పటివలె గంజాయికి
డబ్బు లేనివారెల్ల సన్యాసులగుటకు వెఱచుచుండిరి. కొన్నాళ్ళకు రాజ
తంత్రజ్ఞులకును మోసగాండ్రకును సన్యాసవేషధారణము వాంఛితార్థ
ఫలసిద్ధికి సోపానముగా నుపయోగించెను. ఈరూపమున నెంత లేసికార్య
ములైనఁ జేయుచుండిరి. నానాఁటికా గౌరవమంతయు క్షీణించినను
వంచకుల కంతకన్న సులభమైన మార్గ మిప్పటికి లభించలేదు.

ఈసన్యాసినికూడ నట్టిమాయావంచకులలోనిదే యని మేము
చెప్పలేముగాని కామక్రోధములను జయించి జితేంద్రియులైన మహా
ఋషులవంటిది మాత్రము గాదు. ఆమె తన్నుఁ బూజించెడు వృద్ధవా
రినిజూచి తావళముఁ ద్రిప్పుచు నారాయణస్మరణము గావించుచుండెను.

వృద్ధాంగన యెదురుగాఁ జేతులుమోడ్చి నిలువంబడి సాదరవా
క్యములతో ,,దేవీ! నీవు వచ్చుటచేత మాగృహము పావనమైనది.
నీవు అన్నపూర్ణవో లేక వరాలలచ్చివో గాని యవతరించిన గంగాల
మ్మవలె మమ్ముఁ గృతార్థులనుఁ జేసితివి. మేము నిన్ను, బూజించుట
కశక్తులమైనను నీకు వలసిన పరిచర్యఁ జేసి మాపాపములనుండి తరించి

ధన్యుల మయ్యెదము." అని యామె నిష్కపటమైనహృదయముతోఁ బలుకుచుండెను. పూర్వనాగరికులు ముఖస్తోత్రముపొందుటకును, నుపొందించుటకును సంధానకారిగా నియమించిరి; గావున నాసంప్రదాయము ననుసరించియే యీవృద్ధాంగన యోగిని నంతగా శ్లాఘించెను. స్తోత్రపాఠముచేతఁ బరమేశ్వరుఁడు సంతసించి వరము లిచ్చునని యిప్పటికినిఁ బ్రజలనమ్మకము; అయ్యో! విషయలోలులైన మనుష్యులే భూషణదూషణములకు రాగద్వేషముల నొందరాదనియున్నప్పు డవాఙ్మానసగోచరుఁడైన వానికా యీదురవస్థ.

యోగి—అవ్వా! నీహితాలాపములు మాకు సంతసమును గూర్చినవి

వృద్ధ—నీవెక్కడనుండి యిక్కడకు వచ్చితివి? ఇట్లు నేనడుగుట తప్పుకాదేని దయామతివై సెలవిచ్చుటకుఁ బ్రార్థించెదను.

యోగి—యతుల కానియతి, యెక్కడిది? ఎక్కడనున్న మాకదే నికేతనము.

వృద్ధ—అంతవఱకు నే నెఱుంగుదునుఁ...గాని...

యోగి—మేము పూర్వాశ్రమము తలఁపరాదు.

వృద్ధ—అగునది సత్యమే.

యోగి—మఱి నీ సంశయ మేమి?

వృద్ధ—ఈయూర నెందఱో ధనవంతు లున్నారు. వారి కెన్నియో సుందరమందిరము లున్నవి. అం దెందైనఁ బోవక యీపర్ణకుటీరమునకు నిఱుపేదలమైన మాయింటి కెట్లు రాఁగలిగితివి? ఇక్కడకుఁ బొమ్మని యెవరుద్దేశించి యుపదేశ మిచ్చిరి?

యోగి—మాకొరులతో సంబంధము లేదు. మాకిచ్చవుట్టి యిట్లు వచ్చితిమి. మారాక నీకు భారముగాఁ దోఁచినయెడల నిప్పుడే వెళ్ళిపోయెదము.

వృద్ధ—ఎంతమాట! నాకేమిభారము. మేము శూద్రాంగనల

ము, మాయింటభిక్ష శాస్త్రదూష్యము. మఱియొకచోటఁ జెప్పటకు మామాట లెవరు విశ్వసింతురు ? వచ్చినయతిథి నేరీతిని సత్కరింపవలయును ? అని చింతింపుచుంటినే కాని మఱియొకటికాదు. నీవెన్నిదినము లుండినను మాకేమి యిబ్బంది యున్నది ? నాయింట స్వయంపాకమున కవసరమైన బియ్యము, ఉప్పు, పప్పు మొదలగు సామగ్రి యంతయు సిద్ధముగా నున్నది; వంట చేసికొని భుజించినచోఁ దక్కిన మాచేతనైన యుపచారము లన్నియుఁ జేయుదుము. అనుగ్రహింపుము తల్లీ! అని ప్రార్థించెను.

యోగి___నేను వంటచేసి యారగించెడు పిండివంట లేమున్నవి? అట్టివేమియు నవసరములేదు. అంతగా క్షుద్బాధ గలిగెనేని పదియిండ్లకుఁ బోయి కరతలమున భిక్ష మెత్తుకొని కాలక్షేపింపుకొనియెదను. అట్లు కానియెడల నేనైశ్వర్యవంతుల యిండ్లకే పోయియుందును. ధనమదాంధులకొలువు మాకేమి నిమిత్తము ? నాకు నిజముపేదలే యిష్టులు. సూదంటుఱాయి యినుము నే లాగునుగాని ఘనమైనదని బంగారము నాకర్షింపదుగదా ? అట్లే నే నిచ్చటకు వచ్చితిని; కావున నాభిక్షకొఱకు శ్రమపడక యొకచోఁ గూర్చుండుము; అని చెప్పెను. ఆవృద్ధాంగనవినయముతోఁ గూర్చుండెను.

యోగిని తనలో ఈవృద్ధస్త్రీ ప్రసంగమధ్యమున నేనని కొంతసేపు మేమని కొంతసేపు పలుకుచువచ్చెను. దీనిఁబట్టి యీమె కింకొకతోడుండవచ్చును అని తలపోసి యామెతో „నీయింట నెందఱు వసింపుచున్నారు ?" అని యడిగెను.

వృద్ధ___నా కూఁతు రింకొకతె యున్నది.

„ ఆమె యిక్కడఁ గాన్పించదేమి ? "

„ వేదవాదుల యింటఁ బరిచారిక, చీకటి యుండఁగనే ప్రతిదినము వెళ్ళిపోవుచుందును. "

„మరల నెంతసేపటికి వచ్చును."

" వచ్చువేళయైనది, చూచి వచ్చెదను " అని వీధిగుమ్మము లోనికి వెళ్లెను. రాధ వచ్చుచుండెను. వృద్ధాంగన ఆమెచెయ్యి పట్టుకొని సన్యాసినియొద్ద నిలువఁబెట్టి " దేవీ ! ఈమెయే నాకుమార్తె రాధ " యని చెప్పెను.

రాధ యోగినికి నమస్కరించెను. సన్యాసిని రాధ నాశీర్వదించి యిట్లనియెను.

" రాధా ! ఈ యూరు పేరేమి ?"

" భామినీనగరము. "

" ఇదియేనా ? భామినీనగరము ! ఇచ్చట దాసీనవర్తకము విశేషముగా జరగుచుండునట నిజమేనా ? "

" నిజమే ! ఇక్కడ దాసీనలు పశువులవలె వేనవేలు విక్రయింపఁబడుచుందురు. "

" ఇక్కడి పరిచారక లందరట్లు వచ్చినవారేనా ? "

" విశేషభాగ మట్టి దీనత్వమునకు లోనైనవారలే యున్నారు. నేను మాత్రమెవరిచేతను విక్రయింపఁబడక స్వతంత్రజీవనమునఁ బొట్ట పోసికొనుచున్నాను. "

"నీవు స్థావరముగా నెవరియింట నూడిగము చేయుచుందువు?"

"నే నీయూరిలో నున్న ధనవంతు లందఱయిండ్లకును బోవుచుందును. ఎవరెక్కువ కూలి నిచ్చెదరో వారియింట నా దినమంతయుఁ గష్టపడి పనిచేయుచుందును. ఒక రాజదుర్గముతప్ప నేను జొరరాని శుద్ధాంతములు లేవనికూడఁ జెప్పగలను."

"నీవెంట నెవరైన వచ్చినచోఁ గొనిపోవఁ గలవా?"

"పురుషులందు జ్యోతిష్కులు కాని యువకులనుదప్పఁ దక్కిన వారెవ్వరినైనను గొనిపోవఁ గలను. స్త్రీల కడ్డమే లేదు."

"శుద్ధాంతములందుఁ జొరుచుటకు జ్యోతిషమెఱింగినయువకులు

మనుష్యజాతికన్న భిన్నమైన యేదేని తెగవారనియా యిక్కడివారి యుద్దేశము?"

"అదిగాదు. వారివారి పిల్లలయం దుండెడుప్రేమ, ముద్దుబిడ్డల జాతకమునందు భాగ్యయోగము లెక్కింపించుదు రని, వారియం దాడువారి కందఱకు మహాభక్తి."

"సరే! ఇక్కడ గానవిద్యయం దెవరికైన నభిలాషయున్నదా?"

"విశేషముగా నున్నది. ప్రతియింటను గాయకగాయనీమణులు లోకరిద్ధులు గలరు. పాఠశాలయందును గానవిద్యనే గఱపుచున్నది."

"పాటఁబాడు బానిసల నెవ్వరైన పిలుచుకొనిపోవుదురా?"

"వారికే విశేషధనము వచ్చును."

"సౌందర్యవంతులకన్న నధికముగా వచ్చునా?"

"వచ్చును."

"మఱి యెవరికి వచ్చును?"

"చిత్రలేఖనము జల్తారుపని చేయువారికిఁ గూడ వచ్చును."

"అట్టివారిని విశేషముగాఁ గొనువా రిచ్చటనెవ్వరో చెప్పఁగలవా?"

"దావూదను యూదుఁడు."

"వాఁడు విశేషధనవంతుఁడా యేమి?"

"విశేషవృద్ధుఁడు గూడనై యున్నాఁడు."

"వానికి బానిస లెందఱు?"

"ఎవ్వరైన సుందరనారీమణులు గాని, గాయనీమణులు గాని దొరికినప్పుడు రాజాంతఃపురమునకు నొప్పగించుచుందురు."

"ఈమధ్య వారి కట్టిసుందరి యెవ్వతెయైన దొరికెనా?"

"ఆ! దొరకినది."

"యోగిని హృదయము నామాటచే నాందోళము నొందినది. ఆమె యిప్పు డెక్కడనున్నది?" అని యాత్రముతో నడిగెను.

"వానియొద్దనే యున్నది."

„వాఁ డామెను రాజాంతఃపురమున కొసంగడా?"

„తప్పక యిచ్చివేయును."

„ఆమె వచ్చి యెన్ని నాళ్ళయినది?"

„చాలఁగాల మైనది."

„ఇన్నినా ళ్ళేల యుపేక్ష చేసెను?"

„రాజిన్నాళ్లనుండియు నస్వస్థుఁడై యుండెను. వానికి జేపో గ్యస్నానము. జేపే పేరోలగంబున యూదుఁ డీకన్యకన్నుఁ దీసికొనివెళ్లి కానుకగా నర్పించును."

యోగిని ఆమె పద్మావతియే యయియుండవచ్చునని తలంచెను.

„రాధా! ఆమెను నీ వెప్పుఁడైనఁ జూచితివా?"

„చూచితిని."

„ఆమెచరిత్రము నీకేమైనఁ దెలియునా?"

„తెలియును. ఒకబానిసవర్తకుఁడు గంధర్వస్త్రీని బోలునామె నిచ్చటకు విక్రయించుటకుఁ దెచ్చెను. ఆమోహనవిగ్రహమును గొనుట యటుండఁగాఁ గన్నెత్తిచూచుట కెవ్వరును సాహసింపరైరి. ఆ సౌందర్యము వర్ణనాతీతము. మనుష్యలోక దుర్లభము. ఆమెజట కృష్ణసర్పమువలె నల్లనై పాదపుటంచు జానువులవఱకును వ్రేలాడుచున్నది. అలకభారముచే నామె తలవంచుకొని యున్నది. ఆమెముఖచంద్రమండలము వక్షముపైఁ బ్రతిఫలించి మిక్కిలి జ్యోత్స్నాపరిపూరితమై లావణ్యముచేత బ్రకాశించుచున్నది. కలువరేకులవలె నాకర్ణాంతములై విశాలములైన కన్గవలు మనోహరములు భాగ్యరాశులకు నీడు వహించుచున్నవి. అవి దయాలజ్జాభరితములై హృదయసౌకుమార్యమును దెలుపుచుండును. ఆమె సామాన్యగాదు. ఏదో యొక మహారాజు కూఁతురును, ఒకమహారాజు కోడలును నయి యుండునని నా నమ్మకము.

„ఆమె పేరేమైనఁ జెప్పెనా?"

„లేదు"

,,మఱి యేమని పిలుచు చున్నారు?''

,,యూదుఁడు ,,బీబీ'' యని పిలుచుచుండును.''

,,వాని కామెయం దెట్టియుద్దేశ మున్నది?''

,,యూదుఁడు మహాశిరోత్కటకుఁడు. దయాశూన్యుఁడు ... మావులయందు జలమువలెనే వానిహృదయమునఁ గఠినత్వము గూ... బోయినది. వాని జన్మమున్నమున నెన్నఁడు పుణ్యములజోలికిఁ బో... యుండలేదు కాని బీబీమాత్రము పుత్రికావాత్సల్యమున మిక్కిలి గౌరవించు చున్నాఁడు.''

,,అది యెట్లు సంఘటించినది?'

,,అది నేనసంభవమని తలంచెను.''

,,అగును; వాఁడు శతవృద్ధుఁడు గదా!''

,,ఎవ్వఁడైనను సరే ఆరమణీమనోహర విగ్రహముఁజూచిన నెంతటి క్రూరచిత్తుఁడైనను గంపింపక పోఁడు. ఆసుకుమార సుందరవదనారవిందము ఆస్వీయలక్షణ లక్షితమైన వైఖరిని గాంచిన నెవ్వరికిని గామభ్రాంతి యుదయింపదు. దోషదృష్టియును బొడమదు. పవిత్రమైన దుర్గాదేవి యని యవనతశిరస్కులై పాదాక్రాంతులై పోవుదురు. అగ్నిపై నీఁగలును దీపముపై శలభములును ముసురనేరవు.''

,,రాధా! నీవు చాల విద్యావంతురాలవలె నున్నావు. నీమధురవాణి స్వీయపరకీయాభేదములను గూడ నేర్చియున్నది.'' అని మెచ్చుకొనియెను. మఱియును రాధ,

,,సూర్యునినైనను జూడవచ్చును గాని శక్తిమీఱిన సౌందర్యము, సతీవదనము నందలి తేజము, కామదృష్టులతో నేడురాత్ముఁడు చూఁడగలఁడు? ఆబీబీ అట్టిది.''

,,ఆమెను నాకొకసారి చూపించెదవా?''

,,అది యెంతకార్యము!''

ఈయోగిని ,,వకుళ''యే యని పాఠకు లూహింపవలయును.

పదునేనవ ప్రకరణము

అన్యోన్యావలోకనము.

ఆభామినీపురమున నీశాన్యముగాఁ బెద్దసౌధ మొకటియున్నది. అది రాజవీథి కొకించెదూరముగా నున్నను దాని కొకవంక మూసీనది ప్రవహించుచున్నది. తక్కిన మూఁడువంకలును మనోహరమగు నుద్యానవనముచేఁ బ్రదీప్తమగుచుండెను. ఆవనము ఇనుపశలాకలచే నాలోఁకగాఁ గట్టఁబడిన యావరణముచే సొంపారుచున్నది. వీధినుండి సౌధమువఱకునుఁ దిన్నగా స్ఫటికశిలచే నొకబాట మూఁడుమూరల వెడల్పున వేయఁబడియున్నది. దాని కిరుపార్శ్వములయందును గత్తిరించిన గోరింటచెట్లవాలు నాటఁబడి యున్నది. దానివెనుక మెత్తగాఁదీర్చి సవరించిన పూలపాలములయందు మల్లెమొల్లలొత్తుగా నల్లికొని పుష్పలు విరియఁబూచి విలాసమొప్పారుచుండెను. ఆవంకనుండి మెడలెత్తి నదిలోనికి వచ్చుచుఁ బోవుచుండువారల కిది ,,వనలక్ష్మి పావడఁ దీసి కొప్పుఁ నిరులు తుఱిమినదా?'' యనుభ్రాంతిని గలిగించును. వివిధజాతుల వృక్షములు కుండ్లయం దుంచి యలంకారయోగ్యముగాఁ జేర్చియున్నవి. వానితోఁ బొదరిండ్లు గూడ నిర్మింపఁబడినవి. సహజలతానికుంజములకన్న నీకృత్రిమవు, బూదీవియలే సొగసు గులుకుచున్నవి. ఏమనిన సృష్టి మనుష్యులయందుఁ గలిగించు విజ్ఞానశక్తియు మనుష్యులు సృష్టియందు నేయుసంస్కారములును గలిసినప్పు డవశ్యము మనోహరముగా నుండును.

విశ్రమవిహారములకొఱకందు నెలతాలతిన్నెలు గట్టఁబడి యున్నవి. వాని ననుసరించి చిన్నచిన్నకొలఁకులు జలయంత్రములు నానావిధపక్షులపంజరములు నమర్పఁబడియున్నవి. అవి యెట్టివారికిని నేత్రోత్సవము నేయక మానవు. అందొక తీఁగ యింట వకుళము రాధయును

వెళ్ళి కూర్చుండిరి. వారిరువురును సౌధమువంక దృష్టిమలపక చూచు చున్నారు.

సౌధసమీపమునందున్న యరుగుపైఁ దెల్లగా మెఱుగుడుఁ బువ్వువలె నరసిన తల ఆయుర్దాయము పై కెత్తిన ధ్వజపటమువలెఁ బ్రకాశింప నొకసహస్రమాసజీవి వచ్చి కూర్చుండెను. వానిని జూచి యోగినివేషమునం దున్నవకుళతో రాధ „ఈతఁడే దావ్రాదను యూదుఁడు" అని చెప్పి వ్రేలుపెట్టి చూపించెను. కొంతసేపటి కొకయువతి వెనుకటిపరిశరణమున రాధచే వర్ణింపఁబడిన లక్షణములకు లక్షితమై కాంచనకలశంబున జలములు నింపి తీసికొని వచ్చుచుండెను. వకుళకుఁ బట్టరాని దుఃఖము వచ్చినది. కాని కార్యభంగమునకుఁ జింతించి దుఃఖమును లోలోపల మ్రింగి జరుగఁబోవు వృత్తము నవలోకించుచుండెను.

ఆకన్య పద్మావతియని వేఱె చెప్పనవసరములేదు గదా !

యూదుఁడు ఆమె తెచ్చిన జలముచే ముఖప్రక్షాళనముఁజేసి యామె నొకతిన్నెపైఁ గూర్చుండ నియోగించి „ బీబీ ! నీవెంతో చక్కనిచుక్కవు నిన్ను నేను కొనినప్పటినుండియు నాయిల్లు పాలుపొంగినట్లు పొంగుచున్నది. ఎవ్వరికిని రోగములు లేవు. నాయింట చిరకాలమునుండి పీడించుచున్న బ్రహ్మరాక్షసి వదలిపోయినది. నీవెక్కడనున్నను నక్కడ నిత్యకల్యాణము పచ్చతోరణము వరఁగుచుండును. నీయడుగులయందు సువర్ణవృష్టియున్నది, నీమాటలు వరాలమూటలు. నీచూపులు భాగ్యములకుఁ దోలుదీపులు. నీవు నిజముగా మానుషస్త్రీవని నేను నమ్మను. మీభారతీయులు నిన్ను సరస్వతి యని పిలిచెదరేమో నేను „ పరీ " యని తలంచెదను. నీవివ్వినాళ్ళనుండి మాయింట నున్నావు గాని ఈ తెగ మాసినచీర విడువక జీరాడుచున్నావు. దీనినిఁబట్టి మీహిందువులు చాల శుచిహీనులని తెలియుచున్నది. పోనిమ్ము ఆసంగతితో మా కేమి పనియున్నది ? నీవెన్నినాళ్ళు స్వయంపాకమున భుజించుచుందువు ? ఈసువర్ణకుసుమసన్నిభమైన దేహము కమలిపోవునను

వంశయమును గలిగించుకొనుచున్నావు. నీవత్రిత మేమో నాకుఁ దెలియదు. మేము యూదులము మాయూఁదువారు నిరంతరశుచులై యత్తరువన్నీరున నోలలాడుచుందురు. ఇన్నినాళ్లనుండి అదియైన నేర్చుకొనకుంటివి. ఇంకిటుపై నిన్నుఁ గష్టపెట్టవలయునని నాకు లేదు. తేవు రాజుగారి కారోగ్యస్నానమని నాకాహ్వానము వచ్చినది. అచ్చటకుఁ గొనిపోయి శుద్ధాంతమునందు నిన్నొప్పించెదను. అంతటితో నీఋణమును నేను దీర్చినవాఁడ నయ్యెదను. నీవును రాజాంతఃపురములయందు నసించవలసినదానవే కావున ఈమసిగ్రాంతను విడిచి పట్టుపీతాంబరములను గట్టి సీసవలయు నగలను ధరించి [illegible] నాతోఁ బోవుటకు సిద్ధముగా నుండుము.” అని తన సుకియాసిభామతోఁ జెప్పెను. పద్మావతి యూదుని కూఁతురగు నసీరునకుఁ జిత్రలేఖనము నేర్పుచుండా నాభాష నభ్యసించెను. కావున నామె యూదుని యుపన్యాసము స్వభావమలెనే యర్థము చేసికొనుచుండెను. ఆమె యిప్పుడు దంమునతోనే మాటలాడును. వసి శా మాంతర్యము రాధ విప్పి చెప్పుచుండెను.

యూదునితోఁ బద్మావతి.

“జనకుఁడా! నేను రాజాంతఃపురమునకు వెళ్ళుటకిష్టములేదు.”

“నసీరు అత్తవారింటికి వెళ్ళిపోయినది. నీవిటుపై నిక్కడనుండి యెవరి కింక నీచిత్రలేఖనము నేర్పెదవు? నేను వృద్ధుఁడను కింక నాయింట నెవరున్నారు?”

“నావెంట నెవరినైనఁ బంపుము. నాకొఱకు నీవు వ్యయముచేసిన ధనమునిచ్చివేసి నేను నీదాస్యమునుండి విముక్తిని బొందెదను.”

“నీకొఱకు వెచ్చించినధనము మరల నేను బుచ్చుకొనఁదలఁచుకొనలేదు. నాపుత్రికకు నేర్పిన చిత్రలేఖనవిద్యకుఁ బ్రతీకారముగా వదలివేసితిని. ఇప్పుడు నీకు నీయందు స్వతంత్రము గలదు. నీయిచ్చవచ్చిన చోటకు వెళ్లగలవు; కాని నిన్నొంటిగా బంపుటకు నాకిష్టము లేదు. ధ

సముకంబు సౌందర్యమును నపహరించువారు పెక్కుమంది యున్నారు. చిత్రపటములు చూచి మోహించువారు జీవనముపోసిన చిత్రపటము వలె నున్న నిన్నెవ్వరు విడుతురు ?

సృష్టియందు స్త్రీపురుషులు సమానులైనను స్త్రీ యౌవనము మోహనవిగ్రహముగాఁ బరిగణింపఁబడుచున్నది. ఆవాసనాజడత్వము సృష్టియందున్నలోపమో లేక దృష్టియందున్న లోపమో నిరూపింప రాకున్నది. స్త్రీలకు సౌందర్యయౌవనములు రత్నములతోఁ బోల్పఁబడినవి. ధనవంతులు రాజచోరసూచకశత్రుమిత్రాదులం దెట్లు శంకింపుచుందురో సౌందర్యరత్నమును గాపాడుటకు మానవతులట్లే శంకింపుచుందురు. స్త్రీలకు సౌందర్యము శత్రువనుట వాస్తవము. సహజాలిర్భూతమైన దానిని బోనాడుటయు నసంగతమైనదే. ఇదియే నాకు గొప్ప సందేహము పట్టుకొని బాధించుచున్నది.

“ నీతి యనునది యంతట నున్నయెడల నేది దేనికిని హాని రా నేరదు. అదియే సమస్తమునకుఁ దమతమవిధులందుండు నట్టుపు సూత్రము”.

రాజభటులు కొందఱు గుఱ్ఱములనెక్కి లోనికి వచ్చుచుండిరి.

వారిని జూచి పద్మావతి లోనికి వెళ్ళి తలుపుచాటున దాఁగొనెను. రౌతులు యాదునకొక యుత్తరమిచ్చి వెళ్ళిపోయిరి. యాదుఁడది విచ్చి చూచికొని యొకనిట్టూర్పు విడిచెను. తలుపుచాటున నున్న పద్మావతి విని వాసికముగా వచ్చి “ఏమి నివట్టు ఖేదపడుచున్నారు?” అని యడిగెను.

యాదుడు—అమ్మా ! రాజు నిన్ను బలవంతముగాఁ దీసికొని రమ్మని ఫర్మానా పంపియున్నాఁడు. అవిలంఘ్యమైన యాజ్ఞను మీఱరాదు.

“ నాకేమి చేయుదువు ?”

“ నేను [illegible] నేనొకవిన్నపము వ్రాసి రాజు [illegible] ననుఁ [illegible] యెడల నాయాపే ననీయను

నీవునుఁ బంచికొనుఁడు.''

,,అట్లెంతమాత్రమును సాహసింపవలదు. నేను రాజాస్థానము నకు యథేచ్ఛముగా వచ్చెదను. నాకిప్పు డేమిబెంగ యున్నది!

చ. పితరుల వీఁడి వల్లభుని • ప్రేమను ముక్కలు చేసి వేసి నం
తతహిత మాచరించు చెలి • తా వకుళన్ విడనాడి దైవ ప్రే
రితమున విక్రయింపఁబడి • రేఁబవలున్ విలపించుచుండు నా
బ్రతుకున కింక సౌఖ్యములు • రావని నేననుకొన్న మాటయే.''

,,బీబీ! ఇట్లని నీవృత్తాంత మెన్నఁడును జెప్పవైతివి.''

',,దాసిగా విక్రయింపఁబడినదాని కేమి వృత్తాంత ముండును?''

,,నీ వెవరో మహారాజు కూఁతురువలె నున్నావు.,,

,,ఇప్పుడు నాచరిత్రముతో నీ కేమినిమిత్తము?,,

యూదుడు పద్మావతితో నేమో చెప్పుచు లోనికిఁ బోయెను. పద్మావతియు లోని కరిగెను. తరువాత రాధతో వకుళ

వకుళ—రాధా! రే పెంత దుర్దినమో చూచితివా?

రాధ——రేపు సూర్యుఁ డుదయింపఁడా?

వకుళ—ఏమోము పెట్టుకొని యుదయించును? పరమేశ్వరుఁడు సూర్యుని నినుఁడనియు లోకబాంధవుఁడనియు సృజించినప్పుడు ఒకమానవతి యసహాయినియై తనమానమును గోల్పోవుచున్నప్పుడు వారింప లేఁడేని వాఁ డుదయించుటఁ గూడ మానివేయును.

రాధ—మన మడ్డుపెట్టఁ గలమా?

వకుళ—అట్లని యూరకొనవచ్చునా? పర్వతము మనయొద్దకు రానప్పుడు మనమైనఁ బర్వతమునొద్దకు వెళ్ళవలయును. కావున ప్రియత్నలోపము చేయరాదు. ఆమెయువతి; మనమును సాటియువతులము. కిప్పుడు వచ్చినకష్టావస్థకు ఆమె మనము తోడ్పడవలయును.

రాధ—నావలన నేమైనఁ గావలసియున్నయెడల శిరసావహించి యాచరించుచున్నాను.

వకుళ—సరే! యని కక్షపాలనుండి గంటమును, దాళపత్రమును దీసి యేమో వ్రాసి రాధచేతికిచ్చి "ఈలేఖ బీబీ చేతికిచ్చి రమ్ము. నే నిచ్చటనే యుండెదను." అని చెప్పిపంపెను.

రాధ లోనికి వెళ్ళి పద్మావతిచేతి కాలేఖనందిచ్చెను. అందుపై "వకుళ" అను పేరు చూడఁగనే పద్మావతికి మిక్కుటము [illegible] వెంటనే రెక్కలు కట్టుకొని వచ్చినట్లు వచ్చి వకుళయొద్ద [illegible].

అప్పుడు పద్మావతికిఁ గలిగినయానందము పాఠకమహాశయులే యూహింపవలయును.

ఆలేఖయందు వకుళపేరు మాత్రమేయున్నది.

పదునారవ ప్రకరణము

విటదాసి.

ఆమెయునాఁ డుదయము దాఁపురాదుయూసుని [illegible] భవనమునుండి సవారీపచ్చినది. యూసు డీవలకు వచ్చి "బీబీ" [illegible] పిలిచెను. మేలిముసుఁగు గలదొక యువతి వచ్చి యెదుట [illegible] బడియెను. యూసుఁ డామెనుజూచి "[illegible] నేఁడు చాల [illegible] గనున్నావు. [illegible] స్త్రీ [illegible] [illegible] దేశముగాని [illegible] గలిగిన స్త్రీ [illegible] ఘుటికవలె జాగ్రత్తగా [illegible] [illegible]" అని తనయానందమును వ్యక్తపరిచి సవారి [illegible] యూఁ [illegible] పెను. ఆమెయు సవారీయందధిష్ఠించెను. [illegible] సవారి [illegible] కేకలు వేయుచు నడచిరి. బండియొక్క [illegible] యూసుఁడును బయలుదే ఱెను. సవారీకిరుపార్శ్వములయందును [illegible] పదునొకండుగురు [illegible] రి. అందొకతె రాధయని యుండగలదని తెలిసికొనవలెను. [illegible] రెండవది [illegible] రాధ నేస్తురాలు కానోపును.

సవారి దుర్గద్వారమునొద్దకు వచ్చినది. ప్రతీహారి సవారీని మాత్రము లోనికిఁ బోనిచ్చెను. దాసీలిరువురు వెనుకకు మరలిరి.

పేరోలగంబున యూదుఁడు రాజును దర్శించి సెలవుగైకొనియెను. ఆరోగ్యమరయవచ్చిన సభ్యులు స్వాగతమొసంగి వారును మరలిరి. కొలువుచాలించి బీబీని సందర్శించుటకు రాజులోని కేతెంచెను.

ఆరాణివాసము వలయాకృతిగా నిర్మింపఁబడియున్నది. ఆమధ్య ప్రదేశమునందుఁ బూపొదలు; పిల్లకాలువలు, దానియందుఁ జిన్నచిన్న పడవలు, గాలిని నడుచుశకటములు మున్నగునవి యెన్నియో చిత్రములుగలవు. అందు రాజునిరంతరము స్వజనముతో విహరించుచుండెను. ఆమధ్య చిన్నగుడారమొకటియున్నది. అందొక పూలసెజ్జ పఱచియున్నది. దానిప్రక్క నొకటిరెండు స్ప్రింగుకుర్చీలును, ఒక మేజాబల్లయును, సోఫాయును గలవు. అంతకన్ననందేమియుఁ బట్టుటకు స్థలములేదు బీబీ సవారీయును దానిసమీపమునందే దించిరి. రాజువచ్చి ఆసవారీ తలుపులు రెండును దెఱచెను. ఒక మోహినీవిగ్రహము బయలుపడెను. ఆమె సిగ్గునఁ గ్రుంగినదానివలె మోముపైనున్న పటము తీయులేదు. కొంతసేపుచూచి రాజే యెత్తిగించెను. ఆమె పకాలున నవ్వి లేచి నిలువఁబడెను. వనితయొక్క సౌందర్యము మీరప్పుడప్పుడు చూచుచున్నారుగదా ? అదే యిదియని చెప్పినచో నీమెను వేఱుగ నభివర్ణింపవలసినపని లేదు. ఆసౌందర్యమే యిప్పుడు రాజునకుఁ గనుపించుచున్నది. అది యేయపురూపసౌందర్యమునకైన నీడుఁదీయునా ? లేదు. ఇదియును మహాద్భుతమైన లావణ్యమని కొనియాడవలసియున్నది. పనునిన మోగముపై వేసినకోటా మఱింత దార్ఢ్యము దెచ్చెను ఆమె రాజుపైఁ బఱపిన నవ్వువెన్నెలల కాంతిఁ నారోగ్యస్నానము మఱియొకసారి చేసిన ట్లానందించెను. బీబీ మోహినిపర్యంకమునకుఁ బ్రక్కగానున్న సోఫాపై వెళ్ళి కూర్చుండెను. తనలావణ్యము రాజు మోహావేశముతోఁ జూచుచున్నాఁడని గ్రహించి „మహారాజా ! మీకు స్వాగతము” అని అభి

పాదన మాచరించెను. వారు కొంతవఱకు యుక్తసంభాషణము లోన
రించిన వెనుక,

రాజు—నీపేరేమి? అని యడిగెను.

బీబీ—విటదాసికి నవరేమిః పేరు పెట్టిన నదే.

రాజునకు విటదాసీశబ్దశ్రవణముచేత శరీరము పులకరించెను. స్త్రీ
చందనాది విషయలంపటులకుం గామవ్యాపారములయం దేహ్యమనునది
యుండదు; రాజు మోహో మరల,

,,నీవు విటదాసీవా? అట్లైనం జాలరసికురాలవే.''

,,ప్రభువుగారి దయాదృష్టి కల్గుచుండినకాని యనేక
భృంగములచే నాఘ్రాణింపంబడిన నవపరిమళకుసుమమువలెను పల్లవితం
తుళ్ళితచేం గాంచంబడిన యంగుళులవలెను మోసముచేయబడియున్న యీ
యువయౌవనములు రాజభోగ్యములు కానందులకు వగచుచున్నాను.
నన్ను నాగ్రహించితివో నిబ్బరము మరికొంతకాలమునం దీర్చికొనియెదను.'

,,అది యేమి?'

,,వినియుందువుగదా! ఉదయార్కచోళదేవుని పుత్రికస్వాతిని'.

,,ఆ మహాసౌందర్యరాశిని కూర్చి విననివా రెవ్వరు?''

,,నీవు దక్షిణానాయకుండ వైనచో—''

రాజు దిగ్గున లేచి మోహినిచేతులు పట్టుకొని నాకామము కూ
ర్చెదవా? అని లాలించి యడిగెను.

,,తప్పక సమకూర్చెదను.''

,,అది నే నెట్లు నమ్మగలను?'',

,,నా వృత్తాంతము వినినచో నమ్మంగలవు''

,,అది నీవబద్ధమాడుచుంటివో నిజమాడుచుంటివో యెవరికిం
దెలియును?''

,,తెలియకేమి? బంగారము గీటుఱాయివలనం దెలియలేదా?
అని యొకయుత్తరము చేతికందిచ్చెను. అతం డది చదువుకొని ఆశ్చర్య

ముతో „ఆబాలఁది పద్మావతియే నాపేర నీలేఖ లిఖించినదా? ఏమి నాయదృష్టము? నాకీకోనలలలమువలె సిరి తనంతటఁ దాను వచ్చునను చుందురిదియే కాఁబోలును.

„ఈసిరి దొంగవెలుగువంటిది గాదు."

„రాజేదో యాలోచించుచుండెను"

„ఏమి! సంశయించుచున్నావు?"

„ఈయుంగరము సాక్ష్యము నీవు కల్పించఁగూడదా?" అని.

„ప్రభువుల మానసములు నమ్మించుట యెంతయు దుస్తరము. సందేశహారిణివై వచ్చి యబల నిన్ని ప్రశ్నలవేసి యలయింతురా?"

„నీవు సందేశహారిణి వెట్లగుదువు?"

„నీకొఱకీ సందేశము దెచ్చునది కగాఁ బాసినవర్తకుఁడు చెలఁ గాని నన్నుచ్చుట వికరించియుండెను, „ఇదిగో! పద్మావతి చేతియుంగరము" అని ఆనికమాటునుండి తీసియిచ్చెను. అది చూచి రాజు సంప్రాప్తముగా నయ్యెను. „ఇంక నీపేరు దాఁగక చెప్పుము," అని యడిగెను. ఆమె „నాపేరు వకుళ" అని ప్రత్యుత్తర మిచ్చెను.


„సిరి కేవలము పరిచారికవే కాక రాజకార్యధురంధరురాలవని గూడ వినియున్నాను."

„ప్రస్తుతము దూతికను."

„దాన మామనోభీష్టములు ఫలించును గాక."

వకుళ పద్మావతియొద్ద నుంగరముమాత్రమే పుచ్చుకొని యామెను రాధయింటికిఁ బంపివేసెను. నవారి వెంటవచ్చిన రాధ గాక వివర్ణముగనున్న రెండవయువతి పద్మావతియే యని పాఠకులు తెలిసికొనవలయును. రాజుచేతి కిచ్చిన సందేశలేఖ వకుళ కల్పించినదే. తరువాత నామె యక్కడనుండి తక్షణము తప్పించుకొని రాజిచ్చిన యమూల్యమైన పారితోషికములు రాధకిచ్చి పద్మావతినిఁ దీసికొని వెళ్లిపోయెను.

పదునేఁడవ ప్రకరణము



వధ.

వర్థమానపురమున కనతిదూరమున సుదయార్కుఁడు పెద్దచెఱ
సాల యొకటి నిర్మించెను. అందులోఁ బ్రవేశించుటకు నాలుగు ప్రాకా
రములు దాఁటవలయును. ప్రతిదాని కొకద్వారము కలదు. అవి యి
నుపకమ్ములచే బిగింపఁబడి పోఁతపోసిన యినుపతలుపులచే మూయఁబడి
యున్నవి. ఒకటిద్దఱిచేఁ దెఱవఁబడుటకు సాధ్యము గావు. ఏనుఁగులచే
డీకొలిపినపుడుగాని గొళ్లెములుపట్టి భటులచేత లాగించినప్పుడుగాని విడ
నేరవు. వానిగర్భమున నొక్కొక్కఁడు బ్రవేశింపనగునంతటి [illegible]ముగల
ద్వారమొకటి యమర్పఁబడియున్నది. దానిగుండ యవసరమయినవారు
వచ్చుచు బోవుచుందురు. ప్రతిద్వారబంధమునందును సుదయార్కుని
పతాక మెగురుచున్నది.

ఇప్పు డాతలుపులన్నియు బారుగఁ దెఱవఁబడియున్నవి. ఒఱల
నుండి తీసినకత్తులు తళతళ మెఱయుచుండ నొందఱోఁ భటు లిరుపార్శ్వ
ములయందును గావలిగా నుండిరి. వారి తెవ్వరయినను గన్నెత్తి
చూచుటకు భయపడుచుండిరి. వారు పోఁతపోసిన లోహప్రతిమల
వలెను, ఱాతిగుండ్లవలెను నల్లగాఁ [illegible] మూర్తీభవించిన క్రూర
దేవతలవలెఁ జూపట్టుచుండిరి. [illegible] యెగురుటకు
నోడుచుండెను. సూర్యుఁడు [illegible] మానవదనమం
డల జ్వాలామాలికయం దొకలేశము [illegible] గీటురాయివలె మ
యూఖముల వెలార్చి చూచుచుండినట్లుండెను. అప్పటికి జామున్నరప్రొ
ద్దెక్కియుండును. నీడలు క్రమముగాఁ గుఱుచఁబడియెను. గాలియొక్క
వడి మళ్లినది. అనుగంధపరిమళమును లేదు. ధూళిమాత్రము సుడిఁదిరిగి
పైకెగురుచున్నది.

ఉదయార్కుఁడు సపరివారముగా లోనికిఁ బ్రవేశించుచుండెను. వాని మోమునఁ గాలాగ్ని మూర్తీభవించినది. తప్తమైన యినుపపెనము వలె నెఱ్ఱనిరుచులు సంచలనమగుచుండెను. వానిరాక యెఱింగి యేకయాక్రందన ధ్వానముదిక్కులు మార్మ్రోయునట్లు కారాగారమునుండి బయలువెడలినది. ఆయతిదీనమైనదుఃఖరావమున కెంతటి రాతిగుండెయైన నీరై పోవుచుండెను. కాని యుదయార్కుఁ డిస్సు కలఁగలేదు. వాని మోము చిఱునగవుతోఁ బ్రసన్నమైయుండెను. అంతటితో వానియాగ్రహము చల్లారినదా? లేదు. ముఖకళలుమాత్రమే విషణ్ణమైనవిగాని హృదయమునందాగ్రహము పూర్ణముగా రగుల్కొనుచునే యున్నది. మానుషప్రకృతియందు సామాన్యమైన దయాగుణము వానికేశాగ్రమునందును లేదు. వానిశాసనము కేవలము క్రూరమై కార్చిచ్చువలెఁ దీవ్రమై దేశకలుషములకు నిలయమై పాపమునకు మహాకూపమువలె గంభీరమైయున్నది.

దానిని మఱియొకభిన్నస్వభావునితోఁ బోల్చి చూచినను అల్లెన్నటికి సరిపోలదు. అలగ్జాండరు దోపుడుగాఁడైనను రాజ్యదాహము దనంతృప్తుఁడైనను దేశభక్తులయందుఁ బరిగణింపఁబడియెను; కావున వాని హృదయము దయకు సముద్రము కాకపోయినను, అటువంటిదని చెప్పవచ్చును. అతని నెన్నఁడును నరకునితోఁగాని నాదర్‌షాతోఁగాని మేము పోల్చము. ఔరంగజేబునందును, టిప్పూసుల్తానునందును మతద్వేషము ముదయింపకున్న వారినిగూర్చి దయాసముద్రులని చెప్పవలసినదే. ఈదయ రాజకీయమైనది. బౌద్ధగురువగు శాక్యముని దయమతాంతరమైనది. లోకోత్తరమైనశాంతిని బ్రతిపాదింపుచు జీవన్ముక్తిని నొసంగునట్టిది స్వార్థమైనది. ఆవిషయ మిప్పుడవసరములేదు. పరిపాలనా దురంధరుఁడును నిరంకుశాధికారియునైన చక్రవర్తియొక్క దయయే కావలయును. ఆదయ దేశమంతటికి నిరంతరనిరతిశయనిజానందమును సంధింపఁజేయును. వేసవి తాపము తరమువలన నుపశాంతిని బడయునటులు దయవలన నీతిశా

ధలు దొలఁగి శాంతి ప్రతిష్ఠింపఁబడును. మతనదాచారములు ప్రమా
దమునకు లోఁబడవు దయలేని రాజు తోఁడేలుతోడను, అగ్నితోడను
బోల్పఁబడినయెడలఁ బ్రజలు మేకలతోను వనముతోను బోల్పఁబడు
దురు. తోఁడేలు మేఁకలనుగాని యగ్ని వనమునుగాని రక్షింపఁజాలవు.
అట్టి మహాక్రూరుఁడే యీ మదయూథ్యుఁడు. లేకున్న నాస్తివాదము
వీణాగానమువలె నెవరికైన హాయినిగూర్చునా? ఆయూపస్థులందఱు
సన్న్యాసులు. వేలకొలఁదియున్నారు. వారందఱు రాజద్రోహులని య
న్యాయముగాఁ బట్టుకొనఁబడిన శ్రావకులు. వీరు పద్మావతి మాయమై
పోయినప్పటినుండియే కాదు; వసుపట్టుబడినప్పటినుండియుఁ బట్టుకొన్న
సన్న్యాసులు.

వారందఱను బలులుగాఁదీర్చి నిలువఁబెట్టిరి. తలారులు విచ్చు
కత్తులు దీసికొని వచ్చియుండిరి. వారికాషాయవస్త్రములకాంతిఖడ్గములం
దుఁ బ్రతిబింబించి రక్తసిక్తములైన నాయుధములవలెఁ దోఁచుచున్నవి.
ఆఋషులు గతముల పాపపుచేతను దెబ్బవడిన నొంటి [illegible] చేతను వయ
స్సు చెల్లినవారని చెప్పక చెప్పుచున్నవి. ఇంకను [illegible] దండకమం
డలములు విభూతిరుద్రాక్షలు కేవల మమాయకులనియు నాస్తికులని
యుఁ బ్రకటించుచున్నవి. [illegible]పాప మింకను వేదమంత్రములు ఋక్కులు
పనసలు చదువుట మానలేదు. అందెన్నియో శాపమంత్రములున్నవి
గాని కఠినశాసనుఁడును గతిహృదయుఁడును నైనవాని నేమియు నొం
టనే చేయలేకపోయినవి. వాని కిప్పుడు నిశాతశిలీముఖములే పనిచేయ
వలయును; గాని సజ్జనసంతాపము రిత్తవోవదు. [illegible]
గూర్చి యెవ్వరోకి హృదయపూర్వకముగా [illegible]
[illegible] భూతములందు [illegible]
[illegible]
ప్రవేశించి వాని నధఃపతితము సేయకమానదు. వాని [illegible]
చకపోదు. జన్మజన్మాంతరములకైన వదలదు. ఇది మిథ్యావాద మం

మఱేని మీయాయుక్తులు కాఁగలదానిని తూన్పఁజాలవు. కేవల మనన్యమా
ధానమునకై యుండిన నుండుఁగాక !

ఉదయార్కుఁడు సన్యాసులను వధించుట కనుజ్ఞ నిచ్చెను. అం
దొకసన్యాసి యెదుటకు వచ్చి రాజా ! నీవింత నిర్దయుఁడవై మమ్ముల
నిష్కారణముగ జంపించుచున్నావు ? నీకిది రాచపాడియగునా ? నీకుఁ
గరుణ యనునది లేనేలేదా ! అయ్యో ! ఇట్టి మహాపాపమునకేల యొ
డంబడియెదవు ? ఇది నీకుఁ దగవుకాదు. ఏదైన నాచరింపవచ్చునుగాని
యీబ్రహ్మహత్య గూడునా ? అదిగాక వీరందఱు నిర్దోషులు.

ఉద—ఇందుఁ బాపముగాని యవినీతిగాని యేమున్నది ! రాజ
ద్రోహులకేమి ప్రాయశ్చిత్తము కావలయునో యదియే యగుచున్నది.

సన్యా—మే మరాజకులమని నీవు ప్రమాణముగాఁ జెప్పఁగల
వా ? అని యడిగెను.

ఉద—[illegible] ప్రతాపునిఁ దోడ్కొని వచ్చినది
మీ[illegible] నిరంతర మారాధనమునకుఁ
బా[illegible] మీకిందనే వ్యయమగుచు
న్నది. నా[illegible] వీరందఱు కత్తిఁగట్టి తిరుగఁబడఁ
జూచుచున్నారట. నాయనుంగుఁబుత్రిని హరించి దేవికి బలి యొసంగి
తత్ప్రసాదమున మత్పితామహులు బహువీర్యము వెచ్చించి గడించిన
చోళరాజ్య మహాసింహాసనముఁ గాకతీయప్రతాపున కంకితముచేసి
మూర్ధాభిషిక్తుని గావింతురట. ఇంతలేసి మహోద్దేశము లీకాషాయ
చేలములందే డాఁగియున్నప్పుడు ధరాచక్రము చేతిలో గిరగిరఁ ద్రిప్పు
మాకెన్నియూహ లుండును ? ఓమతిమాలినవాఁడా ! పైగా సన్నిధి
జూపింప వచ్చితివా ?

సన్యా—నీసన్యాసిగడ మేమో ప్రతాపుఁ డెవరో మాకుఁ దెలి
యదు. యాత్రార్థము పోవు మమ్మిట్లు నిర్బంధించి న్యాయాన్యాయములఁ
బరిశీలింపక వధించుట ధర్మముగాదు. ఈవధ నిలిపివేయుము.

ఉద—అందఱును దుదముట్టినవెనుక నిలిపివేయుదును.

సన్న్యాసిమానస మా[illegible]లో మండిపోయినది. అప్పుడు గొం
తెత్తి ఓమహాత్మురాలా! నీయురాజులను నీవు ఖండించినను దండించినను
జెల్లునుగాని [illegible] ప్రతిబంధకమని
[illegible] తలపెట్టక [illegible] యీశ్వరార్పిత
బుద్ధిని [illegible] నిరంతర[illegible]. సాధుస్త్రీ
[illegible] కారణమేమి. [illegible] యీ ఆది
[illegible] బాల్య[illegible] జేయుచు [illegible] ఘోరము. [illegible]
ము. ఈనిర్దోషుల[illegible]
త్వమున [illegible]
[illegible]
చూచుచు. [illegible] ఈవధ నిలిపివేయుము.

[illegible] శ్రీ[illegible]నులను [illegible]
సుఖ[illegible] బాలుని ముఖసౌందర్యమున [illegible]పోయిరి.
కంసుడును బాలవధను గావించి శ్రీకృష్ణుని చేతికును మడిసెను.
ఇంగ్లాండులో దురాత్ములు పాప[illegible] యమాయకుల
[illegible]
[illegible]
[illegible]" అను లోకోక్తి [illegible] వినలేదా? అని [illegible]
[illegible] చేతుల [illegible]
సన్న్యాసి[illegible] యావన్మాత్ర[illegible]
చేయ[illegible] రాజు [illegible]
[illegible] రెప్పుడు?

[illegible] పరమేశ్వరుడీ సన్న్యాసిమును జూచి [illegible]
రకొని[illegible] యావివాద మింకను దేశలేను. [illegible]

చమునకు జీవుఁ డధిపతియైనను దదంతర్గతజీవులకు బాధగలిగిన నది చూచుచు నిల్లువారింపఁ జాలఁడో యట్లే యీ యీశ్వరప్రపంచాంతర్గతజీవులమైన మన సుఖదుఃఖముల నాతఁడెఱింగినను గర్తృతంత్రుఁడై గాని కర్మతంత్రుఁడై గాని విధించుటలేదు. మన కనాదిగా నొసంగఁబడిన స్వభావశక్తియే దానికుత్తరవాదియై యున్నది.

అందు మఱియొకసన్యాసి లేచి ఓ క్రూరచిత్తుఁడా ! నిర్దోషులమైన మమ్మేలవధింపఁజూచుంటివి ? అని యనియెను.

ఉద — మీరు చేసిన రాజద్రోహమునకు —

సన్యాసి — నేటితో నీపాపపూరిత కలశమునిండినది. నేనే నిజమైన సన్యాసి నైతినేని నాగురువు బ్రహ్మణ్యుఁ డయ్యేనేని నేను బుణ్యవంశసంజాతుఁడనైతినేని నీతల రెండుగాఁ బగిలిపోవును గాక. నీవు చిత్రవధకుఁ బాల్పడుదువు గాక. ఈమహాపాప మైహికముననే తెన్నగ ననుభవింతువు పాపపుణ్యములను బాలించు పరమేశ్వరుఁడు లేఁడనుకొంటివి గాఁబోలును. నీస్వభావవాదము నేఁడు నీనెత్తి చెక్కలైనప్పుడే తీర్మానము కాఁగలదు. సత్వరముగఁ గాకతీయులు నీవైభవమును గొల్లఁగొట్టుటకు వచ్చెదరు. ఈసత్యమును నేను నలుగెత్తి ఘోషించుచున్నాను. అని యూర్ధ్వాభిముఖుఁడై దిక్కులు మార్మ్రోయున ట్లఱచి చెప్పెను. అప్పటి కస్తమయమైనది. సూర్యుఁ డీవిచిత్రవధాద్భుతచరిత్రము చూచిచూచి దుఃఖించి నీలివటముతో మొగము మూసికొనినాడేమో యనునట్లు చీకఁటి యజాండము నలముకొనినది. అది యుదయార్కుని మహాపాపమున కీడగును గాని నక్షత్రముల లేఁత వెలుతురును బరమేశ్వరుని యాస్తికత్వమును మిశ్రితముగాకున్న నాయుపమానము సముంజసమైనదే.

పదునెనిమిదవ ప్రకరణము

పూర్వగాథలు

తాళాలచే బిగించిన సన్యాసిగదమహాద్వారము నేఁడు బాఱుగా విప్పఁబడియున్నది. అందుండి కొండవఱద మడుగులోఁ బ్రవేశించినట్లు ఒకపెద్దసైన్యము బయటకు వచ్చుచున్నది. కొంతసేపటికా మైదాన మంతయు నిండి యినుకవేసినను రాలలేదు. వారందఱు శస్త్రాస్త్ర వివిధాయుధాలంకృతులై యవతరించిన శౌర్యదేవతలుగా నుండిరి. వారిని నడిపించుచున్న సేనాని సేనానివలెఁ బ్రకాశించుచుండెను. వానితో భట్టారకుఁడు వెన్నాడి వచ్చుచున్నాఁడు వారిరువురును సేనామధ్యరంగమునఁ బ్రవేశించిరి.

సేనాని సైనికులందఱిని నవలోకించెను. వారు ఏఁబదివేలకంటె నధికముగా నుండవచ్చును. సేనాని వారిని సంబోధించి,

„ఉదయార్కుఁడు మహానుభావులైన ఋషులను నిష్కారణముగ బాధించి తన పాపపూరిత కుంభమును మఱింత పొంగిపొరలు నట్లుగాఁ జేసియున్నాఁడు. అట్టిజగత్కంటకుఁడైన రాక్షసునిజూచి యీ ప్రతాపుఁడెవ్వఁడును జాలిపడువాఁడుగాఁడు. విద్యావ్యాసంగమున నేను గొన్నినాళ్ళు గడిపి మీకందఱకు నిరుత్సాహము గల్గించినను నావిశేష విధి దుష్టులను బరిమార్చుటకే యైయున్నది. ఈసంగ్రామమున జయమే సంధిల్లినఁ ద్రిలింగసామ్రాజ్య భవన నిర్మాణముకై యేర్పఱచిన పునాదులను బునస్సృష్టి సేయఁగలము. ఉదయార్కుఁడు చేసిన ఘోరకృత్యములును వానికి ఋషులిచ్చిన శాపవాక్యములును, మనకు జయ మమోఘమని చాటుచున్నవి. వాఁడు మనలను హతమార్పవలయునని ప్రయత్నించెను. గాని వానికతిబల మైనమన మంతఱమింకను మిగిలియు

స్థానము. కావున వాఁడిప్పుడు భగ్నమనోరథుఁడై యుండవచ్చును. అని చెప్పెను.

గురుభట్టారకుఁ డెదురుగావచ్చి ధర్మము దేశమునం దెల్లెడ స్థాపించినఁ జాలునని మాపరిధానాశయము. ఉదయార్కుని పాలనము నిక్కలిపాడుగా నున్నది. వీని ద్రోహించి ప్రజాక్షేమము గూర్చుటకై నీయందాభారమంతయు మోపియుంచితిమి. మమ్ముఁ బాలనో నీటనో ముంచుము. లేకున్న మమ్ములనందఱను గాతకుమనవానులనువలె వధించివేయును. ఇంతటిక్రూరుఁడే రాక్షసులయందును బుట్టియుండలేదు. దానమునందు కర్ణుఁడు సత్యమునందు హరిశ్చంద్రుఁడు ప్రఖ్యాతివహించితే వీఁడు క్రూరకృత్యములకు ప్రసిద్ధివహించినాఁడు. కల్యాణనగరమునందున్న బందిగమునందును వీనిచే సంహరింపబడినవారు డెబ్బదివేలకు మైఁబడియుందురు. అందులో నెవరు మనభ్రాతలు గారు? బందిగమునందు స్త్రీలను పురుషులను నొక్కశృంఖలయందు బంధించుచున్నారు. ఎండ వానలకు వారి కందాశ్రయము లేదు. కేవల మైదానమున నుపవ వాసములు చేయుచుఁ గడపుచున్నారు. అని వానిదుర్నయ మంతయు నభివర్ణించి చెప్పెను. ఆవేళ బస యాపరిదేశమునందే చేసిరి. తరువాత సంధ్యాసమయమునఁ బ్రతాపుఁడు తనొక్కసారి పర్ణశాలయందు దాఁచి రాజభటులచే బట్టుకొనబడిన సన్యాసులను వదలిరా యేమి. అని గురుభట్టారకు నడిగెను. ఇతడే పద్మావతీ ప్రవాహపు నదినుండి తీసినది. తరువాత సన్యాసిగణమున కధిపతిగానుండి ఖ్యాతియు ననుభవమున్న వాఁడు. ఈగురుభట్టారకుఁడన మానపురందర భట్టారకుఁడే.

భట్టా—వారువిడుదలై పోయిరి.

ప్రతా—అదియెట్లు?

భట్టా—నకుళ యపరాధమునకుగాను రాజునకుఁ గొంతధన మిచ్చుటకును దమ్మును విడుదలచేయుటకును దనబుద్ధికౌశలతచే నేర్పాటు చేసి ఆధనమునకుఁ దానొక కరపత్రము వ్రాసి తక్షణ మాసన్యాసుల

ను విడుదలఁ జేయించి పద్మావతివార్త చెప్పుటకు నీవద్దకు వచ్చినది.

ప్రతా—ఆఋణమునుండి యామె విముక్తి నొందినదా!

భట్టా— ఈమధ్యనే యైనది.

ప్రతా—ఆమెకు ధనమెక్కడిది?

భట్టా—పద్మావతి సన్యాసిగడమునకుఁ దెచ్చుచున్న ధనమును అపహరించిన పరివారముఁ బట్టుకొని వానిని జయించి యాదులోఁ దన ఋణమునకుఁ గావలసినంత ధనము తీసికొని తీర్చివేసెను.

ప్రతా—ఆతస్కరులను రాజున కేల యొప్పగించలేదు.?

భట్టా—ఉదయార్కుఁడంతటి పరిపాలనాదక్షుఁడుగాడు. ఆదొం గలనిమె పట్టి యిచ్చినచో నీవును దొంగవే యని శిక్షించును.
నాఁడరణ్యమున నిన్నుఁబట్ట వచ్చిన గూఢచారి చేసిన నేరమును గొలువులో నీవకళ విన్నవింపగా వానిని నీమెను గూడ చెఱయందుఁ బెట్టించెను అని యాకథనంతయుఁ జెప్పెను.

"ఆగూఢచారియగు వజీర్‌ఖానుఁ డేమయ్యెను?"

"వాఁడు చెఱతప్పించుకొని పద్మావతిని నఱకుటకు నాఁడామఠమునందుఁ సిద్ధమై యుండఁగా వానిని నీవు నఱికివేసితివి?"

ప్రతా—చెఱనుండి విడువబడిన సన్యాసులేమైపోయిరి?

భట్టా—తస్కరులు నీభుజము నఱికి పాఱవేసినప్పుడు సన్యాసిగడమునకు దెచ్చినవారువారే.

ప్రతా—అయ్యో? వారికి నేను కృతజ్ఞతయైనఁ దెలుపలేదే! ఆవృద్ధయోగి యెందున్నవాఁడు?

భట్టా—పుస్తకభాండాగారమునకుఁ గార్యదర్శిగా నింతకాలము ను నీ పజ్జయందే యుండియున్నాఁడు.

ప్రతాపుఁడెంతయుఁ నాశ్చర్యపడి మహానుభావులైన మీకావు వర్ణనములు నే నించుకైన గ్రహింపలేకున్నాను. ఈలోకవృత్తమంతయు

మీా కరతలమునసే యాడుచున్నది. మీా కెఱుంగరానియర్థ మేదియును లేదు. మీారు సర్వజ్ఞులును సర్వశక్తిమంతులును నైయున్నారు. అని కొనియాడెను.

భట్టా—నీ పరిజనులను నీ వేమనుకొన్ననునంతోషమే.

ప్రతా—వకుళ యెందున్నది?

భట్టా—ఉన్నది. ఒక రాజకార్యమునందే యున్నది.

ప్రతా—ఆమె పద్మావతిని విడిచివేసినదా?

భట్టా—లేదు. అమె తనబుఋణ విముక్తికొఱకు దొంగలను బట్టుకొనుటకై ప్రయత్నించుచు బహుకాలము పద్మావతి నెడబాసి యుండవలసివచ్చినది.

ప్రతా—ఇప్పుడైన గలిసికొనినదా?

భట్టా—అనంగతి నాకింకను దెలియలేదు. అని తనలోఁబద్మావతిచరిత మిప్పుడీతనితోఁ జెప్పితినేని తప్పక కార్యభంగము రాకమానదు. ఏమనిన నామె పాల్పడిన మహావిపత్తు తెలిసెనేని ఆమెపై బద్ధానురాగుఁడై యున్నసీతఁ డీకదనవ్యాపారము మానివేసి ఆమెను వెదకుటకై పరువెట్టును; కావున దానిని సాధ్యమైనంతమట్టుకు మఱిపించి మఱియొకధోరణియందుఁ బెట్టెదనుగాక. అని యాలోచించుకొనుచుండెను.

ప్రతా—ఏమి యాలోచించుచుంటివి?

భట్టా—లేవు నీకుఁ బద్మావతీసమాగమ మగునని—

ప్రతా—మన మిప్పుడుదయార్కునిపై యుద్ధమునకు దొంగచాటున బందిపోటుదొంగలవలె నేల పోవలయును? ఒకరాయబారినిఁ బంపి „రాజ్యము విడిచిపోవునో? లేక యుద్ధమునకే వచ్చునో? తెలిసికొనియెదము.”

భట్టా—వానితో నేమిరాయబారము! లేవుశస్త్రములతో నన్నిభారములు తీఱిపోవును. మనము దాడివెడలివచ్చుచున్నామని వానికిఁ

లిదివఱకే యెఱింగించి యుందురు. వాఁడును సిద్ధపఱచియే యుండును. లేకున్న నాచింతలు మనకేల? అని చెప్పెను.

ప్రతా—జటచల్లదుర్గమున నున్నసేన వచ్చికలిసికొనునట్లు మన వార్త వెళ్ళినదా?

భట్టా—వెళ్ళినది.

పందొమ్మిదవ ప్రకరణము

రణము

వర్ధమానపురదుర్గమున కుత్తరముగా నొకమైదానము కొన్ని మైళ్ళవఱకు మిట్టపల్లములులేక సమమైన ప్రదేశముగాఁ గానఁబడుచున్నది. అందు గడ్డిసహిత మంతయెత్తుగాఁ బెరుఁగక సైకతసమాకీర్ణమై విస్తారమై యెండకు మాడి వానచేఁ దడియుచున్నది. అందుఁ బూచిక లక్కడక్కడ దట్టముగా మొలచియుండుటచేఁ జీపురుఁగట్ట లమ్ముకొనువారు కొడవలితోఁ గోసికొనుట కప్పుడప్పుడు వచ్చుచుందురు. గాని యేమూలనుండి యేతోడే లెత్తుకొనిపోవునో యని భయవిహ్వలులై మూఁపుని చూడ్కు లటునిటు ద్రిప్పుచునే యుందురు. ఎవ్వరును దానినడిమిభాగమునకు సామాన్యముగాఁ బోయి యెఱుఁగరు. ఏమనిన గాలిచే నిసుకరేఁగి యెప్పటికప్పు డామార్గము కప్పడిపోవుచుండును. అట్టివార లీదుర్గశిఖరము లానవాలుపట్టుకొని వచ్చుచుందురు. దానికి రణరంగమని పేరు. ఇది చిరకాలమునుండి యుద్ధభూమిగా వచ్చుచున్నది. చోళచాళుక్యులిక్కడనే యొకప్పుడు తలపడి పోరాడిరి.

కర్ణాటక చోళులను వర్ధమానపురచోళు లోడించిన దిచ్చోటనే. ఆయానవాళ్ళింకను మాయలేదు. రక్తముకాలువలుగట్టి పాఱినవెఱియు లింకను నేర్పాటుగాఁ గనఁబడుచునే యున్నవి. ఏమాత్రము చీఁకటిపడినను బ్రజ లామైదానివైపుఁ జూచుటకుఁ గూడ భయపడుచుందురు.

అర్థనిశీథిని నేదోయొక భయానకమైన రోదనము వినిపించుచుండునని యాపురజనులు చెప్పుకొనుచుందురు. అది మనము వినలేదు. యుద్ధములందు జచ్చినవారేడ్చుచుందురని వారినమ్మకము.

ఆరణవసుంధర కింకను రక్తదాహము తీఱలేదు. ప్రతాపరుద్రుఁడు నూతనసేనాసమేతుఁడై రణభేరి చెవులుచిల్లులుపడునట్లు వాయించుచు వచ్చినిలిచెను. ఆరవము వైరికాంతల కన్నులనుండి నీళ్లను ఉదయార్కుని కన్నులనుండి నిప్పులను రాల్చుచున్నది. ఉదయార్కుని సేనావాహిను లభ్యుదయహీనులై సమరాంగణమునందు నిండుచున్నవి. బారందజీడుస్తులును నాంధ్రదేశ మహాభాగ్యమును వేనోళ్ళఁజాటుచున్నవి.

ఉభయసైన్యములవారును దమసేనల నంతర్భాగముల [illegible] దీని యందుపై నొక్కొక్కయధికారిని నేమించిరి. ఆయధికారులపై నొక్కొక్కనాయకుని నిలకొల్పిరి. సర్వసైన్యాధిపత్యము చక్రవర్తులే వహించియుండిరి. హయహేషలు మత్తకరీంద్రఘీంకారములు విన్నన మార్మ్రోగుచుండెను. అఘోటకములు రింఖాఘట్టనముచే ధూళిరేఁపి రోదసీకుహరము గప్పివేయుచున్నవి. రణదుందుభులు ఘంటికారవములు శంఖముల పూత్కారము లత్యంతమనోహరనినాద ముజ్జ్వలింపఁజేసెను. అందు వింతసొబగు లుత్పన్నమై నూతనామోదమును గలిగించుచుండెను. పదాతుల వీరశౌర్యరసోచితమైన గానములకుఁ బ్రతిధ్వనిక రక్తమును పమకోత్సాహమున నుప్పొంగుచు వీచికలుగొట్టుచు సాఁగుచుండెను. ఏలాటిభీరుఁడైనను మూర్ఛంటినైన జయింపఁగలుగుదునని కౌతుక పడుచుండెను. ఆకదనరంగ మెంతభీభత్సముగా నుండెనో యిప్పుడదియొక నాటకరంగముననుగాని యొకచిత్రపటముననుగాని వ్రాసి చూపఁజాలము. పాఠకమహాశయు లీచిత్రరచనాకౌశల మెఱుంగఁ గోరెదరేని తమమానసమునే యొకరణరంగము జేసికొని యందవిశేషమైన సైన్యమును వారియం దాంధ్రదేశీయుల పౌరుషప్రతాపము లావేశింపఁ జేసికొని మా యీకథ నాటకమాడి చూడవలయునేగాని లేఖనిమాత్ర

ము చిత్రించుటకు జంకుచున్నది. ఆవీరయోధుల క్రోధానల దందహ్య
వీక్షణములనుండి జాలురక్తమును, వారిబాణతూణీరంబులపదువును,
శస్త్రాస్త్రములు కరకమలంబులతోఁ గంపింపనేయు మెఱయు తళతళ
లును నొకయపూర్వమగు విలాసమును గలిగించుచున్నవి.

ఉభయసేనలును క్రమముగా సమీపించినవి. పోరు ప్రారంభ
మైనది. ఇరుపార్శ్వములనుండియు బాణములు వచ్చుచుండెను. అవి
శరీరములనాటి మేఁకులుదించిన ముండ్లుగవృక్షమువలెఁ దోఁచుచుఁ
డెను. రక్తములు ధారలుకట్టి పాఱుచున్నవి. అటునిటు కొంద అప్పుడే
సుమవృష్టికిఁ బ్రయాణము గ్రుచ్చుచున్నట్లు బాణములు పుంఖానుపుంఖ
ములుగా వచ్చి వక్షము సొరియుచున్నట్లు పడుచున్నవి. ప్రయోగోప
సంహారకళాకౌశలము లోపింపఁగ మహాయోధులను విడిచి కాకతీయు
లు కృపాణములు దీసి చొరబడుకొని వెళ్ళి దొమ్మియుద్ధమునకుఁ గలియఁబడిరి.
యోధుల బాణతూణీరములు నిష్ప్రయోజనములై పోయినవి. వారలును
గత్తులందీసి పోరవలసివచ్చినది. బాలవలీక సహింపరాని క్రమము రా
వడమున్నట్లు ఘోరముగాఁ బోరాడుచుండిరి. మృత్యుదేవత మహాధ్వజా
యమానముగాఁ దాండవమాడుచుండెను. వధావిధానము లత్యంతతీవ్ర
ములై పోయినవి. సూర్యునికిరణము లాయుధములందుఁ బ్రతిబింబిత
ములై ధగద్ధగితముగాఁ దోఁచి కొంతసేపటికి రక్తమిశ్రితము లగుటచే
నవి రక్తరేఖామిశ్రితములై యగ్నిహోత్రము ప్రజ్వలించునట్లు దోఁచినవి.
తెగినతునుకలను మొండెములను ద్రొక్కుకొని యొకరినొకరు హుంకరిం
చుచుఁ దమశస్త్రకళావిశారదత్వమును శాస్త్రసమ్మతముగా రిపుమస్త
కములపైఁ బ్రదర్శించుచుండిరి. ముందున్న సేనలు తెగి క్రమముగా
వాహినులు పల్చబడఁజొచ్చెను. వెనుకనుండి సేన ననేకవ్యూహముల
తో నడిపించు నాయకులు కూడ బయల్పడిరి. వారి నడిపించిన బల
మంతయు విశ్లేషముగాఁ జొచ్చెను. అప్పు డొకచోళనాయకుఁ డవత
రించి పోరి రెండుసేనలమధ్య ప్రదేశమునకు హుంకారముతో వచ్చి

"ఓ కాకతీయయోధములారా! మీయందుఁ జేవగలవాఁడని నాతో సమము
గా నిలిచి పోరాఁడుఁడు." అని రణభూమి కంపమెత్తునట్లఱచెను తో
డనే కాకతీయు. ఘాగంభీరమేఘగర్జారవ సన్నిభమగు సాహసోక్తిని విని
యాగ్రహమహోదగ్రుఁడై నిప్పులు గ్రక్కుచు వచ్చెను. చోళనాయకు
నిపై నకస్మాత్తుగాఁ గత్తి విసరెను. వాఁడతిమెలఁకువతో నది తప్పించు
కొనియెను. లేకున్న వానిచరిత్ర మంతటితో ముగియవలసినదే. వాఁ
డందులకుఁ గుపితుఁడై తనసామర్థ్యముకొలఁది గండ్రగొడ్డలి రెండుచేతు
లతో నెత్తి మోదెను. ఆదెబ్బ డాలును మాత్రము రెండుతునియలు
గాఁ జేసినది. ఇట్లిరువురును సింహములవలె పరాక్రమింపుచుఁ జాలసేపు
పోరాడిరి; కాని యిద్దఱి కిద్దఱీమువేయలేదు. ఈప్రగడము చూచుచు
నిరువాగులసేనయు నిలిచిపోయినది. చోళనాయకుని భుజముపైఁ గాక
తీయునికత్తి నాఁటెను. దానిని దీసికొనుటలో నాచంద్రహాసము రెండు
తునియలైనది. అస్త్రవిహీనుఁడైన కాకతీయునిఁ గడతేర్పవలయునని
చోళనాయకుఁడు ఖడ్గము త్రాఘ్మునఁ గాడనేసెను. ఆవేటు డాలున
నానుకొని తూలించివేసెను. ఆదెబ్బను డాలుతునిగుచ్చి కవచమును
గూడఁ ఛేదించెను. వెంటనే కాకతీయునకుఁ గత్తియును డాలును నొక
వీరయోధుఁ డందిచ్చెను. అతఁ డెవరు? ప్రతాపుఁడు.

కాకతీయుఁ డాఖడ్గము నెత్తి చోళునిపై నొక్క [illegible] వ్రేటు
వేసెను. దానిచే వానితల పగిలిపోయినది. కాకతీయుని వక్షమునందుఁ
జోళుఁడు ఖడ్గముతోఁ బొడిచెను. అవి రెండును నేకకాలమందు జరి
గినవి. ఇద్దఱును నేలగూలిరి. వారిప్రాణములు సరిగా సూర్యుని భేదిం
చుకొని స్వర్గము జేరినవి. రంభాసమాగమమునకు ముష్టియుద్ధము
వచ్చెనేని దానితో యుద్ధలక్షణము లన్నియును బూర్తి కాఁగలవు.

ఇరువంకల గ్రొత్తనాయకు లేర్పడిరి. సేన సమూహ [illegible]
డీకొలిపి పూనికతో ఘోరయుద్ధము సాగింపఁ బురికొల్పుచుండిరి. ఎన్ని
యో తలలు బంతులవలె నెగురుచున్నవి. నాళములనుండి రక్తము చి

మెృనగొట్టమునుండి విసురుగా వచ్చుచున్నట్లుండెను. అది చూచిన కొలఁదిని సేన కుత్సాహము మెండగుచున్నది. ముందుముందునకుఁ బోయి ప్రాణము లర్పించుచుండిరి. ఇందెవ్వరయిన స్వార్థ మభిలషించినవార లున్నారా ? లేరు. ప్రభువిశ్వాసమే యీమహాసాహసమునకుఁ గారణము.

ఆహా ! వారిహృదయములు ధైర్యయుతములైన నైనను నెంత కఠినములైనవి ? పౌరుషవంతము లైనను యెంతకృపావిహీనములైనవి ! పరమేశ్వరుఁ డవి ఱాతితోఁ జేసియుండును. వానియం దున్నరక్తము తెల్లనిదై యుండును. లేనిచో నిట్టికఱకుటమ్ముల నీటెమొనల రాపాడ మేటిమగలై పోరాడి భారతవర్షపుణ్యభూమిని రక్తపాతముచే ముంచి వేయుచున్నారు. ఇది యెవరికి శక్యము !

ఆవీరు లొకరినొకరు వెన్నుదీయక నిలిచియే పోరుచుండిరి. రణ దుందుభివింతవింతలగు సంగీతములతో మ్రోగుచునే యున్నది. ఆమహర నినాదమునకు మముఱ బిబంటు బంటును రథికుఁడు రథికుని నాశ్వికు డాశ్వికు నెగలియడఁబడి శంఖములు పూరించుచు సింహనాదములు సేయుచు బాహులతేఁట వదలున్నట్లు తెప్పగ సంగ్రామ మను నాటకరంగమున రథ తురంగమదేహంబులపై జాలుమతి సువర్ణమయంబగు నంబారీలను తెరలుగట్టి సేనలను పాత్రలు తమశస్త్రాస్త్రవిద్యానైపుణ్యమును బ్రదర్శింపుచుండిరి. వైరికఠలుంఠనపుకారకంబుల నెత్తుటెత్తి పగతుర శిరములపై విసరుచు నొకరినొకరు పొరిగొనుచుండిరి. ఈమహాహవము దినమెల్లయుఁ జూచి సూర్యుఁడు గ్రుంకిపోయెను. తేజస్సంధకారములోఁ బడిపోయినది. జయ మెవ్వరికిని రాలేదు. ఉభయులకు వలసినంత సేన యున్నది. రాత్రి యను మహాయోధుఁడు మధ్యవర్తియై యిరువాగులవారిని పరస్పరము విడఁదీసి వేఱు చేసెను. అప్పటి కందఱ కాయాసము వచ్చినది. ఉభయసేనానాయకులును రణమాహాఁటికి నిలువుచేసిరి.

ఇరువదవ ప్రకరణము



ఆలోచనము.

ఆరాత్రి వెన్నెల తీర్చి కాయుచున్నది. పిండి యారఁబోసినట్లు లెడారి యంతయు మనోహరముగాఁ గానఁబడుచుండెను. నక్కలు మెండుగాఁ గూయుచు శ్రవణపీడన మొనరించుచున్నవి. వెన్నెలపులుఁగు లున్నతరుషండములపై నుండి గూండ్లపై కెగసి కిచకిచ లాడుచు రొదలు సేయుచుండెను. చల్లని పవనములు వీఁచుచు నానందమును వెలార్చుచున్నవి. తీతువొకటి కూయుచు భూనభోంతరాళమునఁ బరిభ్రమించుచున్నది.

చాలమంది సైనికులు దేవాలయమునకుఁ బోయి జయసంప్రాప్తికై తమతమయిష్టదేవతలను బ్రార్థించుచు నర్చింపుచుండిరి. కొందఱు గ్రామదేవతల నారాధించుచుండిరి. కొందఱు భారతభీష్మద్రోణ పర్వములు చదివి రణనీతియుఁ గదనకోలాహలంబులును, ఆవీరపాండవ నిరర్గళానర్గళభుజబలపరాక్రమంబులఁ దిలకించుచు నానందము నుప్పొంగి తమతోడి వారలకుఁ బ్రబోధింపుచుండిరి. కొన్నిచోట్ల భజనలు కొన్నిచోట్ల శౌర్యధైర్యోద్బోధకములైన గానములు చెలఁగె. ఫెల్లున దీపములతోఁ బ్రకాశించెను. దూరమునుండి చూచిన నాప్రదేశ మంతయు వేడుకలతో నిండిన పెండ్లిపందిరివలె సొంపారుచుండెను.

ఉదయార్కుఁ డప్పుడు కోటలోపలనే యున్నాఁడు. సౌధమున కెదురుగా నొకపెద్దగుడారము వేయఁబడియున్నది. దానిచుట్టు నందఱు భటులు పిచ్చుకత్తులతోఁ గావలి కాయుచున్నారు. అం దెన్నియో కుర్చీలు వేసియున్నవి. వానిమధ్య జల్తారుపనిచేసి ముఖమలుగలేపుతో విరాజిల్లుచున్న కుర్చీయొకటి యున్నది. అందు దుదయార్కుఁడు గూర్చుండెను. వాని కభిముఖముగా యుద్ధాంగమంత్రులు, మంత్రులు, సేనానాయకులు తీర్చి కూర్చుండిరి. దీపము లత్యంతస్ఫుటముగాఁ వెన్నెలను మించి విరాజిల్లుచున్నవి. ఉదయార్కుఁడు మంత్రిగుయ

సిద్ధార్థునితో నేటియుద్ధమున నెవరిసేన యెంత తెగినది? అని యడిగెను.

సిద్ధా—ఇరువురు సమానమైనవారు గదా ! ఎవరిసేన యెంత తెగిన నేమయ్యెను. వారును వీరును గొంత హెచ్చుతగ్గుగా మడిసిరి.

ఉద—ఇప్పటికి మననేం నేంగ్రామరంగమునఁ గొంతవచ్చి యుద్ధము చేయుచున్నది ?

సిద్ధా—ఈవేళ సమరము ప్రారంభమగునప్పటికి రెండులక్షల యిరువదివేలసైన్యము గలదు. ఇప్పు డేఁబదివేల సైన్యము వచ్చి కలిసినది. ఇంకను సరిహద్దులయందు వలసినంత సైన్యమున్నది. అది గాక దేశమంతయు మన సేనయే,

ఉద—అగును. కాకతీయు లెందఱున్నారు ?

సిద్ధా—డెబ్బదివేలని తెలిసినది.

ఉద—అం దీవేళ సగము సంహారమైపోయి యుండును.

సిద్ధా—అయవస్థ చోళులకే పట్టినది.

ఉద—(ఆశ్చర్యమున ముడివడిన లలాటముతో భ్రూయుగము పైకెఁ బెట్టి)యేమీ ! కాకతీయాధను లెవ్వరును దెగ లేదా !

సిద్ధా—తెగ కేమి ? మనయేఁబది వేల సైన్యమునకును వారైదు వేలు. అందులోఁ గొందఱు గాయములకుమాత్రమే లోఁబడినవారు. మన కట్టివా రొకరిద్ద ఱున్నారు.

ఉద—అది యెట్లు జరగినది ?

సిద్ధా—కాకతీయులు సమరవిద్య బహుకాలమునుండి యభ్యసించి యున్న వారికెప్పు డేతీరున పోరాడవలయునో తెలియును. వారు దళవిభాగము లెంతయుఁ బొందికగా నమకూర్చిరి. వ్యూహనిర్మాణము గూడ విన్నాణముగనే యున్నది. మనసైన్యమును గొన్నివ్యూహములు పన్నినది; గాని రణశూరుడైన సిద్ధుఁడు పోయినప్పటినుండియుఁ దగిన సేనానాయకుఁడు మనకు దొరకలేదు. కాకతీయులు మంచి జవనసత్వమున నున్నారు. ప్రతివారును గవచధారులు. మనసైనికులలో నొక్కఁ

నికి గవచములేదు. వారు కొంతసేపు బాణములతోఁ బోరాడి కృపాణ హస్తులై చొరఁబడి చాలమందిని చూఱఁగొనిరి. మనబలమున కంత పాండిత్యము లేకపోయినది.

ఉద—ఇప్పుడు విశేషనష్టము మనకే యున్నదా ?

సిద్ధా—తలవంచి „అవును'' అని చెప్పెను.

ఉద—సరే ! పోనిమ్ము. తఱుగుట పెరుగుటకొఱకే గావున నిప్పుడు మనకు నష్ట మాపాదించినను జయమువాత్రము మనకే సమకూడును పరిశ్రమతోఁగాక యెవ్వరికిని [illegible]

సిద్ధా—మన కింకను సేనకావలసి యుండునేమో

ఉద—ఉన్న సేనయంతయు వచ్చుట కేర్పాటు చేయుము.

సిద్ధా—అటులైన సరిహద్దులయం దెవ్వ రుండెదరు ?

ఉద—ఈనగ్రామాంతరములయందలి [illegible] సంపాదించవచ్చును. ఇప్పుడు మనయొద్దలక్షలసైన్య [illegible] కాకతీయులు ఎవరి కై[illegible] లర్పించెదరు. [illegible] నీపోరు నివారణము కాఁగలదు.

సిద్ధా—సరే !

ఉద—ప్రస్తుతము బందిగములు దిట్టము చేయవలయును. ఏమనిన మనచేఁ జెఱఁబడెడు కాకతీయులఁ గఠినమైన వరకమునకుఁ బాలుసేయవలయును. రిపులు దొఱికినప్పుడు దూరకొనరాదు.

సిద్ధా—అంతయోగము పట్టవలయును గదా ? అని యేమో చెప్పఁబోవుచుండెను. అందొకనాయకుఁడు లేచి,

నాయ—మహారాజా ! ఇప్పుడు కాకతీయప్రతాపునితో వచ్చినవారెల్లరు వానిస్వదేశసైన్యముగాఁ దలపోయుచున్నారు గాఁబోలును. వానిసేన యిం దిరువదివేలకన్న నధికముగా లేదు.

ఉద—తక్కినవా రెవ్వరు ?

నాయ—సన్యాసిగడమున దాఁగియున్న యురాజులు.

ఉద—హారింబఱు చెఱియందు సంహరింపఁబడ లేదా?

నాయ—వా రమాయకులైన ఋషులు. బహుమాయలు నే ర్చిన వీరిందుం దొక్కఁడును మనకుఁ జిక్కలేదు.

ఉద—సరే! ఇప్పుడయినఁ జిక్కరిగదా!

నాయ—జయము చేకూఱవలదా?

ఉద—దేవిని నమ్మియుందుము. అన్నిజయము లామెయే సమ కూర్చును.

ఇ రు వ ది యా ఱ వ ప్ర క ర ణ ము

దేవతాప్రసన్నము.

పరితాపుఁడు వాని సైనికులను కూర్చి మన కేమియుఁ దెలియ దు. యుద్ధ మాఁగిపోవుట చేతనే వారందఱు శిబిరములలోనికి వెళ్లిపో యిరి. అందుండి చిన్నపాటిమాత్రము వినిపించుచుండెను. అది యెవ రిదో యదియును మనకుఁ దెలియదు. రాత్రి రెండుజాములు గడచి పోయినవి. దీపములు వెలవెలబోవుచుండెను. పెద్దపెద్దకోటలయందుఁ గుక్క టములు మేల్కొలుపులు సేయుచున్నవి. అవి సామోన్ముఖము వినునో మానునోగాని విశ్రాంతముబొంది యున్నవారికి కదలించుచుండెనో యున్నవి. చచ్చినవారి యొక్కయు నలసియుండువారి కన్నుపొరలు నుండెను శవములను నన్నముగాఁ బనికున్నమృతుదేహము లెవెఱుపు పిశాచముల కింపు ప్ర బలన్నమగుచుండెను.

ఇరువంకల సేనానాయకులును సమరసన్నాహములు కావలసినదని సింగిణులు పూరించిరి. సేనలు క్రమముగా యుద్ధభూమి నాక్రమించు కొనుచున్నవి. యుద్ధోచితరీతిని వ్యూహములు దళనాయకులు దమతమ స్థానములందు వరుసనమర్చి నిలిచియుండిరి. కొంతసేపటి కాప్రదేశమంత యు సేనచే నిండి క్రిక్కిఱిసి పోయినది. నిన్నఁటికన్న నేఁడు పటికి వఱ

ద వచ్చినట్లు బల మధికమైనది. పెద్దపెట్టున వాద్యఘోషములు విజృం
భించెను. సేనబెదరుదీఱి నిలిచియున్నది. మేళ్వాటుఁడను చోళనాయకుఁ
డు భయసేనామధ్యరంగమునకు వచ్చి జ్యానాదము సేయుచు నాతోఁ
బోరాఁడగలదండి వీరుఁ డిందెవ్వఁడైన నున్నాఁడా ! యని యెలుగెత్తి
యార్చెను. ఆధ్వని రణభూమియం దన్నివైపుల వినిపించినది. తోడనే
కాకతీయులందొకఁ డశ్వారూఢుఁడై బాణ మెక్కువెట్టుకొని వచ్చెను.
జ్యానాదములు వాగ్వివాదములు మాని శరసంధాన మోక్షణములను
మొదలిడిరి. ఎవరెవరి సమానులతో వారిట్లు యంతటఁ బోరుట కుప
క్రమించిరి. శరములు వర్షములవలెఁ గురియుచున్నవి. ఎవరెన్ని నారా
చములెవరిపై విడుచుచున్నారో తెలియుట కవకాశములేదు. కొంత
సేపటికి యిరువురును గలియఁబడి ఖడ్గముచే నొకరినొకరు మోదుకొనుచుం
డిరి. మేల్వాటునితల కిటుక్కునఁ దెగి నేలరాలిపోయెను. చోళులకావేశము
వచ్చినది, ఒక్కపారిగాఁ గత్తులదూసి కాకతీయుల హతమార్చుటకై
చొరుచుకొని వచ్చిరి. కాకతీయులును మెలఁకువ గలిగి వారిశస్త్రప్ర
యోగము లాఁచికొని యెదురుతిరిగి సంకుల సమరమునకుఁ గడఁగిరి.
ఉభయసేనలకును వెనుకనుండి యుత్సాహములు గల్పించుచు దండనా
యకులు తిరుగుచుండిరి. సేనవిస్తారముగాఁ దెగి నేలఁగూలి పోవుచు
ది. ఉదయార్కుఁడు వైభవోన్నతుఁడై యేనుఁగ నెక్కివచ్చెను. ప్రతా
పుఁడశ్వారూఢుఁడై ప్రళయకాల మార్తాండుని తెఱంగున నెసఁగెను.
ఒకింతసేపులో జయాపజయములు తేలునని యనుకొనుచుండిరి. రక్త
ము కాలువలుగట్టి పాఱుచున్నది. పలలఖండములకై గద్దలు ఱెక్కలు
విప్పి యెగుర్చుచున్నవి. అని యాకాశమును బ్రతిసేయుచు రాట[illegible]
దిలివరి నెనయుచున్నవి. సైనికులకు నూతనశక్తి యుదయించినది. ఏను
గులతోనిండిన వ్యూహములు పీనుఁగులై పోవుచుండెను. ప్రతాపుని
సేన చోళసేన నుగ్గుమాడుచు నగరమువఱకుఁ జొరుచుకొని పోయిరి;
గాని స్వల్పసంఖ్యాకులైన తాము క్రమముగా సన్నగిలుచున్నందునఁ

ప్రతాపుఁ డొకింత యధైర్యపడియెను; గాని మిగిలిన సైన్య మల్పము గాఁ గనుపించుచున్నను నిర్భయయోధములు మదుఁగులోఁ జొచ్చి కలఁచుచు: గల్హారములను బెకలించునట్లు వైరిగాత్రములనుండి మస్తకములు వేనవేలు త్రుంచుచుఁ బోవుచుండెను. వానికింకను బౌరుషోత్సాహ మినుమడించునట్లు ప్రతాపుఁడు జ్యానాదము సేయుచుండె. ఉదయార్కునియాశాలతాంకురము తునిగిపోయినది. వానివదనము రాహుగ్రస్తచంద్రరేఖవలె వెలవెలఁబోయెను. కొంతసేపటి కాతఁ డాగ్రహముండఁ బట్టరాక క్రోధాకృష్టహృదయుఁడై స్వయముగా యుద్ధమునకు డీకొనియెను. ప్రతాపుఁడును కౌంతేయార్జునునివలె విల్లెక్కుపెట్టి వచ్చి వానిని దాఁకెను. ఇరువురును శరములు సారించి శరసంధానోపసంహారములచేతఁ దమ ధనుర్విద్యాపాండిత్యమును జూపుచు నతిక్రమించిరి. ఉదయార్కుఁ డొకసింహనాదము చేసి ,,మోసకాంతీయుఁడా ! దీనితో మడిసితివి చూడుము.'' అని యొక నారాచమును బంపెను. ప్రతాపుఁ డది గాచుకొని ,,ఓరీ! పాపాత్ముఁడా ! చూడుమిదే నీశిరము ద్రెళ్ళనేయుచున్నాను.'' అని యొక వాడిశిలీముఖమును బంపెను. ఉదయార్కుఁ డది యవలీలఁగఁ దప్పించుకొని,

,,పాడుఁబోతా ! నీమగఁటిమి తెలిసినది. నీవాయుద్ధాయము చెల్లియేనా మూలఁ బడితివి. ఇంక నిన్నుఁ ద్రినేత్రుఁడైనను రక్షింపలేఁడు.

,,ఓరీ ! దుర్మార్గుఁడా ! సాధువులైన జడవాదులను జంపినట్లను కొంటివి గాఁబోలును? ఆపాపఫల మిప్పుడే యనుభవింపనున్నావు. నీవు బాణపథమునకుఁ దప్పి యెక్కడికిఁ బోయెదవో చూచెదగాక.''

,,ధనుర్జ్యాకిణాంకములచేత మహాశౌర్యమును బ్రకటించు వాఁడో నీవు మంతనము బాహుమంటివి గాఁబోలును. తొందరపడకుము. నిన్నిప్పుడే యమసదనమునకు బంపుచున్నాను.''

,, దురాత్ముఁడా ! నీవల్లన నేమగును ? భారతపుణ్యభూమికి నీవు మహాకళంకమును దెచ్చితివి. నీదేశ మంతయు క్షోభించుచున్నది. దేశీయుల జీవితసర్వస్వమును బలిమిని గ్రహించితివి. అనదలరక్తముచేత

స్నానమాడుచున్న నీమోము పీనుఁగువలె మసిపాఱికి యున్నది. పాప
ముచేత దూషింపఁబడిన నీవంధపాత్రుఁడవై యున్నావు. నీపాపము
నిన్నధోగతికిఁ దెచ్చినది. జ్వరితునకు నిద్రాశక్తివలెఁ బాపాత్ముఁడైన
నీకుఁ బాపాసక్తి దినదిన మభివృద్ధి యగుచున్నది. నీవిట్లేలబ్రతికి
యుంటివి ? నీచావును భూలోకవాసులు కోరుచున్నారు. దివియందు
నీచే నిష్కారణము సంహరింపఁబడిన వారిరక్తము నీరక్తము నపేక్షించు
చు ఘోషించుచున్నది. నీవీశ్వరరాజ్యమున నింతలు మహాపాపములు
చేసి తప్పిపోయెదననుకొంటివా ? నీవు నాముందర పెనుభూతమువలె
నున్నావు. పాపాత్ముఁడా ! కల్యాణపురవాసుల నేలచంపితివి ? ఆమ్మ
త్యావు నేఁడు నీతలపైకి వచ్చినది. సాధువు లిచ్చినశాపము లూరకేపో
వు." అని పలుకు శిలీముఖసన్నిభమైన ప్రతాపునివాక్యము లాతనిహృ
దయము నేమియుఁ గరగింపలేదు. అది వజ్రముకంటెఁ గఠినమైనది.
ప్రతాపుఁడును నెఱుఁగఁడు. అట్లెఱింగినచో నీయుపదేశవాక్యము లేల
పలుకును ? వీని కాతఁడు లక్ష్యపెట్టునా ? అట్లు వినువారు వేఱు. ఈ
తఁడు వేఱు. నిప్పపట్టితమునకైనఁ గనికరమున్నదిగాని యీతనియం
దామాట లేదు. ఇంతలో నుదయార్కునకు సమరమువలనఁ గలిగిన
శ్రమ ముపశమించెను. కుబుసము విడిచిన సర్పమువలె నక్కి "ఈదీర్ఘో
పవాసమువలన మిగుల డస్సితివి గాఁబోలును." అని పరిహసించుచు
"దాహము కావలయునా ?" అని యడిగెను. ప్రతాపుఁ డందుకుఁ గ్రుద్ధుఁ
డై "శాంతించుము." అని వింటబాణము సంధించెను. ఉదయార్కు
నకు వాని వైఖరిచూడ గుండెలు కంపించినవి. అది యాతని కస్వభావ
మైన పరిణామము. అట్లదివఱ కెప్పుడుఁ దెలియఁడు. ఎంతకెంతవచ్చినను
పాపము వంచకపోదు. పాప మాచరించువానికి నిజమైన పౌరుష ముం
డదు. త్రాగినవాని సాహసమువలెఁ గృత్రిమమైనది.

ఉదయార్కుఁ డాయుత్తరక్షణముననే తేఱుకొనియెను. ప్రతా
పుఁడు సంధించినబాణమును నుపసంహరించుటకై తానును విల్లెత్తెను.

ప్రతాపుని బాణము వింటిని విడిచి నిప్పులు గ్రక్కుచు వచ్చుచున్నది. ఉదయార్కుని గుఱి యేనుఁగు కదలుటచేఁ దప్పిపోయినది. మావటివానికిఁ దగిలి వానిని నేలఁగూల్చెను. ఆస్థానము రెండవవాఁ డాక్రమించకుండఁ బ్రతాపుని సైనికులు వచ్చినవాని నెల్లఁ బొడుచుచుండిరి. ప్రతాపుఁడు బాణముపై బాణము విసరుచుండెను. ఉదయార్కుఁ డన్నిటిని దప్పించుకొని యేనుఁగును స్వయముగా నడిపింపవలసి వచ్చినది. ప్రతాపుని బాణమునకు నేనుఁగుతొండము తెగిపోయెను. అప్పు డుదయార్కునిపైఁ బ్రళయమోద ముప్పునది. ఎటు చూచినను దనసేనానాయకులు తన్ను దెగింపతెలలోఁ జూచుచున్నారు. ఇప్పు డెవ్వరును దోడు వచ్చువారె లేరు. ఖానాడి మాటకుఁ దాను పాడినపాటకుఁ దాళము వేయువా రిప్పుడు ప్రేక్షకస్థాన మలంకరించిరి. అంతట బాధను సహింపలేక వాఁ డెక్కిన పెద్దయేనుఁగు కొండవలెఁ బడిపోయెను. అసహాయుఁడైన వాఁడు తన్నింకఁ గొండదేవత తప్ప నొం డెవ్వఁడును రక్షింపలేఁడని కృతనిశ్చయుఁడై యుండెను. ప్రతాపుఁ డెడతెఱపిలేకుండ నాశుగమ్ముల వానిని గ్రుమ్మరించెను. ఉదయార్కుఁ డెప్పటికప్పు డవి దునుమాడుచు నిట్లనియెను.

"ప్రతాపుఁడా! నీవు ధర్మయుద్ధ తత్పరుఁడవఁట గదా?"

"ఇప్పు డేమి?"

"నీవు గుఱ్ఱము నెక్కి యున్నావు. నే నసహాయుఁడనై నేలనున్నాను. నీవును నాసమానముగా నిలిచి పోరాడుట యుచితము."

"ఈయుచితపరిజ్ఞాన మిదివఱ కేమైనది? నీయొడ లిప్పుడు నొచ్చినది గాఁబోలును. ఇప్పుడైన నీపాపముల నొక్కసారి తలపోసి పశ్చాత్తాపపడుము."

ఆమాటల కుదయార్కున కాగ్రహము వచ్చి "నీ వప్పుడే నన్ను గెలిచితి ననుకొనుచుంటివి గాఁబోలును. అట్టి మిథ్యామనోభ్రాంతిని విడిచికొనుము. నాసైన్య మింతగాదు అంతయు నశించినను నాకోట

మిరాదు. నీకు జయము రానేరదు.

ప్రతా—ఇప్పుడు నీవోడలేదా !

ఉద—లేదు. నాయుపాసించు కొండదేవత యున్నంతవఱకు నా కపజయము లేదు. ఇదిగో యామె వచ్చుచున్నది. నిన్ను నీసైన్యమును నొక్కకబళముగా మ్రింగివేయును ఆమె మహాద్భుతమైన శక్తి గలది. నాయావజ్జీవము నామెకొఱకు ధారవోసితిని. తుదకు నాప్రాణతుల్యమైన పుత్రికనుగూడ నామెయే యాచించినది నాకిట్టి దురవస్థ వచ్చినప్పు డామె సహింపదు వచ్చివేయును. చూడుము. మీయందఱు నా యుపాయములు లేకుండ నశించిపోవుదురు. అని తల పైకెత్తి "ఓ దేవి రమ్ము." అని యొక పెద్దకేక పఱచెను.

ప్రతా—ఓరీ ! మూర్ఖుడా ! మహాపాపాత్ముఁడవైన నిన్నే దేవి వచ్చి రక్షించునుగా ?

ఉద—దేవిసిమాత్రము నీవు తూలనాడవలదు. ఆమె నాకిట్లు చెప్పి నేనేమిచేసినను నామె యిష్టముపైఁ జేయుచున్నాను.

ప్ర—ఈయుద్ధ మెవరు చేయుమనిరి ?

ఉద—ఆమెయే.

ప్ర—నీకేరూపమున వచ్చి చెప్పినది.

ఉద—పకుళ యను పరిచారికపై వాలి చెప్పినది.

ప్రతా—ఎప్పుడు ?

ఉద— గడచిన రాత్రి.

ప్రతా—పకుళయే కల్పించి చెప్పఁగూడదా ?

ఉద—మనుష్యుల కాగతానాగతజ్ఞానముండదు. దేవతలకుమాత్రమే యుండును. పకుళాముఖమునఁ గొండదేత యెన్నియో భవిష్యద్విషయములు చెప్పుచున్నది. అందు నిన్నామెతప్పక మ్రింగివేయుదునని శపథముచేసినది. అది తప్పదు. అమోఘము. చూడుము. ఇప్పుడే వచ్చివేయును. అని ఖండితముగాఁ బలికి యిటునటు చూచుచుండెను.

ఉదయార్కుఁడు విరోధియైన ప్రతాపునితో నింతసేపు శాంతవచనములతో మాటలాడుచున్న దెందులకనినఁ గొండదేవత యింతలో వచ్చివేయుననియు నంతవఱకు మాటలలో జరుపవలయుననియు వాని యాశయము. వాఁడిటువలె చూచుచున్నను నేజాడయుఁ గాన్పించలేదు. అది చూచి ప్రతాపుఁడు,

"ఏమి చూచుచున్నావు? తెగి పడియున్న నీవంటి దుర్మార్గులైన నీసహచరు లెవ్వరైనఁ దోడువత్తురని నిరీక్షించుచుంటివా? వారు నీకు యమలోకమువఱకుఁ దోడువచ్చెదరు." అని వానిని బంధించుటకు సంజ్ఞ చేసెను. ఉదయార్కుఁడది గ్రహించి యొక దాఁటున దూరముగా నిలువంబడియెను. దేవి వచ్చుట కింకను నాలస్యమున్నదనియు నిం కిటుపై సూర్యుఁ గొన్నఁ దన్ను నిర్బంధించెదరనియు వాని కొకింత జంకుగలిగినది. ప్రతాపుఁడు వానిపై మఱియొక బాణము వదలెను. మరల యుద్ధము ప్రారంభమైనది. ప్రతాపుఁడు గుఱ్ఱమును దిగి కలియబడెను. ఇప్పుడిర్వురు గదాయుద్ధమునకు దొరకొనిరి. ఉదయార్కుని గదా ఘాతమునఁ బ్రతాపుని తలపై కెగిరిపోయినది. రణరంగమునఁ బెద్దఘోష ముత్పన్నమైనది. రణమును ద్రుంచి వేసినట్లాగిపోయినది. ఉదయార్కుని సైనికులు జయజయధ్వనులు సేయుచుఁ జెలరేఁగుచుండిరి. సూర్యుఁడప్పుడస్తగిరి శిఖరమునం దడుగు మోపెను. సంధ్యారాగము లీ క్రొన్నెత్తుటితోఁ గలిసి మఱింత యెఱ్ఱగాఁ బ్రకాశించుచున్నవి. రణదుందుభి యాఁగిపోయినది. ఉదయార్కుఁడు.

"ఓ దేవీ! కొండదేవతా! రక్షింపుము. రక్షింపుము." అని ఘుణిల్లున నఱచెను. ఆధ్వనికి భూనభోంతరాళములు బ్రద్దలై పోయినవి. అది యేమని యిరుతెగలవారును జూచుటకుఁ బరువెత్తి వచ్చిరి. వారవ్వాడేమి చూచుచున్నారు? ప్రతాపుఁడుదయార్కుని రొమ్ముపైఁ గూర్చుండి బాకుతోఁ బొడుచుటకుఁ జెయ్యి యెత్తియుండెను. ఆచద్ధిమునే సైనికు లాశ్చర్యదృష్టి నవలోకింపుచున్నారు. ఇందాఁక నుద

యార్యుని దెబ్బ ప్రతాపుని శిరోవేష్టమును మాత్రమే తూలించినది. ఆప్పపాటులో నుదయార్యుఁడు తన పాపఫలము ననుభవింప నరకలోకమునకుఁ బోవ నున్నాఁడు. ఆదీపము నార్పివేయుటకు గాలి దాని కొడిని నేలకు వంచివేసెను. దానియందు ధ్వన్యనుకరణ ముత్పన్నమైనది. అప్పుడే వాఁడు తన భ్రాంతి రూపకమైన కొండదేవతను గూర్చి కడసారియఁ బలికెను. ఇదివఱ కెప్పుఁ డామె కనుపించక పోయినను నేఁడు విధిగా నమ్మ్యాని మనస్సును లగ్నము చేసి యున్నాఁడు. అంతట నొక దివ్యమంగళస్వరూపిణియైన దేవి మూర్తి ప్రసన్నమైనది. దీని కంతకు నొక నిమిషమైనఁ బట్టలేదు. ఆమెను జూచి ప్రతాపుఁడు బాకు పాఱవేసి యుదయార్యునిపై నుండి లేచి నిలువఁబడెను. ఉదయార్యుఁడు సరుదుకొని లేచి చేతులు ముకుళించి ఓ కొండదేవతా! నీకిదే జోహారు.

ఇ రు వ ది రెం డ వ ప్ర క ర ణ ము

దు ర్గ ప్ర వే శ ము

ఈరణరంగమున వచ్చి ప్రసన్నమైనది పద్మావతి. గడచిన రాత్రియే వకుళతోఁ బురము ప్రవేశించినది. ఉదయార్యున కగపడ కయే తల్లియొద్దకు వెళ్లెను. ఆనాఁ డుదయార్యుఁడు రణమునుండివచ్చి రాణివాసమునకు రాక దేవతాపూజయందు గడపివేసెను. వకుళ మాత్రము పూజామందిరమునఁ బ్రవేశించి తేపునీరు జలము నొసంగదనని

దేవి చెప్పినట్లు చెప్పి వానికిఁ గొండంత నమ్మకము పుట్టించెను. తరు
వాతఁ బ్రతాపునియొద్దకుఁ బోయి హాయిగాఁ బాడుచుఁ గాలము గడ
పెను. అదియే ప్రతాపుని గుడారమునుండి రాత్రివచ్చిన సన్నని పాట
యొక్కధ్వని. పద్మావతి ఉదయార్కునిఁ బ్రతాపుఁడు సంహరించిన
యెడలఁ దనను బ్రతాపునకిచ్చి కన్యాదాతయై పెండ్లి చేసి తన వ్రతమును
గాపాడువాఁ డుండఁడని వారించుటకై వచ్చెను. ప్రతాపున కిదివఱకు
వకుళ యీసంగతి చెప్పియే యున్నది. ఉదయార్కుఁ డామెను బుత్రి
కా రూపధారిణియైన దేవతయని బహుభంగుల వినుతించెను. ఏమనినఁ
పద్మావతి కొండదేవత నర్చింపఁబోయి యామెయందుఁ గలిసిపోయినద
నుమాట యందు నాతనికున్న నమ్మిక పోలేదు. కొండదేవత నేఁడారూ
పమున నవతరించినదని తనకింకఁ జావులేదని నిశ్చయించుకొనియెను. దేవి
వాక్యములం దాతనివిశ్వాస మినుమడించినది. అప్పుడు పద్మావతి వాని
మనోనిశ్చయమును గ్రహించి ,,ఉభయపక్షములవారును యుద్ధమాపివే
సి సఖ్యమును బడయవలయును. వకుళ చెప్పినట్లు నడవవలయును. నావెం
ట నెవ్వరును రావలదు.'' అని పద్మావతి యింటికి వెళ్ళిపోయెను. దేవి
వెడలిన మార్గమవలోకింపరాదని యుదయార్కుఁ డావంకఁ జూడలేదు.
ఆమె యంతర్ధానమైనదని వాఁడనుకొనియెను. అప్పుడు ప్రతాపునితో

,,దేవియం దివ్యమైన నీకు నమ్మకము వచ్చినదా?'' అని యడిగెను.

,,వచ్చినది.''

,,ఆమె సర్వశక్తిమంతురాలనియు నాగతానాగతవేదియనియు నీవు
విశ్వసించెదవుగదా?''

,,అగును.''

,,ఆమె యుపదేశమును నీవు వింటివిగదా?''

,,వింటిని.''

,,మనలను సఖ్యపడవలసినదని యాజ్ఞాపించినది. కావున నీవు
నీదేశమునకుఁ మరలి పొమ్ము. నీజోలికి నేనురాను.''

„నీరాజ్యము నేను గెలిచితిని. ఇదియేల విడిచి వెళ్ళెదను.

„అట్లు వెళ్ళక యతిక్రమించినచో నిన్ను నీసేనను దేవి మ్రింగి వేయును.”

సరే! దేవినాయెదుట వకుళ చెప్పినట్లు వినుమనియెను. కాని నీవు చెప్పినట్లు వినుట కనుజ్ఞ నియ్యలేదు.”

„సరే. వకుళయొద్దనే మనము పరిష్కరించు కొనియెదము. నీపరిచారమును నీవు పంపివేసి నాకోటలోనికి వచ్చెదవా?” అని తాను ముందువెళ్ళిపోయెను.

ప్రతాపుఁడు తనసేనను శిబిరములకుఁ బంపివేసి గురుబట్టారకుని వెంటఁదీసికొని మఱునాఁడు బయలుదేఱి యుదయార్కుని కోటలోనికి వెళ్ళెను. కోట ద్వారస్థలము కంటె నధికరమణీయముగా నలంకరింపఁబడి యున్నది. యుద్ధము జరుగుచున్నట్లుండవలసిన లక్షణములం జేనియు నగుపడుటలేదు, పెద్దపెద్దపందిళులనలంకరించిన మసలందులు సుఖములు ఫరషులు దీపముల కాంతిని మిక్కిలి విరాజమానముగానున్నవి. ప్రతాపుఁడందులోఁ బ్రవేశింపఁగనే వానికి గైవారములు సేయువారును లాజలు జల్లువారును తొలుత నెదురైరి. వారివెనుక సుందరనారీమణులు కర్పూరహారతులు పట్టి ప్రతాపుని కీర్తిప్రతాపములు గానముసేయుచుండిరి. ప్రతాపునకప్పుడు పట్టలేని యానంద ముప్పతిల్లినది. ఒక[illegible] నవానిని బిలిచి లోనికిఁ దీసుకొని వెళ్ళెను. ఇప్పుడు ప్రతాపుఁడంతఃపురమున నొక గదియందు సోఫాపైఁ గూర్చుండెను. వానికెదురుగా నొక కాండపట మున్నది. అందులోనుండి యొక స్త్రీస్వరముతో „మహారాజునకు స్వాగతము.” అని వినవచ్చినది.

ప్రతాపుఁడు—పట్టమహిషికి నమస్కారము. అని వినయపూర్వకముగాఁ జెప్పెను, వారిద్దఱీక్రిందివిధమున మాట్లాడుకొనిరి.

పట్ట—పద్మావతికిఁ బాణిదానము చేసి మాకుఁ గన్యాదానఫలము నొసంగనున్న నీమేలు మే మెన్నఁడును మఱవఁజాలము.

ప్రితా—అర్థులను రక్షించుట మనుష్యధర్మములందుఁ బ్రధానమైనది. అదిగాక పద్మావతిని రక్షించినది వకుళ.

పద్మ—వకుళయొక్క ఋణము మే మెన్నిజన్మములకైనఁ దీర్చుకొనఁజాలము. ఆమె నాయందు ప్రాణప్రియసఖివలె ననురాగముగలదై విపత్సముద్రమునుండి దాఁటించినది.

ప్రితా—నాకును నామె చాలఁ దోడ్పడినది.

పద్మ—నా దొక్క విన్నపము గలదు. ఈరాత్రి వకుళ పేరోలగంబునఁ గొండదేవత యావేశించిన దనుగొనుమఱో మా పద్మావతిని నీకిచ్చి వివాహము చేయుమని మహారాజునకుఁ జెప్పెను. నీవు వలదనక దయ నొంది మాపెదతల్లిని సగౌరవముగా స్వీకరింపవలయును.

ప్రితా—అది యనుగ్రహమే గదా!

ఇరువదిమూఁడవ ప్రకరణము

దేవతామహిమ

పద్మావతి చిరకాలమునుండి కొండదేవతయం దైక్యమైపోయినది. ఆమె యొక్క దివ్యస్వరూపము లేదు. అక్షయమైన దేవతాశక్తి వచ్చినది. ఆమె పూర్వముకంటె నిప్పుడు శక్తిమంతురాలై యున్నది. మున్ను యుద్ధరంగమున నామె దేవతాస్వరూపిణియై ప్రసన్నయైయుండుట నేను కన్నులారఁ జూచితిని. ఆమె యిప్పుడే యాయిత్రాణ మొసఁగినది. దేవతాశక్తి సమన్వితురాలైయున్న యామె మనుష్యగోచరము. అట్టిదేవియైన నాపుత్రిని ప్రియునకిచ్చి వివాహము చేయఁగలను? అయ్యో నాకు దారి కానరాదు! దేవా! సర్వజ్ఞురాలైన దేవత నన్ను కార్యమున కట్టియుంచుకొనుటకు నొడంబడియున్నది?" అని యనదయా రమ్యుఁ డనఁగ,

వకుళ—దేవతామహిమ లెక్కింపఁగలరు నన్నెట్లు ప్రశ్నించెదవు నే

నేమి చెప్పఁగలను ! దేవతలవాఙ్మానసగోచరులైనట్లే వారి యాదేశములును వర్షములుగాక భవితవ్యములై యుండును.

ఉద—ఇంక నియ్యది కర్తవ్యము ?

వకుళ—ప్రతాపునకుఁ బద్మావతి నిచ్చి పెండ్లిచేయుమనవలె త్రికరణశుద్ధిగా నంగీకరింపుఁడు. దాని కాదేవి యేమిమార్గ మేర్పఱుచునో ! వానినిఁబట్టి నడువవచ్చును.

ఉద—దేవియాజ్ఞ కేనెన్నఁడు నతిక్రమించను.

వకుళ—కావుననే ప్రమాణము చేయవలసినది.

ఉదయాత్ముఁ డాలోచనయందుఁ బడెను. ఏమని ? దేవత నాయెడలఁ జేసిన యుపకారమేమి ? పిలువఁగనే వచ్చినది వచ్చి ప్రాణములు కాపాడినది సరే ! విరోధినేల చంపలేదు ? లేదు. పైగా వకుళ చెప్పినట్లు నడచునట్లు చెప్పిపోయినది. ఏమి ? నను బ్రహ్మాణ్యులారా ? కాదు. దేవతాప్రీత్యర్థ మామె నాకన్న నెక్కుడు పూజించియున్నది. లేకున్న నా [illegible] లక యామెప్పు [illegible] పలుమారేల యావేశించుచుండును ? సరే ! ఆమె యువతీసంసర్గ మధిక [illegible] యుండును ! ప్రతాపునకు నేను బుత్రికనిచ్చి సంధిచేసికొనుటకుల [illegible] ములతెగును ? అతఁడు నాప్రాణములమీఁద కేలవచ్చెను ? [illegible]

[illegible] గా నాకే నష్టముగానున్నది [illegible] రాలేదు. విశేషధనముగాని పుత్రికనుగూడఁ [illegible] అయ్యో ! ఇట్టివంశీయము మనస్సులోఁ [illegible] దేని [illegible] ము [illegible] నను [illegible] సంశయ [illegible] ముద్రిముసందుఁ [illegible] వకుళ గ్రహించి,

" [illegible]

[illegible]

" వకుళా ! [illegible] [illegible] యున్నది [illegible]

ము. అది నీవు దేవి నడిగి నివారింపుము. అది యేమనిన:—పద్మావతి పూర్వమువలె నశరీరిణియై నాయింట మెలఁగుచు నాకంటికగపించునా?"

" అగపించును. "

" అటులైన దేవిచెప్పిన ప్రకారము బ్రితావున కిచ్చుటకుఁ బ్రమాణము చేసితిని."

" [illegible] " అని [illegible] దృష్టినిడి [illegible] " దేవి! ఏమనియెదవు?" అని [illegible]. దేవి చెప్పిన [illegible]యింది " మహారాజా! [illegible] మహాద్భుతమైన[illegible] పద్మావతి [illegible] కిచ్చి వేయుమనని చెప్పుమన్నది."

" [illegible] పద్మావతి " అని నాల్గువైపులఁ జూచుచున్నాఁడు.

" అగుఁగాక. నీవు దేవిభవనమందిరమున శిరము వంచి కొన్ని నిముసములు ధ్యానించిన[illegible] వచ్చునేమో."

" [illegible] " అని దేవిమందిరము తెఱచి [illegible] ధ్యాన[illegible] కూర్చుండెను [illegible] పద్మావతియున్న [illegible] " [illegible] దేవిమందిరమునకు వచ్చుట [illegible]." అని చెప్పెను. పద్మావతి [illegible] కెదురుగా నేమియుఁ దెలియనిదానివలె [illegible] నిలిచెను

ఉదయార్యుఁడు కన్నులు విప్పి చూచునరికిఁ బద్మావతి ప్రసన్నయైనది. ఆత్రముతో " అమ్మా! నీవు దేవతారూపిణివా! లేక మనుష్యరూపిణివా!" అని యడిగెను. పద్మావతి " [illegible] నేను దేవతారూపిణి నెట్లగుదును?" అని బదులు చెప్పెను.

ఉద—తల్లీ! అని కౌఁగలించుకొని నీవు మనుష్యరూపధారిణి వగుట దేవతయొక్క మహామహిమగాని వేఱుగాదు. నీవు దేవిని నమ్మకపోవుటచే నీ కన్నియో కడగండ్లు ప్రాప్తించినవి. బిడ్డా! ఇప్పుడైన నీకు విశ్వాస మున్నదిగదా! యని గ్రుచ్చిగ్రుచ్చి యడిగెను.

పద్మా—నాయనా! నాకదియేమో తెలియదు. మీరేది చెప్పిన నది నమ్ముకొనియెదను. అంతియె యెరుంగుదును.

ఉద—నీవు జీవితమహాండకోశమును బ్రవేశించి పెండియు వెడలి వచ్చిన నీకింకను బూర్తిగాఁ బ్రపంచమునందుఁ రాలేదు.

అంతట నచ్చటకు వకుళ వచ్చి "ఓహో! పద్మావతి గాఁబోలును?" అని చిఱునవ్వు నవ్వెను.

పద్మా—వదినా! నన్నెఱుగవా? యింతగా నడుగుచున్నావు? నేనేమి నీకుఁ గ్రొత్తగా నున్నానా?

వకుళ—క్రొత్త పెండ్లికూఁతురు వింతగాదా! నేడే పెండ్లి. మంగళస్నానము లాడెదవుగాఁబోలును" అని చెయ్యిపట్టుకొని లాగుచున్నది. పద్మావతి వదనము సిగ్గుచే వంగియున్నది. ఉదయసుందరుఁడు వకుళను వారించి "అమ్మాయికొఱకు తెలిపిపెట్టుకొని యున్నసరోజినికీశుభవర్తమాన మెఱిఁగించితివా?"

వకు—సరోజినీదేవి కిదివఱకే తెలియును.

ఉద—అదియెట్లు?

వకు—దేవతావాక్యములన్నియు మీకింకను సంశయమున్నదిగాని పట్టమహిషి కొంతమాత్రమును లేదు. ఆమె యిప్పుడే వివాహసన్నాహములు సేయుచున్నది.

ఉద—"ఆహాహా. స్త్రీలకున్నంత నమ్మకము పురుషులకుఁ గుదురుటకష్టము. వారు సంతత సదాచారపరాయణులు. వారిహృదయమున కొక్కటే సూత్రము. పురుషులకు వేయిసూత్రములు" అని మరల "పట్టమహిషి కీవైవాహ్య మిష్టమేనా?" అని యడిగెను.

వకుళ—స్త్రీలస్వతంత్రలు. ఎక్కడినుండియో యాకస్మాత్తుగా వచ్చిన పరదేశున కిచ్చుటకు సరోజినీదేవి యొప్పుకొనునా? ప్రత్యేకించి జన[illegible] లాభములకు దేవతా ప్రపంచమునుండి యవతరించినయీపద్మా

వతి యెఱుంగునా? ఈబంధుత్వమునకుఁ గారకులిద్దఱు. మొదట మహా రాజు. తరువాతఁ గొండదేవత.

ఉద—ఇది దేవతానియోగము [illegible] మేమనుచున్నది?

వా—సరే శుభము కానిండు.

ఇరువదినాలవప్రకరణము

దుర్గదహనము.

పద్మావతీ దేవికిని వీరపత్రితాపునకును నేఁడత్యంత వైభవసమే తముగా వివాహము జరుగుచున్నది. మంగళతూర్యములు ఘెల్లునమ్రోఁ గుచుండెను. ఒకవంక వేశ్యాంగనల నృత్యంబులును, నొకవైపున నటుల నాటకప్రదర్శనమును, విదూషకుల పరిహాసములును, గాయకుల పాటలును, వైణికుల వీణానినదంబులును, బాలికల మాటలు నవ్వులు వివిధ వినోదములతో దుర్గము మనుష్యసంకులమై యుండెను. ఎక్కడఁజూచి నను పువ్వులు కుంకుమ లాజలు నక్షతలు నొకరిపై నొకరుచల్లుకొనినవి కాన్పించుచుండెను. అత్తరువు, పన్నీరు, అగరు, గంధము మున్నగు పరిమళద్రవ్యములను వాసనలు గాలిలోఁ గలిసి నలుగడల వ్యాపించుచుండెను. వానికి తోడుగా బంగారపుఁ బళ్ళెములయందు గొజ్జగిపూవులు, ఫలపాకములు, కర్పూరపువిడెములు, పునుగు, జవ్వాది మృగనాభి వలువలు, కారహారములు, నగలు, నాణెములు నింపి సుందరముగా నలంకరించుకొనిన పరిచారికాగణములు లెక్కకుమించి తిరుగాడుచుండిరి. దినమంతయు సంభావనములు, భోజనములు, సంతర్పణములు, నాశీర్వాదములు, సాముగానములతోఁ గడచిపోయినది. అంతఃపురము సొగసుగా శృంగారింపఁబడినది. అందొక గదియందు చిత్రపటములు, పంకాలు, సువర్ణకలశములతో జలములు, వెండిబంగారు పాత్రిలయందుంచిన పిండి వంటకములు, మేజాబల్లలపై నిలువుటద్దములు, వానియెదుటభూర్జపత్రము

లయొందుంచఁబడిన పూదండలు, అత్తరువుపోసి వెలిఁగించిన దీపములు,
ఆమ్రముత్తెపుసరులు, వ్రేలాడఁదీసిన తోరణము, పట్టుతాళ్ళతోఁ గట్టిన
యుయ్యాలలు, మెత్తలు, సోఫాలు నిండి యింపుసొంపారుచుండెను.
మధ్యనొక దంతపుఁగోళ్ళపందిరిమంచము గలదు. అందుఁ బెద్దయుపధా
నములు, చీనిచీనాంబరములచేఁ గప్పఁబడినపర్యంకము, దానికిరుపార్శ్వ
ములందు [illegible] కాంచనపాంచాలికలు నలరారు
చుండెను. [illegible] శృంగారవస్తువులు నందే యున్నది. వివా
హవిధులన్నియుఁ బూర్తియయినవి. వధూవరులను చెప్పి యీగదియం
దుఁ [illegible] అవడియున్నవో
[illegible] బూర్తియైనవి. ఇక [illegible] మును విరస్క-
రించు [illegible] షయము

[illegible] వారు
వెళ్ళిపోయి [illegible] డిరి.

[illegible] గుమ్మమునందుఁ గాచుకొనియుం
డిరి. వారి [illegible] లేదో, లేక నిద్రను జయింపవలయునని
శపథమును [illegible]నారో గాని యొక్క కునుకుపాటైన నొందలేదు. ఏ
మైనమాటలచేతఁ గాలము గడపుద మనుకొనిరను అకలకలము వధూ
వరుల యానందమునకు భంగముగా నుండునని యూరకొని యుండ
వచ్చును.

వకుళ లేచి క్రిందకు మెట్లు దిగి వెళ్ళిపోయెను. అప్పుడు కాలి
చప్పు డేమియుఁ గాలేదు. వకుళ చాలసేపటివఱకును రాకపోవుట చిం
తించి గురుభట్టారకుఁడును గ్రిందకు దిగి యుద్యానవనమునకుఁ బోయెను.
అక్కడేమియు నెవరి సంచారమును లేదు. వనమధ్యమునందున్న జయ
స్తంభపుఁ దలుపుతీసి యున్నది. భట్టారకుఁడు దానివంక నవలోకించెను.
అది పొడవునందు నూరుగజములకన్న నధికముగా నుండవచ్చును. దాని
శిఖరము నెక్కి చూచినచోఁ గోటయందేమూల నేమి జరుగుచున్న

దియు విస్పష్టముగాఁ దెలియును. ఇప్పు డాచివర గవాక్షమున యంత్ర దీపము మిక్కిలి ప్రకాశముగా నున్నది. భట్టారకునిదృష్టి దానినుండి మరలి రాలేదు. ఱెప్పవేయక కొన్నినిమిషము లావంకఁ జూచుచుండెను. ఆదీపపుఁగాంతి నొకవదనముందుఁ దిరుగుచున్నట్లు గనఁబడెను. అది యెవరు ? అని భట్టారకుఁడు చాలసేపు యోచించెను. కాని నిర్ధారణ చేయలేకపోయెను. ఆవదనము చేతులెత్తి టపటప కొట్టెను. ఆసంజ్ఞను గ్రహించి భట్టారకుఁడు వకుళా ! యని పిలిచెను. ఆపిలుపు నామె విని పించియే యుండును. ఏమాలిన నొక్కింతసేపులో వకుళ భట్టారకుని మ్రోల నిలువఁబడి,

" ఇంక నేమి కర్తవ్యము ? " అని యడిగెను.

" అగ్ని యంటుకొన్నదా ?"

" ఇప్పు డిప్పుడే ముట్టించుచున్నాఁడు. "

" అది యేల ?" .

" పెండ్లికూఁతురును పెండ్లికొడుకును [illegible] బెట్టి కాళ్ళుగడిగి కన్యాదానము చేయఁగానే [illegible] దేవతామందిరమునకుఁ గూర్చుండి యాడుచుండెను. [illegible] యేమి ? అని యడిగిన శివమూర్తి [illegible] అని చెప్పెను. [illegible] యని నే నడుగ నాపై కన్నుమని [illegible] లన్నియు వెన్నెలక్షణములవలెఁ దోఁచినవి. నే నక్కడనే నిలుచుట సరికాదని వచ్చి వేసితిని. '

" చాలమంచిపనిఁ జేసితివి. మనమూలస్థానము [illegible] కోటదాఁటించవలయును. లేకున్న నగ్నియంటించు [illegible] నప్పుడేమియును సాధ్యముగాదు. "

" [illegible]దేవినో ?"

" ఆమె భర్తను విడిచివచ్చునా ?"

" సహగమనమును బొంది[illegible]

"ఏమో సహగమనమునే పొందునో సహనిర్గమనమునే పొం దునో యెవరికిఁ దెలియఁగలదు ? మనప్రభువుల రక్షించుట మాకు విధి. అప్పుడే మంట లెగయుచున్నవి. ఆకాశమున మేఘము లావరించు కొని వచ్చుచున్నట్లు పొగలు కోటయంతయుఁ గ్రమ్ముకొని యుండి వేయుచున్నవి. పగలంతయు నాయాసము పడి వడి నిద్రించిన పరిజన మెవ్వరింకను మేల్కొనలేదు. భర్తారకాంతను వకుళయు జెటియొక వైపునకు వెళ్లిపోయిరి. వకుళ కోటక్రిందఁ బల్లకీకాలయమునొద్దకు వెళ్లి బోయీలను రెండుచరచెను. వారలు త్రుళ్లిపడి లేచి "ఎవరు మమ్ము లేపినవారు ?" అని యడిగిరి.

వకుళ అని వినుటతోడనే "అమ్మా ! యేమి సెలవు ?"

"పెండ్లికి వచ్చిన పేరంటాండ్ర నెల్లరను వారివారి యిండ్లకు దిగఁబెట్టి వచ్చినారా ?"

"అందఱను వేరువేరుప నను విడిచివచ్చితిమి. లేకున్న దేవి మమ్ముఁ జంపివేయదా ?"

"కుమారుఁడా ! నగరులోని యొకముత్తైదువకోటలో దిగనాడి పోయినది. తల్లిదండ్రులును భర్తయు నింతయాలస్యమైనందుల కేమం యెదరో యని కంటికి మంటికినేకధారగా నేడ్చుచున్నది. అనేమున్న నానిద్రకుఁగూడ భంగము గలిగించినది. ఈసంగతి దేవివిన్నచో వీరి శిరస్సులు తీయించివేయును. మీకూడు వచ్చుగొట్టుట న్యాయము గా దని నేను దేవితోఁ జెప్పకుండ మీయొద్దకు వచ్చితిని."

"అమ్మా ! తల్లీ ! నీవు మమ్ము కరుణింపకపోయిన నేమి మీ పాటికి నెక్కడ నుందుమో ! మాపాలిటికి నీవు దుర్గాదేవివలె వచ్చి రక్షించితివి."

"ఇప్పుడు మాటలతోఁ గాలక్షేపము సేయక వేగము సవా రీనిఁదెండు." బోయీలు పల్లకి నివతలకుఁదీసి భుజములపై నెత్తికొనిరి. వారియెదుటఁ బొగ తెరతెరలుగా వచ్చుచున్నది, బోయీ లదియేమి?

అని గుండెలు కొట్టుకొని నిలిచిపోయిరి. వారినిజూచివకుళకోపముతో

" ఓ దౌర్భాగ్యులారా! ఈవేళ రాజకుమారి పెండ్లియనినైన నెఱుంగుదురా లేదా? కొంగనము కాలుచున్నారు. దానిపొగయే యిట్లు క్రమ్ముకొనుచున్నది. అని యుక్కపెట్టి వనారీని సౌధద్వారము నొద్దకుం దీసికొనివెళ్ళెను. భట్టారకుఁడు, పద్మావతి, ప్రతాపుఁడు కి ట్రికి దకప్పుడే వచ్చి నిలిచియుండిరి. పద్మావతీప్రతాపు లిరువురు వనారీ నెక్కిరి, వనారీ ప్రయాణించుచున్నది. భట్టారకుఁడును వకుళయును నిరుపా ర్శ్వములను బట్టుకొని వెన్కటి కొలువాటిపోయిరి. ఆవేళ కోటలోఁ కెవ్వరువచ్చినను వెళ్ళినను అడ్డగింపబడరని శాసించియుంచెను. కావుననే యుద్ధము లేకపోయినది.

కొంతసేపులో దూరమంతయు నిప్పంటుకొనినది. పైని నిలిచిం చినవారందఱు నేలుకొనిరి. అటునిలో వైనను మిక్కిలియున్నతమైన దాని నెవ్వరును దాపులకు సాహసింపలేదు. అదిగాక మంటమ్మల ప్రయోగ్యమూరి కప్పలకి పోటిపోయి మంటలు మిన్నంటుచున్నది. ఆవెలుతురు బురుజులు గాంచి నగరముపై కాచుచున్నది. ఊరిలోని ప్రజలు పరువెత్తికొని వచ్చిరి. కోట లంకాపురమువలెఁ గాలికాలి కూలిపోవుచున్నది. అదిగో! గాలిగోపురము. అదిగో! లక్ష్మమేడ. అదిగో! పట్టమహిషిసౌధము. అదిగో! పద్మావతీమందిరము. అదిగో! వధూవరులు. అదిగో! క్రొత్త పెండ్లికూతురు, క్రొత్త పెండ్లికొడుకు, మనుపటిపై కాలిపోవుచున్నారు పాపము! అదిగో! యుద్యానవనము, సర్వమును భస్మమైపోవుచున్నది. అయ్యో! ఏపాపాత్ముఁ డంటించెనో! ఈగొప్పదైన మహానగరము. పటులు, కోట్లు పోసి కట్టినమందిరములు, ధన కనకములు, వజ్రవైడూర్యములు, ఎంతయైశ్వర్యము! ఎన్నిప్రాణము లు! పాప మా పెండ్లికొడుకెంతసుందరమైనవాఁడు! పెండ్లికూతు రెంతసౌజన్యవతి! లావణ్యవతి! అట్టి పద్మావతి నయ్యో యీయుద్యో దేవుఁ డెంతనిర్ఘయుఁడు! అందఱిని నొక్కరీతిగాఁ గాల్చి బూడిదచేయు

చున్నాఁడు. ఒక్కఁడు దురాత్ముని పాపకృత్య మెంత నాశనము గోరుచు
న్నది ! ఎంతతీవ్రమైన యగ్నిని బ్రజ్వలింపఁజేసినది ! ఆదుష్టుఁ డిందు
పడిపోయిన బాగుగ నుండును. వాని కింకఁ బుట్టగతు లుండవు! నారా
యణ ! నారాయణ ! ఈయనాథయాత్ముని మహాపాప మీరీతినిఁ దగు
లఁబడుచున్నది. అనాయకులరక్త మూరకేపోదు. వాఁ డెందఱినో
హింసించిన మహాపాపి. ఈయగ్ని వానికొఱకే పరమేశ్వరుఁ డంపియుం
డవచ్చును. వానికొఱకే యీప్రళయము దిగి యుండవచ్చును. వానినే
కొట్టుకొనిపోక నిర్దోషులపై నేల పడియెనో ? అని యనేక తెఱంగులఁ
జాలినే తలంచిన ప్రజలా దవానలమువలె నుండుచున్న యగ్నిని జూచి
భీతులై విలపించుచుండిరి.

కొంద ఱదియేటికి వచ్చెనో యని విచారింపుచుండిరి. ఒకవైపు
నుండి పెద్దవెదురుగడకు గుడ్డలు చుట్టి అవి నూనెలో ముంచి వెలిఁగిం
చి అంటువడని మందిరములు, సౌధములు, అంతర్భాగములు, ఆకువచ్చని
చెట్లు ఎగిరి దూకిరి ముట్టింపుచుఁ గాలుడు కాలుము ! ప్రతాపుఁడా !
కాలుము. భట్టారకా ! కాలుము ! వకుళా ! కాలుము ! అని పెద్ద
కేకలు వేయుచు మిన్నుపొడవున నెగురుచు గంతులు వేయుచు నొకపు
రుషుఁడు పరుగువెత్తుచు వచ్చుచుండెను. అందఱిదృష్టియు నొక్కసారి
గా వానిపైఁ బడినది. ఈదుర్మార్గుఁడే యీపని గావించినవాఁడు! పట్టు
కొనుఁడు ! పట్టుకొనుఁడు ! ఈయగ్నిలోపలనే వానిని ద్రోసివేయుద
ము. అని యందఱును నొక్కపెట్టునఁ గేకలు వేసిరి. వానిని గొందఱు
కత్తులతోఁ గ్రుమ్మివేయవలయునని యొఱలనుండి యీవలకుఁ దీసిరి.
కొందఱచే వాఁడప్పుడే పట్టుపడియెను. ఆకాలుఁడు పెనుదగడతో ,, కా
లు ! కాలు !" అని చుట్టును మూఁగియున్న వారిపై విసరుచు వారి
బట్టల నంటించుచుండెను.

అక్కడొకఁడు వానిచేతిలోనిగడ లాగుకొని పాఱవేసెను. ఈ
[illegible] డెవ్వని పాఠకు లాలోచింపవచ్చును. దుర్మార్గుఁడైన

యుదయార్కుఁడు. అప్పుడు వాఁడు పెద్దకేకలు వేయుచు “ఓరీ! నాచేతిలోని కొఱివి యేల లాగికొంటివి? నన్నింకను మిగిలియున్న భాగమును గాల్చనిమ్ము! అట్లు నీవు నన్నడ్డుపెట్టితివేని నీశిరము ఱేపు తెగఁగొట్టించి కోటగుమ్మమునకుఁ గట్టించెదను. ఓదురాత్ములారా! నన్ను విడువుఁడు. విడువుఁడు. పట్టుకొనవలదు. అట్లు నన్ను విడువరేని ఱేపు మీశాభరతము పట్టెదను. మీరందఱు రాజద్రోహులు. ప్రతాపుని యనుచరులు. నాసొమ్ము తిని వానిపాట పాడుచున్నారు. మీరందఱు కులహీనుఁడైన పురందరభట్టారకుని దుర్బోధనములకు లోనై నాపైఁ గత్తిఁ గట్టిరి. ఈవేళ నీనగర మంతయుఁ గాల్చివేయుదును. మిమ్మందఱ నఱికివేయుదును. మీరక్తము చూడనిదే నేను నిద్రించను. నన్ను వదలుఁడు, వదలుఁడు. వకుళ నన్నింతయు మోసము చేసినది. కొండదేవత యను పేర నాసర్వస్వము దోఁచి నారాజ్య మతులకు నొప్పగించి నాపుత్రికను దుర్మార్గుఁడైన ప్రతాపునకు మిమపెట్టి నాచేఁ బెండ్లిచేయించినది. నేనాదుర్మార్గుల నందఱను గాల్చివేసితిని.” అని పట్టుకొనినవారిని వదలించుకొనుటకు గింజుకొనుచుండెను. తుద కాతని ప్రయత్నము లేమియు సాగలేదు. వాని నందఱును సాయముపట్టి ప్రాకారపుగోడయందొకగదియందుఁ బెట్టి తాళమువేసి వెళ్లిపోయిరి. అక్కడ నొక కావలివాఁడుగాని, కావలసిన యుపకరణములుగాని లేవు. అన్నిటిని నగ్నిహోత్రుఁడే తనగర్భమునఁ బదిలపఱిచెను. రాజును గోడగది పదిలపఱిచెను.

ఆహా! కాలవైపరీత్యము! ఒకజాము క్రితమున్న స్వర్గమును దిరస్కరించుదుర్గము ఇప్పు డొకనరకమువలె నుండుచున్నది. తనయాగ్రహానుగ్రహములే స్థితిలయములకుఁ గారణములని యెంచుతేఁడు దిక్కుమాలినవాఁడై విలపించుచున్నాఁడు. పాపము పనికిరాదు. ప్రతిదానికి నొకహద్దు గలదు. అది యతిక్రమించెనేని బలము దుర్బలమైపోవును. ప్రతిదాని కొకనియామకమైన యవధియున్నది. అంతపర్యంత మ

-నచో దానికి వెంటనే పతితావస్థ వచ్చివేయును. సూర్యుఁడు నడునెత్తి కెప్పుడువచ్చునో ఖచ్చితముగ నప్పుడే వచ్చును. దాని కెంతస్వల్పకాల మవసరమో తాళముచెవి త్రిప్పుటకును గడియ వచ్చుటకును నంతే కాలము పట్టును.

త్రయోదశ ప్రకరణము

పాతివ్రత్యము

మఱునాఁడు సరోజినీ [illegible] [illegible] [illegible] [illegible] సార్వ [illegible] నుండినది తెలిసికొని లేచి [illegible] [illegible] జూచె [illegible] [illegible] గాఁడని [illegible] [illegible] మేలుకొనియే [illegible] [illegible] [illegible] యుండెను [illegible] [illegible] [illegible] భాగ్యమును మిక్కిలి యైశ్వర్యము [illegible] [illegible] [illegible] [illegible] ఆమె [illegible] [illegible]. పద్మ[illegible] [illegible] ముగా వచ్చి [illegible] [illegible] [illegible] ఐశ్వర్యము పోవుచున్నదని గాని, తెల[illegible] [illegible] [illegible], యామె సౌఖ్యముండ లేదు. [illegible] [illegible] [illegible] చుచున్నది. అందేమి యా మెకుఁ బాడసూపుచున్న [illegible] [illegible] మనోహరసంచారము లు. [illegible] [illegible] దేలియాడు నావికసిత [illegible] [illegible], [illegible], తన్మాధురీ ధురీణములగు గానములు. అత్యంతనిర్మలమైన సలిలములు. ఇవి యున్న యు [illegible] [illegible], బాహువల్లరులు, సుందరముఖ[illegible] బింబము, సోగలైన కన్నుఁగవలు, [illegible] [illegible] కుంతలములు, తేనెలొలుకునటులైన మాటలు, జ్ఞప్తికి దెచ్చుచున్నవి. నిష్కపటమైనహృ దయాంతరాళమున [illegible]మైనట్టి బంగారుప్రతిమ దగ్ధమైపోయినది అను మహాదుఃఖము శిలీముఖముగా మాఱి సరోజినీదేవి హృదయమర్మ

మును భేదించుచు లోనికిదించుకొని పోవుచుండెను. పాతాళగంగవడిని యాటవలెఁ గన్నీళ్ళు కాలువలు కట్టెను. అది ప్రతిమానుషప్రకృతి కిని నైసర్గికమేగదా !

ఆసరోజిని యెన్నియో తెఱంగులఁ దనదుఃఖములను వ్యక్తీక రించి తుదకుఁ బ్రాయోపవిష్టయై యాముందున్న యామహాగ్నిని సమీపించి ,, ఓహవ్యవాహనా ! నీవు సుకుమారియు, నాకన్న నోము లపంటయు, నాజీవితసర్వస్వమునకు ఫలమునునైన పద్మావతిని నీకడు పునఁ బెట్టుకొంటివి. నన్ను శాశ్వతమైన దుఃఖాగ్ని కింధనముఁ జేసితివి. నాకిప్పు డంతయు నంధకారమయిపోయినది. నేనింక నీప్రాణములను మోయఁజాలను. నాపుత్రిక కేయుత్తమపథ మొసంగితివో యందుఁ నేఁబోవుట కర్హురాలనైతినేని నాప్రయత్నమునకు నోయగ్ని దేవుఁడా ! సాయపడుము. నాయాత్మహత్యాదోషమును వెడలింపుము. సతులకు నీకన్న రక్షకుఁడు లేఁడు." అని వినుతింపుచు నగ్నిలో నుఱుకఁబోయెను. ఆసెగవలన మొగము త్రిప్పి వెనుకకుఁబడి మూర్ఛపోయెను. కొంత సేపటి కామెయే సేదఁదేఱి లేచి నేనగ్నిలోఁ బడి మృతినొందలేదా ! అని చింతించెను. సరే ! ఇంకను మృతినొందుట కీశ్వరసంకల్పము లేదు కాఁబోలును. చావనున్నది నాచేతిలోనిపని. అని వ్రేలిరత్నపుటుంగరము చూచుకొని ఈయగ్నియే యగత్యములేదు. ఇది చాలును. ఒకసారి యీదుర్గమంతయు బ్రదక్షిణము చేసి వచ్చెదఁగాక, అని మరలఁ దాను లేచిన మఱ్ఱిచెట్టుయొద్దకు వెళ్ళెను. అయ్యో ! నేను దుఃఖవివశనై దేనిని గూడఁ దలపోయలేకున్నాను. నేను రాత్రి యంతఃపురముననే గదా నిద్రించితిని. నన్నిచ్చట కెవ్వరు దెచ్చి నిలిపిరి. ఆమహానుభావులే పద్మావతిని దత్పతియగు ప్రతాపుని, మహారాజగారిని గాపాడియుండ వచ్చును. నారెచ్చటనో దగ్ధదుర్గమునకై వగచుచుందురు. వెదకి పట్టుకొనియెదఁగాక యని యామె కొన్నియడుగులు వేసెను. నగరములోని ప్రజలు చెల్లాచెదరై పరువెట్టుచు నామె కెదురైరి. అందొకఁడు ,, ఈ

మెయే పట్టమహిషి, ఈమెయే పట్టమహిషి" యని యార్చెను. వారం
దఱు దేవీ ! రక్షింపుము. రక్షింపుము. అని, కాళ్ళపై బ్రాలిరి. ఆమె
వారిని వీక్షించి,

"ఓపౌరమహాజనులారా ! మీకు వచ్చిన విపత్తేమి ?"

పౌరులు — ఈదుర్గము కాల్చినది రాణే. ఇప్పుడు మమ్ము నఱుకుటకుఁ గత్తి తీసికొని బయలువెడలెను. చూడఁగా వారి నెల్ల నఱకివేయుచున్నాఁడు. అని రాత్రి జరిగినకథనంతయు నెఱింగించిరి.

సరో — మీరు జడియవలదు. గోడగదినుండి యీవల కెవరు దీసిరి ?

పౌ — రాత్రి దే తలుపులు బ్రద్దలుగొట్టుకొని యివతలకు వచ్చెను.

సరో — ప్రమాదము. ప్రమాదము. ఈయపకీర్తి మా నుదుట నున్నదిగాఁబోలును. ఓసాధుపౌరులారా ! నేను వారించెదను. మీరిండ్లకు నడువుఁడు. ఇంత బ్రతుకు బ్రతికి తుదకు మాకీగతి సంప్రాప్తమైనది. సాధుపీడన మెప్పటికిని వంతల ముంచకపోదు. ఇంతలో నుదయార్కుఁడు వచ్చుచుండెను. పౌరులు పారిపోయిరి. అతఁడు చూచుటకు మిక్కిలి భయమును గొలుపుచు కత్తియొకటి చేతితోఁ బట్టుకొని అనవపానోన్మత్తునివలెఁ దలవిరియఁబోసికొని పరిభ్రమించుచు "కాలుము ! కాలుము" అని కేకలువేయుచు వచ్చుచుండెను. వానిని గాంచి సరోజినికి దుఃఖమాఁగలేదు. "హా ! నాథా ! ఇదియేమి ?" అని కాళ్ళపైఁ బడియెను. వాఁడామెను గాళ్ళతోఁ ద్రొక్కుకొని వెళ్లిపోవుచుండెను. ఆమె లేచి పఱువెత్తి వానిని బట్టుకొని "పోవలదు. నిలువుఁడు నిలువుఁడు." అని వినయమున చేకెత్తునట్లు ప్రార్థించెను. జాలితోఁగూడిన యామె వదనము మిగుల దీనముగా నుండెను. ఉదయార్కుఁడు దద్ది చూచి నిలిచిపోయెను. "ఏమి ! నీ వగ్నిని దగ్ధముగాలేదా ?" అని కన్ను తెల్లఁజేసి యడిగెను.

సరోజిని “ అయ్యో ! అయ్యో !” యని నోరు నెత్తి కొట్టు కొనుచు నొకసామాన్యయువతివలె విలపించుచు “ఇదియేమి పాపము! ఎంతటి బ్రతుకున కెంతముప్పు వచ్చినది ! విన్నవారును జూచినవారును నేమనుకొనియెదరు ? ఇది యంతయు మేముచేసిన యభాగ్యము. ఎంతైనఁ గడుపునఁబుట్టిన పుత్రికను జంపుకొందురా ! చేతులార వేసిన పూమొక్కనుఁ గాల్చివేయుదురా ?” అని యేమేమో చెప్పి కన్నీరొలుకఁబోయుచుండెను. అతఁ డివి యేమియు వినిపించుకొనలేదు. వాని ధోరణియు మానలేదు. సరోజిని యూఱటపడి వానితో “ఇప్పుడైనను నావిన్నప మాలించి యీవద మాని శాంతిని బడయుఁడు ! రాజ్యమంతయు మనయల్లుఁడు ప్రతాపుఁడు జయించెనుగాని పెఱవార లెవ్వరును రాలేదు. ఎట్లైన నీరాజ్యము పద్మావతికి వెళ్ళవలసినదే. ఇప్పుడు మాత్రమేమైనది ! మీరు ప్రసన్నులై యుండుఁడు.” అని ప్రతిమాలెను.

ఉదయార్కుఁడు ప్రతాపుని పేరు వినగనే—“నాకొడలు మండిపోయినది. దుర్మార్గురాలా ! ఏమంటివి ? ప్రతాపుఁడల్లుఁడా ! వాఁడప్పుడే కాలిపోయినాఁడు. వానిపేరు మరల నాయెదుట నేల యెత్తితివి ? ఈమాయ యంతయు నీవే చేసితివి.” అని చేతిలోనున్నకత్తితో నెత్తిపై మోదెను. ఆమె దిమ్మ తిరిగి వెనుకకు విఱుచుకొని పడిపోయినది. తలనుండి రక్తము స్రవించుచున్నది. ఇంతలో వానియెదుట నొకయాయుధహస్తుఁడు వచ్చి నిలువఁబడియెను. వానిని జూడఁగనే యుదయార్కుని కన్నులు చీకటులు గ్రమ్మినవి.

ఉద—ఓరీ ! నీవింకను బ్రతికియున్నావా ? [illegible] కత్తితో వానితలపైఁ గొట్టెను. తరవారితో దానిని రెండుతునుకలు చేసి అంతనాతఁడు,

“ దురాత్ముఁడా ! ఇంక నీయాయువు మూడినది నీవు చేసిన పాపములకు ఫల మొక్కింత యిక్కడనుభవించి [illegible] యా[illegible]కమునకు

ప్రయాణము కట్టుము." అని ఖడ్గముతీసి యుదయార్కునితల రెండు చెక్కలగునట్లు కొట్టివేసెను.

వాఁడు రెండుచేతులతోఁ దలపట్టుకొని "హా! ప్రతాపుడా!" యని నేల కొరగెను. మఱియొకఁడు వచ్చి "సాధుపురుషుల వాక్యము లమోఘములు" అని చెప్పెను. అతఁడు భట్టారకుఁడు.

ఒక యువతి వచ్చి యుదయార్కుని శిరము నంకముపై నిడుకొనియెను. ఆమె యే పద్మావతి. ఆమెమాత్ర మొకటిరెండశ్రువులు రాల్చుచుండెను.

ఉదయార్కుఁడు "హా! ఏమిబాధగానున్నది. యమదండన యమదండన, నిప్పు, నిప్పు!" అని యఱచుచుండెను.

వానినోటిలో నొకతె ద్రాక్షారసము కలిపిన నీళ్ళుపోయుచున్నది ఆమె యింకెవరు? వకుళ!

వకుళ సరోజినియొద్దకు వచ్చి "అమ్మా! రాత్రి యగ్నినుండి గురుభట్టారకులు రక్షించినను నిన్ను మృత్యువు వెన్నాడి విడువలేదు." ఇచ్చట నిట్లులుండ నగరియందు ప్రజలుత్సాహముతో "దుష్టవధ అయిపోయినది. వీరప్రతాపమహారాజునకు జయ్." అని కేకలు వేయుచు గానము చేయుచుండిరి.

సమాప్తము

13876